సాహితీ సౌరభాల వాహిని
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 339, పేజీలు : 16 వెల : 6.50


భూటాన్ రాజ కుటుంబం భూమి కబ్జా చేసిన చైనా

5లో

డ్రోన్‌లు, క్షిపణులతో విరుచుకుపడిన రష్యా!






## సహకార బ్యాంకుల్లో రైతులకు

# రాయితీ రుణాలు

### ఇప్పటికే రైతులకు యంత్ర పరికరాలు పంపిణీ

### రైతు భరోసా ఛానల్, స్మార్ట్ టివి నిర్వహణకు మార్గదర్శకాలు: సిఎం జగన్



**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయరంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇందు కోసం ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టింది.రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించింది.వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన చేయూతను ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న కీలక ఆర్థిక వనరు వ్యవసాయరంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలు కావాలని ఆయన అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు.రైతు భరోసా కేంద్రాలు, అనుసంధాన బహుళ ప్రయోజనాల ద్వారా యాంత్రీకరణకు చేయూతగా నిలుస్తామన్నారు. రైతులకు యాంత్రీకరణకు సంబంధించి రైతులకు వ్యవసాయ పరికరాల కోసం కనిష్టంగా రూ.12లక్షల నుంచి రూ.15లక్షలు, గరిష్టంగా రూ.1.20 కోట్లు నుంచి రూ.1,30కోట్లను ఆప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు.గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే, ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది. తొలిదశలో భాగంగా ఈ ఏడాది ఒక గ్రామంలో ఒక సంఘానికి మాత్రమే రాయితీపై రుణం అందించిన నేపథ్యంలో ఈ విధానాన్ని మరిన్ని సహకారం సంఘాలకు విస్తరింపచేయాలన్నారు.యంత్రిక పరికరాలను రాయతీపై పొందిన సంఘాలు,కస్టమ్ హైరింగ్ సెంటరును ఏర్పాటు చేసుకుని అక్కడి ఇతర రైతులకు ఆ పరికరాలను అద్దెకు ఇచ్చుకోవచ్చు,ఉద్యాన పంటలను సాగుచేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సిఎం జగన్ అన్నారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడ కూడదన్నారు. ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు.

పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు.మళ్లీ అలాంటి పరిస్దితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి,ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులుదృష్టిపెట్టాలన్నారు.ఈ సీజన్‌లో మళ్లీ అలాంటి పరిస్దితులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు.దీని కోసం ఖర్చు ఎంతైనా పర్వాలేదన్నారు.సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలన్నారు.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతాదృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు.

ఈయేడాది దాదాపు రూ.మూడు వేల కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్దీకృతంగా సిద్దం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.వ్యవసాయంలో సెంద్రీయ విధానాలను ప్రోత్సహిస్తునే, ఆధునీకంగా వచ్చిన యంత్రాలను వినియోగిస్తామన్నారు. ఇప్పటికే విడుతలవారిగా రైతులకు వ్యవ

≫2

## సామాజిక సాధికారత

# సిఎం జగన్‌తోనే సాధ్యం

### మళ్లీ అధికారం వైఎస్సార్సీదే

### బూరుగుపూడి సభలో మంత్రులు



ఆదివారం బూరుగుపూడి సామాజిక సాధికార యాత్ర సభలో పాల్గొన్న మంత్రులు తానేటి వనిత, చెల్లుబోయిన వేణుగోపాల్, జోగిరమేష్, మేరుగ నాగార్జున తదితరులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 7, (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్‌లో జగనన్న ప్రభుత్వం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు పదవులు అందించి సామాజిక సాధికారత సాధించిన ఘనత ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదేనని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో బూరుగుపూడి వద్ద సామాజిక సాధికార యాత్ర సందర్భంగా రాష్ట్ర మంత్రులు బిసి సంక్షేమ శాఖమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, హోంమంత్రి తానేటి వనిత, గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రవాణా మంత్రి పినిపే

≫2

## ప్రతిపక్షం బాయ్‌కాట్‌తో

# మళ్లీ హాసీనాకే బంగ్లాదేశ్ పగ్గాలు!

**ఢాకా, జనవరి 7:** బంగ్లాదేశ్‌లో ఎన్నికలను ప్రతిపక్షాలు బాయ్‌కాట్ చేయడంతో ఐదోసారి వరుసగా షేక్ హాసీనా ప్రధానమంత్రిగా బాధ్యతలుచేపట్టనున్నారు. హాసీనా ఆధ్వర్యంలోనే మళ్లీప్రభుత్వం ఏర్పాటుకాబోతోంది. 12వ సార్వత్రిక ఎన్నికల్లో ఓటువేసిన ప్రధాని హాసీనా ప్రతిపక్షం బాయ్‌కాట్‌చేయడంపై తానేమీ లక్ష్యపెట్టనని ప్రకటించారు. బంగ్లాప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీ ఎన్నికలు బహిష్కరించింది. ఎన్నికల సంఘం ప్రాథమిక అంచనాలనుచూస్తే ఓటర్లు 40శాతం మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తేలింది. పోలింగ్‌ముగిసి మొత్తం పూర్తియ్యేసరికి మరింతగా శాతంపెరుగుతుందని అధికారులు తెలిపారు. ప్రధాన ప్రతిపక్షం బిఎన్‌పి ఎన్నికలను బహిష్కరించింది. అధికార పార్టీ నిర్బంధ ఎన్నికలు నిర్వహిస్తోందని, అనేకమంది ప్రతిపక్ష నాయకులను అరెస్టులుచేయించిందని, చెపుతూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. మొత్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో హాసీనా గెలుపు ఏకపక్షంగానే కనిపిస్తోంది. బంగ్లాదేశ్‌లో ఎన్నికల అధికారులు ఏడోతేదీనుంచే లెక్కింపును ప్రారంభించారు. దేశాన్ని ఆర్థికవృద్ధి వైపు నడిపించారని హాసీనా మద్దతుదారులు పేర్కొంటున్నారు. ప్రతిపక్షం ఎన్నికలు బాయ్‌కాట్ చేయడంతో హాసీనా గెలుపు నామమాత్రమేనని తెలుస్తోంది.

## అంగన్‌వాడీల కనీసవేతనంపై

# 3 నెలల తరువాతే నిర్ణయం

### మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీల కీలక డిమాండ్ కనీసవేతనంపై ప్రభుత్వం మూడు నెలలు తరువాత నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసామని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్థిక కారణాలతోనే కనీస వేతనంపై ఇప్పటికిప్పుడు నిర్ణయం తీసుకోలేమని వారికి వివరించామన్నారు.అయితే ఇప్పటికప్పుడే అమలు చేయాలంటూ పట్టుబట్టారన్నారు. అంగన్‌వాడీల 11 డిమాండ్లలో ఇప్పటికి 10 పరిష్కరించామన్నారు. మిగిలిన ఒక్కటి పరిశీలిస్తామని చెప్పామన్నారు.వారు సందేహపడాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం జగన్ అధికారంలోకి వస్తున్నారన్నారు. ప్రభుత్వాలు అయిదేళ్లకు ఒక్కసారే ఉద్యోగుల జీతాలు పెంచుతాయన్నారు.రెండు,మూడేళ్లకు పెంచడం సాధ్యం కాదని స్పష్టం చేసారు.అంగన్‌వాడీల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని శక్తులు అంగన్‌వాడీలను రెచ్చగొడుతున్నాయన్నారు. అంగన్‌వాడీ సేవలు అత్యావసర సేవల పరిధిలోనివేనన్నారు. అందుకే ఎస్మాను ప్రయోగించామన్నారు.ఈ నెల 8నుంచి డ్యూటీల్లో చేరమన్నారు. విధులకు హాజరయ్యే వారిని అడ్డుకుంటే చర్యలు తప్పవన్నారు.

**ఎస్మాను లెక్కచేయని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆందోళన కొనసాగింపు**

అంగన్‌వాడీలను ఎస్మాపరిధిలో చేరుస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వారు ఖాతరు చేయడం లేదు. తమకు కనీసవేతనం పెంచాల్సిందేనని, అంత వరకు ఆందోళన చేస్తామని,ఎంతటి త్యాగాలకైన వెనుకంజ వేయమని స్పష్టం చేసారు.ఆదివారం రాష్ట్రమంతటా ప్రతి జిల్లాలో అంగన్‌వాడీల ఆందోళన శిబిరాలవద్ద ఎస్మా ఉత్తర్వుల నకళ్లు తగలబెట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో ఇతర కార్మిక సంఘాల మద్దతుతో గత 30 రోజులుగా అంగనవాడీ కార్యకర్తలు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, గ్రాట్యూటీసహా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ

≫2

# 'తెలుగు'లోనే మాట్లాడాలి

### అంతర్జాతీయ తెలుగు మహాసభల ముగింపు సభలో నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్




ఆదివారం రాజమహేంద్రవరంలో జరిగిన అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 7, (ప్రభాతవార్త):** తప్పనిసరిగా తెలుగులో మాట్లాడుకోవాలని, తెలుగులోనే సంతకం చేయాలని నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ సూచించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం గైట్ కళాశాల వేదికగా ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలు సందడి చేసి ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. ముఖ్య అతిథి మాట్లాడుతూ మాతృభాష తెలుగును పరిరక్షించాలంటే కేవలం మాటలకే పరిమితం కాకుండా ఈ మహాసభల తర్వాత అందరూ తమ తమ ఇళ్లల్లో తెలుగులోనే మాట్లాడుకోవడం అలవర్చుకోవాలన్నారు. బ్యాంకు ఖాతాలో సంతకం ఎలా ఉన్నా ఇక నుంచి తెలుగులోనే సంతకం చేయాలన్నారు. ప్రతీఒక్కరూ వారిభాష, సంస్కృతి పరిరక్షించుకోవాలన్నారు. పద్యం, అవధానం, కథ, నృత్యం, శిల్పం ఇలా ఎన్నో ప్రక్రియలున్న తెలుగు భాష గురించి సుందర తెలుగు అని తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి పేర్కొన్నారని లా గణేశన్ గుర్తు చేశారు. తమిళనాడులో చాలా ప్రాంతాలు తెలుగు, తమిళం భాషలు మిళితమై ఉన్నాయని, శివకాశి వంటి చోట్ల పూర్తిగా తెలుగే మాట్లాడతారని లా గణేశన్ చెప్పారు. శాంతము లేని సౌఖ్యము లేదు వంటి కృతులు తమిళనాట వినినిస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు. విదేశీ పాలనలో దెబ్బతిన్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పునరుద్ధరించుకోవాలని ఆయన అన్నారు. ఆ దిశగా అడుగులు పడుతున్నాయని ఆయన సోదాహరణంగా వివరించారు. భారత్ అన్ని రంగాల్లో పురోగమిస్తోందని ప్రస్తుతం 5వ స్థానంలో ఉన్న భారత్ 3వ స్థానానికి చేరుతుందన్నారు. ఇందుకోసం మనశక్తి సామర్థ్యాలను వినియోగించాలని ఆయన సూచించారు.

2047 నాటకి భారత్ అద్వితీయ శక్తిగా ఎదగగలదని ఆయన ఆకాంక్షించారు. అంతర్జాతీయ 2వ తెలుగు మహాసభలు ఉవ్వెత్తున ఎగసి అశేషంగా జనం తరలివచ్చి మూడు రోజుల పాటు జరిగిన తెలుగు పండుగకు భాషాభిమానులు కవి పండితులు కళాకారులు విద్యార్థిని విద్యార్థులు నిర్వాహకులు మంత్ర ముగ్ధులయ్యారు.

≫2

# అమరావతే రాజధాని

### జగన్ పాలనతో రాష్ట్రం 30 యేళ్లు వెనక్కి

### 5 కోట్ల ప్రజల కోసమే 'రా ..కదలిరా'

### తిరువూరు సభలో చంద్రబాబు నాయుడు



ఆదివారం తిరువూరులో బహిరంగసభలో మాట్లాడుతున్న చంద్రబాబు

**అమరావతి, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మూడు నెలల తర్వాత అమరావతే రాజధానిగా ఉంటుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. జగన్ అసమర్ధ పాలనతో రాష్ట్రం 30 యేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు.. టిడిపి పరిశ్రమలు తెస్తే జగన్ గంజాయి తెచ్చారని బాబు దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలనుకుంటున్నారని, రాష్ట్రాన్ని కాపాడుకోవటానికి అంతా సిద్ధమవ్వాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం తిరువూరులో టిడిపి-జనసేన సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన 'రా కదలిరా' కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు.. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, త్వరలో టిడిపి-జనసేన మేనిఫెస్టోను ప్రకటించనున్నామని పేర్కొన్నారు. వైఎస్సార్సీ త్వరలో క్లీన్‌బౌల్డ్ అవుతుందని, అందుకే ఆపార్టీని నేతలు వీడుతున్నారని అన్నారు. దుర్గమ్మ, గుణదల మేరీమాత కొలువైన ప్రాంతం కృష్ణాజిల్లా అని అన్నారు. యుగపురుషుడు, తెలుగువారి ఆత్మ గౌరవం అన్న ఎన్టీఆర్‌పుట్టిన గడ్డ ఉమ్మడి కృష్ణా జిల్లా అని అన్నారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య పుట్టిన నేల కృష్ణా జిల్లా అన్నారు కొండపల్లి బొమ్మలు, కూచిపూడికి నిలయం ఈ కృష్ణాజిల్లా తెలుగు జిల్లాల్లో వారసత్వానికి నాంది పలికిందన్నారు.

ప్రపంచంలో తెలుగుజాతి నెంబర్‌వన్‌గా ఉండాలనేది నాఆకాంక్ష అనిఅన్నారు. ప్రపంచంలోనే రాజకీయాలను శాసించేసమయం మన వాళ్లకు వస్తుందన్నారు. గ్లోబల్ లీడర్‌లా తెలుగు వాళ్ల మారటానికినిచ్చెనలా టిడిపి ఉందన్నారు.

≫2

## టిఎంసి షాజహాన్ షేక్‌ను

# అరెస్టుచేయండి

### ఇడి అధికారులపై దాడులపట్ల గవర్నర్ ఆగ్రహం

**కోల్‌కత్తా, జనవరి 7:** ఇడిఅధికారులపై టిఎంసి నాయకులు దాడులుచేయడాన్ని రాష్ట్ర గవర్నర్ సివి ఆనంద్‌బోస్ తీవ్రంగా పరిగణించారు. ఈదాడుల్లో ప్రధాన నిందితుడు అయిన టిఎంసి నాయకుడు షాజహాన్‌షేక్‌ను తక్షణమే అరెస్టుచేయాలని, అంతేకాకుండా ఆతడికి ఉగ్రసంస్థలతో ఉన్న లింకులపై ఆరాతీయాలని ఆదేశాలు జారీచేసారు. గవర్నర్ షాజహాన్‌కు ఉగ్రసంస్థలతో లింకులున్నాయని వ్యాఖ్యలు చేయడంపై టిఎంసి వర్గాలనుంచి మరోపక్క తీవ్ర నిరసన వ్యక్తం అయింది. రాజ్‌భవన్‌నుంచి రాత్రిపొద్దుపోయాక ప్రకటన విడుదలచేసారు. పీస్‌రూమ్‌నుంచి వచ్చిన ఫిరానయదుమేరకు పోలీస్ చీఫ్‌కు గవర్నర్ ఆదేశాలు జారీచేస్తూ ముందు నిందితులను అరెస్టుచేయాలని ఆదేశాలిచ్చారు. పీస్‌రూమ్‌కు వచ్చినఫిర్యాదులో టిఎంసి నాయకుడు షాజహాన్ షేక్‌కు కొందరురాజకీయనేతల మద్దతు ఉన్నదని, మరికొందరు పోలీస్ అధికారుల హస్తం కూడా ఉందన్న ఫిర్యాదును పురస్క

≫2

## లోక్‌సభ ఎన్నికలకు

# ప్రదేశ్ ఎన్నికల కమిటీలు

### కాంగ్రెస్‌లో ఎన్నికల జోష్ షురూ



**న్యూఢిల్లీ, జనవరి 7:** దేశంలో వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికలకోసం కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఎన్నికల కమిటీలను ఏర్పాటు చేసింది. వాటిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, కేరళ, ఛత్తీస్‌ఘర్, హిమాచల్‌ప్రదేశ్ మరికొన్ని ఈశాన్య రాష్ట్రాల్లో వీటిని ఏర్పాటుచేసారు. అలాగే ఈ రాష్ట్రాల్లో రాజకీయ వ్యవహారాల కమిటీలను కూడా ఏర్పాటుచేసారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎన్నికలు జరుగుతున్నందున రాష్ట్రాల్లోప్రదేశ్ ఎన్నికల కమిటీలనియామకాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. నాగాలాండ్, మణిపూర్, త్రిపురరాష్ట్రాల్లో ముందు ఏర్పాటవుతున్నాయి. ఇక మధ్యప్రదేశ్‌లో అయితే రాజకీయ వ్యవహారాల కమిటీ తక్షణమే ఏర్పాటుచేయాలనిసూచించారు.

రాజస్థాన్ పిసిసి చీఫ్ గోవింగ్ సింగ్ దోతాస్రా ఎన్నికలకమిటీ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. మాజీ సిఎం అశోక్‌గెహ్లోత్; మాజీ కేంద్రమంత్రులు సచిన్‌పైలట్, జితేంద్రసింగ్‌లుసభ్యులుగా ఉన్నారు. మహేంద్రజీత్‌షింగ్ మాలవీయ, మోహన్‌ప్రకాస్, సిపిజోషి, హరీష్‌చౌదరి, రామ్‌లాల్‌జాట్, ప్రమోద్ జైన్ భయ్యా, ప్రతాప్‌సింగ్ ఖచరియావాస్, మమతా భూపేష్, భజన్‌లాల్ జాతవ్, మురారి లాల్ మీనా, అశోక్ చాంద్నా, నీరజ్ డాంగి, జుబైర్ ఖాన్, ధీరజ్ గుర్జార్,రాజ్‌కుమార్‌శరన్మ, రోహిత్ బోహ్రా, ఇంద్రా మీనా, దంగర్

≫2

07-01Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:18 AM Page 1





అహ్మదాబాద్‌లో ఆదివారం అంతర్జాతీయ పతంగుల పండుగను ప్రారంభిస్తున్న గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్

# 'తెలుగు'లోనే మాట్లాడాలి

>> శ్రీ రాజరాజ నరేంద్ర, నన్నయ, నారాయణ భట్టు మూడు వేదికలు ఏర్పాటు చేసి నిర్వ హించిన ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కవితా పఠనం, వివిధ సాహితీ ప్రక్రియలపై సదస్సులు ఆకట్టుకున్నాయి. తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాల నుండి తెలుగు వారు ఈ సభలకు హాజరయ్యారు. చివరిరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీ రాజరాజ నరేంద్ర వేదిక అలరించింది. వివిధ స్కూల్స్ విద్యార్ధులు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. మధ్యాహ్నం ప్రారంభమైన ముగింపు సభకు నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, యు దుర్గాప్రసాదరావు, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గంథి భవానీ ప్రసాద్, విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ స్వాగతం పలికి నిర్వహించిన ఈ సభకు చైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ చైతన్యరాజు అధ్యక్షత వహించారు. ఏపి ఎలక్ట్రానిక్ మీడియాసలహాదారు, సినీ నటుడు ఆలీ, మంత్రి మేరుగ నాగార్జున, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీ ఇల్లా వెంకటేశ్వరరావు, రెబల్ స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి, బిజెపి పూర్వ జాతీయ కార్యవర్గ సభ్యురాలు కలికివాయి సుజాతరావు, సినీ గేయరచయిత జొన్నవిత్తల రామలింగేశ్వరరావు, నన్నయ యూనివర్సిటీ విసి ఆచార్య కె పద్మరాజు, తదితరులు అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ తెలుగు మహాసభలను ఇంతటి ఘనంగా నిర్వ హిస్తూ ఒకే వేదికపైకి మహామహులను తీసుకువచ్చి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల ఛైర్మన్ చైతన్యరాజులను ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు వేదాంతం రాధేశ్యాం, ఉప్పులేటి శ్యామల దేవి, ఎన్.టి.ఆర్ ప్రేమ్ స్వరూప్‌లకు నాగాలాండ్ గవర్నర్‌లా గణేశన్ చేతులమీదుగా పురస్కారాలు అందజేశారు. విజయవాడ ఛైర్పర్సన్ వల సాని అంజనేయులు, విహెచ్‌పి నాయకులు తలుపర్తి కృష్ణమూర్తి, శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ అధినేత రావిపాటి మదన గోపాలస్వామి, అలాగే డాక్టర్ అనసూరి పద్మలత, డాక్టర్ శ్రీనివాస్ దంపతులకు కృతజ్ఞతాంజలి సత్కారాలు చేశారు.

**డాక్టర్ చైతన్యరాజుకు 'అభినవ రాజరాజ నరేంద్ర' బిరుదుతో సత్కారం**

డాక్టర్ చైతన్య రాజును గజమాలతో, భారీ ప్రశంసా పత్రంతో నాగాలాండ్ గవర్నర్‌లా గణేశన్ చేతుల మీదుగా అభినవ రాజరాజ నరేంద్ర బిరుదుతో డాక్టర్ గజల్ శ్రీనివాస్ సత్కరించారు. రవివర్మ, శశివర్మ, మంతెన కేశవరాజు, సత్యనారాయణ రాజు మాస్టారు, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ ముఖ్య సలహాదారు కె. రామ్‌ప్రసాద్, తెలుగు మహాసభల సమన్వయ కర్త సునంద రమేష్, శతావధాని కడిమెళ్ళ వరప్రసాద్, ధవేజీ, కోట్ల కనకేశ్వరరావు, అపుస్మ అధ్యక్షుడు సుంకవల్లి మురళి, సుమేధ రాజు, ఆకుల ప్రకాష్, బర్ల సత్యనారాయణ, తీగల రాజా, నటుడు గౌతమ్ రాజు, సత్యనారాయణ రాజు మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ రుణాలు

>> సాయ పనిముట్లను అందించామన్నారు,యంత్రాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.పనిముట్ల కోసం సహకార సంఘాల ద్వారా రుణాలు అందిస్తామన్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు చేపడుతున్న క్రమంలో సాగుపద్ధతులకు సంబంధించి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.వ్యవసాయ పరికరాల కొనుగోలు కోసం రైతులకు ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా అవసరమైన రాయితీ రుణాలను అందిస్తుందన్నారు.ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ఈ రైతు ప్రయోజిత సదుపాయంపై జగన్ అధికారులకు మరి కొన్ని మార్గదర్శకాలను జారీ చేసారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన ఆయా వ్యవసాయ ఉపకరణ పనిముట్లను సహకార సంఘాల ద్వారా రైతులకు అందుబాటులోకి వస్తాయనే అంశంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు.గత ప్రభుత్వాలు వ్యవసాయ పనిముట్లుకు సంబంధించి ఎటువంటి విధానాలు అవలంభించాయో,ఇప్పుడు మనం ఎలాంటి వెసులుబాటు కల్పించామో రైతులకు తెలియవలసి ఉందన్నారు.పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వాతావరణం ఎలా ఉంటుందని తెలియజెప్పే పరిస్థితులు ఏర్పడతాయన్నారు.వీటన్నింటి మీద నిరంతరం సమాచారం ఇచ్చే కార్యక్రమం ఈ చానెల్ అన్నారు.ఇది కాక రైతులకు ప్రత్యేకంగా సందేహాలు తలెత్తిన సందర్భంలో అందుకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు వీలుగా 155251 టోల్ ఫ్రీ నెంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. రైతు భరోసా కేంద్రాల్లోనే రైతులు ఏవైనా సందేహాలుంటే మన సైంటిస్ట్‌లతో ఇంటరాక్టివ్ పద్ధతిలో కూడా సందేహాలు తీర్చడానికి ఒక వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేయాల్సిందిగా వ్యవసాయశాఖా మంత్రికి,వ్యవసాయశాఖ కార్యదర్శికి సూచించినట్లు తెలిపారు.సహకారరంగం ద్వారా యంత్ర పరికరాలు అందిస్తామన్నారు.ఇవన్ని కూడా రాబోయే రోజుల్లో ఆర్బీకె కేంద్రాలను విప్లవాత్మకంగా రైతులకు ఇంకా దగ్గరగా,ఇంకా ఎక్కువగా ఉపయోగపడే విధంగా తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. రైతుభరోసా కేంద్రాలు,బహుళార్ధక కేంద్రాలకు సంబంధించి, వ్యవసాయంలో సాగు అవసరాలు, పంటకోత, నూర్పిడి తదితరంశాలకు సంబంధించి సిఎం జగన్ అధికారులకు కొన్ని మౌలికాదేశాలు జారీ చేసారు.తాజాగా అమలులోకి తీసుకుని వచ్చిన రైతుభరోసా ఛానల్,స్మార్ట్‌టీవి వ్యవస్థ,రబీ,ఖరీఫ్‌లకు సంబంధించి ప్రభుత్వం తాజాగా చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి అధికారులకు సిఎం జగన్ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసారు.మనం చేపడుతున్న ప్రతి కార్యక్రమం కార్యచరణలో ప్రయోజనకరమైన ఫలితాలు సాధించాలన్నారు. అందువలన క్షేత్రస్థాయి నుంచి ఆయా కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ ఉండాలన్నారు.వ్యవసాయ సహాయకులు, విస్తరణాధికారులు, వ్యవసాయాధికారులు ఈ అంశంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు,వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు ఇందుకు సంబందించి అప్డేట్ సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు.రాష్ట్ర ఆర్ధిక వ్యవస్థలో ముఖ్యమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో రైతులకు దేశ చరిత్రలో ఎన్నడులేని రీతిలో అనేక ప్రోత్సహకాలను,పథకాలను,సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు స్పష్టం చేసారు.వ్యవసాయాన్ని రైతులకు అత్యంత లాభసాటి మార్చాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు,వ్యవసాయఉత్పత్తిదారుల సంఘాలు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 40శాతం రాయితీలపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందిదన్నారు. వ్యవసాయ పనిముట్లు విలువలో 10శాతం నిధులను ఆయా సహకార సంఘాలు సమకూర్చుకుంటే,బ్యాంకులు 50శాతం రుణాన్ని అందజేస్తాయన్నారు.,మిగిలిన 40శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ఆర్ధిక సహకారంతో ఈ సంఘాలు పరికరాలను సమకూర్చుకునే వెసులుబాటు కల్పించామన్నారు..ఈ సదుపాయానికి సంబంధించిన మార్గదర్శకాలను రైతులకు వివరించే బాధ్యతలను క్షేత్రస్థాయి నుంచి అధికారులు బాధ్యతగా స్వీకరించాలన్నారు,

# ప్రదేశ్ ఎన్నికల కమిటీలు

>> రామ్ గేదర్; శిమ్లాదేవినాయక్, లలిత్ యాదవ్‌లు కూడా రాజస్థాన్ కమిటీలో ఉన్నారు. ఇక యూత్‌కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షుడు, సేవాదళ్ ఛీఫ్ ఆర్గనైజర్; ప్రదేశహ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కూడా సభ్యులుగా ఉంటారు. కేరళ ఎన్నికల కమిటీకి కె.సుధాకరణను నియమించారు. వారితోపాటు ఎకె ఆంటోని, కెసి వేణుగోపాల్, రమేష్ చెన్నితలా, వాయలార్‌రవి, విడి సతీశన్, కె.సరేష్, శశిథరూర్, ముళ్లపల్లి రామచంద్రన్ తదితరులు ఉంటారు. ఇక హిమాచల్‌ప్రదేశ్‌పరంగా చూస్తే పిసిసి చీఫ్‌ప్రతిభాసింగ్ ఛైర్మన్‌గాను, ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు, డిప్యూటీ ముకేష్ అగ్నిహోత్రి, సీనియర్‌నాయకులు ఆనంద్‌శర్మ, విప్లోవ్ ఠాకూర్, ఆశాకుమారి, రామ్‌లాల్ ఠాకూర్, ఠాకూర్‌కౌల్‌సింగ్, ధనిరామ్ శాండిల్, చందర్ కుమార్ వంటివారున్నారు. ఇక మధ్యప్రదేశ్‌కు జితుపట్వారి ఛీఫ్‌గాను, దిగ్విజయ్‌సింగ్, వివేక్‌ఠంకా, సురేష్ పచౌరి, కాంతిలాల్ భూరియా, మాజీ సీఎం కమల్‌నాథ్‌లు సభ్యులుగా ఉంటారు. మధ్యప్రదేశ్ రాజకీయ వనయవహారాల కమిటీకి జితేందర్‌సింగ్ ఇన్‌ఛార్జిగా ఉంటారు. ఛత్తీస్‌ఘర్‌కు పిసిసిచీఫ్ దీపక్‌రాజ్ బైజ్‌నున నియమించారు. భూపేష్‌భాగెల్, మాజీ డిప్యూటీ టిఎస్ సింగ్‌దేవ్‌లు సభునయలుగా ఉంటారు. మణిపూర్‌లో మేఘ చంద్ర సింగ్‌ను ఎన్నికల కమిటీకి నియమిస్తారు. ముఖ్యమంత్రి ఇబోబిసింగ్, మాజీ డిప్యూటీ గైకాంగంమ్‌లు సభ్యులుగా ఉంటారు. నాగాలాండ్‌కు సుపాంగ్‌మరెనెన్ జమిర్‌ను నియ మించయారు. ఆశీశ్‌కుమార్‌సాహా, త్రిపుర ఎన్నికల కమిటీ చీఫ్‌గా వ్యవహరిస్తారు.



ఆదివారం బూరుగుపూడి సామాజిక సాధికార యాత్రకు అసంఖ్యాకంగా హాజరైన జనసందోహం

# సిఎం జగన్‌తోనే సాధ్యం

>> విశ్వరూప్, బాపట్ల ఎంపి నందిగం సురేష్, సినీనటుడు ఆలీ, పిల్లి సుభాష్ చంద్రబోస్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు. రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 తర్వాత స్వర్ణ యుగంగా పాలన సాగుతుందని అనేక సంక్షేమ పథకాల ద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రాజకీయంగా ఆర్థికంగా చేయూతనిచ్చిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల్లో నూరుశాతం హామీలు అమలు చేసిన ఘనత వైఎస్ఆర్‌సిపి పార్టీదేనన్నారు. దీనికి తోడు వెనుకబడిన వర్గాలను చట్ట సభలకు పంపించిన ఘనత కూడా జగనన్న ప్రభుత్వందేనని అన్నారు. హోంశాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయానికి పెద్దపీట వేసి నేరాలను అదుపులోకి తీసుకువచ్చి మహిళల కోసం నూతన చట్టాలను ఆవిష్కరించిన ప్రభుత్వం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అన్నారు. బాపట్ల ఎంపి నందిగం సురేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ భూస్థాపితం కాబోతున్నాయని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని మరికొద్ది రోజుల్లో జరగబోయే ఎన్నికల ద్వారా తిరిగి జగన్ మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమం సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు తిరిగి కొనసాగాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరిగి ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు చిరకాల కోరిక అయిన సీతానగరం రాజమహేంద్రవరం రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మిస్తున్నామని గత పాలకులు నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తే 1100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు, మరో పదకొండు వందల కోట్లకు పైగా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా 91 కోట్ల రూపాయలతో తొర్రిగడ్డ రివర్స్ పంపించి నిర్మిస్తున్నామని, 215 కోట్ల రూపాయలతో అందిస్తున్నామని మన ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధి ఎన్నడూ జరగలేదని అన్నారు. తాము తమ కుటుంబం కేవలం ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పూర్తి స్థాయిలో పని చేస్తున్నామని స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన రావు పేరును చిరస్థాయిగా నిలిచిపోయే కార్యక్రమాలు మాత్రమే తాము చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పాలకమండలి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, నియోజకవర్గ వ్యాప్తంగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# షాజహాన్ షేక్‌ను అరెస్టుచేయండి

>> రించుకుని తక్షణమే అరెస్టుచేసి విచారణ చేయాలని ఆదేశాలు జారీచేసారు. షాజహాన్‌షేక్ బహుశా సరిహద్దులుదాటిపోయి ఉంటాడని, ఉగ్ర వాదులతో సంబంధాలుకూడా ఉండి ఉండ వచ్చని తక్షణమే విచారణచేయాలని కోరారు. గవర్నర్ ప్రకటనపై టిఎంసి ప్రతినిధి కునాల్‌ఘోష్ స్పందించారు. గవర్నర్ వ్యాఖ్యలకు ఆధారాలు లేవని రాజ్యాంగంప్రకారం గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి చర్యలు చేపట్టాల్సి ఉంటుందని, ఎలాంటి సమగ్ర ఆధారాలు,సాక్ష్యం లేకుండా గవర్నర్ ఇలాంటి వ్యాఖ్యలుచేయడం ఏమిటని, రాష్ట్రప్రభుత్వానికి సమాంతరప్రభుత్వం నడుపుతున్నారని ఆరోపించారు. ఇడి అధికారులపై దాడి కేసుకు సంబంధించి బెంగాల్‌లో టిఎంసి నాయకులు, కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. రేషన్‌పంపిణీ కుంభకోణంలో వారు చేసిన దాడులకు సంబంధించి ఈ ఫిర్యాదునమోదయింది. నిర్బంధంగా చొరబడటం, దౌర్జన్యం, దొంగతనం వంటి అభియోగాలునమోదుచేసారు. అలాగే ఈడీ అధికారులు కూడా షాజహాన్‌పై లుకౌట్ నోటీసులు ఝూరీచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 08-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
ద్వాదశి రా.12.00, అనూరాధ రా.10.02
వ.రా.3.26-4.59,దు.మ.12.43-1.28
2) మ.2.57-3.42, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం - ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** పట్టుదలతో కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. నూతన వాహన యోగం.

**మిథునం :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. వస్తు కొనుగోలు.

**కర్కాటకం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం :** రుణ బాధలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు

**కన్య :** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ఆస్తి వివాదాలు తీరుతాయి.

**తుల :** విద్యార్థులు నూతన విద్యావకాశాలు పొందుతారు. ఆర్థికపరంగా బాగుంటుంది.

**వృశ్చికం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం బాగుంటుంది.

**ధనుస్సు :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. దైవదర్శనం.

**మకరం :** విలువైన, వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కుంభం :** చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. నూతన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 3 నెలల తరువాతే నిర్ణయం

>> ఆందోళన చేస్తున్నారు.వారి ఆందోళన నేపథ్యంలో వారితో నాలుగు ధపాలు చర చలు జరిపింది.సమస్యలు పూర్తి పరిష్కరించేంత వరకు తాము ఆందోళన ఆపే పనిలేదని అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో ఆందోళనను తీవ్రతరం చేసారు.వారిని ప్రభుత్వం ఈ నెల 5వరకు విధులుల్లో చేరాలని గడువునిస్తూ నోటీసులు జారీ చేసింది.జిల్లా కలెక్టర్లు ద్వారా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తకు నోటీసులు అందుకున్నారు.వారి డిమాండ్లన్నింటిని దాదాపుగా ప్రభుత్వం పరిష్కరించిందని,వేతం పెంపు అంశంపై సంక్రాంతి తరువాత ప్రభుత్వం మరో పర్యాయం చర్చలు జరుపుతుందని ప్రభుత్వం వెల్లడించింది. అంగన్ వాడిలకు సమ్మె కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను నోటీసుల్లో వివరించింది.గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని రీతిలో వారికి సదుపాయాలు,ప్రయోజనాలు కల్పించినా సమ్మె పేరిట పేద వర్గాలకు ఇబ్బంది కలిగించడం సరికాదని స్పష్టం చేసింది.

# అమరావతే రాజధాని

>> 25 ఏళ్లకు ముందు తాను తెచ్చిన ఐటీ పిల్లలకు ఆయుధంగా మారిందన్నారు. మరోవైపు అమరావతి వెలవెల పోవటానికి కారణం జగన్ రివర్స్ పాలన అని అన్నారు. రాష్ట్రాన్ని 30 ఏళ్ల వెనక్కితీసుకెళ్లారన్నారు.. రాష్ట్రాన్ని కాపాడుకోవటం కోసం రా..కదలిరా.. కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.ఇది మాకోసంకాదు. 5కోట్ల ప్రజల కోసం పిలుపునిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

**జగన్ ప్రభుత్వాన్ని బ్లాక్‌లిస్టులో పెట్టిన కాంట్రాక్టర్లు:**

డయాఫ్రంవాల్ ఎక్కడ ఉందో ఆ మంత్రికి తెలియదని, కాఫర్‌డ్యాం మధ్యలో నీళ్లు వదిలిపెడుతున్నారన్నారు. గైడ్‌బండ్ కుంగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.. పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని అన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తయి ఉంటే ఈ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందిచేవాళ్లని అన్నారు.. ప్రాజెక్టుల్లోకాదు కనీసం కాలువల్లో పూడిక కూడ తీయలేక పోయారన్నారు. కాంట్రాక్టర్ పనిచేయక పోతే ప్రభుత్వం బ్లాక్ లిస్టులో పెడుతుందని, కానీ నేడు కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెడుతున్నారని తెలిపారు.

**చింతలపూడి ఎత్తిపోతలను పూర్తిచేసే బాధ్యత మాది:**

చింతలపూడి ఎత్తిపోతలను పూర్తిచేస్తే 36వేల ఎకరాలకు నీళ్లు వచ్చేవని, రూ,4,900 కోట్లతో ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తే కృష్ణాజిల్లాల్లో నందిగామ, మైలవరం, నూజివీడు, జగ్గయ్యపేటలకు నీళ్లు తీసుకుపోవచ్చన్నారు.. రూ,3,400 కోట్లు ఖర్చుపెట్టామని, ఈ ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత మేం తీసుకుంటామన్నారు. సాగునీరు రావాలన్నా, రైతు జీవితం బాగుకావాలన్నా టిడిపి-జనసేన ప్రభుత్వం రావాలన్నారు.

**మన రాజధాని అమరావతి:**

అమరావతి రాజధానిని నిర్వీర్యంచేశారని, సాక్షాత్తూ ప్రధానమంత్రి మోడీ వచ్చి రాజధానికి ఫౌండేషన్ వేశారన్నారు.. ఎన్నికలకుముందు రాజధాని ఇక్కడే ఉంటుందని జగన్‌చెప్పారని, కానీ ఇపుడు నమ్మక ద్రోహం చేశారన్నారు.

రాజధానికి ఎక్కువ ఖర్చు, ముంపునకు గురి అవుతుంది.. అంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు.. రాజధానివస్తే మరో సైబరా బాద్ అయిఉండేదన్నారు. 5 యేళ్లు రాజధాని లేకుండా చేసిన సిఎం జగన్ అని పేర్కొన్నారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలుచేసి వైజాగ్‌వెళ్లిపోతానంటే ఎక్కడికి వెళ్లటా నికి వీళ్లేదని కోర్టు మొట్టికాయలు వేసిందన్నారు.. రూ.500కోట్ల ప్రజా ధనంతో రుషికొండకు బోడి గుండు కొట్టారని, మళ్లీ రాజధాని అమరావతిగానే ఉంటుందన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ.. కార్యక్రమంతో సూపర్‌సిక్స్‌ను తీసుకొస్తున్నామని తెలిపారు. డ్వాక్రాసంఘాలను టిడిపి పెట్టిందని, మహిళలకు అనేక పథకాలను అమలుచేయటం జరిగిందన్నారు. 'మహాలక్ష్మి'ద్వారా నెలకు రూ.1500 ఎంతమంది మహిళలు ఉంటే అందరికీ ఇచ్చే బాధ్యతమాదని, 'తల్లికివందనం' కింద పిల్లలందరికీ రూ.15వేలుచొప్పున ఇస్తామన్నారు. ఏడాదికి 3 సిలెండర్లు, ఆర్టీసీ బసుస్సుల్లో మహిళలు ఎక్కడికి పోవాలన్నా ఉచితరవాణా కల్పిస్తామన్నారు.. 5ఏళ్లల్లో ప్రభుత్వంలోగానీ, ప్రైవేటులోగానీ 20 లక్షల ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మాది.. అని అన్నారు. ఎక్కడ ఉంటే అక్కడే పనిచేసే విధంగా వర్క్‌ఫ్రం తీసుకొస్తామన్నారు.మీకు ఉద్యోగం వచ్చే వరకు రూ.3వేలు ఇస్తామని, 'అన్నదాత' కింద రైతులకు రూ.20వేలు ఏడాదికి ఇచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:07/01/24

| DAY - SINGAM SERIES Dr No:220 | DAY - KUIL SERIES Dr No:220 |
|---|---|
| 1st Prize Rs.100000/- 912647 | 1st Prize Rs.100000/- 123881 |
| 2nd Prize Rs.7000/- 37621 | 2nd Prize Rs.7000/- 57641 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12428 14334 24482 29848 45566 | 00674 11959 30355 36493 37635 |
| 76052 76061 79327 85280 95878 | 51866 68043 68451 73814 81585 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1901 2036 4390 5441 6396 6856 8218 | 0394 0539 0970 3206 3331 6754 7542 |
| 8231 9725 9778 | 7576 8001 9831 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0174 1304 1817 2308 3028 3551 3806 | 1856 2261 2607 3571 3671 3905 4978 |
| 5797 8121 8358 | 6162 6553 8429 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0026 1859 3037 4600 6491 8224 9534 | 0146 0942 2421 3628 5171 7157 8765 |
| 0037 1898 3112 4700 6498 8299 9718 | 0161 0999 2443 3636 5443 7361 8791 |
| 0114 2033 3139 4818 6750 8594 9754 | 0249 1046 2498 3680 5586 7379 9066 |
| 0365 2096 3170 4936 6757 8761 9793 | 0285 1047 2639 4271 5650 7529 9089 |
| 0462 2263 3334 5247 6779 8787 9798 | 0461 1179 2737 4303 5659 7621 9258 |
| 0497 2272 3553 5363 6947 8854 9827 | 0475 1200 2754 4337 6029 8065 9276 |
| 0562 2418 3581 5614 7177 9171 9833 | 0493 1353 2951 4381 6051 8099 9346 |
| 0618 2471 3951 5622 7500 9237 9860 | 0513 1608 3047 4402 6057 8128 9415 |
| 0806 2591 3995 5967 7577 9277 9896 | 0537 1644 3132 4405 6253 8173 9528 |
| 0860 2707 4000 5990 7644 9350 9920 | 0654 1668 3249 4505 6363 8265 9863 |
| 0911 2720 4070 6053 7704 9362 | 0685 1732 3296 4745 6554 8314 |
| 0962 2775 4164 6155 7825 9385 | 0701 1774 3298 4805 6579 8434 |
| 1214 2795 4308 6366 8004 9421 | 0773 1792 3504 4831 6638 8522 |
| 1291 2960 4532 6394 8010 9507 | 0802 2005 3514 4843 6706 8620 |
| 1301 3033 4541 6404 8140 9522 | 0926 2278 3601 4888 6953 8668 |

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:07/01/24

| DAY - ROSA SERIES Dr No:220 | DAY - DEAR SERIES Dr No:220 |
|---|---|
| 1st Prize Rs.100000/- 473571 | 1st Prize Rs.100000/- 537960 |
| 2nd Prize Rs.7000/- 45852 | 2nd Prize Rs.7000/- 33835 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15451 20480 30043 38439 42297 | 13627 21144 30166 38023 49033 |
| 52809 65465 69845 85639 95256 | 50973 73381 83664 86376 93856 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1766 1792 2007 2390 3790 5157 5321 | 1886 5098 5808 6008 6009 6526 7161 |
| 6665 7638 8353 | 7274 8357 8804 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3480 3688 4005 4083 6266 7159 7793 | 0427 2763 3054 4622 4856 6167 6580 |
| 9037 9372 9617 | 8447 8549 8947 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 1243 3101 4580 6362 8406 9335 | 0107 1739 2765 4628 6207 7804 8944 |
| 0086 1246 3202 4629 6495 8528 9375 | 0252 1771 2778 4689 6237 7855 8952 |
| 0224 1370 3383 4641 6598 8597 9393 | 0334 1791 2868 4699 6313 7933 8989 |
| 0281 1385 3605 4667 6605 8643 9399 | 0354 1796 2903 4853 6420 8042 9230 |
| 0328 1445 3644 4758 7085 8743 9457 | 0366 2037 2952 5041 6504 8153 9258 |
| 0380 1459 3745 4767 7423 8745 9745 | 0419 2234 3064 5094 6518 8183 9285 |
| 0567 1526 3785 4928 7451 8809 9799 | 0667 2281 3171 5393 6647 8189 9308 |
| 0883 1976 3912 5291 7684 8881 9832 | 0832 2295 3448 5403 6899 8388 9458 |
| 0930 2246 3970 5708 7705 8964 9943 | 1110 2335 3606 5535 7120 8394 9701 |
| 0944 2267 4094 5928 7764 9113 9990 | 1118 2338 3678 5670 7160 8502 9802 |
| 0970 2719 4102 6205 7834 9127 | 1128 2347 3891 5708 7232 8711 |
| 1119 2779 4127 6225 8076 9142 | 1380 2378 3960 5753 7243 8800 |
| 1137 2865 4496 6242 8152 9241 | 1389 2469 4019 5936 7553 8806 |
| 1143 2874 4532 6279 8156 9296 | 1556 2565 4161 6084 7603 8819 |
| 1156 2997 4564 6300 8195 9312 | 1706 2687 4435 6114 7613 8861 |

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:07/01/24

| DAY - THANGAM SERIES Dr No:220 | DAY - VAIRAM SERIES Dr No:79 |
|---|---|
| 1st Prize Rs.100000/- 213173 | 1st Prize Rs.50000/- 768339 |
| 2nd Prize Rs.7000/- 18161 | 2nd Prize Rs.7000/- 34136 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05661 08919 20735 32668 41570 | 14937 26485 38994 43652 48962 |
| 43296 55591 63522 67284 94501 | 51658 59572 71934 91916 96890 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0010 0535 1541 1709 3391 3979 4162 | 0250 6646 6761 6939 8169 8734 9157 |
| 7958 9096 9823 | 9404 9650 9788 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0100 0623 2192 2474 4193 4562 6618 | 1955 2290 2751 4093 4784 4802 6103 |
| 7479 7686 9913 | 6200 7783 9721 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1763 3355 5437 6401 7639 9062 | 0272 1139 2167 3565 5225 6732 9285 |
| 0131 1784 3590 5522 6409 7668 9198 | 0301 1156 2356 3575 5341 6916 9355 |
| 0188 1821 3750 5606 6480 7895 9269 | 0391 1256 2357 3587 5578 7047 9412 |
| 0513 1956 3782 5649 6517 7913 9273 | 0392 1274 2485 3596 5630 7065 9413 |
| 0600 2027 3911 5733 6538 7919 9312 | 0412 1280 2577 3632 5702 7135 9440 |
| 0621 2031 4091 5859 6591 7995 9358 | 0458 1357 2601 3911 5745 7504 9494 |
| 0812 2077 4279 5894 6651 8019 9608 | 0461 1618 2733 4025 6024 7930 9779 |
| 0958 2728 4369 5988 6657 8042 9691 | 0475 1679 2884 4337 6028 8150 9855 |
| 1020 2741 4376 5992 6667 8303 9866 | 0483 1823 3008 4381 6283 8224 9869 |
| 1049 2799 4991 6031 6692 8363 9968 | 0540 1936 3078 4383 6331 8289 9885 |
| 1158 3073 5025 6181 6736 8518 | 0628 1953 3093 4517 6363 8560 |
| 1355 3152 5054 6264 6748 8563 | 0824 1972 3230 4605 6419 8567 |
| 1556 3160 5091 6329 6963 8771 | 0830 2018 3235 4616 6559 8579 |
| 1734 3184 5178 6335 7082 8787 | 0864 2023 3304 5175 6580 8877 |
| 1760 3327 5277 6393 7216 8906 | 1133 2138 3477 5217 6653 9218 |

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:07/01/24

| DAY - NALLANERAM SERIES Dr No:220 | DAY - MANI SERIES Dr No:79 |
|---|---|
| 1st Prize Rs.50000/- 329136 | 1st Prize Rs.50000/- 843187 |
| 2nd Prize Rs.7000/- 74152 | 2nd Prize Rs.7000/- 17220 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 24316 27848 30322 32789 36969 | 04599 13775 17611 30768 64972 |
| 38953 45469 63471 87354 93706 | 74658 79715 82073 89152 90347 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0138 0513 0806 2967 3017 3106 3953 | 0809 3389 5024 6489 7387 7555 7992 |
| 4568 5613 8501 | 8319 8465 9699 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1462 2130 2465 3242 4528 6404 6806 | 0172 0824 1360 1774 2928 3922 4566 |
| 7291 7323 7654 | 6115 6621 7715 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0074 1885 3695 5232 6158 7843 8919 | 0088 1967 3743 4898 6168 7393 8992 |
| 0136 1887 3847 5393 6192 7936 9128 | 0119 2039 3745 5007 6335 7400 9018 |
| 0508 2167 3976 5443 6255 8083 9230 | 0644 2196 3886 5044 6483 7463 9091 |
| 0528 2254 4123 5498 6300 8144 9396 | 0717 2242 3966 5165 6521 7508 9239 |
| 0595 2419 4137 5545 6342 8306 9652 | 0842 2297 4133 5243 6541 7767 9361 |
| 0826 2466 4196 5744 6464 8354 9669 | 0900 2360 4162 5268 6579 7991 9572 |
| 1157 2504 4219 5792 6493 8577 9757 | 1063 2605 4242 5382 6634 8199 9788 |
| 1274 2557 4222 5852 6556 8599 9765 | 1236 2667 4246 5565 6827 8208 9860 |
| 1345 2681 4255 5877 6861 8615 9912 | 1349 2774 4274 5572 6845 8273 9863 |
| 1402 2709 4631 5897 7056 8707 9983 | 1385 3080 4297 5595 6951 8467 9922 |
| 1405 2835 4662 5930 7367 8737 | 1615 3135 4409 5811 7052 8605 |
| 1620 3166 4775 5943 7539 8771 | 1799 3173 4438 5818 7191 8737 |
| 1647 3316 4933 6029 7628 8788 | 1805 3204 4669 5998 7248 8863 |
| 1697 3322 4999 6065 7645 8806 | 1844 3705 4740 6004 7301 8940 |
| 1859 3613 5210 6151 7691 8819 | 1893 3740 4775 6096 7375 8984 |

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:07/01/24

| DAY - KUMARAN SERIES Dr No:220 | DAY - VISHNU SERIES Dr No:220 |
|---|---|
| 1st Prize Rs.50000/- 658792 | 1st Prize Rs.50000/- 752177 |
| 2nd Prize Rs.7000/- 54244 | 2nd Prize Rs.7000/- 32900 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22900 33939 56694 85865 86640 | 03533 07240 26035 32169 33325 |
| 89218 93227 93254 95581 96286 | 56303 64566 67146 91412 97047 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0085 0625 1644 2129 2611 3958 4824 | 1382 1607 2541 3163 3546 4449 6041 |
| 6588 7418 9324 | 8085 8668 8733 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0353 0458 1187 1235 4062 5909 6145 | 0799 0835 3256 4478 5203 5564 6731 |
| 6492 8567 9431 | 8882 9174 9328 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1166 2764 4127 4751 6701 8577 | 0078 1306 3575 5033 6459 7579 8909 |
| 0203 1190 2777 4153 5038 7010 8591 | 0154 1574 3591 5164 6573 7613 9063 |
| 0334 1342 2956 4199 5057 7195 8794 | 0167 1596 3593 5306 6703 7639 9318 |
| 0364 1345 3051 4241 5113 7257 9052 | 0251 1795 3760 5353 6821 7910 9371 |
| 0379 1346 3262 4257 5398 7297 9064 | 0312 1824 3879 5464 6864 8127 9399 |
| 0397 1411 3359 4320 5421 7441 9433 | 0475 1881 3882 5498 6944 8133 9606 |
| 0454 1688 3530 4361 5444 7516 9580 | 0507 1908 3973 5557 6966 8189 9649 |
| 0516 1715 3614 4367 5501 7682 9800 | 0519 2069 4168 5686 6979 8301 9709 |
| 0553 1740 3827 4409 5641 7730 9827 | 0594 2190 4238 5738 7070 8303 9827 |
| 0663 2109 3848 4624 5645 8111 9928 | 0816 2519 4339 5928 7078 8389 9857 |
| 0982 2122 3876 4625 5681 8192 | 0884 2860 4479 5958 7286 8480 |
| 1003 2189 3904 4684 5841 8251 | 1060 3019 4554 6140 7295 8499 |
| 1019 2288 3951 4722 5847 8420 | 1205 3051 4638 6182 7321 8591 |
| 1082 2300 3976 4734 5900 8431 | 1226 3077 4646 6393 7497 8614 |
| 1140 2498 4107 4742 6065 8445 | 1243 3327 4899 6447 7522 8763 |

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:07/01/24

| SWARNALAXMI SERIES Dr No:220 | DAY - LION SERIES Dr No:79 |
|---|---|
| 1st Prize Rs.50000/- 169613 | 1st Prize Rs.50000/- 824165 |
| 2nd Prize Rs.7000/- 71642 | 2nd Prize Rs.7000/- 35961 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14487 14968 25893 36924 47849 | 13471 24391 35549 46782 57463 |
| 58628 69128 71311 82562 93526 | 68668 79605 79811 81414 92930 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3139 5040 5104 5622 6018 6759 6950 | 0598 1756 1980 4177 4273 4947 5330 |
| 7176 9197 9820 | 5690 8036 8916 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0353 0568 1548 2769 4137 5580 6159 | 0434 0456 1722 2937 5894 6082 6308 |
| 6792 8325 8842 | 7629 8502 8516 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1363 3024 4585 5699 7474 8840 | 0060 1666 2982 4597 6184 7592 8571 |
| 0140 1634 3254 4616 5833 7551 8926 | 0171 1745 3037 4708 6237 7667 8674 |
| 0218 1661 3409 4705 5942 7612 8947 | 0194 1751 3181 4772 6275 7685 8981 |
| 0359 1728 3646 4922 5950 7617 9289 | 0325 1976 3267 4886 6302 7686 9070 |
| 0720 2017 3656 5039 6248 7714 9399 | 0335 2078 3590 4955 6426 7687 9120 |
| 0756 2109 3697 5089 6398 7734 9404 | 0396 2351 3683 5035 6500 7741 9308 |
| 0815 2158 3860 5216 6479 7787 9627 | 0405 2358 3806 5195 6642 7743 9489 |
| 1015 2250 4135 5259 6620 8026 9715 | 0467 2363 3875 5242 6873 7780 9712 |
| 1024 2433 4213 5260 6897 8052 9716 | 0547 2414 3997 5453 6977 7887 9713 |
| 1055 2471 4244 5294 7102 8226 9973 | 0730 2551 4096 5507 7006 8100 9765 |
| 1155 2514 4282 5407 7120 8243 | 0772 2610 4194 5520 7011 8212 |
| 1179 2515 4372 5411 7150 8406 | 0806 2622 4255 5633 7112 8260 |
| 1187 2784 4383 5478 7317 8427 | 1003 2628 4462 5844 7375 8286 |
| 1278 2982 4472 5500 7433 8435 | 1057 2669 4581 5849 7402 8301 |
| 1332 3009 4562 5664 7453 8629 | 1178 2924 4582 6103 7541 8495 |

08-01Pg3exHMNWJQE:Layout 1 1/1/02 5:50 AM Page 1



# దేశానికే తలమానికం అంబేద్కర్ విగ్రహం

### 19న అంబేద్కర్ స్మృతివనాన్ని ప్రారంభించనున్న సిఎం

### దాదాపు రూ.400 కోట్లతో 20 ఎకరాల విశాల ప్రాంగణంలో నిర్మాణం

### రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్



ఆదివారం మీడియాతో విక్టర్ ప్రసాద్

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దేశంలోనే అతి ఎత్తైన 125 అడుగుల డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దేశానికి తలమానికంగా నిలవనున్నదని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, విజయవాడలోని తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు రూ.400 కోట్లతో స్వరాజ్యమైదానంలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఈక్వాలిటీ ఆఫ్ లిబర్టీగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని బడుగు, బలహీన వర్గాలవారు అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విజయవాడకే సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతి ఒక్కరూ కుల, మత పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన ఆకాంక్షించారు. అంబేద్కర్ భావజాలంతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ అందరివాడైన అంబేద్కర్ స్మృతివనాన్ని అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరినీ ఆకర్షించేలా అంబేద్కర్ జీవిత చరిత్ర తెలిపే మ్యూజియం, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్ స్కైలైటింగ్, ఫౌంటెన్లు, లైబ్రరీ వంటి వాటితో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారన్నారు. గత ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహం నిర్మాణం విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. ప్రపంచమేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమన్నారు. అటువంటి ఈ గొప్ప కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, ప్రతి ఒక్కరూ పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఇందులో భాగంగా రేపటినుంచి ఈనెల 19వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో పండగ వాతావరణంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వీటిలో రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు.

# కులగణాంకాలపై కమిటీ నివేదికను వెల్లడించాలి

### లెక్కలు తేలితేనే బిసి కులాలకు సంపూర్ణ మేలు

### ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు విజ్ఞప్తి



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు, బిసి నేతలు

**అమరావతి, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** కులాల వారీగా లెక్కలు తేలితే జనాభా ప్రాతిపదికన బిసి కులాల వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, నిధులు, పదవులు, రిజర్వేషన్ల ప్రకారం దక్కకపోవటానికి కారణంగా కుల గణన లెక్కలు లేకపోవటమేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు ఆరోపించారు. ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజికంగా వెనుకబడిన కులాలవారు చేతివృత్తులు చేసుకుంటూ జీవనాన్నికొనసాగిస్తున్న వారి జీవన స్థితిగతులను తెలుసుకోవటానికి బ్రిటీష్ ప్రభుత్వం 1871 నుంచి జనాభా ఆయా కులాల గణాంకాలను 1931 లెక్కించినట్టు చరిత్ర చెప్పిందన్నారు. కానీ 1941 నుంచి 2011 వరకు కులాల వారీగా జనాభా లెక్కలు తీయటం లేదని పేర్కొన్నారు. జనాభా లెక్కలుకులాల వారీగా లేకపోవటంతో రాజకీయ రంగంలోకూడ వీరి పాత్ర నామ మాత్రమే అయ్యిందన్నారు. అయితే మండల్ కమిషన్ నివేదిక ఇప్పటికీ ఆధారమే అని పేర్కొన్నారు. 2021లో జనాభా లెక్కల్లో కులగణన చేసామన్న భాజపా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంత వరకూ కార్యరూపం దాల్చలేదన్నారు. ఓబిసి ఓటుతో ఎంపిలుగా ఎన్నికైన తర్వాత వారు చేసిన వాగ్దానాన్ని పార్లమెంట్‌లో ఆమోదించేటట్లు చేయటంలో విఫయత్నం చెందుతున్నారని కేసన దుయ్యబట్టారు. దీని ఫలితంగా ఓబిసిలకు దామాషా ప్రకారం రావల్సిన ఎంపి, ఎమ్మెల్యే సీట్లు కోల్పోతున్న పరిస్థితి నెలకొందన్నారు. కాగా ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని గత ఏడాదిలోని బీహార్ సిఎం నితిష్‌కుమార్ రాష్ట్రస్థాయిలో కులగణాంకాలు లెక్కించటం, కమిషన్‌ను నియమించటం, నాలుగు నెలల వ్యవధిలోనే తన నివేదికను సమర్పించటం, దీని ప్రకారం 63శాతానికి పైగా బిసిలు ఉన్నారని తెలుస్తోందన్నారు.ఈ విషయంలో బీహార్‌ను అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా ఎపి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్రంలో బిసి కులగణన కార్యాచరణ బాధ్యతను మంత్రి సిహెచ్ వేణుగోపాల కృష్ణకు గత ఏడాదిలో అప్పగించారని, అయితే ఇప్పటివరకు ఆ దిశగా ప్రక్రియ మొదలు కాకపోవటం శోచనీయమని వ్యాఖ్యానించారు. మన రాష్ట్రం కంటే బీహార్ రెండునెలలు ఆలస్యంగా ఈ ప్రక్రియను ప్రారంభించి తన నివేదికను ఇటీవలే ప్రకటించిందని గుర్తుచేశారు. అయితే కులగణన ఎపిలో ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందన్నారు.

ఇప్పటికైనా రాష్ట్రంలో కులగణనపై నియమించబడ్డ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. బీహార్ మాదిరిగా ఎపిలో కూడ కులగణన పూర్తిచేస్తే అది చరిత్రలో నిలిచిపోతుందని, ఆ దిశగా ప్రభుత్వం ముందడుగు వేయాలని కేసన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బిసి నాయకులు ధూళిపూడి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా బిసిసంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ ముస్తఫా, జిల్లా ప్రధానకార్యదర్శి దర్శిమేకా వెంకటేశ్వరరావు, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం యువత వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పాల రాజ్‌కిరణ్, ఎన్టీఆర్ జిల్లా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు వై.పుల్లారావు, కంభంపాటి మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విధులకు హాజరు కావాలి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లాలోని మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ ఆంధ్రప్రదేశ్ రాజపత్రం (జీవోఆర్టీ నెంబర్ 2 మహిళా, శిశు సంక్షేమశాఖ,)ప్రకారం జిల్లాలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ జనవరి 8తేదీన అందరూ తమ తమ అంగన్వాడీ సెంటర్లో విధులకు హాజరు కావలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విధించిన గడువు లోపు విధులకు హాజరు కాని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ ప్రభుత్వం తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.విధులకు హాజరు కాని వారిపై చట్టపరిధిలో కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

## డికెటి పట్టాదారులకూ నష్ట పరిహారం ఇవ్వాల్సిందే : హైకోర్టు

డీకేటీ పట్టా భూములు సాగు చేసుకుంటున్న రైతులు కూడా నష్ట పరిహారానికి అర్హులేనని హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం చేసే భూ సేకరణలో ప్రైవేటు భూ యజమానులకు ఇచ్చినట్లుగానే డీకేటీ పట్టాదారులకూ ప్రయోజనాలు కల్పించాలని స్పష్టం చేసింది. అలాగే కోఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ స్కీమ్(సీజేఎఫ్ఎస్) కింద భూములు పొందినవారికీ ఈ హక్కులు ఉంటాయని పేర్కొంది. షరతులతో వీరి హక్కులను కాదనలేమని తెలిపింది.

## వ్యక్తి దారుణ హత్య!

**తుగ్గలి,జనవరి 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ రైల్వేస్టేషన్ పాత ఎంట్రన్స్ వద్ద పూజారి రాము(57)అనే వ్యక్తి శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు పూజారి లెనిన్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తుగ్గలి ఎస్ఐ మల్లికా ర్జున్ తెలిపారు. హత్యకు గురైన వ్యక్తికి పెళ్లికా లేదని,అతడు గత 20సం॥ల నుండి మతిస్థిమితం సరిగా లేక గ్రామంలో తిరుగుతూ ఉండేవాడని అతడు ఇంటర్ పూర్తి చేసి కర్నూలు జిల్లా రాడి కల్(ఆర్ఎస్‌యు) స్టూడెంట్ యూనియన్ ప్రెసి డెంట్‌గా పని చేశాడని,అలాగే కర్నూలు జిల్లా నల్లమల్ల భువనాజీ దళంలో దళ కమాండర్‌గా పని చేస్తూ 1991లో అప్పటి కర్నూలుజిల్లా ఎస్పీ ఎదుట సరెండరై జనజీవన స్రవంతిలో కలిసిపోయి సాధారణ జీవనం గడిపేవాడని అయితే గత 20సం॥లుగా అతనికి మతిస్థిమితం సరిగా లేక అనారోగ్యంతో గ్రామంలోనే తిరుగుతూ ఆకలి వేసినప్పుడు వరుసకు తమ్ముడైన పూజారి రామాంజనేయులు ఇంట్లో భోజనం చేసేవాడని అలాగే తనకు నచ్చిన వారి వద్ద ఏవైనా ఆహార పదార్థాలు అడిగి తీసుకుని తినేవాడని రాత్రి వేళలో ఎక్కడబడితే అక్కడ నిద్రించేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

శనివారం తన సొంత పనిపై పత్తికొండలో ఉండగా తన తమ్ముడి వరుసైన పూజారి రామాంజనేయులు రాత్రి వేళలో ఫోన్ చేసి పూజారి రామును పెండేకల్లు రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతంలో తిరుగుతుండగా చూశానని రాత్రి 9గంటల సమయంలో పాత ఎంట్రన్స్ ముందు బాగాన వేపచెట్టు కింద పడుకుని ఉండగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు బండరాయితో కొట్టి చంపారని తన అన్నను బండరాయితో కొట్టి చంపిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారని వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# ఖచ్చితత్వంతో సమగ్ర భూసర్వే సమాచారాన్ని పొందుపరచండి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు



జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష కార్యక్రమం కింద నిర్వహించిన సమగ్ర భూసర్వే సమాచారాన్ని కచ్చితత్వంతో కంప్యూటరీకరించి, భద్రపరచాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్ (భూరీసర్వే)కార్యాలయాన్ని జిల్లాకలెక్టర్ డిల్లీరావు ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ భూములను రీసర్వే నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూములను రీసర్వే నిర్వహించేందుకురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీ భూమి-మా-హామీ కార్యక్రమం కింద వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూసర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొదటిదశలో 14 గ్రామాల్లో రెండో దశలో 15 గ్రామాలు, మూడో దశలో 100 గ్రామాల్లో మొత్తం 129 గ్రామాల్లో భూహక్కు-భూరక్ష ద్వారా రీసర్వే ప్రక్రియను పూర్తిచేయడం జరిగిందన్నారు. సర్వే పూర్తయిన గ్రామాల భూముల కు సంబంధించి కచ్చితమైన సమాచారంతో కూడినడేటాను కంప్యూటరీకరించి, భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు, సిబ్బందికి సూచించారు. రెవెన్యూ, సర్వే, పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖలు సంయుక్త భాగస్వాయ్యంతో గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో సర్వే సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు, స్థిరాస్తుల యజమానులకు శాశ్వత భూహక్కు కార్డు ఎంతో దోహదపడుతుందన్నారు. భావితరాలకు భూ వివాదాలు లేని ఆస్తి హక్కును పారదర్శకంగా అందించేందుకు ప్రవేశపెట్టిన సమగ్ర భూసర్వేకు సంబంధించినసమాచారాన్ని సమర్ధవంతంగా ప్రాసెస్‌చేసి,జవాబుదారీతనంతో ఉండేలా చూడాలన్నారు.కార్యక్రమంలో జిల్లా సర్వేభూరికార్డుల అధికారి కె శ్రీనివాసు, సిబ్బంది పాల్గొన్నారు.

# చదువులు విజ్ఞానాన్ని, క్రీడలు మనసికోల్లాసాన్ని కలిగిస్తాయి

### మాజీ శాసనసభ్యులు

**శ్రీకాళహస్తి,జనవరి 7ప్రభాతవార్త:** చదువులు విజ్ఞానాన్ని అందిస్తాయని ,క్రీడలు మానసికొల్లాసం క్రీడల పట్ల ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. ప్రభుత్వాలు కూడా క్రీడాకారులకు ఎంతో ప్రోత్సహిస్తున్నారని వివరించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం ధార్మికంగానే కాకుండా క్రీడాకారులు, కళాకారులకు



సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు క్రీడాకారులు అతిథులు

తోపాటు దేహదారుఢ్యాన్ని అందిస్తాయని మాజీ శాసనసభ్యులు ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్య అన్నారు. శ్రీకాళహస్తిలోని ఎస్‌డికెనగర్ లోని విక్రమ్ టెన్నిస్ అకాడమి సారధ్యంలో సీనియర్లకు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్‌కు ఆదివారం శాసనసభ్యులు, స్కిట్ మాజీ చైర్మెన్ వంజవాకం గురుదశరధన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభకు అకాడమి చైర్మెన్ డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిదులుగా విచ్చేసిన శాసన సభ్యుడు ఎస్‌సివి నాయుడు మాట్లాడుతూ నేడు విద్యార్థి దశ నుంచి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. నేడు సమాజంలో పెట్టింది పేరుగా ఉందన్నారు.శ్రీకాళహస్తిని పరిపాలించిన రాజులు నాడు క్రీడాకారులను ప్రోత్సహించుటకు ఇక్కడ రిపబ్లిక్ క్లబ్ పేరుతో టెన్నిస్ క్రీడాకారులకు ప్రోత్సహించారన్నారు. ప్రత్యేకంగా స్థలాన్ని అందించారన్నారు. ఇక్కడ టన్నిస్‌ను మొదట సిద్దులు గారి చలమయ్య, డాక్టర్ వెంకట రామన్, డాక్టర్ చలమయ్యలు ఎంతో ప్రోత్సహించారన్నారు. తరువాత తరం ఇక్కడ సుమారు 35 సంవత్సరాల పాటు టెన్నిస్ పోటీలను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించారన్నారు. ఇటీవల కాలంలో డాక్టర్ చంద్రశేఖర్ శ్రీకాళహస్తిలో విక్రమ్ టన్నిస్ అకాడమిని ఏర్పాటు చేసి చక్కగా కోర్టులు ఏర్పాటు చేసి యువతను, సీనియర్లను ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయి సీనియర్ల పోటీలను నిర్వహించటం శ్రీకాళహస్తికి పేరు తెచ్చిపెడుతుందన్నారు.

**సీనియర్లకు అవకాశం: మునిరామయ్య:** శ్రీకాళహస్తిలో టెన్నిస్ క్రీడాకారులను ప్రోత్సహించుటకు టెన్నిస్ అకాడమిని ఏర్పాటు చేయటమే కాకుండా డాక్టర్ చంద్రశేఖర్ ఈ ఏడాది సీనియర్లకు జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించటం ఆయనలోని సీనియర్లపై గుర్తింపుకు నిదర్శనం అని మాజీ శాసనసభ్యుడు సత్రవాడ మునిరామయ్య అన్నారు. ఆయన గతంలో యువతకు ప్రాధాన్యత ఇచ్చారు.ఈ ఏడాది సీనియర్లకు అవకాశం కల్పించగా సుమారు 300 మంది పాల్గొనటం గమనించదగ్గ విషయం అన్నారు.పోటీలను ఏర్పాటు చేయటమే కాకుండా వచ్చిన వారికి బస సదుపాయం, భోజన సదుపాయాలు కల్పించటం ఆయనలోని క్రీడల పట్ల ఆసక్తి నిదర్శనం అన్నారు.ఇక్కడ సీనియర్లను గమనిస్తుంటే తమ పసితనంలోని పట్టుదల కనబడుతుందన్నారు. తాము జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో కనీసం సదుపాయాలు లేకుండా ఇబ్బందులు పడేవారమని నేడు విక్రమ్ టెన్నిస్ అకాడమి ఏర్పాటు చేసి చక్కటి సదుపాయాలు కల్పించటం అభినందనీయం అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఎప్పుడూ తన సహాయ సహకారాలుంటాయని మునిరామయ్య అన్నారు. ఈ సమావేశంలో స్కిట్ మాజీ చైర్మెన్ వంజవాకం గురుదశరధన్, రిటైర్డ్ జడ్జి వై రామకృష్ణ,ఎస్‌వీఆర్ ప్రసాద్,చంద్ర, సత్రవాడ ప్రవీణ్, ధనంజయులు, చంద్రరాజు క్రీడాకారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## సామాన్యభక్తులకు శాశ్వత క్యూలైన్లు

### రూ.14.47కోట్లతో ఔటర్‌రింగురోడ్డులో గోగర్భమ్‌డ్యామ్ వరకు నిర్మాణం







**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రతిరోజూ సరాసరి లక్షమంది వరకు భక్తులు ఏడుకొండలపైకి చేరుకుంటున్నారు. వారాంతం శుక్ర,శని, ఆది వారాల్లో భక్తుల రద్దీ మరింతగా పెరుగుతుంది. ప్రత్యేక పర్వదినాలు, వరుససెలవులతో తిరుమలకొండ భక్తజనసంద్రంగా మారుతుంది. 40వేల మంది భక్తులు దాటితేనే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల క్యూలైన్లు కిలోమీటర్లు వరకు విస్తరిస్తాయి. అలాంటిది తిరుమలకు దేశవిదేశాల నుండి వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతుండటంతో సామాన్యభక్తులకు మరింతగా సౌకర్యాలు కల్పించడంలోనూ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి, అధికారులు కొన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. ఇప్పటికే నారాయణగిరి ఉద్యానవనాల్లో శాశ్వతంగా అధునాతన అదనపు క్యూలైన్లు ఏర్పాటుచేశారు. వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో దాదాపు 1.50లక్షలమందికిపైగా భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. ఈ రోజుల్లో తిరుమలలో ఔటర్‌రింగురోడ్డుపై శ్రీవారిపాదాలు వెళ్ళే మార్గం, పాపవినాశనం రోడ్డులోని గోగర్భమ్‌డ్యామ్ కూడలి వరకు కూడా వెలుపల కిలోమీటర్లు దూరం చాంతాండంత క్యూలైన్లు చేరుతాయి. ఈ సమయంలో సామాన్యభక్తులు చలికి వణుకుతూ ఎండకు ,వర్షానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తోంది.ఈ నేపథ్యంలో సామాన్యభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు ఔటర్‌రింగురోడ్డులో గోగర్భమ్‌డ్యామ్ కూడలి వరకు 14.47కోట్ల రూపాయల వ్యయంతో శాశ్వత క్యూలైన్లు నిర్మించేందుకు సిద్ధమైంది. ఇందుకు గత పాలకమండలి సమావేశంలో తీర్మానం చేశారు. ఈ పనులు మొదలైతే తిరుమలలో ఔటర్‌రింగురోడ్డు ప్రాంతంలోనూ భక్తులకు ఇబ్బంది లేకుండా శాశ్వత క్యూలైన్లు ఏర్పాటుకానున్నాయి. దీనివల్ల చిన్న పిల్లలతో వచ్చే తల్లిదండ్రులు, వికలాంగులు, వృద్ధులు భక్తులు అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉండదు.

రానున్న వేసవిసెలవులకల్లా ఈ అదనపు శాశ్వత క్యూలైన్లు నిర్మించి, భక్తులకు అన్నప్రసాదాలు, పాలు,మజ్జిగ సరఫరా చేసేందుకు అన్ని సౌకర్యాలు కలగనున్నాయి. సాధారణ రోజుల్లోనే 70వేలమందిపైగా భక్తులు శ్రీవారిని దర్శించుకుంటుండగా ,వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో లక్షమంది వరకు భక్తులు స్వామివారిని కళ్ళారా వీక్షిస్తున్నారు. సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శనం కల్పించేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు కార్యాచరణతో సేవలందిస్తున్నారు.





## ప్రజలు సంతోషంగా ఉండాలి: సినీప్రముఖులు

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలుకలగాలని,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు సినీప్రముఖులు డ్యాన్స్ మాస్టర్ ప్రభుదేవా, సినీనటి సురేఖవాణి, సుందరం మాస్టర్ తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలనిఆకాంక్షించారు. ఆదివారం ఉదయం వీరంతా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, డైరీలు అందజేశారు.





## వెంకన్న ఆశీస్సులు అందుకున్నాం: ప్రముఖులు

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలకు మంచి జరగాలని,ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు తెలంగాణ ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి, ఆదాయపుపన్నుశాఖ చీఫ్ కమిషనర్ నరసింహాచారి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేర్వేరుగా వీరు వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు: 25వేల మంది దర్శనం

**శ్రీకాళహస్తి,జనవరి 7ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. సుమారు పాతివేలకు పైగా భక్తులు స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు.అయితే ఆలయ ఇన్‌చార్జి అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 21 జరిగాయి. అర్చనలు 124,గోపూజలకు 18మంది దీపారాధన 49, హోమాలు 1జరిగినట్లు అధికారులు వివరించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్త జన సందడి

ఎఇఓ ధనపాల్ ఎవ్వరైనా సరే స్వామి దర్శనానికి ప్రవేశ టిక్కెట్లు కొనుగోలు చేయాలని కట్టడి చేస్తున్నారు. దాంతో దళారులు కూడా తాము పిలుచుకొని వచ్చే వారికి టిక్కెట్లు కొనుగోలు చేయిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 3392 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగువేల ఐదువందలమంది జరిపించు కున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. 124 మంది

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేలసంఖ్యలో భక్తులు వస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. కొత్తగా లోబావిలో కైలాస సదన్‌లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు. దాంతో ఆటోడ్రైవర్ల ఇష్టా రాజ్యంగా మారింది.

# టిడిపి, జనసేన ప్రభుత్వం తథ్యం: స్వర్ణయుగంకోసం రా.. కదలిరా..: చంద్రబాబు

**ప్రభాతవార్త : ఏలూరు, పశ్చిమ (ఆచంట):** తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం రాష్ట్రంలో రావటం తథ్యమని ఆ స్వర్ణయుగంకోసం ప్రతి ఒక్కరు కదిలి రావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆనాడు ఎన్.టి.ఆర్. ఇచ్చిన పిలుపు మళ్ళీ రాష్ట్ర భవిష్యత్తుకోసం అవసరమైందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో ఆదివారం సాయంత్రం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పార్టీశ్రేణులు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించి బంగాళఖాతంలో కలపాలన్నారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త రాబోయే తొంభై రోజులు కష్టపడి పనిచేయాలని ప్రతి ఒక్కరి గుండె కదిలించే పరిస్థితి రావాలన్నారు. జగన్‌కు భయపడి ఇంట్లో పడుకుంటే రాతియుగంలోకి వెళ్ళిపోతామని రాబోయే రోజులు మరింత అంధకారం కాగలవన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా రాష్ట్రాన్ని కాపాడుకోవల్సిన సమయం ఇదే అన్నారు. 2019 లో పోలవరానికి గ్రహణం పట్టిందని తాను పోలవరాన్ని సోమవారంగా మార్చుకుని 72 శాతం పూర్తిచేస్తే జగన్ వచ్చి విధ్వంసం చేసారన్నారు. పోలవరాన్ని గోదావరిలో కలిపాడన్నారు. గ్రహణం పోవాలంటే జగన్ పోవాలని పిలుపునిచ్చారు. జగన్‌వి పూర్తిగా ఊసరవెల్లి రాజకీయాలని విమర్శించారు. తమ్ముళ్ళు జగనన్న బాణం ఇప్పుడు ఏమైందని ప్రశ్నిస్తూ బాణం తిరిగి జగన్‌పైనే దూసుకుపోతోందన్నారు. రాష్ట్రంలో రైతులు పరిస్థితి దీనంగా వుందని, ఆక్వా నడుము విరిగిందన్నారు. ధాన్యానికి సంచులు ఇవ్వలేక నీళ్ళు కాలువల్లో వున్నా క్రాప్ హాలిడే విధించే దుస్థితిలో రాష్ట్రం వుందన్నారు. జిల్లా ఎమ్మెల్యేలపై మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపై ఆయన ధ్వజమెత్తారు. తణుకు ఎమ్మెల్యే ఓ ఎర్రిపప్పని వ్యంగ్యంగా అన్నారు. తెలుగుదేశం నాయకులు తోట సీతారామలక్ష్మీ, పితాని సత్యనారాయణ,మాగంటి బాబు, పొత్తూరి రామరాజు, కొవ్వలి రామమోహన్ నాయుడు,నిమ్మలరామానాయుడు,ఆరుమల్లి రాధాకృష్ణ, దండు శివరామరాజు , కె.ఎస్. జవహర్, పీతల సుజాత తదితర మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు జనసేన నాయకులు పాల్గొన్నారు.



ఆదివారం ఆచంట సభలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

వార్త

అందరిలోనూ మంచినే చూడడం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.

-రామకృష్ణ పరమహంస

# పెరుగుతున్న రాజకీయ అనిశ్చితి!

సరిహద్దుల్లో ఉన్న దేశాల్లో రాజకీయ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరాతీయడం,ఆపై శత్రుభయం లేకుండా దేశంలో భద్రతాచర్యలుఅమలు చేయడం ప్రపంచదేశాల్లో పరిపాటి. అందులోనూ ఉగ్రవాదం, అలజడి,అశాంతి ఉన్న దేశాల్లో ఎన్నికలు జరుగుతున్నాయంటే ప్రపంచంలోని అన్నిదేశాల్లోను ఆసక్తి పెరుగుతుంది. ఈసారి అయినా రాజకీయ అనిశ్చితిలేని ప్రభుత్వం ఏర్పాటైతే తమతో స్నేహసంబంధాలు, దౌత్య బంధాలు ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఇరుగుపొరుగు దేశాల్లో నడుస్తున్న చర్చగా మారింది. ప్రత్యేకించి పాకిస్థాన్‌లో ఎన్నికలు జరుగుతున్నాయంటే భారత్ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉంటుంది. ఆదేశ రాజకీయాల్లో జోక్యం లేనప్పటికీ ఆదేశంలో ఏర్పడే కొత్తప్రభుత్వం విధివిధానాల పైనే అందరి ఆసక్తి ఉంటుంది. కానీ ఇప్పుడు పొరుగు దేశం పాకిస్థాన్ పరిస్థితి చూస్తుంటే సొంత పార్టీల్లోనే ఎన్నికలు వాయిదాపడటం మంచిదని వినిపిస్తోంది. అంతేకాకుండా ఏకంగా చట్టసభ సెనేట్‌లో తీర్మానం ప్రవేశపెట్టి మెజార్టీ మద్దతు కూడగట్టడం విశేషం.అయితే ఎన్నికలు వాయిదాకు వారు చూపించిన ప్రత్యేకకారణాలు చూస్తే అందరూ మరింత విస్తుపోయేలా ఉంది. చలిపులి పెరిగిం దని,జనవరి,ఫిబ్రవరి మాసాల్లో చలి విపరీతంగా ఉంటుం దని, అందువల్ల తమ ఓటుబ్యాంకుకు గండి ఏర్పడుతు న్నందున ఎన్నికలు వాయిదా వేయాలని ఎన్నికల సంఘా న్ని కోరుతూ తీర్మానించారు. దేశంలోని ప్రస్తుత వాతావరణంలో మాజీలపై ఎన్నికల బహిష్కరణల వేటుపడుతున్నా ఎన్నికలు మాత్రం ఫిబ్రవరి 8వ తేదీనే నిర్వహించాలని ఆపద్ధర్మ ప్రధాని అన్వరుల్‌హక్ కాకర్ నిర్ణయించారు. ఇక తీర్మానం పరంగాచూస్తే సెనేటర్ దిలావర్‌ఖాన్ ప్రవేశపె డితే మెజార్టీ ప్రజాప్రతినిధులు ఈ తీర్మానానికి ఓటువేసారు. అన్ని పార్టీల నుంచి కూడా ఈ సెనేటర్ తీర్మానానికి మద్దతు లభించింది. ఖైబర్ ఫఖ్తూన్‌క్వా, బెలూచిస్తాన్, ఇతర ఆఫ్ఘన్ సరిహద్దుతోపాటు పశ్చిమాన ఉన్న ఇరాన్, ఈశాన్యంలో చైనా దేశాల సరిహద్దులున్నాయి. ఈప్రాంతాల్లో కూడా శీతల వాతావరణం భయానకంగా ఉంటుందని అందువల్ల ప్రజలు పోలింగ్ కేంద్రాలకు సైతం రావడం కష్టంగా ఉంటుందని వాయిదావేయాలన్న డిమాండ్ ఇప్పుడు విచిత్రంగానే కనిపిస్తున్నా వారి వాదనల్లో కొంత వాస్తవం కూడా లేకపోలేదు. ఈప్రాంతాల్లో నెలకొంటున్న చలి వాతావరణం తమ పార్టీకిఎన్నికల్లో తీవ్ర అడ్డంకి అవుతుందన్నదే వారి వాదన. సాధారణంగా ఒకమోస్తరు వాతావరణ పరిస్థితులు ఉన్న పాకిస్థాన్ ప్రాంతాలకంటే చలి ఎక్కువ ఉన్న వాతావరణాల్లో ఓటర్లు గతంనుంచి కూడా ఓటుహక్కు తక్కువే.వీటికితోడు ఇటీవలి కాలంలో చోటు చేసుకుంటున్న హింసాత్మకచర్యలు రాజకీయనేతల భద్రతను సవాల్ చేస్తున్నాయి.అక్కడ పార్టీల్లో ముఖ్యంగా జెయుఐ చీఫ్ ఫజ్లుర్ రెహమాన్, మాజీ ప్రజాప్రతినిధి మొహిసిన్ దావర్ వంటివారు తమ ప్రాణాలను పణంగా పెట్టారని ఇదేపరిస్థితి ఎన్నికల సందర్భంలో కూడా ఎదురైతే భద్రత తగ్గుతుందన్న వాదన కూడా తలెత్తుతోంది. దీనికితోడు ఇటీవలే పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాలశాఖ కొందరు ప్రముఖ రాజకీయ నేతలకు ప్రాణహాని ఉందన్న హెచ్చరికలు కూడాచేసింది. వీటన్నింటి దృష్ట్యాచూస్తేఎన్నికలు వాయిదా వేయాలని కోరడం సహజమేననిపిస్తోంది. అయితే ప్రస్తుతం ఉన్నరాజకీయ అనిశ్చితిని పైకి కనిపించనీయ కుండా కేవలం చలినిసాకుగా చూపించిఎన్నికలు వాయిదా వేయాలనికోరడమే అన్నిపార్టీలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తోంది. ప్రచారానికి వ్యవధి తక్కువగా ఉందని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనిశ్చితి ఎక్కువగా ఉందని, అన్నింటి కంటే దేశపౌరులు, రాజకీయనేతల భద్రత ప్రశ్నార్థకంగా మారుతున్నందున స్వేచ్ఛగా ఓటు వేసుకునే పౌరులకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని చెపుతూ తీర్మానాన్ని మెజార్టీ సభ్యులు ఆమోదించారు. అయితే ఈతీర్మానం చేసినా ఎన్నికలు వాయిదా వేయలేమని, చట్టసభల్లో కాకుండా కేవలం పాకిస్థాన్‌అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలిస్తేనే ఎన్నికలు వాయిదా సాధ్యం అవుతుందని పాక్ ఎన్నికల సంఘం తెగేసిచెప్పింది. ఎందుకంటే పాక్‌లో సత్వరమే ఎన్నికలు నిర్వహించాలని పాకిస్థాన్ సర్వోన్నత న్యాయస్థానమే ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల ప్రణాళికను కూడా నివేదించాలని ఆదేశించడం తోనే ఆదేశ ఎన్నికల సంఘంపార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేసింది. వాస్తవానికి ఆదేశంలో ఈనెల 3వ తేదీనాటికే నామినేషన్ల దాఖలుకు గడువు తీరిపోయింది. అప్పీళ్లు తుదిజాబితాలు వంటివాటిని 11వ తేదీవరకూ అనుమతిస్తారు.12వ తేదీలోపు విత్‌డ్రాచేసు కునే అవకాశం లభిస్తుంది.అన్ని ముగిసిన తర్వాత 13వ తేదీనుంచి ఫిబ్రవరి ఐదవ తేదీవరకూ ఎన్నికలపార్టీలు ప్రచారాలు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రచారానికి గడువు తక్కువ ఉండటంవల్లనే ఇప్పుడు చలిపులిని సాకుగా చూపించి ఎన్నికలు వాయిదాకోరుతున్నారన్న విమర్శలు ఎదురవు తున్నా పాక్‌లో ఇప్పుడు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులకు భద్రత సవాల్‌గా మారుతోంది. చట్టవ్యతిరేక శక్తులుసైతం ఎన్నికల్లోపోటీకి నామినేషన్లు దాఖలుచేస్తుండటంతో రానురాను దాయాది దేశంలో ఎన్నికల నిర్వహణపై సందిగ్ధతపెరిగిపోతోంది.సుప్రీం జోక్యం అనివార్యం అవుతోంది. మొత్తం 272 స్థానాలకు నిర్వ హించాల్సిన ఎన్నికలకు సుమారుగా 15కుపైగా పార్టీలు బరిలో నిలుస్తాయి.మళ్లీ సంకీర్ణమా లేక ఏకపార్టీ ప్రభుత్వం వస్తుందా అన్నవిశ్లేషణలు జోరుగా సాగుతున్న తరుణంలో చలి ఎక్కువగా ఉందని ఎన్నికలు వాయిదా వేయాలని సాక్షాత్తూ సెనేట్‌లోనే తీర్మానించడం వెనుక రాజకీయ అనిశ్చితేనని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితమే మనిషి నాశనమే.



గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



## రణం-విస్తరణం

ఇజ్రాయెల్, హమాస్ నడుమ మొదలైన రణం విస్తరణ చెంది ఆ ప్రమాదం ప్రపంచవ్యాప్తం కావడం శోచనీయం. ఇందుకు ఇరువురివైపు నుండి బాధ్యత ఉన్నా, ఇజ్రాయెల్ వైపు నుండి ముప్పాతిక వంతు బాధ్యత ఉంది. ఏమైనా పరిస్థితులు దిగజారడానికి ప్రపంచ దేశాల వాయిస్ ఐక్య రాజ్య సమితి వైఫల్యంతోపాటు, అగ్రరాజ్యాల స్వార్థబుద్ధిదే ప్రధానపాత్ర. ఫలితం మాత్రం అందరిదీ. హమాస్‌ఇజ్రాయెల్‌పై దాడి చేసి వందల మంది పౌరుల్ని బలితీసుకోగా,ఇజ్రాయెల్ పాలస్తీనాపై యుద్ధం ప్రకటించి ఇప్పటికి ఇరవైవేల మందికిపైగా పౌరులనిపొట్టన పెట్టుకుంది. గాజాలో సగభాగాన్ని ధ్వంసం చేసి, యుద్ధాన్ని ఇంకా కొనసాగిస్తోంది. మానవతా దృక్పథంతో వచ్చే సాయాన్ని కూడా ఆ దేశ పౌరులకు అందనివ్వడం లేదు. భారత్‌సహా ఐక్యరాజ్యసమితి దేశాలు యుద్ధాన్ని విరమించమని కోరినా పెడచెవిన పెడుతోంది.తాజాగా ఇరాన్‌లో రెండు బాంబు పేలుళ్లతో వందమంది పౌరులు మరణించారు. వాటి వెనుక ఐఎస్‌టెర్రరిస్ట్ సంస్థ హస్తమున్నట్టు ప్రకటించినా,ఇరాన్ అనుమానాలు మాత్రం ఇజ్రాయెల్, అమెరికా వైపుకే పోతున్నాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

## తనకోపమే తన శత్రువు

కోపం మనిషిని మృగాన్ని చేస్తుంది. తన కోపమే తన శత్రువు అంటారు. మొదటి ఎనిమి ఆవేశం అంటే అతిశయోక్తి కాదు. ఆగ్రహం కలిగినప్పుడు ఒకటి,రెండు అంటూ లెక్క పెట్టడం ద్వారా అదుపులో పెట్టుకోవచ్చని నిపుణులు చెబుతారు. అధ్యయనాల ప్రకారం మనిషి జీవితంలో నవ్వడం తగ్గించి కన్నెరను పెంచుకుంటూపోతే సులభంగా ఆయుష్షు క్షీణిస్తుందని వెల్లడించారు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## కొత్త వేరియంట్‌ను కట్టడి చేయాలి

దేశవ్యాప్తంగా పలురాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. రానున్నది పండుగల సీజన్. వైరస్ విజృంభించడానికి అవకాశాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో కరోనా సమయంలో తీసుకున్న జాగ్రత్తలు అందరూ తీసుకొని కరోనాన్ని కట్టడి చేయాలి. ఇది అందరి బాధ్యత. మాస్కులు తప్పనిసరిగా ధరించాలి.

-ఎస్. వంశీరాజ్, నెల్లూరుజిల్లా

## మీసేవలో కెవైసీ సౌలభ్యం కల్పించాలి

వంటగ్యాస్ ఈ కెవైసీకోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద జనం బారులు తీరుతున్నారు.ఏజెన్సీల కార్యాలయం, దుకాణాల ముందు ఉదయం నుంచే వరుసలో వేచి ఉంటున్నారు. ప్రభుత్వ పథకంలోభాగంగా రూ.500లకే గ్యాస్‌రావాలన్నా ఈ కెవైసీ తప్పనిసరి కావడంతో వినియోగదారులు పెద్దఎత్తున తరలుతున్నారు. కెవైసీలో భాగంగా కంటి స్కానింగ్ చేస్తుండగా ఎక్కువ సమయం పడుతుంది. ఒక్కొక్కరు పదిపదిహేను నిమిషాలు ఎదురుచూస్తూ ఇబ్బందిపడుతున్నారు. జనాలఇబ్బంది దృష్ట్యా మీ సేవ కేంద్రాల్లోనూ ఈ కెవైసీ సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించాలి. గ్యాస్ డెలివరీ సమయంలో కెవైసీ పూర్తి చేసి ఏజెన్సీలు డబ్బులు తీసుకుంటున్నారు. మీ సేవ కేంద్రాల్లోనూ అవిధంగా చేస్తే బాగుంటుంది. లేదంటే ఏజెన్సీలు తాత్కాలిక అదనపుసిబ్బందిని నియమించుకొని ప్రక్రియవేగవంతం చేయాలి. దీని ద్వారా సమయం ఆదా అవుతుంది. కెవైసీ త్వరగా పూర్తయి జనాలకు ఉపశమనం కలుగుతుంది.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రిజిల్లా

## వృత్తి విద్యనందించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చాలా వరకు దిగువ మధ్యతరగతి, పేదవారు, అలాంటి విద్యార్థులు, వృత్తి విద్యలు అభ్యసిస్తే భవిష్యత్తులో త్వరగా ఉపాధి లభించే అవకాశం ఉంది. అదే విధంగా భవిష్యత్తులో తాము నేర్చుకున్న వృత్తి విద్యల ద్వారా పార్ట్‌టైం జాబ్ చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది. అదే విధంగా తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కాకుండా ఉండే అవకాశం ఉంది. కనుక హైస్కూల్ స్థాయి నుంచే కంప్యూటర్ కోర్సులు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, టైలరింగ్, వెబ్ డిజైనింగ్ తదితర ఉపాధి కల్పించే కోర్సులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రవేశపెట్టాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## చదువులపై ఆంక్షలు

అఫ్ఘానిస్థాన్ తాలిబన్ పాలకులు చదువులపై వింత ఆంక్షలు విధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాలికలు కేవలం ఆరో తరగతితోనే తమచదువులను ముగించాలని తాలిబన్ సర్కార్ ఆదేశించింది.2022 డిసెంబర్‌లో ఈ నిషేధాన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపచేసింది. ఇలాంటి చర్యలు తీసుకుంటే తాలిబన్ ప్రభుత్వానికి అధికార గుర్తింపునివ్వడం సాధ్యపడదని ప్రపంచ దేశాలు హెచ్చరించినా తాలిబన్లు ఖాతరు చేయడం లేదు.

-ఎన్. రామారావు హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కొత్త పాలనలోనైనా పాఠశాల విద్య మెరుగుపడేనా?

*గత ప్రభుత్వంలా కాకుండా ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం అడ్మీషన్ వయస్సు 3సం॥రాలకు తగ్గించడంతో పాటుగా, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాథమిక పాఠశాలల్లో నర్సరీ, ఎల్.కె.జి. యు.కె.జిలను ప్రవేశపెట్టడంతోపాటు ప్రాథమిక పాఠశాలలను సెమిరెసిడెన్షియల్స్‌గా, హైస్కూల్స్ అన్నింటిని రెసిడెన్షియల్‌గా మార్చాలి. ఈ ప్రయోగాలను, శిక్షణలను ఆపి, అన్ని రాష్ట్రాల్లాగే సి.సి.ఇని రద్దుచేసి, సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఒక పాఠశాలను ఒకయూనిట్‌గా తీసుకొని మౌలిక వసతులతోపాటు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించి కంప్యూటర్ విద్య ప్రాధాన్యతను పెంచడంతోపాటు లైబ్రరీలు,కంప్యూటర్, సైన్స్‌ల్యాబ్‌లు నెలకొల్పాలి. తరగతిగదికో ఉపాధ్యాయున్ని నియమించాలి.*

**డాక్టర్ ఏరుకొండ నరసింహుడు**

తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. పాత ప్రభుత్వం పని తీరును సమీక్షించడం శుభపరిణామం. సమీక్షించాల్సిన అతిముఖ్యమైన అంశాల్లో పాఠశాల విద్యాశాఖ ఒకటి.ఎందుకంటే తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డ అనంతరం అత్యంత నిర్లక్ష్యానికి గురై 50శాతం పాఠశాలలు మూసివేత అంచున నిలబడి ఉన్నాయి. బడిబాట,బడి పిలుస్తోంది రా,జయశంకర్ బడిబాట వంటివాటిద్వారా పిల్లలను బడులలో చేర్పించేకార్యక్రమాలు నిర్వహించటం వలనఅదేం విచిత్రమోగాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కావచ్చు లేదా నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కావచ్చు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులసంఖ్య రోజురోజుకు పడిపోవడం ప్రారంభమైంది. పైకిచూడడానికి గతప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల సంఖ్యను భారీగాపెంచినట్లు కనబడడం శుభపరిణామమే అయినా వాటిలో చేరిన విద్యార్థులలో 90 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నవారే కావడం గమనార్హం. ఒక ప్రభుత్వవ్యవస్థను కుప్పకూల్చి మరొక ప్రభుత్వ వ్యవస్థను నిర్మించడం నిర్మాణాత్మక అభివృద్ధిఎలా అవుతుంది? ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యారంగంలో పనిచేస్తున్న మేధావులు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచి రెసిడెన్షియల్స్‌గా మార్చాలని డిమాండ్ చేస్తే దానికి బదులుగా కొత్త వ్యవస్థనుతీసుకొచ్చి ఉన్న వ్యవస్థను నాశనం చేసారు.అలాకాకుండా ప్రభుత్వ పాఠశాలలనే రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి ఆ ఖర్చంతా వీటి వసతుల కల్పనకుపెట్టి ఉంటే ప్రతి మండలంలోని బడులన్నీ బాగుపడేవి.భూమితోపాటు, బోలెడంత డబ్బు ఆదా అయ్యేది. ముప్పైఏళ్ల క్రితమే ప్రైవేటులో నర్సరీ, ఎల్.కె.జి., యు.కె.జి లాంటి ప్రీ ప్రైమరీ విద్యకు అనుమతిని ఇచ్చి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీని ప్రారంభించకుండా గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తప్పు చేస్తే కె.జి. టు పి.జి అనే అందమైన అబద్ధపు నినాదాన్ని ఇచ్చినతెలంగాణ ప్రభుత్వం కె.జిని ప్రారంభించలేదు సరికదా పి.జిని సంస్కరించకుండానే ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతినిఇచ్చి అదే తప్పుచేశారు. ముప్పైఏళ్ల క్రితమే అడ్మిషన్ వయస్సును ప్రైవేటులో 3సం॥రాలకు తగ్గించిన విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో నేటికి 5+సం॥రాలు కొనసాగిస్తున్నది. నర్సరీలో ప్రైవేటుకు వెళ్లినవాడు 1వ తరగతికి ప్రభుత్వ పాఠశాలకు ఎలా వస్తాడు? ఐ.ఐ.టి,మెడికల్ లాంటి ఎంట్రెన్స్ పరీక్షలను ఎదుర్కొనేవిధంగా ప్రైవేట్ స్కూల్స్, కళాశాలలు ప్రభుత్వ రంగంలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నా నేటికి ఎందుకు ప్రారంభం కాలేదు? ఒకవేళ ఇవన్నీ జరిగిఉంటే ప్రభుత్వ పాఠశాలలు ఈ దుర్బర స్థితికి వచ్చి ఉండేవి కావు. కొత్త ఉద్యోగాలు సృష్టించబడి చాలామంది నిరుద్యోగులకు అతిపెద్ద ఉపాధికేంద్రంగావిద్యా వ్యవస్థ ఉండేది.పాఠ్యపుస్తకాలలో, బోధనల్లో ఎటువంటి ప్రయోగాలు లేకుండా ప్రైవేటు పాఠశాలలు అద్భుతంగా పరిఢవిల్లుతుంటే, మెరుగైన ఫలితాలు సాధిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాలకు పాడుకాలం ఎందుకునడుస్తున్నది? ఎపెప్, డిపెప్, క్యూ ఐపి,ఎల్.ఇ,పి, నిరంతర సమగ్ర మూల్యాంకనం (సి.సి.ఇ) నిష్ఠ లాంటి ప్రయోగాలన్ని కూడా కొంతమంది వాళ్ల పదవులు, డిప్యూటేషన్లు పదికాలాలపాటు కాపాడుకునే సూడో మేధావుల సృష్టి,సంవత్సరానికో ప్రయోగం ఏ ఫలితం సాధించిందో ఇప్పటికి బహిరంగపరచలేదు! వీటివల్ల ప్రజల్లో పాఠశాల విద్యావ్యవస్థ పట్ల ఉండే విశ్వాసం దెబ్బతినడమే కాదు విద్యార్థుల సంఖ్య దారుణంగా పడిపోయింది.ఈ మధ్యకాలంలో జరిగిన సర్వేలన్నీ పిల్లలకు చదవడం,రాయడం లేదని చెబుతుంటే ఎ.సి గదుల్లో కూర్చొన్న మేధావులు మాత్రం ఉపాధ్యాయుడు పాఠాలు ఎలా బోధించాలో శిక్షణల పేరుతో శిక్ష విధిస్తూ ఎఫ్.ఎల్.ఎన్. ఉన్నతి లాంటి కొత్త ప్రయోగాలను వద్దో మొర్రో అని ఉపాధ్యాయులు మొత్తుకున్నా మమ్మల్ని పాఠాలు చెప్పనివ్వండని అరిచి



గీ పెట్టినా బలవంతంగా రుద్దుతున్నారు. వీటిలో భాగంగా విద్యార్థులతో చదవడం,రాయడం చేయించాల్సిన ఉపాధ్యాయులు వార్షికప్రణాళికలు,పాఠ్యప్రణాళికలు పీరియడ్ ప్రణాళికలు, డైరీలు రాయడంలో,చదవడంలో తలమునకలు అవుతుండటం, టెన్షన్‌పెరిగి రోగాల పాలై హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతుండటం ఎంత దురదృష్టకరం! ఏకోపాధ్యాయుడు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు ఎఫ్.ఎల్.ఎన్‌ను ప్రాథమిక స్థాయిలో 5వ తరగతులకు ఎలా అమలు చేయగలరు? ఉపాధ్యాయులు తరగతిగదుల్లో బోధించాల్సిన సోపానాలను బట్టిపట్టాలి. వాటిని అడగటానికి,వాటి ప్రకారం బోధిస్తున్నారా లేదా పరిశీలించడానికి వందల మంది ఉపాధ్యాయులను వాళ్లు పనిచేసే బడులను నాశనం చేసి డిప్యుడేషన్లు పెట్టి, తనిఖీ బృందాలను ఏర్పరిచి వారి సమాన క్యాడర్‌కు చెందిన సహచర ఉపాధ్యాయుల తరగతి గదుల్లో కూర్చొని పరిశీలించమనడం ఎంతవరకు సబబు! యం.ఇ.ఓ డిప్యూటీఇ.ఓ లాంటి పర్యవేక్షక పోస్టులు ఎందుకు నింపరు?విద్యార్థేఅన్ని అర్థం చేసుకోవాలి, నేర్చుకోవాలి, ఉపాధ్యాయుడు ఏమి బోధించకూడదట!అక్షరాల నుండి పదాలు, వాక్యాలు నేర్చుకోవడానికి బదులుగా వాక్యాల నుండే అక్షరాలు నేర్చుకోవాల్సిన పుస్తక రచయితలుగా అవతారమెత్తిన ఉపాధ్యాయులు సెలవిచ్చి ప్రాథమిక స్థాయి పాఠ్యపుస్తకాలు రాయడం వల్ల ప్రభుత్వ విద్యార్థులు చదువురాకుండా అయితే,అసర్‌తో అధ్యయనం చేయించి విద్యార్థికి చదువు రావడంలేదని ఉపాధ్యాయుడిని దోషిగాచూపి ప్రభుత్వ పాఠశాలలను బదునాం చేసి మూసివేత కుట్రకు తెరలేపి ప్రైవేటుకు దారులు వేయడం ఎంత పెద్దకళో కదా!మార్చిలో అడ్మీషన్ తీసుకున్న విద్యార్థిని జూన్‌లో పైతరగతికి ప్రమోట్ చేయడం ఏవిధంగా కరెక్ట్! కనీస స్థాయికి చేరుకోనివారిని డిటెన్షన్ ఎందుకు చేయరు? సి.సి.ఇని ప్రవేశపెట్టిన సి.బి.ఎస్.ఇ , 21రాష్ట్రాలు దాని దుష్ఫలితాలను సమీక్షించుకొని,వెంటనే రద్దు చేసుకొని పాత పద్ధతిని ప్రవేశపెట్టుకుంటే,మన రాష్ట్రంలోమాత్రం ఇది తప్పుడు విధానమని ఉపాధ్యాయులు,సంఘాలు, తల్లిదండ్రులు చెప్పి రద్దుచేయాలని డిమాండ్ చేసినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. విద్యార్థికైతే రోజు పరీక్షలే! పరీక్షలేని రోజంటూ ఉండదు. విద్యార్థులపై పెరిగిన పరీక్షల భారాన్ని తగ్గించి సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి బోధనకు, చదవడానికి,రాయడానికి విద్యార్థికి అధికసమయం కేటాయించడానికి చర్యలు తీసుకోవడానికి బదులుగా విద్యాశాఖ, ఎస్.సి.ఇ.ఆర్.టిలో రిటైరైనా మేధావులు దానిని వదిలి పెట్టకుండా కేవలం తమపదవులను కాపాడుకోవడానికి శిక్షణలమంత్రాన్ని నడుపుతూ విద్యావ్యవస్థను నాశనంచేసి పతనం అంచుకు తీసుకువచ్చారు. మన ఊరు, మన బడిమంచి పథకమే. వేల కోట్ల రూపాయలతో పాఠశాలల్లో కంప్యూటర్లతో గదులను నెలకొల్పి, ఉన్నబోధకున్ని తీసేసి వాటిని మూలకు బడేసి విద్యార్థులను గ్లోబల్ సిటీజన్ తయారు చేయాలనే పీడకల కంటున్న అధికారులు, ప్రభుత్వం ఉన్నకాలం ఇది! సమావేశాలపై సమావేశాలు,నివేదికలపై నివేదికలు, రిపోర్టులపై రిపోర్టులు కంప్యూటర్ యుగంలో కూడా అడిగిన వాటినే అడగటంలాంటివన్నికేవలం ఉపాధ్యాయున్ని తరగతిగదికి దూరం చేస్తుంది. 98శాతం పాఠశాలలు అటెండర్, స్వీపర్, స్కావెంజర్,క్లర్క్ లేకుండా ఉపాధ్యాయులే ఆ విధులు నిర్వహిస్తూ కాలం వెల్లదీస్తూంటే తనిఖీల పేరుతో అధికారులు నాయకులు మరుగుదొడ్లు,మధ్యాహ్నభోజనం బాగాలేవని సస్పెండ్ చేయడం ఎంత దౌర్భాగ్యం! రైతులకు, పేదలకు ఉచిత కరెంట్ ఇచ్చేపాలకులకు బదులకు ఉచితకరెంట్ ఇవ్వాలని ఎందుకు గుర్తుకురాదో అర్థం కాదు! పాఠశాలలకు ఇచ్చే నిధులు విద్యుత్ బిల్లుకేసరిపోవు. లైబ్రరీలు, ల్యాబ్‌లు అటుంచి,50శాతం పాఠశాలల్లో నేటికీ టాయిలెట్ లాంటి కనీస మౌలిక వసతుల కల్పన కూడా జరగకపోవడం దురదృష్టకరం. గత ప్రభుత్వంలా కాకుండా ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం అడ్మీషన్ వయస్సు 3సం॥రాలకు తగ్గించడంతో పాటుగా, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాథమిక పాఠశాలల్లో నర్సరీ, ఎల్.కె.జి. యు.కె.జిలను ప్రవేశపెట్టడంతోపాటు ప్రాథమిక పాఠశాలలను సెమిరెసిడెన్షియల్స్‌గా, హైస్కూల్స్ అన్నింటిని రెసిడెన్షియల్‌గా మార్చాలి. ఈ ప్రయోగాలను, శిక్షణలను ఆపి,అన్ని రాష్ట్రాల్లాగే సి.సి.ఇని రద్దుచేసి, సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఒక పాఠశాలను ఒకయూనిట్‌గా తీసుకొని మౌలిక వసతులతోపాటు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించి కంప్యూటర్ విద్య ప్రాధాన్యతను పెంచడంతోపాటు లైబ్రరీలు,కంప్యూటర్, సైన్స్‌ల్యాబ్‌లు నెలకొల్పాలి.తరగతిగదికో ఉపాధ్యాయున్ని నియమించాలి.మండల విద్యాధికారి కార్యాలయాలతోపాటు ప్రతి పాఠశాలకు స్కావెంజర్,అటెండర్,క్లర్క్‌ను నియమించాలి.ఇంచార్జ్‌ల వ్యవస్థను రద్దుచేసి అన్నిస్థాయిల్లో పర్యవేక్షకపోస్టులనునింపాలి.

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు

**రామకిష్టయ్య సంగనభట్ల**

దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా, సంతాల్‌లు తిరుగుబాటుచేశారు.జల్ జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్ని రకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితుల్లో తమ అస్తిత్వం కోసం అలుపెరగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనేఉన్నారు. జీవన పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజవనరులతో కళకళలాడుతుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణలేదు.ఆయాదేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు. ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ ఏప్రిల్‌లో ప్రచురించిన స్టేటస్ ఆఫ్ ఆదివాసీ లైవ్లీహుడ్ రిపోర్టు 2021ప్రకారం భారతదేశంలోని ఆదివాసీ జనాభా ఆదివాసీయేతర జనాభాతో పోలిస్తే పేదజీవన ప్రమాణాలు కలిగిఉంది. దేశజనాభాలో 8.6శాతం మంది షెడ్యూల్డ్ తెగలు ఉన్నారు. వారిలో ఎక్కువ మంది కొండలు, అడవులు తెగలుగా వర్గీకరించబడ్డారు. ఆదివాసీలు ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్,గుజరాత్, మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్,జార్ఖండ్, పశ్చిమబెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ఆదివాసీ సంఘాలు అధికంగా నివసించే ప్రాంతాలను గుర్తించాలని రాష్ట్రాన్నిఆదేశిస్తుంది. ఈ ప్రాంతాలలో వారిని, వారి గుర్తింపును పెంపొందించడానికి వారిని అభివృద్ధి ప్రక్రియలో ఏకీకృతం చేయాలని నిర్దేశిస్తుంది. ఆర్టికల్ 275 రాష్ట్రాలకు ఆర్థిక కేటాయింపులు చేయడానికి స్పష్టమైన నిబంధనలను చేస్తుంది. ఆర్టికల్ 275 కింద నిధులతో కేంద్ర మద్దతు ఉన్న గిరిజన ఉప ప్రణాళికలతోపాటు గిరిజన ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి అనేకనిర్దిష్ట కార్యక్రమాలు రూపొందించి అమలు చేయబడ్డాయి. అయితే ఈ ప్రయత్నాల ఫలితాలపై చాలాతక్కువ సమాచారం అందుబాటులో ఉందని నివేదిక ఎత్తిచూపింది. మనదేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించబడ్డాయి.భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. ఉభయ తెలుగు రాష్ట్రాలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారు. ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని గిరిపల్లెలు నేటికి ఉన్నాయి. విద్య,వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తండాల్లో నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్లు, తాగడానికి నీటిసౌకర్యం లేని పల్లెలున్నాయి.ఇప్పటికీ పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసాచట్టం అమలు కోసం గిరిజనప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి.1/70 పిసా, అటవి హక్కుల చట్టం అమలుచేయాలని,ఏజెన్సీలో భూ దురాక్రమణాలపై కమిటీ వేయాలని,ఏజెన్సీప్రాంతాన్ని ఒకయూనిట్‌గాకలిపి స్వయంపాలన కల్పించాలని,ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధులు సంపూర్ణంగా ఆదివాసీ లకే కేటాయించాలని, గొండు, కోయ వారికి పదో తరగతి వరకు వారి మాతృభాషలోనే బోధన చేయాలని, జిఒనెం 3ని అమలు చేయాలని ఆదివాసీలు చేసే డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలి.

# ప్రపంచ ఆర్థిక వృద్ధిపై విపత్తుల ప్రభావం

**డి.జె. మోహనరావు**

ఐక్యరాజ్యసమితి వరల్డ్ ఎకనామికల్ సిట్యుయేషన్‌అండ్ ప్రాస్పెక్ట్స్ 2024 నివేదికను 04.01.24 నాడు విడుదల చేసింది. ఈ రిపోర్ట్ అంచనా ప్రకారం 2023లో 2.7 శాతంనుండి 2024లో 2.4 శాతానికి ప్రపంచ వృద్ధి తగ్గు తుందని అంచనావేసింది.సంఘర్షణలు మరింత పెరగడం, అంతర్జాతీయ వాణిజ్యం మందగించడం, పెరుగుతున్న వాతావరణ విపత్తులు, ఇవన్నీ ప్రపంచవృద్ధికి గణనీయమైన సవాళ్లను కలిగిస్తాయని పేర్కొంది. అంతర్జా తీయ వాణిజ్యం మందగించడం,పెరుగుతున్న వాతావరణ విపత్తులు, ఇవన్నీ ప్రపంచ వృద్ధికి గణనీయమైన సవాళ్లను కలిగిస్తాయని పేర్కొంది. ప్రపంచ ద్రవ్యోల్బణం 2023లో అంచనా వేసిన 5.7శాతం నుండి 2024లో 3.9శాతానికి మరింత తగ్గు తుందని అంచనా వేయబడింది. అయితే అనేక దేశాల్లో ధరలఒత్తిళ్లు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. భౌగోళిక రాజకీయ వైరుధ్యం మరింత పెరగడం దానికి తోడ్పతుంది అని అభిప్రాయపడింది.అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నాలుగింట ఒక వంతులో,వార్షిక ద్రవ్యోల్బణం 2024లో 10శాతానికి మించి ఉంటుందని నివేదిక హైలేట్ చేసింది.జనవరి 2021 నుండి, అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో వినియోగదారుల ధరలు క్యూమిలేటివ్‌గా 21.1 శాతం పెరిగాయి. కోవిడ్-19 రికవరీ తర్వాత సాధించిన ఆర్థిక లాభాలు గణ నీయంగా తగ్గాయి. నిరంతర అధిక ద్రవ్యోల్బణం అనేది పేదరిక నిర్మూలనలో పురోగతిని మరింత వెనుకకు నెట్టివే సింది. ముఖ్యంగా ఇది తక్కువ అబివృద్ధి చెందిన దేశాలలో తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రపంచంలోనూ ఏ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన యునైటెడ్ స్టేట్స్ జి.డి.పి వృద్ధిలో 2023లో 2.5శాతం నుండి 2024శలో 2.4శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. దీనికి కారణం ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వినియోగదారులు వ్యయం అధిక వడ్డీ రేట్లుగా వుండవచ్చు. దేశీయ, అంతర్జాతీయ ఎదురుగాలిని ఎదుర్కొంటున్న చైనా, గత ఏడాది 5.3 నుండి 2024లో 4.7శాతం వృద్ధిని అంచనా వేయడం మితమైన మందగమనాన్ని ఎదుర్కొంటుందని అంచనా వేయబడింది. 2024లో రెండు ప్రాంతాలకు 1.2శాతం వృద్ధి రేటు అంచనా వేయడంతో యూరప్, జపాన్ కూడా సవాళ్లను ఎదుర్కొంటున్నా యని తెలిపింది. వృద్ధి రేటు 2023లో 3.3 శాతం నుంచి 2024లో 3.5కి కొద్దిగా పెరుగుతుందని అంచనా వేసింది. అత్యల్ప అభివృద్ధి చెందిన దేశాలు 2024లో 5శాతం వృద్ధి చెందుతాయి. అభివృద్ధి చెందిన దేశాలు తక్కువ నిరుద్యోగిత రేటుతో బలమైన రికవరీని చవి చూ శాయి. ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్ 3.7శాతం, 223లో యూరోపియన్



యూనియన్లో 6శాతం, నామమాత్రపు వేతనాలు పెరగడం, వేతన అసమానతలను తగ్గించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు మిశ్రమపురోగతిని చూపుతున్నా యి. చైనా,బ్రెజిల్, టర్కియే, రష్యావంటి దేశాలు నిరుద్యోగం తగ్గుముఖం పట్టడం, లింగఅంతరాలు, అధిక యువత నిరుద్యోగం కొనసాగుతున్నట్లు నివేదించింది. ప్రపంచ వ్యాప్తంగా 2013లో 48.1తో పోలిస్తే2013లో మహిళా శ్రామికశక్తిభాగస్వామ్యం 47.2శాతానికి తగ్గింది.అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి వృద్ధిలో గుర్తించదగిన మందగమనంగా ఉంది.అభివృద్ధి చెందిన దేశాలు గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటిస్థిరమైన, సాంకేతికతతో నడిచే రంగాలలో పెట్టుబడులను కొనసాగిస్తున్నప్పటికీ అభివృద్ధిచెందుతున్న దేశాలు మూలధన విమానాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను తగ్గించడంవంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఆర్థిక అనిశ్చితులు, అధిక రుణభారాలు, పెరుగుతున్నా వడ్డీరేట్ల కారణంగా గ్లోబల్ పెట్టుబడి వృద్ధి తక్కువగానే ఉంటుందని అంచనా. ఇంధన రంగంలో, ముఖ్యంగా క్లీన్‌ఎనర్జీలో పెట్టుబడి పెరుగుతోంది కానీ 2050నాటికి నికర-సున్నా-ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవడానికి తగినంత వేగంతోలేదు. ప్రపంచవాణిజ్య వృద్ధి 2023లో 0.6శాతానికి బలహీనపడింది. 2024లో 2.4శాతానికి పుంజుకుంది. వస్తువుల నుండి సేవలకు వినియోగదారుల వ్యయం మారడం,పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తలు, సరఫరా గొలుసు అంతరాయాలు,మహమ్మారి దీర్ఘకాలిక ప్రభావాలు వాణిజ్యవృద్ధికి ఆటంకం కలిగించే కారకాలుగా నివేదిక సూచించింది. ఇంకా కొన్ని దేశాల్లో రక్షణవాద విధానాలవైపు మారడంకూడా వాణిజ్య గతిశీల తను ప్రభావితం చేసింది. అభివృద్ధి చెందుతున్న దేశాలు అధికస్థాయి బాహ్యరుణాలు,పెరుగుతున్న వడ్డీరేట్లుఎదుర్కొంటున్నాయి. ఇది అంతర్జాతీయ క్యాపిటల్ మార్కెట్లను కష్టతరంచేస్తుంది. తక్కువ ఆదాయం దేశాలకు అధికారిక అభివృద్ధి సహాయం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో క్షీణత ఉంది. రుణ స్థాయిలు పెరగడం, మారుత్ను ప్రపంచ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏరుణ స్థిరత్వం ఒక క్లిష్టతరమైన సవాలుగా ఉద్భవించింది. గ్లోబల్ వడ్డీరెట్ల పెరుగుదల, ఫెడరల్‌రిజర్వ్,యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వంటి సెంట్రల్ బ్యాంకులు ద్రవ్యవిధానాన్ని కఠినతరంచేసిన పర్యవసానంగా, ముఖ్యంగా విదేశీ కరెన్సీ- డినామినేటెడ్ అప్పులు ఉన్న దేశాలకు రుణ సేవల ఖర్చులు పెరిగాయి. ఫలితంగా అనేక దేశాలు రుణపునర్వ్యవస్థీకరణ అవసరంతో పోరాడుతున్నాయి. 2023 తీవ్రమైన వాతావరణ పరిస్థితి మరింత దిగజారింది.1880 నుండి రికార్డు స్థాయిలోవేడిగా ఉండే వేసవితో సహాప్రపంచవ్యాప్తంగా వినాశకరమైన అడవి మంటలు, వరదలు, కరువులకు దారితీసింది. ఈ సంఘటనలు మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, జీవనోపాధికి నష్టం వంటి ప్రత్యక్ష ఆర్థికప్రభావాలను కలిగిఉంటాయి. వాతావ రణ మార్పుల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థకు గణనీయ మైన నష్టాలు వస్తాయని అధ్యయనాలు అంచనా వేస్తున్నా యి. ఉదాహరణకు, కొన్నిఅంచనాలు 2100 నాటికి గ్లోబల్ జిడిపిలో 10 శాతం సంభావ్య తగ్గింపును సూచిస్తున్నాయి. ఇది ముఖ్యంగా వాతావరణ చర్య,స్థిరమైన ఆర్థిక అభివృద్ధి, తక్కువ,మధ్య-ఆదాయ దేశాల రుణస్థిరత్వ సవాళ్లను పరి ష్కరించడం వంటిరంగాలలో బలోపేతం చేయాలనిప్రపంచ సహకారం,అవసరాన్ని నొక్కి చెబుతుంది. వీటి సాధనకు మెరుగైన ప్రపంచ సహకారం అవసరం.

08-01Pg5:Layout 1 1/1/02 5:52 AM Page 1



# మాల్దీవుల మంత్రుల వ్యాఖ్యలపై భారత్ ఆగ్రహం



## 'బాయ్‌కాట్ మాల్దీవులు..' సోషల్ మీడియాలో వైరల్

**మాలె, జనవరి 7:** సోషల్ మీడియాలో 'బాయ్‌కాట్ మాల్దీవులు' హ్యాష్‌ట్యాగ్ ఎక్స్(ట్విట్టర్)లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నది. అయితే, మాల్దీవులపై భారతీయులకు ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. అయితే, ఈ ఆగ్రహానికి కారణం ఏమిటంటే.. ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ లక్షద్వీప్‌లో పర్యటించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈక్రమంలో మాల్దీవులు, లక్షద్వీప్ మధ్య పోలికలు మొదలయ్యాయి. ఈ క్రమంలో లక్షద్వీప్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇందుకు సంబంధించిన చిత్రాలను సైతం సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. లక్షద్వీప్‌లో పర్యటకాన్ని ప్రోత్సహించడం గిట్టని మాల్దీవుల మంత్రి అబ్దుల్లా మహ్మద్ మజీద్ అక్కసు వెళ్లగక్కారు. దీంతో భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టూరిజంపై ఆధారపడిన మాల్దీవులకు భారత్ బలం ఏమిటో తెలియదని మండిపడుతున్నారు. ఫిబ్రవరి 2న తన పుట్టిన రోజున తాను మాల్దీవులకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నానని.. అయితే ప్రస్తుతం రద్దు చేసుకున్నట్లు ఓ యూజర్ పేర్కొన్నారు.

రూ. 5 లక్షలు చెల్లించి మూడువారాల బస చేసేందుకు హోటల్‌ను బుక్ చేసుకున్నానని.. మాల్దీవుల మంత్రి ట్వీట్ చూసిన తర్వాత రద్దు చేసుకున్నట్లు మరో యూజర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. మాల్దీవుల మంత్రి భారత్‌పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో 8,166 హోటల్ బుకింగ్స్, సుమారు 2,500 విమాన టిక్కెట్లు రద్దయినట్లు తెలుస్తున్నది.

**మంత్రి ఏమన్నాడంటే..**

మాల్దీవుల మంత్రి అబ్దుల్లా మొహ్జూమ్ మజీద్ ఎక్స్(ట్విట్టర్)లో మాల్దీవుల పర్యాటకాన్ని భారత్ లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. మాల్దీవుల పర్యాటకం నుంచి కఠినమైన పోటీని ఎదుర్కొంటుందన్నారు. భారత్‌లో మౌలిక సదుపాయాల కంటే రిసార్ట్ మౌలిక సదుపాయాల కంటే మాల్దీవుల్లోనే ఎక్కువ సదుపాయాలు ఉన్నాయంటూ ట్వీట్ చేశారు. అంతటితో ఆగకుండా ప్రధాని నరేంద్ర మోడీకి సైతం ట్వీట్‌ను ట్యాగ్‌చేశారు. అలాగే మాల్దీవుల ఎంపి జాహిద్ రమీజ్ లక్షద్వీప్‌లో పర్యాటకాన్ని పెంపొందించడంపై సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు.

బీచ్ టూరిజంలో మాల్దీవులతో పోటీ పడటంలో భారత్ అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. అయితే ఇది మంచి అడుగు, కానీ మాతో పోటీ పడడం భ్రమ అంటూ కామెంట్ చేశారు. మాల్దీవుల్లాంటి సేవలను భారత్ ఎలా అందిస్తుందని ప్రశ్నించారు. తమ దేశం అందించే సర్వీస్‌ను ఎలా అందించగలుగుతారు..? పరిశుభ్రంగా ఎలా ఉంచగలరు? అక్కడ గదుల్లో వచ్చే వాసన పెద్ద సమస్య' అంటూ రమీజ్ ట్వీట్ చేశారు.

**ముగ్గురు మంత్రుల సస్పెన్షన్**

భారతదేశం, ప్రధాని నరేంద్రమోడీకి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలపై పెద్దఎత్తున ఆగ్రహం వ్యక్తం కావడంతో మాల్దీవుల ప్రభుత్వం ముగ్గురు మంత్రులను ఆదివారం సస్పెండ్ చేసింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే ఆ ప్రకటనలో సస్పెషన్‌కు గురైన మంత్రుల పేర్లు వెల్లడించలేదు. కానీ స్థానిక మీడియాలో మంత్రులు మరియం షియునా, మల్షా, హసన్ జిహాన్‌లను మాల్దీవుల ప్రభుత్వం సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అయితే ఆయా మంత్రులు చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమైనవే తప్ప తమ ప్రభుత్వానివి కావని మాల్దీవులు ప్రభుత్వం స్పష్టం చేసింది. అంతేకాకుండా భావప్రకటన స్వేచ్ఛ అనేది ప్రజాస్వామిక దేశంలో ప్రతిఒక్కరికి ఉంటుందని, అయితే అది బాధ్యతాయుతంగా ఉండాలే తప్ప ద్వేషాన్ని రెచ్చగొట్టేలా, వ్యతిరేకతను ఉసిగొల్పేలా ఉండకూడదని, మరి ముఖ్యంగా మాల్దీవుల ప్రభుత్వంతో విదేశాలకు ఉన్న సంబంధాలకు విఘాతం కలిగించేలా ఉండకూడదని ఆ ప్రకటనలో పేర్కొన్నది. దాంతో భారత్‌కు మాల్దీవుల ప్రభుత్వం నుంచి పెద్ద భరోసా వచ్చినట్టయింది



## స్టేజ్‌పై బైడెన్, చెయ్యి పట్టుకుని సాయం చేసిన జిల్ బైడెన్

**వాషింగ్టన్, జనవరి 7:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్టేజ్‌పై ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనకుండ ఆయన సతీమణి సాయం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. 2021 జనవరి 6వ తేదీన జరిగిన అల్లర్లను గుర్తు చేసుకుంటూ ప్రసంగించిన తర్వాత స్టేజ్‌పై నుంచి ఆయనను జిల్ బైడెన్ చెయ్యి పట్టుకుని తీసుకువచ్చారు. గతంలో ప్రసంగం ముగిసిన తర్వాత ఆయన పలుమార్లు గందరగోళ పరిస్థితికి గురయ్యారు. స్టేజ్‌పైనే ఉండి గాల్లోనే కరచాలనం చేయడం, ఎటువైపు వెళ్లాలో తెలియక ఇబ్బంది పడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. అలాంటివి పునరావృతం కాకుండా వైట్ హౌస్ సిబ్బంది జిల్ బైడెన్‌ను స్టేజ్‌పైకి అనుమతించినట్లు ఫాక్స్ న్యూస్ పేర్కొంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన జో బైడెన్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ట్రంప్ అధికారంలోకి రావడం కోసం ప్రజాస్వామ్యాన్ని పణంగా పెడతారు. నాజీ జర్మన్ మనస్తత్వం కలిగిన ఆయన తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. విద్వేషపూరిత ప్రసంగాలతో అమెరికన్ల మనసులను విషపూరితం చేస్తున్నారు అని బైడెన్ ఆరోపించారు. అమెరికా అధ్యక్ష పదవికి ఇప్పటి వరకు ఎన్నికైన వారిలో జో బైడెన్ (81) అతి పెద్ద వయస్కుడు. డెమొక్రటిక్ పార్టీ తరఫున మరోసారి ఆయన అధ్యక్ష ఎన్నికల బరిలో నిలుస్తానని ప్రకటించారు.



## రక్షణరంగంలో పరస్పర కృషికి

# మంత్రి రాజ్‌నాథ్ బ్రిటన్ పర్యటన

**న్యూఢిల్లీ, జనవరి 7:** భారత్, బ్రిటన్‌లమధ్య ఉన్న రక్షణరంగ సంబంధాలు, భద్రతాపరంగాపరస్పర సహకారం వంటి అంశాలను పునఃసమీక్షించేందుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ బ్రిటన్ పర్యటనకు వెళుతున్నారు. సోమవారం ఆయన బ్రిటన్‌లో పర్యటించి సంయుక్తంగా యుద్ధవిమానాల అభివృద్ధి, ఇతర మిలిటరీ ప్లాట్‌ఫామ్‌లను అధునీకరణ అంశాలపై చర్చలుజరుపుతారు. బ్రిటన్ రక్షణమంత్రి గ్రాంట్‌షాప్స్‌తోకలిసి రాజ్‌నాథ్ ఇతరకీలక అంశాలన్నింటిపైనా చర్చలుజరుపుతారు. భద్రత, రక్షణ, పారిశ్రామిక పరస్పరసహకారాలు ఈ చర్చల్లో కీలకంగా ఉంటాయి.

బ్రిటన్‌ప్రధానమంత్రి రిషిసునక్, విదేశాంగ మంత్రి డేవిడ్ కేమరాన్‌లను కూడా కలుసుకుంటారు. రక్షణ మంత్రితోపాటు ఉన్నతస్థాయి సీనియర్ అధికారులు త్రివిధ దళాలనుంచి పాల్గొంటారు. డిఆర్‌డిఒ, రక్షణరంగ ఉత్పత్తి,ఇతర కీలక సంస్థలప్రతినిధులు కూడా రాజ్‌నాథ్‌తో వెళతారు. బ్రిటన్ సిఇఒలు, పారిశ్రామిక దిగ్గజాలు, యుకె రక్షణరంగ పారిశ్రామికరంగంతో కూడా చర్చలుజరపుతారు. సంక్లిష్టమైన యుద్ధ రక్షణరంగ టెక్నాలజీపై ఇరువురి పరస్పర సహకారంపైనే ఎక్కువ చర్చలు కొనసాగుతాయని అంచనా. ద్వైపాక్షిక రక్షణ రంగపారిశ్రామిక విభాగంలో పరస్పర సహకారం పైనే ఎక్కువ దృష్టిపెడతారు. అలాగే ఇండోపసిఫిక్, పశ్చిమాసియా, ఉక్రెయిన్‌యుద్ధం వంటి అంశాలు కూడా చర్చకు రానున్నాయి.

# ఉత్తర గాజాలో హమాస్ కమాండ్ వ్యవస్థ ధ్వంసం : ఇజ్రాయెల్



**జెరూసలెం, జనవరి 7:** హమాస్‌పై దాడులు మొదలు పెట్టిన మూడు నెలల తర్వాత ఉత్తర గాజాలో దాని కమాండ్ వ్యవస్థ మొత్తాన్ని తుడిచిపెట్టామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ప్రకటించింది. హమాస్‌లో అతి ముఖ్యమైన కమాండర్ మహమ్మద్ డెయిఫ్ ఫొటోను సంపాదించింది. ఉత్తర గాజా పట్టీలో హమాస్ సైనిక వ్యవస్థను మొత్తం ధ్వంసం చేశాం. ఇప్పుడు దానికి కమాండర్లు లేరు. దీంతో చెదురుమదురు దాడులకు మాత్రమే పాల్పడుతోంది. ఇప్పుడు మధ్య గాజా, దక్షిణ గాజాలో దాని వ్యవస్థలను ధ్వంసం చేయడంపై దృష్టి సారించాం. దీనికి కొంత సమయం పట్టవచ్చు అని ఐడిఎఫ్ ప్రతినిధి డానియల్ హగారీ అన్నారు. హమాస్ మిలిటరీ వింగ్ కమాండర్ మహ్మద్ డెయిఫ్ ఫొటోను హగారీ విడుదల చేశారు. గాజా నుంచి స్వాధీనం చేసుకున్న 7 కోట్ల డిజిటల్ ఫైల్స్ నుంచి దీనిని గుర్తించామని చెప్పారు. ఇజ్రాయెల్ మోస్ట్ వాంటెడ్ లిస్టులో ఇతడు ఉన్నాడు. విడుదల చేసిన ఫొటోలో డెయిఫ్ కప్పు పట్టుకుని కనిపించాడు. గాజా ఆపరేషన్‌లో ఇప్పటివరకు 176 మంది సైనికులను కోల్పోయినట్లు హగారీ వెల్లడించారు. ఉత్తర గాజా నుంచి రాకెట్ కాల్పులు అప్పుడప్పుడు చోటు చేసుకొంటున్నా భారీ దాడులు చేసే సత్తా హమాస్‌కు లేదని వివరించారు. సెంట్రల్ గాజా ఉగ్రవాదులతో కిక్కిరిసిపోయిందని చెప్పారు. అక్కడ ఖాన్ యూనిస్ ప్రాంతంలో సొరంగాలతో భూగర్భ నగరమే ఉందన్నారు. ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టడంలో ఎటువంటి షార్ట్‌కట్‌లు ఉండవని వివరించారు. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌లో బెర్రీ కిబుట్జ్‌పై దాడికి పాల్పడిన హమాస్ నుస్రెత్ బెటాలియన్ కమాండర్ ఇస్మాయిల్ సిరాజ్, అతడి డిప్యూటీ అహ్మద్ వాహబ్‌లను తాజాగా సెంట్రల్ గాజాలో మట్టుబెట్టారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ అంతర్గత నిఘా వ్యవస్థ షిన్‌బెట్ ప్రకటించింది.


# డ్రోన్‌లు, క్షిపణులతో విరుచుకుపడిన రష్యా!



**కీవ్, జనవరి 7:** రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండేళ్లవుతున్నా పరిస్థితులు సద్దుమణగడం లేదు. కొన్నాళ్లపాటు స్తబ్దుగా ఉన్న రష్యా ఇటీవల కాలంలో మళ్లీ దాడులను తీవ్రం చేసింది. శనివారం రాత్రే 28 డ్రోన్‌లు, మూడు క్రూజ్ క్షిపణులతో విరుచుకుపడినట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. అందులో 21 డ్రోన్లను విజయవంతంగా కూల్చేసినట్లు ఆ దేశ వైమానిక దళం అధికారిక టెలిగ్రామ్ ఛానల్‌లో పోస్టు చేసింది. క్రూజ్ క్షిపణుల గురించి ప్రస్తావించలేదు. రష్యా ప్రధానంగా తూర్పు, దక్షిణ ఉక్రెయిన్ ప్రాంతాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపింది. శత్రువులు దాడి వ్యూహాన్ని మార్చారు. దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్, నిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు అని ఉక్రెయిన్ వైమానిక దళ అధికార ప్రతినిధి యురీ ఇహ్నత్ తెలిపారు.

శత్రు డ్రోన్లను చిన్నపాటి ఆయుధాలతోనే కీవ్ సేనలు ధ్వంసం చేశాయని, ఎయిర్ డిఫెన్స్ క్షిపణులను ఆదా చేశాయని ఆయన పేర్కొన్నారు. రష్యా తాజా దాడుల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని కీవ్ తెలిపింది. ఉక్రెయిన్ వ్యాఖ్యలపై రష్యా ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇటీవల కాలంలో రష్యా దాదాపు 300 క్షిపణులు, 200కి పైగా డ్రోన్లను ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి, 2022 నుంచి రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. ప్రపంచదేశాల ఒత్తిడి, రక్షణ శాఖ అధికారుల సూచన మేరకు రష్యా కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చినప్పటికీ, యుద్ధం కొనసాగుతూ ఉంది.

# భూటాన్ రాజకుటుంబం భూమినే కబ్జా చేసిన చైనా!




**బీజింగ్, జనవరి 7:** చైనా భూదాహానికి అంతులేకుండా పోయింది. మన పొరుగు దేశమైన భూటాన్ భూమిని చైనా భారీగా కబ్జా చేసింది. చరిత్ర పరంగా భూటాన్‌కు ఎంతో కీలకమైన బెయిల్ ఖెన్పెజోంగ్ ప్రాంతంలో ఏకంగా టౌన్‌షిప్‌లను నిర్మించడం ప్రారంభించింది. తాజాగా విడుదలైన ఉపగ్రహ చిత్రాలు ఈవిషయాన్ని చెబుతు న్నాయి. దీనిపై 'యూనివర్సిటీ ఆఫ్ లండన్'కు చెందిన ఎస్ఒఎఎస్ ప్రొఫెసర్ రాబర్ట్ బార్నెట్ట్ స్పందించారు. 'అక్కడి (భూటాన్‌లోని) చారిత్రక ప్రదేశంపై చైనా ప్రతినిధులు అనుమానాస్పద ప్రకటన చేశారు. బలహీనమైన పొరుగు దేశం కావడంతో.. స్పందించడానికి పరిమిత అవకాశాలు మాత్రమే దానికి ఉన్నాయి.' అని పేర్కొన్నారు. దీనిపై స్పందించడానికి భారత్‌లోని భూటాన్ ప్రతినిధి జనరల్ వెట్సోప్ నాంగ్యాల్ నిరాకరించారు. చర్చలు జరుగుతున్న వాటిపై బహిరంగం ప్రకటనలు చేయడం తమ ప్రభుత్వ విధానాలకు విరుద్ధమన్నారు.

2020 నాటి ఉపగ్రహ చిత్రాలతో పోలిస్తే బెయిల్ ఖెన్పెజోంగ్ ప్రాంతం పూర్తిగా మారిపోయింది. ఇక్కడ భారీ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. లోయల్లో కూడా నిర్మాణాలున్నాయి. తాజాగా చాతమ్ హౌస్ జియో ఇంటెలిజెన్స్ పరిశోధకులు మాట్లాడుతు 'భూటాన్ రాజ కుటుంబం పూర్వీకుల వారసత్వం ఈ పర్వతాల్లో ఉంది. ఇప్పుడు చైనాను ఆపేంత శక్తి ఆ ప్రభుత్వానికి లేదు' అని పేర్కొన్నారు. ఇటీవల జకర్‌లుంగ్ లోయల్లో డ్రాగన్ చేపట్టిన అక్రమ నిర్మాణాల ఉపగ్రహ చిత్రాలు విడుదలయ్యాయి. ఒకవైపు సరిహద్దు వివాదంపై భూటాన్‌తో అధికారికంగా చర్చలు జరుపుతూ.. మరోవైపు దాని భూభాగంలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ చైనా ద్వంద్వ వైఖరి అనుసరిస్తోంది. భారత్, చైనా సైనికుల మధ్య 2017లో తీవ్ర సైనిక ప్రతిష్టంభన నెలకొన్న డోక్లామ్ సరిహద్దులోని భూటాన్ భూభాగంలో కట్టడాలను చైనా చురుగ్గా కొనసాగిస్తూ పెద్ద సంఖ్యలో ఇళ్లను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది.

# బతకడం కంటే జైల్లో చనిపోవడమే మేలు!

## జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయెల్



**ముంబయి, జనవరి 7:** జీవితంపై ప్రతి ఆశను కోల్పోయాను. ప్రస్తుత స్థితిలో జీవించడం కంటే జైలులో మరణిస్తేనే మంచిదేమో అని కెనరా బ్యాంక్‌లో రూ.538 కోట్ల మోసం చేసిన కేసులో నిందితుడైన జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయెల్ ఇక్కడి ప్రత్యేక కోర్టులో కన్నీటి పర్యంత మయ్యారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గత యేడాది సెప్టెంబర్ 1న ఆయన్ను అరెస్టు చేసిన సంగతితెలిసిందే. బ్యాంకు మోసంకేసులో ఆయనకు సంబంధం ఉందని ఇడి వాదనలు వినిపించింది. ప్రస్తుతం ఆయన ఆర్థర్ రోడ్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ప్రత్యేక న్యాయమూర్తి ఎంజి దేశ్‌పాండే ఎదుట ఆయన బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయన్ను కోర్టులో ప్రవేశపెట్టగా, తన వ్యక్తిగత వాదనలువినాలని నరేశ్‌గోయల్ న్యాయ మూర్తిని కోరారు. అందుకు ఆయన అనుమతి ఇవ్వడంతో బాధాతప్త హృదయంతో రెండు చేతులూ జోడించి తన ఆవేద నను వెలిబుచ్చారు. న్యాయస్థానంవద్ద రోజు వారీగా వాదనల్ని నమోదు చేసే రికార్డుల్లో ఆయన మొత్తం శరీరంలో నిరంతర ప్రకంపనలు వస్తున్నాయని, ఆరోగ్యంకూడా బాగోలేదని నమోదు చేయడం గమనార్హం.

నేను ఆయన మాటలు ఓపికగా విన్నాను. మాట్లాడుతున్నప్పుడు ఆయన్ని గమనించాను. ఆయన శరీరంలో ప్రకంపనలు చూశాను. ఆయన నిలబడేందుకు కూడా సాయం కావాల్సి వస్తోందని న్యాయమూర్తి పేర్కొన్నారు. తాను ఎంతో బలహీనమయ్యానని, జెజె హాస్పిటల్‌కు పంపించడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. జెజె హాస్పిటల్‌కు పంపేబదులు జైలులో చనిపో యేందుకు అనుమతించాలని వేడుకున్నారు. న్యాయస్థానానికి వ్యక్తిగతంగా వచ్చి హాజరయ్యేందుకు కూడా శరీరం సహకరించడం లేదని, భౌతిక హాజరు నుంచి మినహాయించాలని కోరారు. దీంతో ఆయన ఆరోగ్య పరిస్థితిపై సరైన చర్యలు తీసుకో వాలని ఆయన న్యాయవాదులకు కోర్టు ఆదేశాలిచ్చింది. ఆయన బెయిల్ పిటిషన్‌పై ఇడితన స్పందన తెలియజేయడంతో తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది.



# భారత్ వంటి మిత్రదేశం ఉండటం మా అదృష్టం

## బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా

**ఢాకా, జనవరి 7:** భారత్ వంటి నమ్మకమైన మిత్రదేశం ఉండటం తమ అదృష్టమని బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా అన్నారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో భారతీయులు తమకు అండగా ఉన్నారని ఆమె చెప్పారు. దేశాభివృద్ధికి ప్రజాస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు. బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ప్రధాని షేక్ హసీనా ఓటుహక్కు వినియోగించుకున్నారు. తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ సార్వభౌమ, స్వాతంత్ర్య దేశం. జనాభా చాలా ఎక్కువ. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను వ్యవస్థాపితం చేశాం. అది సజావుగా కొనసాగాలని కోరుకుంటున్నా. లేదంటే దేశాభివృద్ధి సాధ్యం కాదు. 2009 నుంచి 2023 వరకు తాము అధికారంలో ఉండటం వల్లే బంగ్లాదేశ్ ఈ స్థాయికి చేరుకుంది. ప్రజలు నిర్భయంగా ఓటువేసే వాతావరణాన్ని కల్పించామని చెప్పారు. ఈ సందర్భంగా భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు.

భారత్ వంటి నమ్మకమైన మిత్రదేశం ఉండటం తమ అదృష్టమని చెప్పారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో తమకు అండగా ఉన్నారని తెలిపారు. 1975 తర్వాత మా కుటుంబాన్ని మొత్తం కోల్పోయినప్పుడు మాకు ఆశ్రయమిచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా భారత్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 1975లో జరిగిన పోరులో హసీనా తన కుటుంబం మొత్తాన్ని కోల్పోయారు. దీంతో ఆమె చాలాకాలంపాటు భారత్‌లో జీవించారు. అనంతరం బంగ్లాదేశ్‌కు వెళ్లిన హసీనా.. అవామీ లీగ్ పార్టీ బాధ్యతలు స్వీకరించారు. కాగా, ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి)పై ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని టెర్రరిస్టులతో పోల్చారు. ఆ పార్టీ నాయకులు అభివృద్ధి నిరోధకులని విమర్శించారు. ఎన్నికలను బహిష్కరించడమే కాకుండా దేశంలో హింసను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం కొనసాగాలని వారికి లేదన్నారు. దేశంలోని 300 నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతున్నది. సాయంత్రం 5 గంటలకు ఓటింగ్ ముగియనున్నది. 27 పార్టీలకు చెందిన 1500 మంది అభ్యర్థులతోపాటు 436 మంది స్వతంత్రులు బరిలో నిలిచారు. సుమారు 11.96 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వారిలో 1.5 కోట్ల మంది మొదటిసారి ఓటు వేస్తున్నారు. ఈ నెల 8న ఫలితాలు వెలువడనున్నాయి.

# మోడీ కేబినెట్లోకి కుమారస్వామి: అర్జున రాయబారం



బెంగళూరులోఆదివారం మాజీ ప్రధాని దేవెగౌడతో సమావేశమైన కేంద్ర మంత్రి అర్జున ముండా

**బెంగళూరు,జనవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి :** వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటక నుంచి జెడిఎస్‌తో పొత్తుపెట్టుకుని ఉమ్మడిగా పోటీ చేయాలని బిజెపి కేంద్ర నాయకత్వం నిర్ణయించటంతో ఇక్కడ బెంగళూరులో కేంద్రమంత్రి అర్జునముండా మాజీ ప్రధాని దేవెగౌడతో సమావేశమయ్యారు. ఆదివారం మధ్యాహ్నం కేంద్రమంత్రి దేవెగౌడ నివాసానికి చేరుకుని చర్చించారు. ఇటీవల జరిగిన అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించటంతో వివిధ రాష్ట్రాల్లో ప్రధానమైన ప్రాంతీయ పార్టీలను బిజెపి అక్కున చేర్చుకొంటుంది. దీంట్లో భాగంగా కర్ణాటకలో 28స్టీట్లలో జెడిఎస్‌తో పొత్తు పెట్టుకుని పోటీచేయాలని నిర్ణయించింది. ఈలోగా అయిదురాష్ట్రాల ఎన్నికల్లో పోటీచేసి గెలుపొందిన కేంద్రమంత్రులు ఖాళీచేయగా మిగిలిన శాఖలకు గాను కర్ణాటక నుంచి జెడిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్‌డి. కుమారస్వామిను కేంద్ర మంత్రివర్గంలోనికి తీసుకుని ఇక్కడ బిజెపి అత్యధిక సీట్లు గెలిచేలా వ్యూహం పన్నినట్లు సమాచారం. ఈమేరకు ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ దేవెగౌడతో చర్చించారు. తన కుమారుడికి కేంద్ర కెబినెట్లో చోటుకల్పిస్తే ఇరుపార్టీల పొత్తు కొనసాగుతుందని షరతు విధించారు. తదనంతరం కేంద్ర మంత్రి అర్జున ముండాను రాయభారానికి పంపారు. కర్ణాటకలోని అడవి గొల్లలు (కాడుకురుబ) ఎస్టీ జాబితాలోనికి చేర్చేలా దేవెగౌడతో చర్చించేందుకు వచ్చానని తెలిపారు. పాత మైసూరు ప్రాంతం జిల్లాల్లో సిద్దరామయ్య ప్రాతినిధ్యం వహించే కురుబ కులానికి దగ్గరగా ఉన్న అడవి గొల్లలకు ఎస్టీగా రిజర్వేషన్లు కల్పిస్తే సిఎం దూకుడుకు కళ్లెం వేయవచ్చన్న ఆలోచన కూడా ప్రధానికు ఉండి ఉండవచ్చు.

వ్యూహంలో భాగంగానే అటు కుమార స్వామిని కేంద్ర మంత్రివర్గంలోనికి తీసుకోవటం ఇటు కాడుకురుబ కులస్తులకు ఎస్టీ జాబితాలో రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇవ్వటం ద్వారా ఒకె దెబ్బకు రెండు పిట్టలను తమ గూటికి చేర్చుకునేందుకు మోడీ ప్రణాళికగా చెబుతున్నారు. కుమారస్వామి కెబినెట్‌లో చేరతారన్న వార్తలు ఇవాళ భగ్గుమన్నాయి.

# అదృశ్యమైన బాలికలు సేఫ్

## మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్

**భోపాల్, జనవరి 7:** రాజధాని భోపాల్ శివారులో వసతి గృహం నుంచి అదృశ్యమైన 26 మంది బాలికలు క్షేమంగా ఉన్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించారు. రాజధానికి 20 కిలోమీటర్ల దూరంలోని పర్వాలియా ప్రాంతంలో ఉన్న అంచల్ బాలికల వసతి గృహం నుంచి 26 మంది బాలికలు అదృశ్యమయ్యారన్న ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి వారు ఎక్కడున్నారో కనుక్కొన్నారు. ఈ సంఘటనపై సిఎం మోహన్ యాదవ్ ఎక్స్ వేదికగా స్పందించారు. కనిపించకుండా పోయిన బాలికలను గుర్తించినట్లు తెలిపారు. అక్రమంగా నిర్వహిస్తున్న వసతి గృహాలపై తీవ్ర చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఎలాంటి రిజిస్ట్రేషన్లు, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వసతి గృహాలపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ ఛైర్మన్ ప్రియాంక్ కనుంగో ఈ వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ చేయగా బాలికలు అదృశ్యమైన విషయం వెలుగులోకి వచ్చింది. మొత్తం 68 మంది బాలికల్లో 26 మంది తక్కువగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తించారు. వసతి గృహం డైరెక్టర్‌ను ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. దీంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇంటిపై బెంగతోనే బాలికలు తమ నివాసాలకు వెళ్లారని భావిస్తున్నట్లు భోపాల్ రూరల్ ఎస్పీ ప్రమోద్‌కుమార్ సిన్హా మీడియాకు తెలిపారు. బాలికల అదృశ్యమైన వార్తలపై అంతకుముందు బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, తక్షణమే స్పందించిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 756

## ఐదుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 756 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఐదుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,18,134కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,80,693మంది కోలుకోగా 4,049 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,392కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.

08-1Pg6exHMNWJQE :Layout 1 1/1/02 5:55 AM Page 1



# విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత జగన్‌దే!



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి

## జగన్ రెండోసారి సిఎం పీఠం అధిష్టించాలని 20న సుదర్శన యాగం

### కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

**కోట, జనవరి 7 ప్రభాతవార్త:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠం అధిష్టించాలని కొడవలూరు మండలం రాజుపాలెంలో ఈ నెల 20న శ్రీనారికేళ సహిత రసలింగేశ్వర (పాదరసం), మహా రుద్రాభిషేకం, లక్షా 8 వేల కొబ్బరి కాయలు కొట్టడం, లక్ష రుద్రాక్షలు, లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చనతో పాటు సుదర్శన యాగం చేయిస్తున్నట్లు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చెప్పారు. ఆ కార్యక్రమాన్ని 40 మంది వేదపండితులచే నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నల్లపరెడ్ల వర్గీయులు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆదివారం కోటలోని కోటమ్మ ఆలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి సీఎంగా చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కోవూరు ఎమ్మెల్యే చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని ఎన్నికల మేనిఫెస్టోలో లేని అంశాలను కూడా జత చేసి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవ చేశారన్నారు. రెండు లక్షల 75 కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల పేరిట నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారని తెలిపారు. కులాలు, మతాలు, వర్గాలు, పార్టీలు చూడకుండా అర్హత ఉన్న వారందరికీ విజయవాడ నుంచి బటన్ నొక్కుతూ ప్రజల ఖాతాల్లో జమ చేశారని చెప్పారు. చంద్రబాబు నాయుడు నీఛమైన స్థితికి దిగజారాడని చెప్పారు. 500 కోట్లు పవన్ కళ్యాణ్‌కు ఇచ్చారని ఆరోపించారు. అంతేకాకుండా అటు బిజెపితోను, ఇటు కాంగ్రెస్‌తోను పొత్తు పెట్టుకునేందుకు బరి తెగిస్తున్నారని విమర్శించారు.

ఎంతమంది ఎన్ని కుట్రలు చేసినా సింహం సింగల్‌గా వస్తుందని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలే గెలుపునకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటమ్మ ఆలయ ధర్మకర్త నల్ల పరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, నల్లపరెడ్డి రజిత్‌రెడ్డి, నల్లపరెడ్డి జగదీష్‌కుమార్‌రెడ్డి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ నరమాల వెంకటరమణయ్య, మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, యరట పల్లి మధుసూదన్‌రెడ్డి, నేదురుమల్లి హారిశ్చం ద్రారెడ్డి, మొబిన్‌బాషా, సర్పంచ్ వెంకటరమ ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వంతోనే శాంతి సామరస్యాలు ఉంటాయని నమ్మిన గొప్ప వ్యక్తి సిఎం

### ఉరవకొండలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభలో వక్తలు

### హాజరుకాని మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషశ్రీచరణ, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా



ఆదివారం జరిగిన సాధికార బస్సుయాత్ర సభలో మాట్లాడుతున్న పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య, మాజీ మంత్రి శంకర్‌నారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పైలా నరసింహయ్య, అశ్వర్థనాయక్

**ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త:** సామాజిక సమానత్వంతోనే శాంతి, సామరస్యాలు వెల్లివిరుస్తాయని నమ్మిన వ్యక్తి కాబట్టే గతంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని ప్రాధానత్యను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బీసీ, ఎస్టీ, ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చారని వక్తలు కొనియాడారు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక సాధికార బస్సు యాత్ర, బహిరంగ సభలు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగాయి. స్థానిక పాత బస్టాండ్ ఆవరణంలో జరిగిన బహిరంగ సభకు కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, మాజీ మంత్రి శంకర్‌నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ నదీమ్ అహమ్మద్, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జెడ్పీ ఛైర్మెన్ బోయ గిరిజమ్మ, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మెన్ లిఖిత, యాదవ, రజక కార్పొరేషన్ల ఛైర్మెన్లు హారిష్‌యాదవ్, మీసాల రంగన్న, టీటీడీ బోర్డు సభ్యులు అశ్వర్థనాయక్, అనంతపురం నగర మేయర్ వసీం, ఆర్టీసీ జోనల్ ఛైర్మెన్ మాల్యవంతం మంజుల, వక్ఫ్ బోర్డు జిల్లా ఛైర్మెన్ రిజ్వాన్, వైసీపీ యువజన విభాగం జోనల్ ఛైర్మెన్ వై.ప్రణయ్‌రెడ్డి తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజ్యాంగ పదవులతోపాటు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యతనిచ్చి వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, సామాజిక ఉద్యమకారులు జ్యోతిరావుపూలే, దివంగత మాజీ సీయం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని వారి ఆశయాలను జగన్ నెరవేరుస్తున్నారని కొనియాడారు. జగన్ ప్రభుత్వంలో మంచి జరిగిందని తమ జీవితాలు మెరుగుపడ్డాయని భావిస్తే వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపర్చి ఆయన్ను మరొకమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యం.నరసింహులు, కరణం పుష్పావతి, పెద్దన్న, దేవిబాయి, మార్కెట్ యార్డు ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, జెడ్పీటీసీలు ఏ.సి.పార్వతమ్మ, హనుమంతు, వైసీపీ మైనార్టీ, బీసీ, పంచాయతీరాజ్ విభాగాల అధ్యక్షులు సైఫుల్లా బెన్, సి.పి.వీరన్న, యం.బసవరాజు, బెస్త, ఎంబీసీ, కురుబ, బోయ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు కె.వి.రమణ, జోగి వెంకటేష్, కె.గోవిందు, దెద్దేకుంట రామాంజినేయులు, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబు అన్నివర్గాలను మోసం చేశారు:** చంద్రబాబు నాయుడు అన్నివర్గాల ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆయన 600 హామీలిచ్చి ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సయయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చి విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచారని కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు.

**బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతి జగన్‌తోనే సాధ్యం:** రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతి జగన్‌తోనే సాధ్యమని అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య అన్నారు.

**బలహీనవర్గాలను బలమైన వర్గాలుగా చేశారు:** రాష్ట్రంలోని బలహీనవర్గాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేడు బలమైన వర్గాలుగా మార్చారని మాజీ మంత్రి శంకర్‌నారాయణ అన్నారు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బీసీ కురుబ వర్గానికి చెందిన తనను ఎమ్మెల్యే, మంత్రిని చేసి నేడు అనంతపురం పార్లమెంటు సమన్వయకర్తగా నియమించి ప్రోత్సహించారన్నారు.

**సామాజిక సాధికారతకు నిలువెత్తు నిదర్శనం జగన్:** రాష్ట్రంలో సామాజిక సాధికారతకు జగన్ నిలువెత్తు నిదర్శంగా నిలుస్తున్నారని జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. ఋణమాఫీల పేరుతో చంద్రబాబు మహిళలను మోసం చేస్తే ఆయన లక్షాధికారులను చేస్తున్నారన్నారు.


**గెలిచినా, ఓడినా విశ్వేశ్వరరెడ్డి జనంతోనే ఉన్నారు:** గెలిచినా, ఓడినా వై.విశ్వేశ్వరరెడ్డి జనంలోనే ఉన్నారని వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేశవ్ గెలిచి కూడా నియోజకవర్గానికి అత్తారింటికి వచ్చినట్లు వచ్చిపోతున్నారని అలాంటి వ్యక్తి కావాలో ప్రజల మనిషి విశ్వేశ్వరరెడ్డి కావాలో జనం తేల్చుకోవాలన్నారు. విశ్వేశ్వరరెడ్డికు ఒక్క అవకాశం ఇవ్వాలని గడిచిన 40 సంవత్సరాల కాలంలో జరుగని అభివృద్ధిని చేసి చూపే బాధ్యత తాము చూసుకుంటామన్నారు.

**టీడీపీ, వైసీపీ పాలనను బేరీజు వేసుకొని ఓటు వేయండి:** గత టీడీపీ పాలన ప్రస్తుత వైసీపీ పాలనను బేరీజు వేసుకొని వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య అన్నారు.

**చీకటి పడుతుండటంతో అర్థాంతరంగా ముగిసిన సభ:** సామాజిక సాధికార బస్సు యాత్ర చీకటి పడుతుండటంతో అర్థాంతరంగా ముగించాల్సి వచ్చింది. సభ నిర్ణీత సమయం కంటే దాదాపు రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో ఈ పరిస్థితి నెలకొంది. సభకు వేల సంఖ్యలో జనం తరలిరాగా మాట్లాడాల్సి వక్తలు ఇంకా మిగిలి ఉండగానే చీకటిపడి మహిళలు లేచి పోతుండటంతో తుది పలుకులతో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సభను ముగుస్తున్నామని ప్రకటించారు. అంతకు ముందు సత్యం కన్వెన్షన్ హాల్‌లో నియోజకర్గంలోని పార్టీ ముఖ్య నాయకులతో ముఖాముఖి జరిగింది. ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి జరిగిన బస్సు ర్యాలీలో ముఖ్య అతిధులను క్రేన్ సాయంతో గజమాలతో ఘనంగా సన్మానించారు.

## ఐరన్ ట్రైల్ పుస్తకం ఒక కరదీపిక

### జిఎం అరుణ్‌కుమార్ జైన్



గుంతకల్లు రైల్వే డివిజన్ రూపొందించిన ఐరన్ ట్రైల్స్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జనవరి 7 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో గల ప్రాదేశిక ప్రాంతాల సమాచారాన్ని తెలుసుకోవాలనుకునే, వీక్షించాలనుకునే ఔత్సాహికుల సైకర్యార్థం గుంతకల్లు డివిజన్ రూపొందించిన ఐరన్ ట్రైల్ పుస్తకం ఒక కరదీపిక అని, ఈ పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం సంధ్యా సమయాన ఆహ్లాద భరిత వాతావరణంలో సికింద్రాబాద్‌లో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా సంస్కృతిక కార్యక్రమంలో అదనపు జీఎం ధనుంజయులు, ప్రిన్సిపాల్ సీఓఎం బి.నాగ్యా, ప్రిన్సిపాల్ సీఎండి డాక్టర్ సి.వెంకటేశ్వర్లు, డిఆర్ఎం మనీష్ అగర్వాల్, సీనియర్ డిసిఎం మనోజ్‌లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పర్యటించే లలిత కళలపట్ల ఉత్సాహం గల ఔత్సాహికులు కళాకారులు, కళాభిమానుల ఉపయోగార్థం రూపొందించిన కరదీపిక ఐరన్ ట్రైల్స్ పేరిట గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సుందరమైన కథలు/గాథలు/దృశ్యాలు ఆధారంగా ఇసుప దారుల కరదీపికి పుస్తకాన్ని రూపొందిందచడాన్ని వక్తలు ప్రశంసించారు. ఈ పుస్తకాన్ని రూపొందించడంలో కీలక భూమిక వహించిన సిసిఐ బాపూజీ రావు, సిఓఎస్ చందర్ రాజు, హేమంత్‌కుమార్‌లను ఈ సందర్భంగా జెం జైన్, జోనల్ ఉన్నతాధికారులు అభినందించారు.

## మైదాన ప్రాంత గిరిజనులకు జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

### గిరిజన ప్రజాసమాఖ్య జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** మైదాన ప్రాంత గిరిజనులకు జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ ప్రాముఖ్యతను కల్పించాలని జీపీఎస్, జీవీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ఎస్టీ గిరిజనుల శంఖారావం జరిగింది. ఈ సభలో ముఖ్య ప్రసంగాన్ని వడిత్యా శంకర్ నాయక్ చేస్తూ గిరిజనులకు ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. గిరిజన గ్రామాల్లో



:గిరిజన శంఖారావంలో ప్రసంగిస్తున్న గిరిజన ప్రజాసమాఖ్య జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్

కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ డిమాండ్ చేసారు. గిరిజనుల ప్రయోజనాలకు విద్యా.వైద్య,ఉపాధి రంగాల్లో సీఎం జగన్ అందిస్తున్న కృషి ప్రశంసనీయన్నారు. ఎంతో కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు సీఎం జగన్ పరిష్కరించారన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక వైద్యకళాశాల, బోధనాస్పత్రి, ట్రైబల్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసారన్నారు. గిరిజన సాగు భూములకు పట్టాలిచ్చారన్నారు. విజయవాడ తుమ్మలపల్లి శ్రీక్షేత్రయ్య కళాక్షేత్రంలో గిరిజన విద్యార్థి సమాఖ్య,ప్రజాసమాఖ్య ఆధ్వర్యంలో లండాల్లో,గుడాలలో స్మశానవాటికలను ఏర్పాటు చేయాలన్నారు. బంజారాల ఆరాధ్యదైవమైన తిరుమల హాతీరాంజీ మఠానికి బంజారా భక్తులతో ట్రస్ట్ బోర్డు ప్రభుత్వం చేసి హిందు సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు.

సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15ను ప్రభుత్వం శెలవుదినంగా ప్రకటించి, అధికారికంగా నిర్వహించాలన్నారు. జీపీఎస్ జాతీయ అధ్యక్షులు జి.మల్లిఖార్జున్ నాయక్,జీపీఎస్ ఏపీ అధ్యక్షుడు కె.రాజు నాయక్ తదితరులు ఈ సభలో ప్రసంగించారు.

## చెన్నాయపాళెంలో ఎమ్మెల్యేని అడ్డుకున్న గ్రామస్తులు

### ఫ్లెక్సీలు తొలగింపు..వెనుతిరిగిన ఎమ్మెల్యే



ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డిని నిలదీస్తున్న ప్రజలు

**కావలి రూరల్, (నెల్లూరు) జనవరి 7 ప్రభాతవార్త:** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ప్రజల తిరుగుబాటు ఎదురైంది. మహిళలకు సమాధానం చెప్పలేక ఎమ్మెల్యే వెనుతిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫ్లెక్స్‌లు తొలగించారు. కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొనింది. కావలి ఎయంసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ స్వగ్రామమైన చెన్నాయపాళెం గ్రామంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేని నిలదీసి ప్రశ్నించారు. ఈ సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, ఆప్కాబ్ ఛైర్మన్ కొండూరు అనిల్‌బాబులు పాల్గొన్నారు. సబ్‌స్టేషన్‌ను ప్రారంభోత్సవం చేశారు. ఈ గ్రామంలో ప్రజల తిరుగుబాటు వుందన్న విషయాన్ని తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కొండూరు అనిల్‌బాబులు అర్జంట్‌గా వెళ్లాలంటూ అక్కడి నుంచి ఫలాయనం చిత్తగించారు. గ్రామస్తులు తిరగబడటంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అర్ధాంతరంగా ముగిసింది. వైసిపికి కంచుకోట అనుకున్న ఈ గ్రామంలో అప్పటికప్పుడు టిడిపి జెండాలు ఎగరడాన్ని గమనించిన బీద మస్తాన్‌రావు, కొండూరు అనిల్‌బాబులు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు ప్రచారం సాగింది. ఎఎంసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్‌పై కూడా గ్రామస్తులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా పూర్ణాహుతి

### భవానీ మాల విరమణలకు స్వస్తి

### దుర్గమ్మ లోకాలన్ని రక్షించాలని ప్రార్థించా: బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు



చండీహోమం నిర్వహిస్తున్న పండితోత్తములు

**ఇంద్రకీలాద్రి, జనవరి 7, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రిపై భవానీ మాల దీక్ష విరమణలకు ఆదివారం వైభవంగా పూర్ణాహుతి తో స్వస్థి పలికారు. పండితులు వేదమంత్రాల నడుమ వేదోక్తంగా పూర్ణాహుతులు సమర్పించి దుర్గమ్మకు పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భవానీలు దుర్గమ్మ ఆలయానికి తరలివచ్చారు. అక్కడ గిరి ప్రదక్షిణగావిస్తూ జై దుర్గ నామస్మరణలతో ఉప్పొంగిన భక్తిఉత్సాహంతో ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలన్ని కలియతిరుగుతూ భక్తులకందుతున్న సౌకర్యాలను ఎక్కడికక్కడ పరిశీలిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ పూర్ణాహుతి కార్యక్రమంలో ఇఓ, ఛైర్మన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అఃలాండకోటి బ్రహ్మాండనాయకి అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ సకల లోకాలన్నింటిని సుభిక్షింగా వుండేలా రక్షించాలని ప్రార్థించినట్లు ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఆయన దుర్గమ్మ దర్శనానికి ఆలయానికి రాగా ఆలయ ఇఓ, ఛైర్మన్, వేదపండితులు ఆలయ నియమాలప్రకారం వేదోక్తంగా ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మను దర్శించుకున్న చాగంటి కోటేశ్వరరావు దంపతులకు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అంద జేశారు. ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దంపతులకు జ్ఞాపికగా డైరిని, దుర్గమ్మ చిత్రపటాన్ని అందజేస్తున్న ఇఓ

**నాలుగో రోజు 70 వేలమంది భక్తులకు దర్శనం:** ఇక భవానీ దీక్షలు విరమణలు ప్రారంభమయిన శనివారం నాలుగోరోజు సుమారు 70 వేలమంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నట్లు ఇఓ కెఎస్ రామారావు మీడియాకు శనివారం వెల్లడించారు. 2.95లక్షల లడ్డూ ప్రసాదం భక్తులు కొనుగోలు చేశారన్నారు. 10671మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారన్నారు. 22 వే ల 300మంది భక్తులకు అమ్మవారి అన్నప్రసాదం, ఉచిత ప్రసాదాన్ని అందజేశామన్నారు.

## వైభవంగా శ్రీరంగనాయకస్వామి గరుడోత్సవం

**జగ్గయ్యపేట, జనవరి 7, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ప్రాచీన శ్రీరంగ నాయకస్వామి దేవాలయంలో ఆదివారం గరుడోత్సవం వైభవంగా జరిగింది. పాలేటి ఒడ్డున కొలువుతీరిన శ్రీభూగోదా శ్రీరంగనాయక స్వామి ఆలయంలో వేకువఝామునే అర్చకులు విశేష పూజాది అర్చనలు నిర్వహించారు. అనంతరం పలు సుగంధ పరిమళాలు వెదజల్లుతున్న పుష్పాలతో అలంకరించిన రథంపై ఉత్సవ మూర్తులను నిలిపి గరుడ వాహన సేవలను సంప్రదాయ సిద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వర్తించారు. సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవాలయ మహిళా కమిటి సభ్యులు కోలాట నృత్యగానాలతో అలరించారు. జెఆర్‌సి విద్యాసంస్థల అధ్యక్షులు రంగాపురం నరసింహారావు–శోభారాణి, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర–అనూష, నాగేశ్వరరావు–పద్మావతి, శ్రీనివాసరావు–శోభారాణి, రంగాపురం మణికంఠ, సత్సుతే శివ తదితర దంపతులు, భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో పేదలకు ఉచిత నాన్‌వెజ్ భోజనం

**జగ్గయ్యపేట, జనవరి 7, ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు, కార్మికులకు ఆదివారం నాన్‌వెజ్ భోజనం రుచి చూపించాలనే ఆకాంక్షతో గత 19 ఆదివారాలుగా తన నివాసంలో రకరకాలైన మాంసాహారాన్ని ఉచితంగా ఏర్పాటుచేస్తున్న మాజీమున్సిపల్ ఛైర్మన్, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) ఈ 20వ ఆదివారం కూడా భారీ ఎత్తున భోజనాలను పంపిణీచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలోనే ఈకార్యక్రమాన్ని చిన్నా కొనసాగిస్తున్నారు.

## వెంకటాద్రి..ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్‌లతో సహా పలు రైళ్లను గుంతకల్లు మీదుగా మళ్లించాలి

### బెంగుళూరు కంటోన్మెంట్- విజయవాడ- బెంగుళూరు కంటోన్మెంట్ పాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలి

**గుంతకల్లు రైల్వే, జనవరి 7 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు–డోన్ సెక్షన్‌లో గుంతకల్లు–మల్లప్పగేట్‌ల మధ్య ఇటీవల పూర్తి అయిన నూతన రైలు మార్గం మీదుగా ఇప్పటికే పలు రైళ్లను నడుపుతున్న రైల్వే శాఖ కాచిగూడ–చిత్తూరు–కాచిగూడల మధ్య తిరిగే వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును, కాచిగూడ–చెంగల్పట్టు–కాచిగూడల మధ్య తిరిగే ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు ఉత్తర–దక్షిణాది రాష్ట్రాల మధ్య తిరిగే పలు అంతరాష్ట్ర రైలు సర్వీసులను గుంతకల్లు మీదుగా మ ళ్లించాలని ప్రయాణికులు కోరుతున్నారు. గుంతకల్లు– గుంతకల్లు రైలు మార్గంలో డబ్లింగ్/విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టు పనులను రైల్వే శాఖ పూర్తి చేసి గుంతకల్లు ఐల్వే జంక్షన్‌లో ఇంజన్‌మార్పిడి కారణంగా సమయపాలన వృథా కాకుండా, కొత్తగా నూతన రైలు మార్గాన్ని వినియోగంలోకి తెచ్చింది. ప్రస్తుతం కొన్ని రైళ్లు ఈ నూతన రైలు మార్గం మీదుగా తిరుగుతున్నాయి. వీటితోపాటు గతంలో గుంతకల్లు జంక్షన్ మీదుగా తిరిగిన పలు రైలు సరుఈ్వసులను కూడా (సరుకు రవాణా నిమిత్తం నిర్మించిన గుత్తి–పెండేకల్లు మార్గం మీదుగా 2002 ఏప్రిల్ 01 నుంచి మళ్లించిన రైళ్లను కూడా నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రం తర్వాత, జిల్లా కేంద్రం ఏర్పాటుకు కూడా అన్ని రకాల పనులున్న అర్హతలు, అనువైన పట్టణం గుంతకల్లు. రైల్వే డివిజన్ కేంద్రం కావడంతోపాటు రైల్వే ఎస్పీ, డిఆర్ఎంతోపాటు దాదాపు 120 మందికి పైగా కేంద్ర సర్వీసులకు చెందిన అధికారులు ఉన్న గుంతకల్లు పట్టణం మీదుగా నిత్యం రాకపోకలు సాగించే రైళ్లను భారీగా గుత్తి–పెండేకల్లు రైలుమార్గం మీదుగా మళ్లించడంతో గుంతకల్లులో రైళ్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దీంతో ప్రజలు, ప్రయాణికుల, వినియోగదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

**గుత్తి-రేణిగుంటవైపు వెళ్లే మళ్లించిన రైళ్లు..** కాచిగూడ–చిత్తూరు–కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 12797/98 వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, కాచిగూడ–చెంగల్పట్టు–కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 17652/51 ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్, హాజరత్ నిజాముద్దీన్–తిరుపతి–హాజరత్ నిజాముద్దీన్‌ల మధ్య తిరిగే నెంబర్ 12708/07 ఏపి సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్, నాగర్ సోల్–చెన్నై–నాగర్ సోల్‌ల మధ్య తిరిగే నెంబర్ 16004/03 ఎక్స్‌ప్రెస్‌ను, కాచిగూడ–మంగళూరు–కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 12789/90 ఎక్స్‌ప్రెస్‌ను, ఔరంగాబాద్–రేణిగుంట–ఔరంగాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17621/22 ఎక్స్‌ప్రెస్‌ను, కాచిగూడ–నాగర్ కోయిల్– కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 16353/54 ఎక్స్‌ప్రెస్‌ను, ఒఖా–రామేశ్వరం–ఒఖాల మధ్య తిరిగే నెంబర్ 16734/33ను గుంతకల్లు మీదుగా నడపాలని ప్రయాణికులకు కోరుతున్నారు.

**గుత్తి-ధర్మవరంవైపు వెళ్లే మళ్లించిన రైళ్లు :** కాచిగూడ–మైసూరు–కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 12785/86 ఎక్స్‌ప్రెస్‌ను, కాచిగూడ–యశ్వంతపూర్–కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 16569/70 ఎక్స్‌ప్రెస్‌ను, సికింద్రాబాద్– తిరుపతి– సికింద్రాబాద్‌లో మధ్య తిరిగే నెంబర్ 12769/70 సెవెన్ హిల్స్ ఎక్స్‌ప్రెస్‌ను, హాజరత్ నిజాముద్దీన్–కోయంబత్తూరు–హాజరత్ నిజాముద్దీన్‌ల మధ్య తిరిగే నెంబర్ 12647/48 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను, హౌరా సత్యసాయి ప్రశాంతి నిలయం(పుట్టపర్తి)–హౌరాల మధ్య తిరిగే నెంబర్ 22831/30 ఎక్స్‌ప్రెస్‌ను, మచిలీపట్నం–యశ్వంతపూర్–మచిలీపట్నం మీదుగా తిరిగే నెంబర్ 17211/12 కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను కాచిగూడ–మధురై–కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 17615/16 ఎక్స్‌ప్రెస్‌ను, ఒఖా–ట్యూటికోరిన్– ఒఖాల మధ్య తిరిగే నెంబర్ 19568/67 ఎక్స్‌ప్రెస్‌ను, అమ్రావతి–తిరుపతి–అమ్రావల మధ్య తిరిగే నెంబర్ 12766/65 ఎక్స్‌ప్రెస్‌ను, యశ్వంతపూర్–డాక్టర్ అంబేద్కర్ నగర (ఇండోర్)– యశ్వంతపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 19302/01 ఎక్స్‌ప్రెస్‌ను, కొర్బా–యశ్వంతపూర్–కొర్బాల మధ్య తిరిగే నెంబర్ 122252/51 కొర్బా ఎక్స్‌ప్రెస్‌ను, గోరఖ్‌పూర్–యశ్వంతపూర్–గోరఖ్‌పూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 05023/24 ఎక్స్‌ప్రెస్‌ను, లక్నో–యశ్వంతపూర్–లక్నోల మధ్య తిరిగే నెంబర్ 02684/83 ఎక్స్‌ప్రెస్‌ను, జాబల్‌పూర్–యశ్వంతపూర్– జాబల్‌పూర్ మధ్య తిరిగే నెంబర్ 02140/39 ఎక్స్‌ప్రెస్‌ను, పూరి–యశ్వం తపూర్–పూరిల మధ్య తిరిగే నెంబర్ 22884/83 గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌రైళ్లు పెండేకల్లు–గుత్తి మీదుగా కాకుండా గుంతకల్లు మీదుగా నడపాలని, అలాగే కోవిడ్–19 మహమ్మారిలో రద్దు చేసిన బెంగళూరు కంటోన్మెంట్– విజయవాడ–బెంగుళూరు కంటోన్మెంట్ పాసింజర్ రైలుసర్వీసులను పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 8 జనవరి, 2024




# రాష్ట్ర ప్రజలు ఆతృత, ఆసక్తితో ఉన్నారు

**- రాజ్యసభ ఎంపీ విజయసాయి రెడ్డి**

విశాఖపట్నం, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి

ఏ రాష్ట్రంలోనైనా అయిదేళ్లుగా అధికారంలో ఉంటూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మంచి పరిపాలన అందించిన పాలకపక్షాన్ని మరోసారి గెలిపించుకోవడానికి రాష్ట్ర ఓటర్లు ఎంతో ఆతృత, ఆసక్తితో ఎదురుచూస్తున్నారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో ఇలాంటి సందర్భాలు చూశామని, ఇప్పుడు ఏపిలో ఇలాంటి వాతావరణమే నెలకొని ఉందన్నారు. లోక్‌సభతోపాటు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసే పనిలో ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఒడిశా, ఈశాన్య రాష్ట్రాలు సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్నాయని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయం ఇంకా రెండునెలలు ఉండడంతో ప్రస్తుత ప్రభుత్వాన్ని మరో అయిదేళ్లకు ఎన్నుకోవడానికి ఆంధ్రా ఓటర్లు ఎంతో ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారన్నారు. ఇప్పటికే ఎన్నికల వేడి చెప్పుకోదగ్గ స్థాయికి చేరుకున్న పెద్ద తెలుగు రాష్ట్రాలలో ఎన్నికల తేదీల ప్రకటన వెలువడిన తర్వాత మరోసారి పండగ వాతావరణం నెలకొంటుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. నా పాలనలో మీ ఇంట్లో మంచి జరిగితేనే నాకు ఓటు వేయండి అని అడగగలిగిన దమ్మున్న నాయకుడు జగన్ మాత్రమేనని ఆయన తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోనే చరిత్రలో నిలిచిపోయే విధంగా సంక్షేమ - మిగతా 8లో





# మహిళలకే ఎంపీ టిక్కెట్లు ?

**- ఉమ్మడి విశాఖ జిల్లాలో మూడు స్థానాలు కేటాయింపు ?- ఇప్పటికే అరకులోయకు భాగ్యలక్ష్మి పేరు ఖరారు**

**- విశాఖకు బొత్స ఝాన్సీ, అనకాపల్లికి రమాకుమారి పేర్లు పరిశీలన - స్థానికులకు పెద్దపీట - వైసీపీ అధిష్టానం నిర్ణయం ?**





విశాఖపట్నం, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి

మరో రెండు నెలల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు పెద్ద పీట వేయడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా ఉత్తరాంధ్రలో విశాఖ ఉమ్మడి జిల్లాలో బీసీ మహిళలకు లోక్‌సభ స్థానాలల్లో పోటీ చేయించాలని అధిష్టానం నిర్ణయం తీసుకుందని సమాచారం. ఇప్పటికే అరకు లోక్‌సభ సమన్వయకర్తగా పాడేరు సిట్టింగ్ ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మిని ప్రకటించిన విషయం పాఠకులకు విధితమే. ఇదే విధంగా విశాఖ, అనకాపల్లి పార్లమెంట్ స్థానాలకు కూడా మహిళలకే కేటా యించాలని అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. విశాఖ పార్లమెంట్ సమన్వయకర్తగా (ఎంపీ), మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ, అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్తగా పిల్లా రమాకుమారి ఎంపీ)లను నియమించడానికి దాదాపు సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారని విశ్వసనీయ వర్గాలు సమాచారం.ఈ ఇద్దరు కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారే. విశాఖ ఎంపీగా , రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి ఝాన్సీ పేరు ఖరారు చేసినట్లు ఆదివారం విశాఖ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వ్యాపించింది. తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన ఝాన్సీని ఎంపీగా పోటీ చేయిస్తే గెలుపు ఖాయంతో ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.విశాఖ నుంచి ఇప్పటివరకు లోక్‌సభకు పోటీ చేసిన వాళ్లలో చాలా మంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చి అగ్రవర్ణ నాయకులే. విశాఖ ఎంపీగా స్థానిక బీసీలకే విశాఖ ఎంపీగా సీటు ఇవ్వడం వల్ల పార్టీ వర్గాలు అంటున్నాయి. ఝాన్సీకి మంచి పేరు ఉంది.గతంలో విజయనగరం జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్‌గా, రెండుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు.బొత్స ఉత్తరాంధ్రలో అత్యధిక బీసీలను ప్రభావితం చేయవచ్చని వైసీపీ వ్యూహామని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలోనే విశాఖ ఎంపీగా అభ్యర్థిగా బొత్స ఝాన్సీ పేరు దాదాపు ఖరారైనట్లేనని కుటుంబంలో - మిగతా 8లో

# అంధకారంలో గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల

**- భోజనాలు కూడా చీకట్లోనే...విద్యార్థినులకు తప్పని ఇక్కట్లు**



9లో

# యువత అభివృద్ధికి ఆడారి కృషి అభినందనీయం

**ముగిసిన జగనన్న విశాఖ పశ్చిమ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు-ముఖ్య అతిథిగా ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి హాజరు**








8లో

# డిఫెన్స్ మద్యం విక్రయం

**- రిటైర్డ్ నేవీ అధికారి అరెస్టు - 69 బాటిళ్లు స్వాధీనం**



8లో

# వైసిపి బస్సుయాత్ర విజయవంతం

**గడప గడపకు కార్యక్రమంలో కెకె రాజుకి నీరాజనాలు - రాజు విజయం నల్లేరుమీద నడకే - ఓడినా ప్రజల్లోనే ఉన్న వ్యక్తి నేత**



8లో

### మున్సిపల్ ఉద్యోగుల

# న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తాం

**- మంత్రులు బొత్స, ఆదిమూలపు హామీ**



8లో

# మోదీ సారథ్యంలో బిసిలు అన్ని రంగాల్లో అభివృద్ధి

**- భారతీయ జనతా పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షుడు, ఎంపి కె.లక్ష్మణ్**




8లో





# గరుడ వాహనంపై గోవిందుడు

**- ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా... - పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తులు**

నక్కపల్లి, జనవరి 7, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న కల్కి వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం గరుడ వాహనంపై స్వామి వారి తిరివీధి సేవ ఘనంగా జరిగింది. గరుడాద్రి పర్వతంపై గల మూలవిరాట్‌కు ఆలయ అర్చక స్వామి సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు అభిషేకం విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి అనంతరం భక్తులందరకూ దర్శన సౌకర్యం ఏర్పాటు చేశారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారికి ఉపాయములలోనూ అర్చక బృందం గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు భాగవతం గోపాలాచార్యులె నండూరు వెంకట రాజగోపాల్ ఆచార్యులు ఆధ్వర్యంలో నిత్య కార్యక్రమంలో పూర్తి చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను ఇత్తడి గరుడ వాహనంపైన గోదాదేవి అమ్మవారిని రాజాధిరాజా వాహనంపైన అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి వ్రత దీక్షలో భాగంగా అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలో తిరుప్పావై లోని మారిపల్లె మురంగిల్ మన్నిక్కిడన్లురంగుమ్ 23వ పాశురముతో ప్రత్యేక నీరాజనములు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాదు వినియోగం జరిగింది. దేవస్థానం ఇన్‌స్పెక్టర్ కూరేశ్వరరావు సిబ్బంది గురవయ్య గ్రామానికి చెందిన యువి శ్రీనివాసరావు యువిఎస్ రంగనాధస్వామి రేజేటి సంగరాచార్యులు మీగడ ఈశ్వరరావు పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎల్లవరంలో చిరుత కలకలం

**- కుక్కపై దాడి .. భయాందోళనలో పరిసర గ్రామాల ప్రజలు**



10లో

## రాష్ట్ర ప్రజలు ఆతృత, ఆసక్తితో ఉన్నారు

7వ పేజీ తరువాయి..

పథకాలు అందించిన గొప్ప నాయకుడు సీఎం జగన్ అన్నారు. విజయవాడ ఇప్పుడు పేరెన్నికగన్న నగరాలకు ధీటుగా రూపుదిద్దుకుంటుందని, ఒకవైపు ఫ్లైఓవర్లు, మరోవైపు బైపాస్ రహదార్ల నిర్మాణంతో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. వాణిజ్యపరంగా విజయవాడ నగరం కేవలం నాలుగేళ్లలో ఊహించని అభివృద్ధిని కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు. ప్రతీ ఏడాది కృష్ణా నది వరదలతో ప్రవాహం వల్ల ముంపుతో బాధపడుతున్న నగర వాసులకు రక్షణ గోడతో పూర్తి స్థాయి ఉపశమనం లభించిందన్నారు. నగరం నడిబొడ్డున భీమ్ నిలిపిన అంబేద్కర్ విగ్రహం అభివృద్ధి పట్ల ఇది అన్నట్లు మనందరికీ చూపిస్తోందని, మెట్రోపాలిటన్ నగరాలకు ఏమాత్రం తీసిపోని రీతిలో విజయవాడ రూపురేఖలు మారిపోయాయని చెప్పారు.

## యువత అభివృద్ధికి ఆడారి కృషి అభినందనీయం

విశాఖపట్నం, జనవరి 7, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ నిర్వహించిన జగనన్న విశాఖ పశ్చిమ క్రికెట్ లీగ్ మ్యాచ్లు అభినందనీయమని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. పోర్టుకాలనీ ప్రాంతం జింక్ గ్రౌండ్లో ఆదివారం నిర్వహించిన జగనన్న పశ్చిమ క్రికెట్ లీగ్ మ్యాచ్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో యువత అభివృద్ధి కోసం ఉపాధి కల్పన కోసం ఎలాంటి కృషి చేస్తున్నారో దానికి ధీటుగా పశ్చిమ నియోజకవర్గంలో ఆడారి ఆనంద్ కుమార్ కృషి చేస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా నిరంతరం ప్రజా సేవలో తలమునకలై ఉన్న నాయకులకు క్రికెట్ మ్యాచ్ పెట్టి వారిలో నూతన ఉత్సాహం కల్పించాలని ఆలోచన రావడం ఎంతో అభినందనీయమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని పశ్చిమంలో ఆనంద్‌ను గెలిపించుకోవాలని అన్నారు. అనంతరం మొదటి స్థానంలో నిలిచిన జీవీఎంసీ (92) వార్డు టీంకు రూ.2లక్షల నగదు బహుమతిని, రెండవ స్థానంలో నిలిచిన కేవిడబ్ల్యుసీ (61)వ వార్డు టీం కు చెందిన టీంకు లక్ష రూపాయలు నగదు బహుమతిని, మూడవ స్థానంలో నిలిచిన ప్రియ ఎన్ఎడి ఎలివన్స్ (89)వ వార్డు టీంకు 50వేలు నగదు బహుమతిని బీసీ నాయకులు, రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య, వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆనంద్ కుమార్, ప్రభుత్వ సలహాదారు (స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్స్ ఫేర్స్) మరియు శ్రీధర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ పశ్చిమ పరిశీలకులు ఎస్ఎ రహ్మాన్‌తో కలిసి చెక్కులను, ట్రోఫీలను అందజేశారు. అదేవిధంగా 14వ వార్డులకు చెందిన టీంలకు నగదు బహుమతులను ట్రోఫీలను అందజేయడం జరిగింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, బెస్ట్ బౌలర్లకు కూడా బహుమతులు అందజేశారు. కార్పొరేటర్లు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, జెసిఎస్ క్లస్టర్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, జేసిఎస్ స్పైస్యం, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు యువత పాల్గొన్నారు.

## మహిళలకే ఎంపీ టిక్కెట్లు ?

7వ పేజీ తరువాయి..

ఆమెకు ప్రత్యేక స్థానం ఉండడమే కాకుండా అన్ని వర్గాల్లోనూ మంచి పేరు ఉంది. అన కాపల్లి ఎంపీగా గవర సామాజిక వర్గానికి చెందిన పిళ్లా రమాకుమారి ఖరారు చేయనున్నారని సమా చారం. ఈమె ప్రస్తుతం యలమంచిలి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నారు. విశాఖ డెయిరీ డైరెక్టర్‌గా సుదీర్ఘకాలంపాటు కొనసాగిన దివంగత తులసీరావు కుమార్తె రమాకుమారి విద్యావంతురాలు. యల మంచిలి నియోజకవర్గంలో ఆమెకు మంచి పేరు ఉంది. ప్రస్తుతం ఎంపీ డాక్టర్ సత్యవతి స్థానంలో రమా కుమారిని పరిశీలిస్తున్నారు. దాదాపు రమాకుమారి ఖరారైనట్లేనని పార్టీ వర్గాలు అంటున్నాయి. విశాఖ ఉమ్మడి జిల్లాలో మూడు ఎంపీ స్థానాలకు స్థానికులే కాకుండా ఒకటి ఎస్‌టీ, రెండు స్థానిక బీసీలకే కేటాయించనున్నందునే పార్టీ వర్గాలు పుల్‌ఖుషీలో ఉన్నాయి. ఇదిలా ఉండగా, విశాఖ ఎంపీగా ఝాన్సీ పేరు తెరపైకి ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అధిష్ఠానానికి సూచించారని సమాచారం. విశాఖ పార్లమెంట్ సెగ్మెంట్లో ఏడు నియోజకవర్గాల్లో టీడీపీ-జనసేన పార్టీలను ఎదుర్కొవాలంటే స్థానికులకే అవకాశం ఇవ్వడం అనివార్యమైనా ప్రయోజనం ఉంటుందని ఎంవీ సత్యనారాయణ సూచిం చడంతో ఈ మేరకు ఆదివారం కేంద్ర పార్టీ కార్యాలయం సర్వే నిర్వహించి ఝాన్సీ పట్ల పార్టీ వర్గాలు ఆసక్తి కనబరిచినట్లు తెలుస్తోంది. అనకాపల్లి పార్లమెంట్ సెగ్మెంట్లో పిళ్లా రమాకుమారి, బొడ్డేడ ప్రసాద్ పేర్లు పరిశీలించగా, అధిష్ఠానం సర్వేలో పిళ్లా రమాకుమారి పట్ల పార్టీ వర్గాలు మొగ్గు చూపించారని తెలుస్తోంది. దీంతో ఝాన్సీ, రమాకుమారి పేర్లు దాదాపు ఖరారైనట్లేనని పార్టీ వర్గాలు అంటున్నాయి.

## వైసిపి బస్సుయాత్ర విజయవంతం

విశాఖసిటీ, జనవరి 7 ప్రభాతవార్త

ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక సాధికార యాత్రను ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు ఆధ్వర్యంలో విజయవంతం చేసారు. దీంతో అధిష్ఠానం ఉత్తర నియోజకవర్గంలో వైసీపీ బలం మరింత పెరిగిందని, కెకె రాజు తనదైన శైలిలో నియోజకవర్గంలో ఒక మార్కు వేసుకున్నారని నాయకులు అనుకుంటున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఉత్తర నియోజకవర్గంలో కెకె పోటీకి సిద్ధంగా ఉన్నారని విజయం నల్లేరుమీద నడకేనని ఇప్పటికే అధిష్ఠానానికి సమాచారం ఉన్నట్టు తెలుస్తోంది. నియోజకవర్గంలో ఆయన అంటే ఒక ప్రభుజనం ఒక వ్యక్తి మంచి పేరుతెచ్చుకున్నారు. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గంటాశ్రీనివాసరావు పై పోటీచేసి కొద్ది ఓట్ల తేడాతోనే ఓటమి చెందినప్పటికీ తనను నమ్ముకున్న ప్రజలను దూరంచేసుకోను అని ఎప్పుడూ ప్రజలలోనే ఉన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు పరిష్కరించారు. గంటా శ్రీనివాసరావు ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో కెకెరాజుకి మంచి అవకాశం కలిగింది. దీంతో అందివచ్చిన అవకాశాన్ని ఆయన వదులుకోదు తనకు అధికారం లేకపోయినా ఎవరికీ ఎటువంటి కష్టం వచ్చినా తాను ఉన్నానని ధైర్యం ఇస్తూ వచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికీ అందాలని పోర్టల ద్వారా నియోజకవర్గంలో ప్రజలను హక్కుగా చేర్పుకున్నారు. నియోజకవర్గంలో కార్పొరేటర్లను ఒకే తాటిపై నడిపించి గెలుపుగుర్రాలు మహానాయకుడిగా ఆయన అభినక్యవ కాలంలోనే ఎదిగారు. గత 5 ఏళ్ళుగా పార్టీ ఎటువంటి కార్యక్రమాలను చేపట్టినా తానకు ఒక మార్కు ఉన్నట్లే ఆ పనులు విజయవంతం చేసి తీసుకు వెళ్లడం ఆయనకు పార్టీ పై ఉన్న ప్రేమ జగన్ అంటే ఎంతో నమ్మకంతో ముందుకు నడుస్తున్నారు. గత ఎన్నికల ముందు కూడా తన యొక్క శక్తివంచన లేకుండా అన్నివిధాల వైసీపీ విజయానికి కృషి చేసారు. మూడు రాజధానులు ప్రకటించిన తరువాత మొదటి సారిగా జగన్ విశాఖపట్నం రావడంతో ఎయిర్‌పోర్టు నుండి ఆయన ప్రయాణిస్తున్నారోడ్డు మార్గం అంతా మానవహారాన్ని ఏర్పాటు చేసి జగన్‌కోసమే పై పూలు వేస్తూ స్వాగతం పలికిన ఘనత కెకె రాజుకే చెందింది. జగనన్న నువ్వే నమ్మకం అని ఇంటింటికీ స్టిక్కర్లు అంటిస్తూ ప్రభుత్వ ఫలాలు అందరికీ అందుతున్నాయాలేవా అనే విషయాన్ని స్వయంగా తెలుసుకుం టూ అందని వారికి ఆయా అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు. దీంతో కెకె రాజు అంటే నియోజకవర్గ ప్రజలు ఆయనను ఇంట్లో మనిషిగా చూసుకుంటున్నారు. మున్సిపల్ ఎన్నికలలో కూడా ఆయన శక్తి వంచన లేకుండా కష్టపడి కార్పొరేటర్లు ఎన్నికలు తన ఎన్నికలుగా భావించి వారి విజయానికి కృషి చేసారు. దీంతో ఆయనంటే ఏ కార్పొరేటర్ గాని నాయకుడుగాని ఎంతో ప్రేమగా మెలుగుతారని, ఆయన పిలుపునిస్తే నియోజకవర్గంలో ప్రజలు కూడా స్వచ్ఛందంగా వచ్చేటట్లు పునాది వేసుకున్నారంటే అతిశయోక్తికాదు. ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన ప్రజాదరణ కార్యక్రమం కూడా ఆయనకు ప్రజలు నీరాజనాలు పలికారు. జగన్ పిలుపు ఇచ్చిన దగ్గర నుండి ఇప్పటి వరకూ గడప గడపకూ కార్యక్రమం చేపడుతున్నారంటే అతిశక్యవ మందిలో కెకె రాజు ఒకరుగా ఉన్నారు. దీంతో కెకెరాజు విజయం తప్పక సాధించడంటున్నారని పార్టీ నాయకులు కూడా భావిస్తున్నారు.

## మోదీ సారథ్యంలో బిసిలు అన్ని రంగాల్లో అభివృద్ధి

జగదాంబ, జనవరి 7,ప్రభాతవార్త

మోదీ సారథ్యంలో బిసిలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతున్నారని బిజెపి నాయకులు,బిసి అధ్యక్షుడు,పార్లమెంట్ సభ్యుడు కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. విశాఖపట్నంలో జరిగిన సామాజిక చైతన్యసభలో ఆయన ముఖ్యఅతిథిగాపాల్గొని మాట్లాడుతూ మోదీ సారథ్యంలో బిసిలు ఎంతో లబ్ధి పొందారన్నారు. బిజెపి పది సంవత్సరాలు నుంచి ఏ పథకం తీసుకున్నా, ఏ కార్యక్రమం తీసుకున్నా అట్టడుగు వర్గానికి మేలు చేసే కార్యక్రమాలే ఉండని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు డి.పురందేశ్వరి పేర్కొన్నారు. మా తండ్రి ఎన్టీఆర్ బిసి కులాల అభివృద్ధికి పాటుపడ్డారని, మళ్లీ బిసిలు కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాటుపడుతున్నారన్నారు. బిసి కమిషన్‌కు చట్టబద్ధత లేకపోతే,దానికి చట్ట బద్ధత కల్పించారన్నారు. నిన్న మొన్నటి వరకు గ్రేడ్‌సి పోస్టుల ఉత్తీర్ణులు వలే బిసి కులాలకుప్రభుత్వ ఉద్యోగస్థితి నుంచి నేడుప్రాధాన్యత ఇచ్చేలా చేసారన్నారు.బిసిలకు జవహర్ నవోదయ, సైనిక్‌స్కూల్, కెవి స్కూల్‌లో 25 శాతం రిజర్వేషన్‌కల్పించారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ఇస్తున్నారని, నేషనల్ బిసి పేమెంట్ కార్పొరేషన్, వెంచర్‌క్యాపిటల్ కార్యక్రం చేపట్టింది మోడీజి. విశ్వకర్మలకు తాళి బొట్టులు పేటెంట్ రైట్ ఇప్పని వైసిపి చెప్పిందన్నారు.విశ్వకర్మకు 3 వేలరూపాయలు ఇస్తున్నారన్నారు.మాట తప్పారని, ఈ సిఎం జగన్ ఈ రాష్ట్రంలో నాలుగు ఎలా పడితే అలా తిప్పుతునారన్నారు.ప్రజలు బిసిలు వోటేసుకోవాలని, దేశంలో బిజెపిఎమ్మెల్యేలు 40 శాతం మంది బిసిలేనన్నారు.దేశంలోఉన్న బిజెపి ఎమ్మెల్సీలు 30 శాతం మంది బిసిలే ఉన్నారని పురందేశ్వరి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపి జివిఎల్ నరసింహారావు, ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, బిజెపి బిసి రాజుద్ది అధ్యక్షుడు రొంగలి శ్రీనివాస్ ,కాశీ విశ్వనాథరాజు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## అమెజాన్ ఫ్రెష్‌పై సూపర్ వేల్యూడేస్

జగదాంబ, జనవరి 7, ప్రభాతవార్త

సూపర్ వేల్యూడేస్ పేరుతో అమెజాన్ ఫ్రెష్ పలు ఉత్పత్తుల అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆ సంస్థప్రతినిధి వెల్లడించారు. తాజా ఉత్పత్తులు, ప్యాంట్రీ నిత్యావసరాలు, రుచికరమైన వంటకాల విభిన్నశ్రేణిని 45 శాతం వరకు రాయితీ ధరలో అందిస్తున్నామన్నారు. ఆకర్షణీయమైన పండ్లు కూరగాయలు నుండి విశిష్టమైన పదార్థాలు వరకు, మేజాన్ ఫ్రెష్ వంటల ప్రాధాన్యతలకు అనుకూలమైన ఎంపికకుకేటాయించుకుంటున్నారు. కిరాణా సరుకులు, నిత్యావసరాలు, డ్రింక్స్ ఆహారాలు,స్నాక్స్, పానీయాలు, రోజూ వినియోగించే ఆహారాలలో నివియా, డెల్ మాంటే, రియల్, టిసి, సఫోలా వంటి ప్రముఖ బ్రాండ్స్ నుండి కస్టమర్స్ షాపింగ్ చేయవచ్చునన్నారు.



# వెల్లువెత్తిన అభిమానం

### విశాఖ జనసేన నగర అధ్యక్షుడు వంశీకృష్ణ యాదవ్‌కి అభినందనలు తెలిపిన జనసైనికులు

### పార్టీ అధ్యక్షుడు, పెద్దలు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడి

విశాఖపట్నం, జనవరి 7, ప్రభాతవార్త

శివాజీపాలెం జనసేన క్యాంప్ కార్యాలయంలో వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, వార్డు అధ్యక్షులు, మహిళా నేతలు, నాయకులు, కార్యకర్తలు జనసేన నగర పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్‌కి శాలువాలు, బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తనపై అభిమానం చూపిన ప్రతి ఒక్కరికి అభివాదం తెలిపారు. రానున్న రోజుల్లో వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి, ప్రతీ ఒక్కరినీ స్వయంగా కలుస్తామని, పార్టీ బలోపేతానికి తనవంతు కృషి ఉంటుందని అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జిలు, పార్టీ రాష్ట్ర నాయకులు, జనసేన వీరమహిళలు, అభిమానులు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తాం

విశాఖపట్నం, జనవరి 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు అన్ని మున్సిపల్ డిపార్టుమెంట్ ఉద్యోగులందరు కలిసి లేని మున్సిపల్ ఉద్యోగులు ఐక్యతరాగం వినిపించేందుకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు పేర్కొన్నారు. విశాఖపట్నంలోని గురజాడ కళాక్షేత్రంలో ఆదివారం మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ప్రథమ సభ నూతన రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలం సురేష్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యల సాధనకు ఉద్యోగులు పోరాటాలు ఉద్యమాలు చేయడం హక్కని, ఈ విధానాన్ని ఏ ప్రభుత్వాలు కాదనలేవని తెలిపారు. అయితే సమస్యలు సానుకూల పద్ధతిలో ప్రభుత్వానికి ఉద్యోగులు విజ్ఞాపన చేసుకోవాలే తప్ప ప్రజలకు అసౌకర్యం కల్పిస్తూ సమ్మెలు చేయడం భావ్యం కాదని తెలిపారు. పలు సమస్యలను నేరుగా తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపేందుకు సూచనలు చేస్తూ త్వరలో ఉద్యోగ సంఘాలతో ఏర్పాటు చేయబోయే మంత్రి వర్గ ఉప సంఘంలో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు. ఏపిజెఏసి అమరావతి ఆధ్వర్యంలో ఉన్న సంఘాలు సమస్యలు అన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వస్తే ఇంతవరకు పరిష్కరించిన సమస్యలు కాకుండా మిగిలిన సమస్యలు తీసుకుని వస్తే ప్రభుత్వం తరుపున సమస్యలన్నింటిని సామరస్యంగా పరిష్కరిస్తామని బొత్స తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన హక్కులను పరిష్కరించడం ప్రభుత్వాల వంతని తెలుపుతూ మున్సిపల్ శాఖలోని వివిధ రకాల ఉద్యోగులు అందరూ ఒక సర్వీస్ అసోసియేషన్‌గా ఏర్పాటు అవడం శుభపరిణామమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగుల శ్రేయస్సును ఆకాంక్షిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఉద్యోగులతో జరిగిన చర్చల సారాంశంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ఉద్యోగులకు వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలం సురేష్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపల్ శాఖలో అనేక సంస్కరణలు చేపట్టి చాలా సమస్యలు పరిష్కరించామని తెలిపారు. మున్సిపల్ శాఖలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న పని ఎవరూ చేయలేనిదని వీరి సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వీరికి ప్రత్యేక అలవెన్స్ మించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని తెలిపారు. జీవో నెం.30ని సవరించి ఉద్యోగులకు న్యాయం చేస్తామని వార్డు సచివాలయ పదోన్నతుల విషయాల్లో ప్రభుత్వ నిబంధన దృష్టిలో ఉంచుకుని వారందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. పరిస్థితి కార్మికులందరూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని వారికి అన్యాయం చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని వారికి అన్ని విధాల అంతగా ఉంటుందని సమ్మె విరమించి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. పుర ప్రజలకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అందుకు మున్సిపల్ ఉద్యోగులు అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. మున్సిపల్ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నూతనంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ సలహాలు సూచనలు కూడా తీసుకుంటామని తెలిపారు. అనంతరం నూతనంగా ఎంపికైన రాష్ట్ర అధ్యక్షులు దొప్పల పొడి ఈశ్వర్, అక్కరబోయిన అప్పలరాజు, వారి కమిటీని అభినందించారు. సమావేశాన్ని ఉద్దేశించి బొప్పరాజు మాట్లాడుతూ ఏపిజెఏసి అమరావతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుటలో ఎప్పుడు ముందు ఉంటుందని తెలుపుతూ 11 సమస్యలను సమావేశం సాక్షిగా ఇద్దరు మంత్రులు దృష్టికి తీసుకుని వచ్చారు. ఉద్యోగులందరూ ఐక్యతతో సమస్యలు సాధించుకోవాలనే ఉద్దేశంతో ఉన్న అన్ని సెక్టార్ల ఉద్యోగులతో సర్వీస్ అసోసియేషన్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి సానుకూల వాతావరణంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి తప్ప ఆందోళనతో సమస్యలు పరిష్కారం కావని తెలియజేస్తూ మున్సిపల్ ఉద్యోగులు చెందిన పలు సమస్యలను ప్రస్తావించి పరిష్కార మార్గం చూపాలని మంత్రులను కోరారు. మున్సిపల్ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి ఉద్యోగులకు సర్వీస్ రూల్స్ లేకపోవడం చాలా బాధాకరమని జీవోనెం. 40 సవరించి సర్వీస్ రూల్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మున్సిపల్ శాఖలో ఉద్యోగుల సీనియార్టీ జాబితాను తయారు చేఇస ఉద్యోగ ఉన్నతి కల్పించాలని కోరారు. పీఆర్సీ ప్రకటించే లోపు ఐఆర్ ఇవ్వాలని మంత్రులను కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసే విషయంలో ప్రక్రియను వేగవంతం చేయాలని, మిగిలి ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్‌లో చేర్చాలని కోరారు. పెండింగులో ఉన్న డిఎ బకాయిలు చెల్లిస్తూ, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అరియర్స్ నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేయాలని కొన్ని సమస్యలను మంత్రి వర్గ ఉప సంఘంలో కీలకంగా ఉన్న బొత్స సత్యనారాయణ ఆదిమూలం సురేష్ దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కార మార్గం చూపాలన్నారు. బొప్పరాజు విజ్ఞప్తి చేశారు. విశాఖ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ జెమ్స్ అధ్యక్షుడు వివి వామనరావు మాట్లాడారు. ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర నాయకులు పలిశెట్టి దామోదర రావు, టివి ఫణిపేర్రాజు, వివి మురళీకృష్ణ రాజు, ఎం.మల్లేశ్వరరావు, ఎస్.శ్రీనివాసరావు, కె.సుమన్, అల్లం సురేష్, కోన ఆంజనేయకుమార్ (వంటి), ఏ.సాంబశివరావు, కె.సంగీతరావు, పేరాలక్ష్మి, పొన్నూరు విజయలక్ష్మి, పావని, విశాఖ జిల్లా ఏపిజెఏసి అమరావతి చైర్మన్ సత్తినాగేశ్వర రెడ్డి, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు సారేపల్లి త్రినాథ్‌తో పాటు ఏపిజెఏసి అమరావతి అనుబంధ సంఘాల నాయకులు ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు రాష్ట్రం నలుమూలల నుంచి పాల్గొన్నారు.



ఇటీవల మరణించిన కక్కిరాల అనంతలక్ష్మికి ఘనంగా నివాళులర్పించారు. పారిశ్రామిక వేత్త కక్కిరాల అప్పారావు భార్య అనంతలక్ష్మి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆదివారం సంతాప కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, అధ్యక్షులు కక్కిరాల సురేష్, ప్రధాన కార్యదర్శి సందీప్, గౌరవ అధ్యక్షులు కొత్త రాజ్‌కుమార్, రాము, భగవాన్, శ్రీనివాసరావు (డీలర్)లతోపాటు పలువురు ఆర్యవైశ్య సభ్యులు సారధ్యంలో పలువురు వ్యాపారస్తులు, రాజకీయ ప్రముఖులు, సాయి భజన మండల సభ్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణానికి చెందిన టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అద్భుతమైన ఎత్నిక్, సంప్రదాయ వస్త్ర ప్రదర్శన

విశాఖపట్నం, జనవరి 7, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హ్యాండ్ టు ఇండియా ఎగ్జిబిషన్, సేల్ వారు స్థానిక గ్రీన్ పార్కు హోటల్ నందు 5 రోజులపాటు జనవరి 6వ తేదీ నుంచి 10వ తేది వరకు విస్తృత శ్రేణి వస్త్రాలు, ఉపకరణాలతో అద్భుతమైన ఎక్స్‌పో నిర్వహిస్తున్నారు. పండుగలు, వేడుకలకు అనువైన చీరలు, సల్వార్స్, టాప్స్, లెనిన్ వస్త్రాలు సాంప్రదాయ దుస్తులు ఈ ప్రదర్శనలో మీకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఎక్స్‌పో నందు ఎన్నో సాంకేతిక విలువలు, మెటీరియల్స్, మూలాల ప్రాచీనతను, ప్రతిబింబించు పోచంపల్లి, కలంకారి చీరలు, సాంప్రదాయత నిండిన కొల్‌కత్తా లేదా బాగల్పురి ప్రింటుల వరకు, లక్నో చికాన్, బనారస్ సిల్క్ చీరలు, చేనేతలు, ఎంబ్రాయిడరీ చేసినవి, రంగులు అద్దినవి ఎన్నెన్నో రకాలు ఈ ప్రదర్శనలో ఉన్నాయని ఈ ప్రదర్శనలో చీరలతో పాటు ఫర్నీషింగ్ వస్త్రాలు, బెడ్‌షీట్లు, రంగు రంగుల తలపాగాలు ఉన్నాయన్నారు. ఈ ప్రదర్శన 10 వరకు ఉంటుందని తెలిపారు.

## డిఫెన్స్ మద్యం విక్రయిస్తున్న రిటైర్డ్ నేవల్ అధికారి అరెస్ట్

విశాఖ క్రైం – ప్రభాతవార్త

నగరంలో అక్రమంగా డిఫెన్స్ మద్యం విక్రయిస్తున్న రిటైర్డ్ నేవల్ అధికారిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. సీపీ రవిశంకర్, ఎస్పీ ఏడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు జరగనున్న ఎలక్షన్స్ దృశ్య బెల్ట్ దుకాణాలపై నిఘా ఉంచారు. ఈ మేరకు ఆదివారం మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఒక ఇంటిలో డిఫెన్స్‌కు సంబంధించిన లిక్కర్‌బాటిల్స్ అమ్ముతున్నారన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. రిటైర్డ్ నేవల్ ఆఫీసర్‌ని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి వివిధ రకాల 69 లిక్కర్ బాటిల్స్‌ను స్వాధీనపరచుకుని తదుపరి చర్య నిమిత్తం మల్కాపురం పోలీసులకు అప్పగించారు.

## నేడు వృద్ధాప్య పెన్షన్లు పంపిణీ

విశాఖపట్నం, జనవరి 7, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల బతుకుల్లో వెలుగు చూడాలని సదుద్దేశంతో నూతనంగా మంజూరు చేసిన వృద్ధాప్య పెన్షన్లను పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పంపిణీ చేయనున్నారు. ఉదయం 9గం.కు గోపాలపట్నం కుమారి కళ్యాణ మండపంలో జీవీఎంసీ కో ఆప్షన్స్ సభ్యులు బెహరా భాస్కరరావు, సంబంధిత లోకల్ వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షుల సమక్షంలో 89,90,91,92వ వార్డులకు సంబంధించి నూతనంగా మంజూరు కాబడిన 150 పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారు. తదనంతరం ఉదయం 10గం.కు విశాఖపట్నం నియోజకవర్గంలో ఆడారి ఆనంద్ కుమార్ రెండు కోట్లు రూపాయలతో మంజూరు చేయించిన కాపు కళ్యాణ మండపం మొదటి స్లాబ్ నిర్మాణానికి ఆనంద్‌కుమార్ హాజరవుతారు. మధ్యాహ్నం 1గం. నుంచి నియోజకవర్గ పరిధిలో ఆడారి ఆనంద్ కుమార్ సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలను వార్డు వారీగా సందర్శిస్తారు. మధ్యాహ్నం 2గం.కు కొత్త నక్కవానిపాలెం పార్టీ ఆఫీస్ వద్ద లోకల్ వైఎస్సార్‌సీపీ నాయకులు అధ్వర్యంలో 59,58,60వ వార్డులకు సంబంధించి నూతనంగా మంజూరైన 125 పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4గం.కు 63వ వార్డులో సంక్రాంతి సంబరాలలో భాగంగా లోకల్ వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆడారి ఆనంద్‌కుమార్ ముగ్గుల పోటీలను వీక్షిస్తారు.

## తదుపరి గెలాక్సీ స్మార్ట్‌ఫోన్ కోసం ముందస్తు రిజర్వేషన్

జగదాంబ, జనవరి 7, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెదద వినియోగదారు ఎలక్ట్రనిక్స బ్రాండ్ శాంసంగ్, తన తదుపరిఫ్లాగ్‌షిప్ గెలాక్సీ స్మార్ట్‌ఫోన్ ముందస్తు రిజర్వేషన్‌ను ప్రకటించింది. ఈ స్మార్ట్‌ఫోన్ ఈ నెలాఖరులో ఆవిష్కరింబడుతుంది.ముందుగా రిజర్వ్ చేసుకున్న కస్టమర్‌లు కొత్త గెలాక్సీ పరికరాలను కొనుగోలుచేయడంపై ముందస్తు యాక్సెస్, ప్రత్యేక ఆఫర్‌లకు అర్హులు. సాంసంగ్‌డాట్‌కామ్, శాంసంగ్ ఎక్స్‌క్లూజివ్‌స్టోర్‌లు, అమెజాన్ ఆట్ ఇన్, భారతదేశంలోని ప్రముఖ రిటైల్ అవుట్‌లెట్‌లలో రెండు వేలు టోకెన్ మొత్తాన్నిచెల్లించడం ద్వారా కస్టమర్‌లు ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఉపకరణాలను ముందుగా రిజర్వ చేసుకోవచుచ. ముందుగా రిజర్వ్ చేసుకున్న వినియోగదారులు ఐదు వేల విలువైన ప్రయోజనం పొందుతారు.మొదటి గెలాక్సీ ఫ్లాగ్‌షిప్‌ను ప్రవేశపెట్టినప్పటి నుండి శాంసంగ్ వినియెగదారులకు ఫ్లాగ్‌షిప్ అనుభవాన్ని నిరంతరం మెరుగుపరుస్తుంది. తదుపరి తరం ఫ్లాగ్‌షిప్‌తో సంవత్సరా తరబడి కఠోరమైన ఆర్ అండ్ డి పెట్టుబడి ఆధారంగా మెరుగుపరచబడిన పరికరాలనుందిస్తూ, శాంసంగ్ గలాక్సీ ఇన్నోవేషన్ యొక్క తాజాయుగానిన మరింత ముందుకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## సబ్బం హరి ఆశయాలు నేరవేర్చాలి



విశాఖసిటీ, జనవరి 7 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రకు చెందిన దిగ్గజ రాజకీయ నాయకుడు స్వర్గీయ సబ్బంహరి ఆశయాలు,ఆకాంక్షలు,ఆశలను నేరవేర్చుతామనే వారికి వచ్చే ఎన్నికల్లో ఆయన అభిమానుల, అనుచరుల మద్దతు ఉంటుందని సబ్బంహరి ముఖ్యఅనుచరుడు కమలాకర్‌రావు వెల్లడించారు. నగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ నగరాభివృద్ధిలో సబ్బంహరి కీలక పాత్ర వహించారన్నారు. అప్పట్లో విశాఖమేయర్‌గా పనిచేసిన కాలంలో నగరాభివృద్ధి పట్ల స్పష్టమైన విజన్‌తో ప్రణాళికాయుతంగా పని చేసారన్నారు. నగర ప్రజల సంక్షేమం , అభివృద్దే లక్ష్యంగా ఆయన రాజకీయ జీవితాన్ని కొనసాగించారన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పన , భవిష్యత్తు అవసరాలకు కావాల్సిన వనరులు ఏర్పాటు తో పాటుగా మెట్రో నగరాలకు ధీటుగా అభివృధి చేయడానికి సబ్బంహరి చేసిన కృషి ఎనలేదన్నారు. విశాఖ బీచ్‌రోడ్డు అభివృద్ధి , మహానీయుల విగ్రహాలు ఏర్పాటు ,వుడా పార్కు నిర్మాణం, నగర ప్రజలకు సాగునీటి అవసరాల కోసం తాటిపూడి, ముడసర్లోవ రిజర్వాయిర్‌ల నీరు అందించడం ,పరిశ్రమల కావాల్సిన వనరుల అందించడంలో దూరదృష్టితో పని చేసారన్నారు. నగరమేయర్ గా సబ్బంహరి ఉన్న కాలంలోనే పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని కమలాకర్‌గుర్తు చేసారు. అంతేకాక అనకాపల్లి ఎంపీగా పనిచేసిన కాలంలో ఉత్తరాంధ్ర ప్రజల ప్రయోజనాల కోసం పార్లమెంట్‌లో అనేక ప్రసంగాలు చేసి పోరాటం సాగించారని వివరించారు. సబ్బంహరి రాజకీయ జీవితం స్ఫూర్తితో విశాఖతో పాటుగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో పెద్ద ఎత్తున అభిమానులు, అనుచరులు ఆయనకు అండగా నిలిచారన్నారు. సుదీర్ఘకాంపాటు రాజకీయ జీవితంలో హరి ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడిన అంశాలను ఆయన అభిమానులు అనుచరులు గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఉత్తరాంధ్ర విశాఖలో ఆయన లేని ఎన్నికలను ఊహించలేమని కమలాకర్ పేర్కొన్నారు. అందుకే ఆయన ఆడుగుజాడల్లో నడుస్తూ ఆశయాలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో అనేక రాజకీయ పార్టీలు ప్రజల ముందుకు వస్తున్న సందర్భంలో ఆయన స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళేవాళ్ళకు మద్దతు ఇస్తామని తేల్చిచెప్పారు. హరి ఆకాంక్షప్రకారం వర్గీయులను గుర్తించి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఆ ఆశయాలు సాధించడం ద్వారా విశాఖ ఉత్తరంధ్ర ప్రజల మనస్సులు గెలుచుకోవచ్చునని కమలాకర్ వివరించారు.

# రాజేంద్రపాలెం 'పండగసంత' అదిరింది..!

## కిక్కిరిసిన జనాలు -ఒక్కరోజులో రూ.లక్షల్లో క్రయవిక్రయాలు



కొయ్యూరు, జనవరి7, ప్రభాతవార్త

'సంక్రాంతి' ముందే వచ్చినట్టు అనిపించక తప్పదు ఆదివారం మండలకేంద్రమైన రాజేంద్రపాలెం వారపుసంత చూసిన వారెవరికైనా. ఈనెల 15,16,17తేదీల్లో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు జరనున్న నేపథ్యంలో గ్రామీణ, ఏజన్సీ ప్రాంతాలవాసులు పెద్దపండగగా భావించే సంక్రాంతికి ప్రతీఇంట్లో పిండివంటకాలు, కొత్తబట్టలు తప్పనిసరి. ప్రతీఏడాది ఈ పండగకు ముందువచ్చే వారపుసంతను ఆ ప్రాంతంలో పండగసంతగా అభివర్ణిస్తారు. ఈ పండగ సంధర్భంగా సంతల్లో వ్యాపారులు తాకిడి ఎక్కువగా ఉంటుంది. కొత్తబట్టలు, కిరాణాసామాగ్రి, ఇళ్ల అలంకరణ సామాగ్రి దుకాణాలు అధికంగా దర్శనమిస్తుంటాయి. అలాగే ఈ వారపుసంతలకు జనాల తాకిడి ఎక్కువగా ఉండటంతో క్రయవిక్రయాలు అధికంగా ఉంటాయి. ఆదివారం రాజేంద్రపాలెంలో జరిగిన పండగ వారపుసంతలో ఒక్కరోజు రూ.లక్షల్లో వ్యాపార టర్నోవర్ జరిగినట్టు అంచనా. ఈ వారపుసంత తిరునాళ్లను మరిపించింది. కొత్తబట్టలు, కిరాణాసామాన్లు, ఇంటికి అలంకరించే వివిధ సామాగ్రి కొనుగోలుచేసేవారితో సంత కిటకిటలాడి 'పండగసంత అదిరింది' అనిపించింది.

# సాధించాలన్న 'తపన'-అంగన్వాడీల 'భిక్షాటన'..!

## 'ఎస్మా' ప్రయోగించినా వెనక్కి తగ్గక..మరింత ముందుకు

కొయ్యూరు, జనవరి7, ప్రభాతవార్త




ఎలాగైనా తమ న్యాయమైన కోర్కెలను సాధించుకోవాలన్న తపనతో ఉన్న అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు తమపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించినప్పటికి వెనకడుగు వేయక వినూత్న నిరశనలతో ముందుకు సాగుతున్నారు. తమకు ఉద్యోగభద్రత కల్పించాలంటూ, నెలవారీవేతనం రూ.26వేల వరకు పెంచాలంటూ తదితర కోర్కెలతో గత27రోజులుగా మండలకేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రూపాలలో నిరశన కార్యక్రమాలు చేపడుతున్న అంగనవాడికార్యర్తలు, హెల్పర్లు, శనివారం రాష్ట్రప్రభుత్వం ఎస్మా ప్రయోగించడంతో వెనక్కితగ్గుతారని అంతా భావించినప్పటికీ అందుకు భిన్నంగా మరింత పట్టుదలగా నిరశన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం మండలకేంద్రంలో పెద్దఎత్తున నినాదాలతో హోరెత్తించడంతోపాటు, బిక్షాటనచేసి, రాష్ట్రప్రభుత్వ మొండివైఖరితో తమ పరిస్థితి ఇలా తయారైందంటూ నిరశన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియునేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు, అంగనవాడివర్కర్లు,హెల్పర్ల యూనియన్నేతలు జి.అచ్చియమ్మ, అచ్చియమ్మ, జిపిరమ్యలత తదితర అంగనవాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# 'పోరు'కు ఊతమివ్వండి..ఆర్థికసాయం అందించండి!

## మండల కేంద్రంలో విరాళాలు సేకరించిన సిపిఐ నేతలు



కొయ్యూరు, జనవరి7, ప్రభాతవార్త

నిత్యం ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న తమ సిపిఐకి విరాళాలు ఇచ్చి ఆర్థికంగా సహకరించాలని మండల సిపిఐ కార్యదర్శి ఇరువాడదేవుడు, ఏపి వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి దన్నుం—జుకను—రాజు ,ఏపి గిరిజనసమాఖ్య మండల కార్యదర్శి పొత్తూరు దారమల్లేష్ తదితరులు కోరారు. ఆదివారం మండలకేంద్రంతోపాటు రాజేంద్రపాలెం వారపుసంతలో సిపిఐనేతలు విరాళాలు సేకరించారు. దుకాణాలు, ప్రముఖుల వద్దకువెళ్లి ఆర్థికంగా సహకారం అందించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సిపిఐనేతలు మాట్లాడుతూ-నిత్యం ఏదోఒక ప్రజాసమస్యపై పోరాటం, సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం సిపిఐ నైజమన్నారు. అయితే ఈ పోరాటాల నేపథ్యంలో ప్రచారనిమిత్తం కొంత అనివార్యఖర్చు ఉంటుందని, ఈ నిమిత్తం విరాళాలు సేకరించి, పార్టీకి నిధి చేకూర్చక తప్పదన్నారు. సిపిఐ గతపోరాటాలను, సాధించిన విజయాలను పరిగణలోనికి తీసుకుని, ముమ్ముందు మరిన్ని ప్రజాపోరాటాలు చేసేందుకు ఆర్థికంగా ఊతమివ్వాలని నేతలు కోరారు. కార్యక్రమంలో పలువురు సిపిఐకార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కుకు కేటాయించిన మైన్స్ అనుమతులను రెన్యువల్ చేయాలని వినతి

గాజువాక జనవరి7, ప్రభాతవార్త



విశాఖ ఉక్కు పరిశ్రమకు ఇంతవరకు కేటాయించిన మైన్స్ అనుమతులను తక్షణమే రెన్యువల్స్ చేయాలని కోరుతూ ఉత్తరాంధ్ర వైకాపా కో-ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డికి స్టీల్ వైయస్సార్ టియుసి నాయకులు వినతి పత్రాన్ని అందజేసారు. ఆదివారం విశాఖ విమానాశ్రయంలో ఆయనను కలిసి ఉక్కు సమస్యలను వివరించారు. విశాఖ ఉక్కుకు కావలసిన గర్భం మైన్స్లో మాంగనీస్ ఓర్మైన్స్, నెలిమర్ల దగ్గర పారిపల్లి ఇసుక మైన్స్ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి దృష్టిలో పెట్టి తక్షణమే రెన్యువల్ చేయించే బాధ్యత తీసుకోవాలని కోరుతూ గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నగర వైకాపా అధ్యక్షుడు కోలా గురువులు సమక్షంలో వినతి పత్రం సమర్పించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో వైయస్ ఆర్ టియుసి నాయకులు వై.మస్తానప్ప, మార్టుపూడి పరదేశి, పిట్టారెడ్డి, బోరా శేఖరరావు తదితరులు ఉన్నారు.

## 86వ వార్డులో జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు సొంత నిధులతో

# కాలనీ వాసులకు మంచినీరు సరఫరా



గాజువాక జనవరి7, ప్రభాతవార్త

గత వారం రోజులుగా మంచి నీటి విభాగం ఔట్ సోర్సింగ్ విభాగం కార్మికులు సమ్మె కారణంగా 86వ వార్డులో పలు కాలనీలో మంచి నీరు అందక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గ్రహించిన విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు, 86వ వార్డు వైకాపా ఇంచార్జ్, దామా ఫౌండేషన్ అధినేత దామా సుబ్బారావు సొంత నిధులతో కాలనీ వాసులకు ఆదివారం మంచినీటి ట్యాంకర్ల ద్వారా మంచినీటిని పంపిణీ చేసారు. దీంతో దామా ఫౌండేషన్ చేపడుతున్న ప్రజా సేవాకార్యక్రమాలను ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దామా ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపురం శాంతి భద్రతల విభాగం సిఐ జి దేవుడుబాబు బదిలీ బాధాకరం

## -నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు

గాజువాక జనవరి7, ప్రభాతవార్త



అతి కొద్ది కాలంలోనే శాంతి భద్రతల పరిరక్షణలో మంచి ప్రతిభను కనబర్చి, ప్రజలు మన్ననలను పొందిన మల్కాపురం శాంతి భద్రతల విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.దేవుడుబాబు బదిలీ అత్యంత బాధాకరం అని నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు అన్నారు. సిఐ జీడీబాబు బదిలీపై స్పందిస్తూ ఆదివారం సరగడం పత్నిరావు మీడియాతో మాట్లాడుతూ మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొన్న అనేక సమస్యలను ఆయన పరిష్కరించి ఫ్రెండ్లీ పోలీసింగ్ను పరిచయం చేసిన వ్యక్తి సి.ఐ. జి.డిబాబు అని అన్నారు. పెడదారిన పడిన యువతను సన్మార్గంలోకి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ప్రజలకు శాంతి భద్రతలపై అవగాహన చేయడం, ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలిచి, వారికి న్యాయం చేయడం, ఆయన అంకిత భావానికి నిదర్శనం అని అన్నారు. గంజాయి మూకలను, ఆకతాయిలను, రౌడీ మూకల గుండెలలో రైళ్ళు పరిగెత్తించి, పౌరులకు స్వేచ్ఛాయుత జీవితాన్ని కల్పించిన సి.ఐ. జి దేవుడుబాబును స్థానిక ప్రజలు ఋణపడి ఉంటారని అన్నారు. ఆయన రాకతో స్టేషన్ రూపు రేఖలే మారిపోయాయని, అటువంటి వ్యక్తి బదిలీ మల్కాపురం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఆయన మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ మల్కాపురం ప్రజలు తరపున ధన్యవాదాలని పత్నిరావు అన్నారు.

# పాత గాజువాకలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలి

## -గాజువాక మండల బీజేపి అధ్యక్షురాలు దేనం కొండ పావని

గాజువాక జనవరి7, ప్రభాతవార్త



పాత గాజువాకలో స్థానిక విద్యార్థులకోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరుతూ బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి గాజువాక మండల బిజేపి అధ్యక్షురాలు దేనంకొండ పావని వినతిపత్రాన్ని అందజేసారు. ఆదివారం నగరంలో బిజేపి ఆధ్వర్యంలో జరిగిన బిసి గర్జన మహాసభలో ఆమె పాల్గొని రాష్ట్ర బిజేపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి వినతిపత్రాన్ని అందజేసారు. గాజువాకలో అనేక మంది పేద వారున్నారని వారి పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక పిల్లల తల్లిదండ్రులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతూన్నరని అన్నారు. గాజువాకలో పుట్ట గొడుగులలా ఏర్పాడిన కార్పోరేట్ కళాశాలలు విధ్యార్థుల భవిష్యత్తో ఆడుకుంటున్నాయని, విలువలతో కూడిన విద్యను అందించకపోవడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేయడంతో ఆర్థికంగా పిల్లల తల్లిదండ్రులు నష్టపోతున్నారని అన్నారు. దీంతో పిల్లలకు చదువును అందించకపోవడంతో ఉన్నత చదువులు చదువుకోవాలనే అనుకునే విద్యార్థులు మద్యలోనే చదువును ఆపేస్తున్నారరని అన్నారు. ఈ సమస్యను పురందేశ్వరి దృష్టి కి తీసుకేళ్ళామని ఆమె సానుకూలంగా స్పందించారని దేనంకొండ పావని అన్నారు.

# నేడు పాడేరు ఏజెన్సీలో రాజ్యసభ సభ్యులు

## సిఎం రమేష్ పర్యటన

పాడేరు,జనవరి7,ప్రభాతవర్త

ఈనెల 8వ తేదీన రాజ్యసభ సభ్యులు సిఎం రమేష్ పాడేరు,జి.మాడుగుల,డుంబ్రిగుడ మండలాల్లో పర్యటించనున్నారని భారతీయజనతా పార్టీ సీనియర్ నాయకురాలు కురుసా పార్వతమ్మ తెలిపారు. 8వతేదీ సోమవారం ఉదయం 9.30గంటలకు ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించుకోవడానికి రాజ్యసభ సభ్యులు సిఎం రమేష రానున్నారని అమ్మవారి దర్శనం అనంతరం జి.మాడుగుల మండలం కోడాపల్లి పంచాయితీలో 10.30 నిమిషాలకు జరిగే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో పాల్గొననున్నారని అక్కడ నుంచి అరకు నియోజకవర్గం డుంబ్రిగుడ మండంలో పర్యటించిలైంగడ గ్రామంలో జరిగే వికసిత్ బారత్ సంకల్ప్ యాత్రలో కార్యక్రమంలో సాల్గొని కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై రాజ్యసభ సభ్యులు సిఎం రమేష్ వివరించనున్నారని బిజెపి సీనియర్ నాయకులు కురుసా పార్వతమ్మ తెలిపారు.రాజ్యసభ సభ్యులు సిఎం రమేష్ అల్లూరి జిల్లాలో కేంద్ర ప్రభుత్వం పథకాలు అమలు తదితర అంశాలు పర్యవేక్షణకు ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించిన వికసిత్ భార్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో పాల్గొని ఏజెన్సీలో కేంద్ర ప్రభుత్వం అమలు తీరుపై రాజ్యసభ సభ్యులు ఆరా తీయనున్నారని బిజెపి సీనియర్ నాయకులు కురుసా పార్వతమ్మ తెలిపారు.ఈ సమావేశంలో అల్లూరి జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి సల్లా రామకృష్ణ పాల్గొన్నారు.

# పెన్షన్ పెంపుతో అవ్వాతాతలు ఆనందం



పాడేరు,జనవరి7,ప్రభాతవార్త

రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అవ్వాతాతలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ సంవత్సరం పెన్షన్ పెంచుతూ ఈ సంవత్సరం మూడు వేల రూపాయలు పెంచడంతో ఎంతో ఆనందంగా ఉన్నారని సీకరి ఎంపిటిసి వంతాల ఆనందరావు పేర్కొన్నారు.అవ్వాతాతలకు పెన్షన్ ఆయన చేతుల మీదుగా అందజేసారు.ఈ కార్యక్రమంలో సచివాలం వెల్ఫేర్ అసిస్టెంట్ కిరణ్,వాలంటీర్ మాధవరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంధకారంలో ఆశ్రమోన్నత పాఠశాల...

రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాలలో 160 మంది గిరిజన విద్యార్థినిలుశనివారం, ఆదివారం కూడా విద్యుత్ సౌకర్యం లేక చీకట్లోనే భయపడుతూ గడిపారు. ఆదివారం రాత్రి చీకట్లోనే బోజనాలను దీపాలు వెలుగులోచేయాల్సి వచ్చింది. ఆదివారం ఉదయం రాజవొమ్మంగి ఏఇ చినబాబుకు ప్రభాతవార్త ఫోన్ సమాచారం తెలుపగా లైన్ఇన్స్పెక్టర్ వచ్చి సమస్యచూసి వెళ్ళి లైన్ఆన్ చేయగా మరలా వెంటనే సమస్య ఏర్పడింది. ప్రాంచైజీ వర్కరు రాఘవ వచ్చి సమస్యను చూసి తనవలన పరిష్కారం కాదనిచెప్పి వెళ్ళిపోవడం జరిగింది. రాజవొమ్మంగి ఏఇ, రంపచోడవరం ఇఇ, రాజమహేంద్రవరం ఎస్ఇ దృష్టికి సమస్యను ప్రభాతవార్త తీసుకుని వెళ్ళడం జరిగింది. నేరుగా ఆశ్రమపాఠశాల ప్రదానోపాధ్యాయురాలు శైలజ కూడా సమస్యను తెలిపారు. క్షేత్రస్థాయి ఉండాల్సిన విద్యుత్ సిబ్బంది మైదానప్రాంతాల్లో ఉంటున్నారని ఉన్నతస్థాయి అధికారులకు తెలిసినా కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు, విద్యుత్ సమస్య ఏర్పడితే ఎవరికి చెప్పాలోవినియోగదారులు అయోమయంలో చెందుతున్నారు. టోల్ఫ్రీ నెంబరు కూడా ప్రచారానికి నోచుకోలేదు. విద్యుత్ సిబ్బంది మైదాన ప్రాంతాల్లో నివాసాలు ఉండటానికి ఉన్నతస్థాయి అధికారులు సహకారం పుష్కలంగా ఉంది.

# ఎస్మా జీవోపత్రాలను దగ్ధం చేసిన అంగన్వాడీలు

## సంఘీభావం తెలిపిన పార్టీల నేతలు, కార్మిక సంఘాలు

రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలకేంద్రంలో అంగన్వాడీల దీక్షా శిబిరం వద్ద ఆదివారం ఎస్మా జీవో పత్రాలను మండల అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ అద్యక్షులు చిన్నికుమారి, మండల కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి , వర్కర్లు దగ్ధం చేసారు. తమకు కనీస సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా దీక్షలను చేస్తున్న తమపై ఎస్మాని ప్రయోగించడం తగదని వెంకటలక్ష్మి అన్నారు. సమ్మె 27కు చేరింది. అంగన్వాడీల ప్రతులు దగ్ధానికి మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల కాంగ్రెస్ అద్యక్షులు మహ్మద్ఆలీ, జనసేన పార్టీ నేత పళ్ళ అప్పారావు, సిడిటియు నాయకులు పుట్టా రామరాజు, డివైఎఫ్ఐ నాయకులు టి.శ్రీనివాస్లు సంఘీభావం తెలిపారు. సమ్మెను విరమించే ప్రశక్తి లేదని వెంకటలక్ష్మి చిన్ని కుమారి వెల్లడించారు. తెలంగాణా కంటే ఎక్కువ వేతనం ఇస్తానిని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీని విస్మరించారని పుట్టా రామరాజు తెలిపారు. ఈకార్యక్రమంలో సిపియం మండల నాయకులు టి.శ్రీను, పి.సత్యనారాయణ, అంగన్వాడీల యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, నూకరత్నం, కె.లక్ష్మి, చిన్నమ్ములు, రమణి,రమణ, రత్నం, రాజేశ్వరి, మంగ, రాధ, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# వేగంగా జరుగుతున్న గడప గడపకూ ప్రభుత్వంలో మంజూరైన రోడ్ల పనులు

రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామపంచాయతీలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో గుర్తించిన వీధి రోడ్లు పనులు ప్రారంభమయ్యాయి. ఆదివారం జెడ్డంగి చైతన్య నగర్ ఎదుటవీధిలో బాబ్జీ ఇంటినుండి యానాపు కొండబాబు ఇంటి వరకూ 110 మీటర్లు సిసి రోడ్డు పనులకు సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, పార్టీ నేతలు పూజలను చేసి పనులను ప్రారంబించారు. జెడ్డంగి సచివాలయం పరిధిలో రూ.40 లక్షలు వ్యయంతో 16 సిసి రోడ్లు వేయడం జరుగుతుందని సర్పంచ్ మురళీకృష్ణ అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్రాజు, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, వైసిపి నేతలు శింగిరెడ్డి రవి, బచ్చలి బేబి, స్థానికులు పాల్గొన్నారు.

# దూసరపాములో పింఛన్ల పంపిణీ



## పించనుదార్ల కళ్ళల్లో ఆనందోత్సవం

రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో ఆదివారం సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ పలువురు నూతన పించన్లు, పెంచిన నూతన పించన్ల సొమ్ములను పంపిణీ చేసారు. పించన్ల లబ్ధిదార్ల ఆనందోత్సవంతో ఉన్నారని సర్పంచ్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్, జిల్లా వైకాపా బిసి సెల్ అద్యక్షులు అధికారి సత్యనారాయణ, మండల వైకాపా ఉపాధ్యక్షులు మంతెన ముసలయ్య, సొసైటీ మెంబరు కనిగిరి పరంజ్యోతిరాజు (రాజబాబు), సచివాలయ కన్వీనర్లు కలవలపల్లి రాంబాబు, అద్దేపల్లి లోవరాజు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

# మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

## మండల పార్టీ అధ్యక్షులు మహ్మద్ఆలీ

రాజవొమ్మంగి, జనవరి 7 ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో నెలకొన్న ప్రజాసమస్యలు పరిష్కారానికి పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మండల నూతన పార్టీ అధ్యక్షులు మహ్మద్ఆలీ అన్నారు. తనకు ఈపదవిని ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంతల సుబ్బారావు, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రాకేష్, పిసిసి డెలిగేట్ యం.డి.హబీబ్లకు మహ్మద్ఆలీ కృతజ్ఞతలు తెలిపారు.

# అడవివరం కో-ఆపరేటివ్ సొసైటీ జనవరి 10 నుండి డివిడెంట్లు పంపిణీ

## ఏప్రిల్ 1 నుండి 11శాతంకి బంగారం ఋణం

సింహాచలం, జనవరి 7, ప్రభాతవార్త



అడవివరం సహకారపరపతి సంఘం మహజన సభ ఆదివారం స్వామి బృందావనంలో జరిగింది. అధ్యక్షుడు కర్రి.అప్పలస్వామి అధ్యక్షతన జరిగిన సభలో పలు కీలక అంశాలు చర్చించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ 10వ తేది నుండి డివిడెంట్లు పంపిణి చేస్తాం అని ,ఏప్రిల్ 1 నుండి 12శాతం ఉన్న బంగారం ఋణం పై 11 శాతమే వసూలు చేస్తామని తెలిపారు. 11మంది ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ పాలకవర్గం చేసిన తీర్మానాని సభ ఆమోదించింది. బంగారం పై ఋణం తీసుకోని చెల్లించిన వారి బంగారం వేలం వేయ్యాలని నిర్ణయించారు. జనవరి 10 నుండి సభ్యులకు డివిడెంట్లు పంపిణి చేస్తామని తెలిపారు. 2016 నుండి 2022 మార్చి వరకు ఉన్న బంగారం వేలం నిర్వహిస్తామని అధ్యక్షుడు ప్రకటించారు.సంఘం అభివృద్ధికి సహకరించిన వారి అందరికి ధన్యావాదాలు తెలియజేశారు. అనంతరం సంఘం వార్షిక బడ్జిట్ కార్యదర్శి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బంటుబిల్లి .మహేశ్వరరావు ,బోర.ప్రసాద్రెడ్డి, కోలుసు. గురునాధ్,లండ. వెంకటరమణ, పాలూరి.సూరిబాబు, మజ్జి .ధర్మ ,పాల్గోన్నారు.

# ఘనంగా మౌంట్ డియాస్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

## అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు




సింహాచలం, జనవరి 7, ప్రభాతవార్త

విద్యార్థులు మంచి నడవడికతో,విద్యలో రాణించి,తల్లిదండ్రులకు ,విద్యాసంస్థకు ,దేశానికి మంచి పేరు తేవాలని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి, అదీప్రాజ్ ఆకాంక్షించారు. అడవివరంలోని మౌంట్డియోస్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చిన ఎమ్మెల్యే అదీప్రాజ్, ఏసిపిఅన్నెపు నర్సింహమూర్తి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రశాంతమైన సువిశాలమైన ప్రాంగణంలో స్కూల్ నిర్వహిస్తున్నందుకు మౌంట్డియోస్ కమిషనర్ డా.ఎం.విజయనిర్మలని అభినందించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనసాగినప్పుడు విద్యార్థులు సబ్జెక్ట్ని ఆకళింపు చేసుకోగులుగుతున్నారు. ఏసిపి నర్సింహమూర్తి మాట్లడుతూ ఇరుకు గదుల్లో బోధనలు సాగుతున్న ఈ రోజులలో అధ్భుతమైన పచ్చిన వాతావరణంలో ఏర్పాటైన మౌంట్డియోస్ ఇంటర్నేషనల్ స్కూల్ భవిష్యత్తులో విశాఖ నగరానికి విద్యా మణిహారంగా మారనుందని ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మౌంట్డియోస్ సొసైటీ సెక్రటరి ఎం.కృష్ణారావు, సిఇవో ఎమ్.అఖిల, ప్రిన్సిపల్ భార్గవినాయక్, తదితరుల పాల్గోన్నారు.

# పద్మావతిని సత్కరిస్తున్న తాడపాల పంచాయితీ వార్డు సభ్యులు

## అధికారం లేకపోయిన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ భరోసా : విజయ్

మాకవరపాలెం జనవరి 7 ప్రభాతవార్త



అధికారం లేకపోయిన కార్యకర్తల అందగా ఉండే పార్టీ తెలుగుదేశంపార్టీ అని రాష్ట్ర టిడిపి ప్రధానకార్యదర్శి చింకాయల విజయ్ అన్నారు. ఈమేరకు అదివారం మండలంలోని తాడపాల గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు గనిశెట్టి శంకర్రావు రాష్ట్ర తెలుగుయుత కార్యనిర్వాహక కార్యదర్శి గనిశెట్టి స్వామి అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్యకార్యకర్తలు సమావేశంలో విజయ్ మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో అభివృద్ధి లేకుండా రాష్ట్రాన్ని సర్వనాశనం చేసారని తీవ్రస్థాయిలతో విమర్శించారు.వైసిపి పాలనలో కష్టాలు పడి నష్టపోయిన ప్రతీ కుటుంబాన్ని తెలుగుదేశంపార్టీ అదుకోవడం జరుగుతుందన్నారు. అదే విదంగా వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని అప్పడు టిడిపి కార్యకర్తలను ఇబ్బంది పెట్టినవారిని అంతకు అంతగా బదులు తీర్చుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇటీవల కాలంలో మన ప్రాంతంలో టిడిపి కార్యకర్తలపై భౌధిక దాడులు జరుగుతున్నాయని దీన్నిపై పార్టీ తీవ్రస్థాయిలో స్పందించి అటువంటి వారికి బుద్ధిచెప్పడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ఎప్పుడూలేని విదంగా ఎమ్మెల్యే బదిలిచేయడం విడూరంగా ఉందన్నారు.ఒక చోట చెల్లని క్యాయిన్ మరోచోట మార్చాలని చూస్తున్న దురదృష్ట పార్టీ వైఎస్సార్పార్టీఅని విజయ్ ఎద్దేవా చేసారు నర్సీపట్నం ఎమ్మెల్యేగా గణేష్ అసమర్ధపాలకుడని కనీసం ఏరియా అసుపత్రిలో జనరేటర్ కూడా ఏర్పాటు చేయించలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. మహిళలు పురుషలతో సమానంగా అన్నిరంగాల్లో అభివృద్ధి సాదించాలని డ్వాక్రా సంఘాలు పెట్టిన ఘణత చంద్రబాబునాయుడుది అన్నారు. అదే మహిళలు నుంచి డబ్బులు వసూలు చేసి మహిళామార్టులు అదర,బాదరా ఎందుకు ఇప్పుడు ప్రారంభించే ప్రయత్నం చేస్తున్నారో ప్రజలు తెలియనిది కాదన్నారు.కార్యక్రమంలో అయ్యన్న సతీమణి చింకాయల పద్మావతి మాట్లాడుతూ ఎన్టీఅర్ తెలుగుదేశంపార్టీ వచ్చిన తరువాతే అప్పటివరకూ వంటింటికే పరిమితమైన మహిళలకు గుర్తించి వచ్చిన విషయం గుర్తించాలన్నారు. మహళలు కష్టాలు తెలిసిన వ్యక్తిగా చంద్రబాబునాయుడు దీపం పథకంతో గ్యాస్ స్టౌవ్లు అందజేసిన ఘనత అయనకే చెందుతుందన్నారు.వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలవడం ఖామని ప్రతీ ఇంటికి మూడు సిలెండర్లు ఉచితంగా ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. తాడపాలలో తెలుగుదేశంపార్టీకి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు వబ్బలిరెడ్డి గోవింద పోతల రాంబాబు శీరంరెడ్డి రమణ దుంగల రమణ కోసూరు శ్రీను అధిక సంఖ్యలో మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# పెందుర్తి సాయివాహిని ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం



విశాఖసిటీ, జనవరి 7 ప్రభాతవార్త

పెందుర్తి సాయి వాహిని ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులైన పి.శ్రీనివాసరావు, వి.త్రినాధరావు, రేణుక , బాలమురళీకృష్ణ మాట్లాడుతూ 2003 ముందు తర్వాత కూడా జనచైతన్య హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి నుండి ప్లాట్స్ ప్రోపర్ రిజిస్ట్రేషన్తో కొనుగోలు చేశామని తెలియజేశారు. తదుపరి 2010 సంవత్సరంలో ప్లాట్స్ ఓనర్స్ అందురూ కలిసి పెందుర్తి సాయి వాహిని ప్లాట్స్ ఓనర్స్ సొసైటీ అని పేరుతో సొసైటీ రిజిస్ట్రేషన్ చేయబడినందని తెలియజేశారు. అయితే కొంత మంది వ్యక్తులు వచ్చి మా తాతలు, తండ్రులు అమ్మలేదని గొడవచేస్తూ ప్లాట్స్లో ఉన్నటువంటి వారిని ఇబ్బంది పెడుతున్నారని తెలియజేశారు. ఇన్ని విధాలుగా ప్లాట్ ఓనర్స్కి లాండ్ టైటిల్ ఉన్నప్పటికీ ఎం.ప్రసాద్ కే.రమేష్ మమ్మల్ని చాలా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు. వీరి దాటికి తట్టుకోలేక సొసైటీ డిస్ట్రిక్ట్ కోర్టులో 2018 లో కేసు ఫైల్ చేయగా పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ మా యొక్క స్థలాలను కబ్జా చేయాలని ఏం.ప్రసాద్,కె.రమేష్ ప్రయత్నిస్తున్నారని ,మేము మా ప్లాట్స్కి పెన్షన్ వేసుకున్నప్పటికీ కూడా వాటిని తొలగించి కబ్బాదారులు ముల్లకంచెలతో మూసివేసారని ఈయొక్క విషయాన్ని పలుమార్లు పెందుర్తి పోలీసు స్టేషన్లో తెలియపరిచిన ఫలితం లేదని వాపోయారు. అందువలన మీడియా ద్వారా పోలీసు వారికి , ప్రభుత్వ అధికారులకు గ్రామ పెద్దలకు మా యొక్క సమస్యలను తెలియపరచాలని ఈ యొక్క సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పత్రిక ప్రకటన ద్వారానైనా మాకు అందరి సహాయ సహకారాలు అందించి కబ్జాదారుల నుండి వారికి వారియొక్క స్థలాలకు తగు రక్షణ కల్పించవలసిందిగా కోరారు.

# వాకర్స్క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

జగదాంబ, జనవరి 7, ప్రభాతవార్త



దసపల్లా హోటల్వేదిగా వార్స్క్లబ్ విశాఖ పట్నం ఆధ్వర్యంలో 2024కి గాను ప్రమాణ స్వీకరమహోత్సవం ఘనంగా జరిగింది. అధ్యక్షుడిగా డివి బాలజీకుమార్, కార్యదర్శిగా పివి చంద్రశేఖర్, కోశాధికారిగా దర్గాసోమేశ్వర రావు ప్రమాణ స్వీకారం చేసారు. వీరిచేత వాకర్స్క్లబ్ అంతర్జాతీయ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ ఎస్పీరవీంద్ర ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎయు పూర్వ వైస్చాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాద్రెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వాకర్స్క్లబ్ నియమాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చక్కని సేవలందించి సంస్థ ఉన్నతికి దోహదపడాలన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. 39 మంది కార్యవర్గసభ్యులు, పూర్వ అధ్యక్షుడు కె.సత్తిరాజు, కార్యదర్శి మధుసూదన్ వేద, కోశాధికారి సిహెచ్వి ఆర్ గుప్తా, నేటి కార్యక్రమ చైర్మన్ ఎ.రాంజీ, ప్రముఖ ఆధ్యాత్మకవేత్త ఎంవి రాజశేఖర్,నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## బుద్ధుడి జీవితంపై కాపారపు పరిశోధనలు

### ఏపీ హిస్టరీ కాంగ్రెస్ సదస్సులో నివేదిక



నక్కపల్లి, జనవరి 7, ప్రభాతవార్త

విశాఖ బుల్లయ్య కళాశాలలో ఈ నెల 6,7 తేదీల్లో నిర్వహించిన ఏపీ హిస్టరీ కాంగ్రెస్ సదస్సులో నక్కపల్లి మండలం చందనాడ గ్రామానికి చెందిన డిగ్రీ లెక్చరర్ కాపారావు నాగేశ్వరరావు గౌతమ బుద్ధుని జీవిత గురించి చేసిన పరిశోధనల గురించి వివరించారు. క్రీస్తు పూర్వం 6వ శతాబ్దంలో జన్మించిన గౌతమ బుద్ధుడి జీవిత చరిత్రతో పాటు ఏపీలో వున్న నాగార్జున కొండ, బొజ్జన్నకొండ, అమరావతి, ప్రసిద్ధ బౌద్ధ స్థావరాల గురించి చేసిన పరిశోధనలను ఆదివారం నాటి సదస్సులో వివరించి నివేదిక సమర్పించారు. చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న కాపారావు నాగేశ్వరరావు ఎన్నో పరిశోధనలు చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా గౌతమ బుద్ధుడి జీవితంపై పరిశోధనలు చేసినందుకు గానూ ఏపీ హిస్టరీ కాంగ్రెస్ నిర్వాహకులు ఆయనకు ప్రశంసా పత్రాలను ఇచ్చి సత్కరించారు.

## అంగన్వాడీలపై ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మాను వెంటనే ఉపసంహరించుకోవాలి : యుటిఎఫ్



నక్కపల్లి, జనవరి 7, ప్రభాతవార్త

విశాఖ జిల్లా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు టిఆర్ అంబేద్కర్లు సందర్శించి సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఆర్. అంబేద్కర్ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా వారి మీద అత్యవసర సర్వీసులు చట్టాన్ని ప్రయోగించడాన్ని యూటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుంది, అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ డిమాండ్ చేస్తుందని అంగన్వాడిలు అడుగుతున్న సమస్యలు న్యాయమైనవని, వాళ్ళకి ఇప్పటికీ కనీస వేతన చట్టం కూడా అమలు చేయడం లేదని, కనీస వేతన చట్టం అమలు చేయకుండా వారిపై ఎస్మాను ప్రయోగించడం అన్యాయమని, భావి భారత పౌరులకు పౌష్టికాహారాన్ని అందించే తల్లులుగా కీర్తించబడుతున్న అంగన్వాడీలపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని తక్షణమే ఉపసంహరించి, వారిని చర్చలకు పిలిచి, వారి డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

## కె.జీ.బీ.వీ.అదనపు భవనాలకు శంకుస్థాపన



నక్కపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

స్థానిక కె.జీ.బీ.వీ పాఠశాలకు స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి సిఎస్ఆర్ నిధులనుండి మంజూరైన భవన నిర్మాణాలకు ఆదివారం పాయకరావుపేట శాసనసభ్యులు ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యురాలు డా.బి.సత్యవతి శంకుస్థాపన చేశారు. కేజీబీవీ పాఠశాలకు వచ్చిన ఎంపీ డా.బి.సత్యవతి, ఎమ్మెల్యే, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు, పాయకరావుపేట నియోజవర్గ సమన్వయకర్త శాసనసభ్యులు కంబాల జోగులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామ కృష్ణులకు ప్రిన్సిపాల్ షేక్ సలీమాతో పాటు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 30 లక్షల సిఎస్ఆర్ నిధుల నుంచి మంజూరైన అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు నేడు ద్వారా పాఠశాలలు రూపురేఖలు మార్చిన ఘనత జగనన్న ప్రభుత్వానిదేనని, విద్యారంగానికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. శాసనసభ్యులు గొల్ల బాబూరావు మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని స్టీల్ అథారిటీ వారు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యకర్తలు వీసం రామకృష్ణ, మండల పరిషత్ అధ్యక్షులు వీసం నానాజీలతోపాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ తదితరులు ఎంపీ ఎమ్మెల్యేల సమక్షంలో కేజీబీవీ పాఠశాల అభివృద్ధికి 30 లక్షలు చాలదని మరో 30 లక్షలు మంజూరు చేస్తే పాఠశాల ఇంకా అభివృద్ధి చెందుతుందని వారి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన వారు స్టీల్ అథారిటీ వారితో మాట్లాడి మంజూరయ్యేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ నేతల జయరత్న కుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, అదనపు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, వైకాపా నాయకులు లోడగల చంద్రరావు, సురకాసులు గోవిందు, గొర్ల బాబురావు, జనపరెడ్డి శేషారత్నం, బొల్లం బాబ్జి, గౌడుగుల బంగారు రాజు, అల్లాడ కొండబాబు ఎల్లేటి సత్యనారాయణ ,ఎర్రిపల్లి ముసలయ్య, సాదిరెడ్డి శ్రీను, ఉప సర్పంచ్ వీసం రాజు, అయినంపూడి సురేష్ రాజు, నల్లల రామకృష్ణ, పంపన బోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎఫ్ఆర్ఓఏ అడిషనల్ జాయింట్ సెక్రెటరీగా శ్రీనివాసరావు



అరకులోయ, జనవరి 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ అడిషనల్ జాయింట్ సెక్రెటరీగా అరకు టి రేంజ్ ఫారెస్ట్ రేంజ్ అధికారి పి.శ్రీనివాసరావు నియామకమయ్యారు. ఈ మేరకు శ్రీనివాసరావు ఆదివారం విజయవాడలోని హొటల్ మినర్వా గ్రాండ్‌లో జరిగిన ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అడిషనల్ స్టేట్ జాయింట్ సెక్రెటరీగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపిఎఫ్ఆర్ఓఏ రాష్ట్ర అడిషనల్ జాయింట్ సెక్రెటరీగా నియామకం కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర, ఆంధ్ర, రాయలసీమ నుంచి 118 మంది అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారని, తనని అసోసియేషన్ స్టేట్ అడిషనల్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నుకున్న సభ్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని బొమ్మ చేయకుండా తన దృష్టికి వచ్చిన సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కాగా అసోసియేషన్ స్టేట్ అడిషనల్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన పి శ్రీనివాసరావును అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు.

## బీసీ సామాజిక చైతన్య సభకు గాజువాక బీజేపి నాయకులు



గాజువాక జనవరి7,ప్రభాతవార్త

లంకా మైదానం నుంచి బీసీ సామాజిక చైతన్య సభకు గాజువాక బీజేపి నాయకులు ర్యాలీగా తరలి వెళ్లారు. నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆదివారం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు గాజువాక ఇరవై వార్డుల నుండి రెండు వేల మంది నాయకులు కార్యకర్తలు బస్సులు,కార్లు ఆటోల్లో తరలి వెళ్లామని చెప్పారు. వైసీపి బీసి వ్యతిరేఖ పాలనను వ్యతిరేకిస్తూ విశాఖ ఏ.ఎస్ రాజా కాలేజి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీరావు, కోకన్వీనర్ సోంబాబు,మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు, వెన్నా శ్రీరామమూర్తి, జిలకర్ర భువనేశ్వరి, వెంకట్రావు, సురేష్, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మికి అభినందనలు



గాజువాక, జనవరి 7,ప్రభాతవార్త

ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి ఆదివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి న్యాయ నిర్ణేతగా వ్యవహరించినందుకుగాను భాగ్యలక్ష్మిని జాతీయ సేవా పథక కార్యకర్తలు, ప్రోగ్రాం అధికారులు అభినందించారు. 130 మంది పాల్గొన్న ఈ పోటీలలో ఆమె, గాయత్రి విద్యా పరిషత్ జాతీయ సేవా పథకం అధికారి పి.రోజాతో కలిపి విజేతలను నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆమెను, రోజాను సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మీడియా ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయాదేవి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.



**నక్కపల్లి కేజీబీవీ పాఠశాలలో స్టీల్ అథారిటీ సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి మంజూరైన భవనాలకు ఆదివారం శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డా.భీశెట్టి సత్యవతి, విష్ణుమూర్తి, లతోపాటు శాసనసభ్యులు గొల్ల బాబురావు, నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులకు స్వాగతం పలికిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ అధ్యక్షులు వీసం నానాజీలతోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు (నక్కపల్లి- ప్రభాతవార్త)**

## వైసిపి అరకు నియోజకవర్గం సమన్వయకర్తను మార్చాలని వైవి సుబ్బారెడ్డి కోరిన నాయకులు



అరకులోయ, జనవరి 7, ప్రభాతవార్త

వైఎస్సార్సీపి అరకు అసెంబ్లీ సమన్వయకర్తగా ఇటీవల నియమించిన ఎంపీ మాధవి స్థానంలో స్థానిక గిరిజనుడును నియమించాలని అరకులోయ నియోజక వర్గంకు చెందిన వైసిపి నాయకులు ఆదివారం ఆ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డిని ప్రత్యేకంగా కలుసుకొని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పరిస్థితులను నాయకులు వైవి సుబ్బారెడ్డికి వివరించారు. అరకు అసెంబ్లీ నియోజక వర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జిగా పాడేరు నియోజకవర్గానికి చెందిన ఎంపీ గొడ్డేటి మాధవి శివప్రసాద్‌ని ఇటీవల నియమించడంపై అరకు అసెంబ్లీ నియోజకవర్గ స్థానికులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు స్థానిక నాయకులు ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వై.వి. సుబ్బారెడ్డిని, విశాఖపట్నంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కలిసి చర్చలు జరిపారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో స్థానికేతరులైన మాధవి వద్దు, స్థానికులే ముద్దు అంటూ స్థానికులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, మాధవి శివప్రసాద్‌కి అరకు అసెంబ్లీ టిక్కెట్ ఇస్తే ఖచ్చితంగా ఓడిపోతుందని, అరకు అసెంబ్లీ నియోజక వర్గ స్థానికులంతా ముక్తకంఠంతో నాన్ లోకల్ మాధవి శివప్రసాద్‌ని అరకు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ ఇంచార్జిగా వద్దే వద్దు అని గత మూడు రోజుల నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డికి తెలియజేసినట్లు స్థానిక నాయకులు ఆదివారం ఫోన్లో విలేకరులకు తెలియ జేశారు. తమ ఆవేదనను అర్థం చేసుకుని జననేత సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరినట్లు చెప్పారు. దీనికి వైవి సుబ్బారెడ్డి స్పందిస్తూ అరకు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్‌గా ఉన్న ఎంపీ గొడ్డేటి మాధవిని తప్పించి స్థానికులకే కేటాయించాలని మీ అభ్యర్థనను, అభ్యంతరాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టిలో పెడతానని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. వైవి సుబ్బారెడ్డిని కలిసిన వారిలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమర్ధి రఘునాథ్, పాంగి చిన్నారావు, శెట్టి నీలవేణి, సమర్ధి భాస్కరరావు, వంతల త్రినాధరావు, హెచ్‌బి అప్పలరాజు, శెట్టి గంగాధరస్వామి, వంతల గురు నాయుడు, బూర్జ సుందరరావు, వెచ్చంగి సుభాష్ చంద్ర, రేగం రమేష్, నైని సత్తిబాబు, పండొాయి అశోక్ కుమార్, పాంగి పరశురాం, గుడివాడ ప్రకాష్ రావు, గొల్లోరి ప్రసాద్, పొట్టంగి రాంప్రసాద్, శెట్టి ఆనంద్, వంతాల అప్పన్న, ధర్మనాయుడు, పల్టాసింగి విజయ్ కుమార్, పట్టాసి కొండలరావు, నందెల సుక్రయ్య, సోములు, రమేష్, రాజు, తామల చిన్నయ్య, వెంకట కృష్ణం నాయుడు, కొర్రా బోడన్న, బారికి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వైకాపా ప్రభుత్వం

### -నగర వైకాపాప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు



గాజువాక, జనవరి7,ప్రభాతవార్త

క్రీడాకారులకు వైకాపా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు అన్నారు. ఆదివారం ఉదయం జీవీఎంసీ 60వ వార్డు పరిధి గు ల్లలపాలెం జీవీఎంసీ క్రీడ మైదానంలో స్థానికంగా నివాసం ఉంటూ బాక్సింగ్ పోటీలలో అంతర్జాతీయ జాతీయ స్థాయిలో మహిళ బాక్సింగ్ పోటీలలో స్వర్ణ రజక కాంస్య పలు మెడల్స్‌ను పొందిన బి.కల్పిత రెడ్డి హర్షిత రెడ్డి చిన్ననాటి నుంచి బాక్సింగ్ సరియైన తర్ఫీదు పొంది సుమారు ఏడు రాష్ట్రాలలో గుజరాత్ చత్తీస్‌ఘడ్ ఢిల్లీ మహారాష్ట్ర హర్యానా తదితర రాష్ట్రాలతో పాటు అంతర్జాతీయ నేపాల్‌లో కూడా పోటీల్లో పాల్గొని స్వర్ణ పథకం సాధించిన వీరి ఇరువురిని శ్రీహరిపురం క్రీడా మైదానంలో నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు పుష్పగుచ్చాలి ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ఉత్సాహం కలిగిన వారందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన క్రీడలకు ప్రథమ స్థానాన్ని కల్పించి క్రీడాకారుల్లో మరింత ఉత్సాహాన్ని కల్పిస్తున్నారని గతంలో స్థానికంగా శ్రీహరిపురం నివాసం ఉంటున్న కోరుకొండ అరుణ క్రీడాకారునికి కూడా గతంలో నా ఆధ్వర్యంలో సన్మానించానని ఆమెకు వైకాపా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉద్యోగంతో పాటు నివాసానికి అనువైన స్థలాన్ని కూడా కేటాయించారని, ముఖ్యంగా యువత వివిధ క్రీడా పోటీలలో మరింత రాణింపుగా ఉండాలని దానికి అనుగుణంగా భారత దేశ ఖ్యాతిని మరింత పేరు ప్రఖ్యాతులు గాంచే విధంగా క్రీడాకారులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్ వెంకటేశ్వరరావు ఆనంద బాలు కరాటే కోచ్ శ్రీనివాస్ కే.మని ఆర్ కిరపాల శ్రీను క్రీడాకారుల తల్లిదండ్రులు మడక శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యతోనే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం

### విద్యాసాగర్ నాయుడు, ఎస్‌పి, గ్రేహౌండ్స్ -ఘనంగా ముగిసిన గ్రీన్‌డేల్ ఫెస్ట్ 2023-24



మాధవధార, జనవరి 7, ప్రభాతవార్త

ఒత్తిడిలేని విలువలతో కూడిన విద్యతోనే విద్యార్థులలో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం వికసిస్తుందని గ్రే హౌండ్స్ గ్రూప్ కమాండర్, ఎస్‌పి, ఐపిఎస్ అధికారి విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. పీఎంపాలెంలోని గ్రీన్‌డేల్ స్కూల్‌లో గత మూడు రోజులుగా నిర్వహించిన గ్రీన్‌డేల్ ఫెస్ట్–2023–24 ఆదివారం ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విశిష్ఠ అతిధులుగా సిన్నట్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ సిద్ధార్థ కర్ణాని, వైభవ్ జ్యూయలర్స్ అధినేత గ్రంధి మల్లిక మనోజ్, ఆళ్వార్ దాస్ విద్యా సంస్థల అధినేత, స్కూల్ చైర్మన్ డా.ఎస్‌పి. రవీంద్ర, కరస్పాండెంట్ డా.విజయ రవీంద్ర, ఎండీ దీపికాదాస్ పాల్గొని వివిధ క్రీడా పోటీలలో విజేతలు, రన్నరప్‌లుగా నిలిచిన 450 క్రీడా విద్యార్థులకు జ్ఞాపికలను, బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్పీఎం దివ్యదాస్ మాట్లాడుతూ తమ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అక్షరాస్యత, కళలు, అనేక క్రీడలు, చెస్, వ్యాసరచన, వక్తృత్వ తదితర పోటీలలో నగర వ్యాప్తంగా ఉన్న అనేక విద్యాలయాల నుండి విద్యార్థులు, పిటి సార్స్, ప్రిన్సిపాల్స్ అలాగే తమ గ్రీన్ డేల్ స్కూల్ సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభావేదికపై ల్కెవ్ బ్యాండ్, ప్లేజోన్ వంటి వివిధ నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రీన్ డేల్ స్కూల్ విద్యార్థులు ఆద్యంతమూ ఆహూతులను అలరించారు. సభా ప్రాంగణం లో ఏర్పాటు చేసిన 45 స్టాల్స్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సందర్శించి సద్వినియోగం చేసుకొన్నారు.

## వైసీపీకి షాక్...జనసేనలో భారీ చేరికలు

### సీనియర్ నాయకులు ఏ.వి సత్యనారాయణ చేరిక

మునగపాక, జనవరి 7 ప్రభాతవార్త



మునగపాక వైసిపి పార్టీ సీనియర్ నాయకులు ఏ.వి సత్యనారాయణ యలమంచిలి జనసేన పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జి సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఆయన అభిమానులకు 20 మందికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏ.వి సత్యనారాయణ రాకతో మునగపాక మండలంలో జనసేన పార్టీకి నూతనత్సాహం వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణకు మండల జనసేన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకటించారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు.కొత్త ఓట్లు చేరికపై దృష్టి పెట్టాలని కోరారు. జనవరి నెలలో జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిని ప్రకటించడం జరుగుతుందని జనసైనికులు ప్రతి ఒక్కరు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జ్ జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం, ప్రధాన కార్యదర్శి కె.చంద్రమోహన్, ఉపాధ్యక్షులు మొల్లేటి ఆనంద్,పాలిపీని రాము,జిల్లా సహాయ కార్యదర్శిలు ఆడారి శ్రీకాంత్, చొప్ప శ్రీను, ఒంపోలు సూరిబాబు, సూరిశెట్టి అప్పలనాయుడు, యల్లపు సంతోష్ సరోజినీ మండల జనసైనికులు పాల్గొన్నారు.

## అందంగా ముస్తాబైన సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ

### ఆధునీకరణ అనంతరం ప్రారంభోత్సవం చేసిన పిఓ అభిషేక్



పాడేరు,జనవరి7,ప్రభాతవార్త

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను అందంగా ముస్తాబు చేసారు. ఆధునీకరణ పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దారు. ఐటిడిఏ కార్యాలయం, ప్రాంగణం ఆధునీకరణ పనులు అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదివారం ప్రారంభించారు. ప్రాజెక్టు అధికారి చాంబరు, ఐటిడిఏ సమావేశ మందిరం, కారు పార్కింగ్, ప్రాంగణంలో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయడంతో ఐటిడిఏ కార్యాలయం అందంగా కార్పోరేట్ కార్యాలయాలను మించి ఆకర్షణీయంగా మెరిసి పోతోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ అధికారులకు, సందర్శకులకు కారు పార్కింగ్ ఏర్పాటు చేసామని చెప్పారు. కార్యాలయం బయట బైక్ పార్కింగ్ ఏర్పాటు చేసామని అన్నారు. ప్రాంగణంలో అందమైన మొక్కలు వేసి అహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. ఐటిడిఏ ప్రాంగణం చీకటిగా ఉంటుందని గుర్తించి విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశామన్నారు. జెండా వందనం కార్యక్రమం నిర్వహించడానికి ప్రత్యేకంగా ఒక దిమ్మను నిర్మించడం జరిగిందన్నారు. 25 కార్ల వరకు కారు పార్కింగ్లో నిలుపుదల చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఐటిడిఏ కార్యాలయాన్ని తక్కువ సమయంలో సుందరంగా తీర్చిదిద్దిన గిరిజన సంక్షేమ శాఖ దేముళ్లును పిఓ అభినందించారు. కార్యాలయపు సిబ్బంది మరుగుదొడ్లను మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, ప్రాజెక్టు ఉద్యాన వన అధికారి ఎన్.అశోక్, ఏఎఓ శ్రీనివాస్ కుమార్, పద్మాపురం గార్డెన్ ఉద్యాన వన అకారి బొంజుబాబు, ఐటిడిఏ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి జగన్ ప్రభుత్వం పెద్దపీట : సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు



మునగపాక, జనవరి 7, ప్రభాతవార్త

క్రీడాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా తోటాడలో జరిగిన ముగింపు కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సచివాలయ స్థాయిలో జరిగిన పోటీల్లో ఎంపికైన 5 టీములు మండల స్థాయిలో పాల్గొననున్నాయని తెలిపారు. క్రీడల పట్ల యువతకు మరింత ఆసక్తిని కలిగించేలా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అన్నారు. అనంతరం క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు, టీ షర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ కాండ్రేగుల లక్ష్మీ నారాయణ, సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లవరం గ్రామంలో మరోసారి చిరుత కలకలం

అడ్డతీగల,జనవరి7, ప్రభాతవార్త

అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామ శివారు సత్తమ్మ తల్లి గుడి సమీపంలో మేకల మందపై దాడి చేసి మేకలను తినడానికి వచ్చిన చిరుత పులి కుక్కపై దాడి చేసింది. అదే సమయంలో అటుగా బుల్లెట్ వాహనంపై వెళుతున్న ఓ వ్యక్తిపై దాడి చేసేందుకు ప్రయత్నించగా అతను తప్పించుకుని చిరుతపులి సంచారం విషయంపై అడ్డతీగల పోలీసు సిబ్బందికి, అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే అటవీశాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని చిరుతపులి సంచరించిన ప్రదేశంలో గాలింపు చర్యలు చేపట్టి పాదముద్రలు సేకరించి చిరుతపులిగా నిర్ధారించారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ సందర్భంగా అడ్డతీగల అటవీ శాఖ రేంజర్ సెహన్సా మాట్లాడుతూ ఎల్లవరం పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రిపూట ఒంటరిగా సంచరించకూడదని గుంపులుగా ఉండాలని తెలిపారు. ఎల్లవరం పరిసర ప్రాంత గ్రామాల్లో అటవీ శాఖ సిబ్బంది మైకు ద్వారా ప్రజలకు చిరుతపులి సంచారం గురించి అప్రమత్తంగా ఉండాలంటూ దండోరా వేశారు. అటవీ శాఖ సిబ్బంది మోహన్, అర్జున్ వర్మ, రాకేష్, అబ్బాయి, రాంబాబు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా అండిమేని లీలాకృష్ణ



వి.ఆర్.పురం, జనవరి 6, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ వి.ఆర్.పురం మండల నూతన అధ్యక్షులుగా అండిమేని లీలాకృష్ణ మరొక్కసారి నియమితులయ్యారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మండలాల వారిగా మండలాల నూతన అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఇందులో భాగంగా వి.ఆర్.పురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా లీలాకృష్ణను నియమిస్తూ పార్టీ ఆదిష్టానం ఉత్తర్వులు వెల్లడించింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన లీలాకృష్ణ విలేఖరులతో మాట్లాడారు. తనపై నమ్మకంతో పార్టీ ఆదిష్టానం మరోసారి మండల అధ్యక్షులుగా నియమించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పి.సి.సి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, వై.ఎస్ షర్మిల, జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు, పి.సి.సి డెలిగెట్ సభ్యులు ఎం.డి హబిబ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధి కోసం సైనికుడిలా పనిచేస్తానని లీలాకృష్ణ స్పష్టం చేశారు.

## ఏం అభివృద్ధి చేశారు : జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సుందర్ విజయకుమార్



యలమంచిలి, జనవరి 7, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి సుందర్ విజయ కుమార్ విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు యలమంచిలి నియోజకవర్గం పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో ఏం అభివృద్ధి చేశారు. తాను చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే దీనికి సిద్ధమని సూటిగా ప్రశ్నించారు. పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ఏమాత్రం అభివృద్ధి నేర్చుకోలేదని ఎన్నో సంవత్సరాలుగా నిర్మాణం కొనసాగుతూనే ఉన్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ఇప్పటికీ పూర్తి కాలేదని మరల ఎమ్మెల్యేగా పోటీ చేస్తాను నాకు ఓట్లు వేసి గెలిపించమని అడుగుతున్నారని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు ముఖ్యంగా ప్రస్తుతం రాష్ట్రంలో అంగన్వాడీలు మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెను తాము పూర్తి సంఘీభావం తెలుపుతున్నట్లు తెలియజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి మున్సిపల్ కార్మికులకు అంగన్వాడీ వర్కర్లకు పూర్తి న్యాయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం సోమనాయుడు ఉప కార్యదర్శి కోటారు నరేష్ మండల అధ్యక్షుడు బోదుపు శ్రీనివాసరావు లవుడు లోవరాజుకె రామకృష్ణ గుర్రాల శేఖర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు అండగా జనసేన పార్టీ



యలమంచిలి, జనవరి 7, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో మున్సిపల్ కార్మికులు తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరణ చేయాలని వేతనాలు పెంచాలని గత కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రభుత్వంపై చేస్తున్నటువంటి పోరాటానికి మద్దతుగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుందరపు విజయకుమార్ సంఘీభావం తెలిపారు. మున్సిపల్ కార్మికులకు ఈ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. వచ్చేది జనసేన తెలుగుదేశం ప్రభుత్వం అని అధికారంలోకి వచ్చిన వెంటనే మీ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని మున్సిపల్ కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం సోమనాయుడు, ఉప కార్యదర్శి కోటారు నరేష్, మండల అధ్యక్షులు బోద్ధపు శ్రీనివాసరావు, కే రామకృష్ణ, లవడు లవ రాజు, గుర్రాల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్మా ప్రయోగించి అంగన్వాడి ఉద్యమాన్ని అణచలేరు

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు

పాడేరు,జనవరి7,ప్రభాతవార్త



అంగన్వాడి కార్యకర్తలు ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వం చట్ట విరుద్ధంగా ఎస్మా జీవో.2 జారీ చేసి ఉద్యమాన్ని అణిచి వేయాలని చూస్తుందని. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు అన్నారు ఆదివారం పాడేరు జిల్లా కేంద్రంలో 24 గంటలు రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద జీవో కాపీని అంగన్వాడీలు దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు సమ్మె 27 రోజులు కావస్తున్న న్యాయం డిమాండ్లు పరిష్కరించాల్సిన జగన్ ప్రభుత్వం మహిళలపై ఉక్కు పాదం మోపుతున్నారని అన్నారు. ఎస్మా చట్టం శిశు సంక్షేమ శాఖకు వర్తించదని ఇది చట్టవిరుద్ధమని అన్నారు. నీళ్లు, పాలు, మెడికల్ వంటి వాటికి వర్తిస్తుందని తలతక్క ప్రభుత్వం బుర్ర లేని వ్యక్తులు జగన్కు సలహా ఇస్తున్నారని అన్నారు. అంగన్వాడీలు ప్రభుత్వానికి భయపడే రోజులు పోయాయని తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని జగన్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అన్నారు. తక్షణం ఎస్మా జీవోని రద్దుచేసి అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్లు తెలంగాణ కంటే అదనంగా జీతం పెంచి గ్రాడ్యుటీ చెల్లించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. భాగ్యలక్ష్మి, పాడేరు ప్రాజెక్ట్ నాయకులు భాగ్య, హుకుంపేట ప్రాజెక్ట్ నాయకులు కొండమ్మ సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ సుందర్రావు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ 46వ వార్షిక సమావేశం ప్రారంభం



విశాఖపట్నం, జనవరి 7, ప్రభాతవార్త

డా.లంకపల్లి బుల్లయ్య కాలేజ్ క్యాంపస్లో ప్రారంభించారు. 46వ వార్షిక సమావేశం కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలతో సమానంగా జరిగింది. వేదికపైకి గణనీయులను ఆహ్వానించి దీపం వెలిగించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. సిహెచ్ గీతా కృష్ణ, పి.ఆదిలక్ష్మీదేవి, సాంఘిక శాస్త్ర విభాగానికి చెందిన సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీపం వెలిగించిన లంకపల్లి బుల్లయ్య కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డా.జి.మధు కుమార్ మాట్లాడుతూ కళాశాల గోల్డెన్ జూబ్లీ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ 46వ వార్షిక సెషన్ను ఆతిథ్యం ఇవ్వడం కళాశాలకు ఆనందంగా ఉంది. లంకపల్లి బుల్లయ్య కళాశాల ఆరంభం నుంచీ క్రింది మార్జినల్ లైన్ విద్యార్థులకు విద్యా సేవలు అందిస్తున్న కళాశాల అని తెలిపారు.

## కంటి శస్త్ర చికిత్సలు, సేవల్లో అద్భుత పనితీరు సాధించిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి

పీఎం పాలెం, జనవరి 7, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్యమైన కంటి వైద్యం అందించడంలో, ప్రఖ్యాతి గాంచిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, నాయుడుతోట, విశాఖ పట్నం గడిచిన 2023 సంవత్సరంలో గరిష్ట సంఖ్యలో కంటి శస్త్ర చికిత్సలు చేయడంతో పాటు రికార్డు సంఖ్యలో అవుట్ పేషంట్లను పరీక్షించడం ద్వారా అద్భుత పనితీరును సాధించింది. 2023లో ఆసుపత్రి సాధించిన ప్రగతి. ఈ ఏడాది 33,286 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించింది. ఆసుపత్రి స్థాపించిన నుండి (1997) ఇప్పటి వరకు 4.33,286 కంటి శస్త్ర చికిత్సలు, ఆంధత్వ చికిత్సలు నిర్వహించడం జరిగింది. అలాగే రెటీనా, గ్లకోమా, కార్నియా, ప్రత్యేక కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. 2023లో 1,40,963 మంది అవుట్ పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 58 శాతం పైగా రోగులకు కంటి వైద్య సేవలు అందించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అనేక కంటి సేవలను అందిస్తూ సమాజంలో శంకర్ ఫౌండేషన్ మంచి గుర్తింపును సాధించి, పేదల కళ్లలో వెలుగులు నింపుతుందని ఆస్పత్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్) కమ్మెళ్ల బంగార్రాజు తెలిపారు.

08-1Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:20 AM Page 1



# పంచాయతీ ఎన్నికలు ఉన్నట్టా.. లేనట్టా?

## 31వ తేదీతో ముగియనున్న సర్పంచ్‌ల పదవీకాలం

## ఎన్నికల నిర్వహణకు ఇసి రెడీ.. సిద్ధంగాలేని సర్కారు

## ఆరు గ్యారంటీలపైనే తెలంగాణ ప్రభుత్వ ఫోకస్

**ప్రభాతవార్త, వరంగల్ :** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశాలు కనిపించడం లేదు. గ్రామ పంచాయతీ పాలక వర్గాల గడువు ఈ నెల 31తో ముగియనుంది. మరో 21 రోజుల్లో ప్రస్తుత పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియనుండడంతో ఈలోపు ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నిలక నిర్వహణపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించపోవడంతో క్షేత్రస్థాయిలోనూ కసరత్తు మందుకు సాగడం లేదు, ప్రభుత్వం ఇప్పటి కిప్పుడు ఆదేశాలు జారీ చేసినా నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహణ సాధ్యమయ్యే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు.

**గ్రామాల్లో కోలాహలం**

జనవరి 31తో పంచాయతీ పాలన ముగుస్తుండ డంతో త్వరలో తిరిగి ఎన్నికలు నిర్వహిస్తారని ఆశావహులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమం లో గ్రామాల్లో కోలాహలం ఉండబోతుంది. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు గతంలో మాదిరిగానే మూడు దఫాలుగా నిర్వహించనున్నారు. వరంగల్ జిల్లాలో 323 గ్రామ పంచాయతీలు, 2816 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.

**కాంగ్రెస్ జోరు..**

ఇటీవల జరిగిన ఎన్నికల్లో జిల్లాలోని మూడు అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేసి జోరుమీద ఉంది. 2018 ఎన్నికల్లో వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజవర్గా లను కైవసం చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్ని కల్లో ఘోర పరాజయం పాలైంది. మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ ఈసారి పంచాయతీ ఎన్ని కల్లో ఘనవిజయం సాధించి సత్తచాటాలని చూ స్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవాన్ని ఎదుర్కొ న్న తాజా మాజీ ఎమ్మెల్యేలకు స్థానిక సంస్థల ఎన్నికలు పెద్దసంకటాన్ని తెచ్చిపెట్టబోతున్నాయి.

**లోకసభ ఎన్నికల తర్వాతే..**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు, లోక్‌సభ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని తెలుస్తోంది. ఈ సమయంలో పంచాయతీ ఎన్నికలకు పోతే నెల రోజుల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. దీంతో ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు సాధ్యం కాదు. ఈ విషయంలో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తుంది. అలాగే ఈ సారి రాష్ట్రంలో ఎక్కవ లోక్‌సభ సీట్లు సాధించాలన్న పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం..ఈ లోపే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి అదే ఊపుతో పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ఉందని తెలుస్తోంది.

**ఆదేశాలు రాలేదు : కల్పన, పంచాయతీ అధికారి**

జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్లపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని జిల్లా పంచాయతీ అధికారి కల్పన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల కనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# అంగరంగ వైభవంగా కొమురెల్లి మల్లన్న కళ్యాణం

## హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు



స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకవస్తున్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి/ కొమురవెల్లి, జనవరి 7, ప్రభాతవార్త:** భక్తుల ఇలవేల్పు కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి క్షేత్రంలో ఆదివారం ఉదయం 10.45 నిమిషాలకు అంగరంగ వైభవంగా జరిగింది. వధువు తరపున మహాదేవుని వంశస్తులు కన్యా దానం చేయగా వరుడు తరపున పడిగన్నగారి వంశ స్తులు స్వీకరించారు. అనంతరం బలిజ మెడలమ్మ, గొల్ల కేతమ్మలను మల్లికార్జునుడు పెళ్లాడాడు. దేవాలయ ప్రాంగణంలోని తోట బావి వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ వేదిక వద్ద వైదికుల మంత్రోచ్ఛారణలు, భాజా భజంత్రీలతో స్వామి వారి కల్యాణాన్ని వెండి సింహాసనంపై కన్నుల పండువగా నిర్వహించారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని పీఠాధిపతి సిద్ధ లింగ రాజకేశి కేంద్ర శివాచార్య మహాస్వామి పర్యవేక్షణలో వేద పండితులు ఈ క్రతువును నిర్వహించారు.

స్వామి వారి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని కొమురవెల్లి అలయాన్ని సరా ్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకను తిలకించేందుకు రాష్ట్రంలోని భక్తులతో పాటు పక్క రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రభుత్వం తరపున దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పట్టు వస్త్రాలు సమర్పించారు. రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ ముత్యాల తలంబ్రాలు తీసుకువచ్చారు. జనగామ, మేడ్చల్ ఎమ్మెల్యేలు రాజేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌లు హాజరయ్యారు. అంతకు ముందు ఉదయం గ్రామ పంచాయతీ తరపున బియ్యం, పట్టు వస్త్రాలు సర్పంచ్ సార్ల లత కిష్టయ్య అధ్వర్యంలో కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు.మల్లన్న నామస్మరణతో మార్మోగిన తోట బావి ప్రాంగణం కళ్యాణం అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకుని పులకరించిపోయారు. స్వామి వారి కల్యాణోత్సవాన్ని వీరశైవ ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవంతో మూడు నెలల పాటు సాగే స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ చట్టాల్లో మార్పులకు అధ్యయనం

## ఐసిఎస్ఐ ప్రెసిడెంట్ సిఎస్ మాన్షిగుప్తా

## శామీర్‌పేటలోని నల్సార్ లా వర్సిటీలో

## ముగిసిన జాతీయ పరిశోధన సదస్సు

**శామీర్‌పేట, జనవరి 7, ప్రభాతవార్త:** కార్పొరేట్ చట్టాలు, మార్పులు, అభి వృద్ధి, వాటాదారుల ప్రయోజనాల కోసం ప్రస్తుత చట్టాలలో మార్పులు తీసు కురావటానికి కార్ప్ కాన్ 2024లో అధ్యయం చేయటానికి మూడు రోజుల పాటు జాతీయ స్థాయిలో సదస్సును నిర్వహించామని ఇన్‌స్ట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసిఎస్ఐ) ప్రెసిడెంట్ సిఎస్ మాన్షి గుప్తా పేర్కొన్నారు. శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో కార్పోరేట్ గవర్నెన్స్‌లో మొదటి జాతీయ పరిశోధన సదస్సు జరిగింది. ఐసిఎస్ఐ సిసిజిఆర్‌టి-హైదరాబాద్, నల్సార్ లా యూనివర్సిటీ ఆఫ్ లాతో కలిసి కార్ప్‌కాన్ 2024 అనే దానిపై మూడు రోజుల పాటు జాతీయ సదస్సును నిర్వహించారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో మూడు రోజుల పాటు జరిగిన సదస్సు ముగిసింది. ఈ సందర్భంగ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐసిఎస్ఐ ప్రసిడెంట్ సిఎస్ మాన్షి గుప్తా మాట్లాడుతూ ఐసిఎస్ఐ తన మొదటి ఎడిఆర్ కేంద్రాన్ని హైదరాబాద్‌లో వచ్చె మార్చి 31లోగా ప్రారంభించి దేశం న్యాయపరమైన పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో మొత్తం పరిపాలన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 1.05లక్షల మంది కంపెనీల సెక్రటరీలు ఉండగ, కేవలం మన దేశంలోనే 71వేల మంది సెక్రటరీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. కంపెనీ సెక్రటరీల వృత్తిని ప్రోత్సహించటానికి నియంత్రించటానికి, అభివృద్ధి చేయ టానికి భారత ప్రభుత్వ కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ యాజమాన్యంలోని భారతదేశంలోని జాతీయ వృత్తిపరమైన సంస్థ, నల్సార్ యూనివర్సిటీ నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ పబ్లిక్ లా స్కూల్, నేషనల్ లా యూనివర్సిటీతో కలిసి కార్పోరేట్ గవర్నెన్స్‌లో కార్ప్ కాన్ 2024 మొదటి జాతీయ సహచరులతో ఆలోచనలను మార్పిడి చేసుకోవటానికి విలువైన అంతర్మథష్టులను పొందటానికి నెట్‌వర్క్‌లో పాల్గొనటానికి ఒక వేధికగ ఈ సదస్సు కొనసాగిందని ఆయన అన్నారు. కాన్ఫరెన్స్ పరిశోధకులు, పండితుల నుంచి మొత్తం 60 పరిశోధన పత్రాల ప్రదర్శనలు జరిగి చర్చించటం జరిగిందన్నారు. అధ్యయనం చేసి వాటి తాజా ఫలితాలను సమర్పించటం జరిగిందన్నారు. కార్పోరేట్ చట్టం,ఫైనాన్స్‌లో ఆసక్తిని కల్గి ఉన్న రంగాలలో అవగాహన కల్పించటం జరిగిందని ప్రసిడెంట్ మాన్షి గుప్తా వివరించారు. పరిశ్రమలు, విద్యా అసమానమైన వేగంతో న్యాయాన్ని అందిస్తుం దన్నారు. హైదరాబాద్‌లో ప్రారంభించాలనుకున్న మొదటి కేంద్రం మంచి మౌళిక సదుపాయాలు కల్గిన వివిధ నగరాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్న ఆలోచన ఉందన్నారు. ఐఎస్‌సిఐ దేశవ్యాప్తంగ 200ప్లస్ విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు, త్వరలో ఓయు, కాకతీయ యూనివర్సిటీల్లోనూ తెలంగాణకు చెందిన మూడు యూనివర్సిటీలతో ఎంఓయులు కుదుర్చుకోవటానికి యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. నల్సార్ వైస్‌చాన్స్‌లర్ ప్రొ. శ్రీకృష్ణదేవరావు మాట్లాడుతూ నల్సార్




శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో జరిగిన విలేకరులతో సమావేశంలో మాట్లాడుతున్న ఐసిఎస్ఐ ప్రసిడెంట్ సిఎస్ మాన్షి గుప్తా,పాల్గొన్న వైస్‌ప్రసిడెంట్ సిఎస్‌బి నరసింహన్, నల్సార్ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.శ్రీకృష్ణదేవరావు, సిఎస్ఆర్ వెంకటరమణల దృశ్యం

సదస్సును నిర్వహించుకోవటం జరిగిందన్నారు. 168కంపెనీల సెక్రటరీలు, న్యాయవాదులు, న్యాయ నిపుణులు, మేధావులు ఈ సదస్సులో పాల్గొనటం జరిగిందన్నారు. కార్పోరేట్ చట్టాలు,పాలనలో అభివృద్ధిలు, పోకడలుపై సదస్సు జరగటం ప్రధాన సమ్మేళనం అని అన్నారు. కార్పోరేట్ గవర్నెన్స్‌లో అత్యుత్తమంగ ముందంజలో ఉన్న పరిశ్రమ నాయకులు, కార్పోరేట్ నిపుణులు, విధాన రూపకర్తలు పాల్గొనటం జరిగిందన్నారు. కార్పోరేట్ చట్టం, పాలనారంగంలోని తాజా పోకడలు, పురోగతులను చర్చించటానికి, విశ్లేషించటానికి సంస్థలు రెగ్యులేటర్‌ల విజ్ఞానం నైపుణ్యాన్ని ఒక చోట చేర్చి అత్యాధునిక పరిశోధనలకు ఒక వేధిక కార్పోరేట్ చట్టం,పాలనకు దోహదపడు తుందన్నారు. న్యూఢిల్లీలోని కార్పోరేట్ గవర్నెన్స్‌లో ఎక్సలెన్స్ కోసం తన 23వ యుసిఎస్ఐ జాతీయ అవార్డులను అందించిం దన్నారు. ఐసిఎస్ఐ ఇంటర్‌నేషనల్ ఎడిఆర్ సెంటర్ ఒక కొత్త చొరవను అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించే ఉద్దేశంతో 50వ జాతీయ సమావేశంను ప్రారంభించామన్నారు. న్యాయ వ్యవస్థ నిర్మాణానికి దోహదపడు తుందన్నారు. న్యాయస్థానాలలో పెరిగిపోతున్న కేసులను తగ్గించటంలో సహాయపడుతుందని యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించటానికి సిద్ధం అవుతుందన్నారు. ఈ సందర్భంగ సిటీ సెంటర్‌ను ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నల్సార్ లా యూనివర్సిటీ పట్ల మంచి ఆసక్తిని కనబర్చినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఆర్బిట్రేషన్ సెంటర్, మీడియేషన్ సెంటర్‌ను ప్రారంభించటానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. నల్సార్‌లో జరిగిన జాతీయ సదస్సులో ఐసిఎస్ఐ వైస్‌ప్రసిడెంట్ సిఎస్‌బి నరసింహన్, ప్రోగ్రామ్ డైరెక్టర్ సిఆర్ఆర్ వెంకటరమణ పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్లకు కుర్చీ గండం

## అవిశ్వాసం వైపు కౌన్సిలర్ల అడుగులు

## మహబూబ్‌నగర్‌లో కలెక్టర్‌కు 31మంది వినతి

## బిఆర్ఎస్‌కు తలనొప్పిగా మారిన వ్యవహారం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మున్సిపల్ చైర్మన్లకు కుర్చీ గండం ఏర్పడినట్లు అయింది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు తమను పట్టించుకోలేదని, తాము ప్రతిపాదించిన పనులను చేయలేదని, సరైన రీతిలో అభివృద్ధి పనులు చేయలేదని ఆరోపిస్తూ అవిశ్వాసం వైపు అడుగులు వేస్తున్నారు. ఎలాగైన మున్సిపల్ చైర్మన్లకు కుర్చీ నుంచి దించాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. అందుకు అనుగుణంగా కౌన్సిలర్లను సమాయత్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లతో జతకట్టడం వల్లఅవిశ్వాసంపెట్టడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మున్సిపాలిటీల్లో అవిశ్వాసం పెట్టాలనే ఉద్దేశంతో కౌన్సిలర్లు కలెక్టర్లకు వినతిపత్రం అందజేయడం చర్చనీయాం శంగా మారింది. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపల్ పాలకమండలి నాలుగేండ్లు పూర్తయిన సందర్భంగా అవిశ్వాసం పెట్టడానికి అవకాశం ఉండడంతో ఆ దిశగా అధికార పార్టీ నేతలు చక్రం తిప్పుతున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు చెందినవారే చైర్మన్లుగా కొనసాగుతున్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలువురు మున్సిపల్ చైర్మన్ల పదవులకు ఎసరొచ్చింది. అందులో మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో 49వార్డులు ఉండగా అందులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో నలుగురు ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే చైర్మన్‌పై సొంత పార్టీ కౌన్సిలర్లే కాకుండా కాంగ్రెస్, ఎంఐఎం,బీజేపీ కౌన్సిలర్లతో కలిసి అవిశ్వాస తీర్మానం కోసం కలెక్టర్‌కు జి రవినాయక్‌కు శనివారం వినతి అందజేశారు. మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులుతోపాటు వైస్ చైర్మన్ తాటి గణేశ్‌పై అవిశ్వానికి కౌన్సిలర్లు నిర్ణయించారు.

ఈమేరకు అన్ని పార్టీలకు చెందిన 32మంది కౌన్సిలర్లు సంతకం చేసి మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్‌ను కలిసి అవిశ్వాసానికి అనుమతి కోరారు. అదేవిధంగా కోస్గి మున్సిపాలిటీలో కౌన్సిలర్లు ఇప్పటికే అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టాలని నారయణపేట కలెక్టర్‌కు వినతిప్రతం అందజేశారు. అయితే వనపర్తి మున్సిపాలిటీలో కూడా కౌన్సిలర్లు అవిశ్వాసం దిశగా పావులు కదుపగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి కలుగజేసుకొని పరిస్థితిని చక్కబెట్టారు. జడ్చర్లలోనూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఓటమికి మున్సిపల్ చైర్మన్ భర్త, ఆయనతోపాటు ఒకరిద్దరు కౌన్సిలర్లు చేసిన అవినీతే కారణ మంటూ కౌన్సిలర్లు సమావేశమై అవిశ్వాసం వైపు అడుగులు వేశారు. అయితే లక్ష్మారెడ్డి కౌన్సిలర్లతో సమావేశమై పరిస్థితిని ప్రస్తుతానికి చక్కబెట్టారు. కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్‌పై కూడా అవిశ్వాసం పెట్టే దిశగా కౌన్సిలర్లు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. అయితే ఉమ్మడి జిల్లాలోని చాలా మున్సిపాలిటీలో ఇదే పరిస్థితి నెలకొనడంతో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారింది. చైర్మన్లను, కౌన్సిలర్లను కాపాడు కునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.



పద్మశాలీల శ్మశానవాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, పక్కన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు

# అభివృద్ధిని ఓర్వలేక అడ్డంకులు

## ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే పనులు చేపట్టగా తెలుగుదేశం పార్టీ వారు అభివృద్ధిని ఓర్వులేక మంచి పనులకు అడుగడుగునా అడ్డంకులు కల్పిస్తున్నారని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం కోటి రూపాయల నిధులతో చేపడుతున్న పద్మశాలీ, పట్కారీ, వడ్డెర శ్మశానవాటికల అభివృద్ధి పనులకు ఉదయభాను శంకు స్థాపనచేశారు. ఆయా శ్మశానవాటికల్లో ప్రహరీ గోడలు, బోర్ పంపులు, గదులు తదితర మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. పేదలకు ఇండ్లు, ఊరచెరువు అభివృద్ధి, షాదీఖానా, హైవే బస్టాండ్, రోడ్ల నిర్మాణాలు వంటి పనులు చేస్తుంటే టిడిపి వారు అడ్డుతగలటం సిగ్గుచేటన్నారు. రాబోవు ఎన్నికల్లో టిడిపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా అభివృద్ధి పనులను చేసి చూపిస్తామన్నారు. కాగా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు తదితర పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నెట్టెం రఘురామ్‌కు బాబు ప్రశంసలు



**జగ్గయ్యపేట, జనవరి 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్‌ను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం చంద్రబాబునాయుడు అభినందించారు. ఎన్‌టిఆర్ జిల్లాలో టిడిపి అధ్యక్షుడిగా కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తిస్తున్న రఘురామ్ ఆదివారం తిరువూరులో జరిగిన భారీ బహిరంగ సభకు అధ్యక్షత వహించారు. అయితే ఇప్పటికే విజయవాడ పార్లమెంట్ స్థానం గురించి కేశినేని సోదరుల మధ్య అంతర్గతంగా జరుగుతున్న సంఘర్షణ, పార్టీ పరంగా కేశినేని శ్రీనివాస్‌ను తిరువూరు సభ నిర్వహణ తీరుతెన్నులపై కలుగజేసుకోవద్దని శ్రీనివాస్‌కు తెలియజెప్పటం, సభను విజయవంతంగా నిర్వహించటంలో రఘురామ్ వహించిన పాత్రను చంద్రబాబు గమనించి సభలోనే అభినందించటంపట్ల పార్టీ కార్యకర్తలు, రఘురామ్ అభిమానులు సంతోషాతిరేకలు వ్యక్తం చేశారు. ఆరుపదుల వయసులో కూడా అవిశ్రాంతంగా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావటంలో తన వంతు పాత్రను సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్న రఘురామ్ రెండు దశాబ్దాల క్రితమే జిల్లా జెంటిల్‌మెన్‌గా పేరు పొందారు. అయితే రాబోవు ఎన్నికల్లో రఘురామ్‌ను పార్టీ అధ్యక్షులు ఏవిధంగా వినియోగించుకో నున్నారనేది ఇంకా పార్టీ నాయకులకు, రఘురామ్ అభిమానులకు కూడా వీడని చిక్కుముడిగానే ఉంది మరి! కాగా టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో తిరువూరు సభకు జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి భారీ ఎత్తున కార్యకర్తలు తరలివెళ్ళారు.



# మంగళగిరి ఆలయాల్లో లోకేష్ కుటుంబం ప్రత్యేక పూజలు

**మంగళగిరి, జనవరి 7,ప్రభాతవార్త:** మంగళగిరిలోని ప్రముఖ ఆలయాలను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుటుంబసమేతంగా సందర్శించారు.ఆదివారం ఉదయం తల్లి భువనేశ్వరీ, భార్య బ్రాహ్మిణి,తనయుడు దేవాన్ష్‌తో కలసి నారా లోకేష్ మంగళగిరిలోని ప్రముఖ దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.ముందుగా మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రదక్షిణలు చేశారు.పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి కిరీటం అలంకరించి,చెంచులక్ష్మీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.రాజ్యలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో పూజలు చేసి,పట్టువస్త్రాలు సమర్పించి,వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు. శివాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

అనంతరం పానకాల లక్ష్మీనరసింహస్వామి మెట్లపూజ చేశారు.మెట్ల మార్గంలో వెళ్ళి పానకాల స్వామిని దర్శించుకున్నారు.కొండపైన ఉన్న రాజ్యలక్ష్మి అమ్మవారిని పూజించి హారం, పట్టువస్త్రాలు సమర్పించారు.




# సీతారామ కాలువల పనులు మేలోగా ముగించాలి

## సత్తుపల్లి-పాలేరు టన్నెల్ నిర్మాణాలు వేగవంతం చేయండి

## సీతారామ ఎత్తిపోతలపై మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, తుమ్మల సమీక్ష

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** సీతారామ కాలువల పనులు అన్ని మే నెలలోగా ముగించాలని సత్తుపల్లి,పాలేరు టన్నెల్ నిర్మాణాలు వేగిరతరం చేయాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ బిఆర్ అంబెద్కర్ సచివాలయంలో రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఇరత ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లా డుతూ సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తే వైరా ప్రాజెక్టు, లంకసాగర్, ఎన్ఎస్‌పి ఆయకట్టులోని సుమారు లక్షా 60వేల ఎకరాలకు నీరు అందించడం సాధ్యమౌతుందని ఆయన నీటిపారుదలశాఖ అధికారులకు దిశనిర్ధేశించారు. సీతారామా ప్రాజెక్టుపై 7500 కోట్లు వ్యయం చేశామని పంపుహౌజ్‌లు కూడా పూర్తి అయి నాయని ఆయన వివరించారు.

## తిరుప్పావై 23వ పాశురం



మారి మలై ముళంగల్ మన్నిక్కిడన్దుఅంగుమ్
శీరియశింగమఱివిత్తు త్తీ విళిత్తు
వేరిమయిర్ పొంగవెప్పాడుమ్ పేర్న్దుదఱి
మూరి నిమిర్న్దు ముళంగి ప్పఱప్పట్టు
పోదరుమాపోలే నీపూవై ప్పూవణ్ణా, ఉన్
కోయిల్ నిన్ఱింగనే పోందరుళి, కోప్పుడైయ
శీరియ శింగాననత్తిరున్దు, యామ్‌వన్ద
కారియ మారాయ్ న్దరుళే లో రెమ్బావాయ్॥

**ఇరవై మూడవ పాట**

కొండ గుహాయందు నిదురించు కొదమసింగం
రుద్రరూపము దాల్చి వడలు విరచి
భీకరంబుగ అఱచి కేశములు నిగడపొడిచి
నిద్రమేల్కొంచి గుహవిడిచి వెడలినట్లు
ఠీవి, దర్పము, శౌర్యము పొంగునట్లు
లేచి రావలె శౌరి! నీవారాజసింగమట్లు
వచ్చి, జయము నిచ్చెడు
రత్న సింహాసనమున చేరి
అడగవలయును మా మంచి చెడ్డలన్ని
నీలిదేహము నిగనిగా మెరయుచుండ
మేము నోచిన మానోము పంట పండ

**భావం:** శౌర్యము గల సింహం పర్వత గుహలో నిదురించుచున్నది. అది మేల్కొన్నది. అటు ఇటు చూచింది. పరిమళము గల వెంట్రుకలను నిగుడుగా దులుపుకొంది. బాగుగా సాగింది. గర్జించింది. వెలుపలికి రా. శ్రేష్టమైన మనోహరమైన సింహాసనముపై కూర్చొ. మేము వచ్చిన పనిని తెలుసుకో. మాపై దయచూపు.

**ఫలం:** అధికార ప్రాప్తి. ❑

## మహిళల రక్షణ కోసం..



కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం దేశవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలరు, నౌకాశ్రయాలు, ఢిల్లీ మెట్రో, ప్రభుత్వ భవనాలు.. వంటి సముదాయాల భద్రత ఈ సాయుధ దళం చేతుల్లో ఉంటుంది. ఈ భద్రతా దళానికి ఇప్పటివరకు పురుషులేనాయకత్వం వహించారు. కానీ తొలిసారి ఓ మహిళకు ఈ అరుదైన బాధ్యతలప్పగించింది భారత ప్రభుత్వం. ఇలా తాజాగా సిఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా పగ్గాలందుకున్న తొలి మహిళగా చరిత్ర సృష్టించారు ఐపిఎస్ అధికారిణి నీనా సింగ్. ఈ నేపథ్యంలో ఈ సూపర్ కాప్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

బిహార్‌లో పుట్టిపెరిగిన నీనా విద్యాభ్యాసమంతా పాట్నాలోని కొనసాగింది. అక్కడి మహిళల కళాశాల, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఆమె. హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి 'పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ఆపై ఐపిఎస్ ఆఫీసర్ కావాలన్న మక్కువతో ఈ దిశగా ప్రయత్నించారు. 1989 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె. మణిపూర్ కేడర్‌లో తొలి పోస్టింగ్ అందుకున్నారు. ఆపై రాజస్థాన్ కేడర్‌కు మారారు.

**మహిళా రక్షణే ధ్యేయంగా....** దేశ సేవకు తోడు మహిళా రక్షణే ధ్యేయంగా పోలీసు విధుల్లో చేరిన నీనా.. ఆది నుంచి మహిళల హక్కులు, వారి రక్షణ కోసం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే 'రాజస్థాన్ రాష్ట్ర మహిళల కమిషన్‌కు సభ్యురాలిగా ఉన్న సమయంలో.. ఆపదలో ఉన్న మహిళల్ని ఆదుకోవడానికి ఓ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా కమిషన్ సభ్యులు ఆయా జిల్లాలకు వెళ్లి మహిళల సమస్యలు తెలుసుకొని.. వాటిపై విచారణ చేపట్టేలా పకడ్బందీ చర్యలు చేపట్టారామె. 2005-06 వరకు 'మాసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పోలీస్ స్టేషన్లను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రూపొందించిన ఓ ప్రాజెక్ట్ కోసం పనిచేశారు. నీనా రచయిత్రి కూడా! ఈ క్రమంలోనే నోబుల్ బహుమతి గ్రహీతలు అభిజిత్ బెనర్జీ. ఎస్తేర్ డూఫ్లోతో కలిసి రెండు రీసెర్చ్ పేపర్లను రచించారు.

**అంచెలంచెలుగా ఎదిగి!** ఓ ఐపిఎస్ ఆఫీసర్‌గా తన సుదీర్ఘ కెరీర్‌లో దేశ సేవకు, మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన నీన.. రాజస్థాన్ రాష్ట్రంలో డిజి ర్యాంకింగ్‌ను అందుకున్న తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో పౌర హక్కులు, మానవ అక్రమ రవాణా విభాగాలకు డిజిగా సేవలందించారామె. 2013-18 మధ్య కాలంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న ఆమె. ఈ క్రమంలో షీనా బోరా హత్య కేసు, జియా ఖాన్ ఆత్మహత్య కేసు, పిఎన్‌బి స్కామ్, నీరవ్ మోదీ కేసు.. తదితర ప్రతిష్టాత్మక కేసుల్ని పర్యవేక్షించారు. వీటితో పాటు ఆర్థిక నేరాలు, బ్యాంకు మోసాలు, అవినీతి వ్యతిరేకత.. వంటి ఇతర కేసుల్నీ డీల్ చేశారామె.

**సిఐఎస్ఎఫ్ మూడేళ్ల అనుబంధం....** ఇక 2021 నుంచి సిఐఎస్ఎఫ్‌లో పనిచేస్తున్నారు నీనా.. దేశ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, ఢిల్లీ మెట్రో, ప్రభుత్వ/ వ్యూహాత్మక భవన సముదాయాలకు భద్రత కల్పించడం సిఐఎస్ఎఫ్ బాధ్యత. గత రెండేళ్లుగా 'అడిషనల్ డైరెక్టర్ జనరల్', స్పెషల్ డూఇరెక్టర్ జనరల్, డైరెక్టర్ జనరల్ ఇన్‌చార్జ్‌గా ఇలా వివిధ హోదాల్లో పనిచేసిన ఆమెను.. కేంద్ర ప్రభుత్వం తాజాగా డైరెక్టర్ జనరల్'గా నియమించింది. దీంతో ఈ అత్యున్నత పదవిని అధిరోహించిన తొలి మహిళగా సరికొత్త చరిత్రను లిఖించారు నీనా. వచ్చే ఏడాది జులైలో పదవీ విరమణ చేనున్న ఆమె.. అప్పటిదాకా ఈ పదివిలో కొనసాగుతారు. తన బ్యాచ్‌మేట్, ఐఎఎస్ అధికారి అయిన (ప్రస్తుతం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ' కార్యదర్శిగా ఉన్న ) రోహిత్ కుమార్ సింగ్‌ను వివాహం చేసుకున్నారామె. ఒక బాధ్యతాయుత పోలీసాఫీసర్‌గా నీనా సేవల్ని మెచ్చిన భారత ప్రభుత్వం 2015లో ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్, 2020లో ' అంతి ఉత్క్రిష్ఠ సేవ మెడల్‌తో సత్కరించింది. రాజస్థాన్ కేడర్ నుంచి ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ అందుకున్న తొలి మహిళా ఐపిఎస్ ఆఫీసర్ కూడా నీనానే కావడం విశేషం. ❑



## చల్లగాలికి గొంతు జాగ్రత్త



ఉదయం లేచినప్పటి నుంచీ మనకి నీటితోనే పని. దీనికి తోడు గచ్చు, గాలి కూడా ఈ కాలంలో చల్లగా మారతాయి. దీంతో ప్రభావం మొదటపడేది గొంతుపైనే! కాబట్టి కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి.

ఈ కాలంలో దాహమేయదు. కాబట్టి, మరీ దాహమైతే తప్ప నీటి జోలికి వెళ్లం. ఇది మంచిది కాదు. గుర్తుంచుకుని మరీ నీళ్ల తాగాలి. శీతల సానీయాలను దూరంపెట్టి తాజా పండ్లరసాలను తీసుకోవాలి. నీటిశాతం ఎక్కువగా ఉండే కీర, పుచ్చకాయ లాంటివి మరీ మంచిది. మామూలు కాఫీ, టీల బదులు హెర్బల్, గ్రీన్ టీ ప్రయోజనకరం.

- పంచదారకు ప్రత్యామ్నాయంగా బెల్లం లేదా తేనె వాడండి. అతి చల్లగా లేదా అతి వేడిగా తినొద్దు, తాగొద్దు. నాలుగు తులసి ఆకులను నీళ్లలో మరిగించి, చల్లార్చి తాగుతుంటే దగ్గు, కఫం లాంటి ఇబ్బందులు తలెత్తవు.
- గొంతు బొంగురుగా ఉంటే మిరియాల కషాయం తాగండి. ఆరేడు మిరియాలను పొడిచేసి బెల్లంతో ఉండలా చేసి మింగినా ఫలితముంటుంది. జలుబు కూడా అనిపిస్తే ఆవిరి పట్టాలి.
- తగినంత నిద్ర లేకున్నా గొంతు సమస్యలు రావచ్చు. కనుక నిద్రను నిర్లక్ష్యం చేయొద్దు. చల్లగాలికి గొంతు జాగ్రత్త

ఉదయం లేచినప్పటి నుంచీ మనకి నీటితోనే పని. దీనికి తోడు గచ్చు, గాలి కూడా ఈ కాలంలో చల్లగా మారతాయి. దీంతో ప్రభావం మొదటపడేది గొంతుపైనే! కాబట్టి కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. ఈ కాలంలో దాహమేయదు. కాబట్టి, మరీ దాహమైతే తప్ప నీటి జోలికి వెళ్లం. ఇది మంచిది కాదు. గుర్తుంచుకుని మరీ నీళ్ల తాగాలి. శీతల సానీయాలను దూరంపెట్టి తాజా పండ్లరసాలను తీసుకోవాలి. నీటిశాతం ఎక్కువగా ఉండే కీర, పుచ్చకాయ లాంటివి మరీ మంచిది. మామూలు కాఫీ, టీల బదులు హెర్బల్, గ్రీన్ టీ ప్రయోజనకరం.

- పంచదారకు ప్రత్యామ్నాయంగా బెల్లం లేదా తేనె వాడండి. అతి చల్లగా లేదా అతి వేడిగా తినొద్దు, తాగొద్దు. నాలుగు తులసి ఆకులను నీళ్లలో మరిగించి, చల్లార్చి తాగుతుంటే దగ్గు, కఫం లాంటి ఇబ్బందులు తలెత్తవు.
- గొంతు బొంగురుగా ఉంటే మిరియాల కషాయం తాగండి. ఆరేడు మిరియాలను పొడిచేసి బెల్లంతో ఉండలా చేసి మింగినా ఫలితముంటుంది. జలుబు కూడా అనిపిస్తే ఆవిరి పట్టాలి.
- తగినంత నిద్ర లేకున్నా గొంతు సమస్యలు రావచ్చు. కనుక నిద్రను నిర్లక్ష్యం చేయొద్దు. ❑

## తీపికి దూరంగా..



ఏడిస్తే చాక్లెట్.. పాలు తాగాలంటే చక్కెర. ప్రతి ఇంట్లోనూ మామూలే. ఇదంత మంచి అలవాటు కాదంటున్నారు వైద్యనిపుణులు. లేదంటే వారిలో మధుమేహంతోపాటు అధికబరువు వంటి దీర్ఘకాలిక సమస్యలు మొదలయ్యే ప్రమాదం ఉందంటున్నారు. అనారోగ్యాలు రాకముందే పిల్లల ఆహారం విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తపడాలి. అమ్మానాన్నలు నిత్యం తీపి పదార్థాలను తీసుకుంటే చిన్నవాళ్లూ అనుసరిస్తారు. కాబట్టి, పెద్దవాళ్లు గమనించుకోవాలి. ఇంట్లో వండిన వాటినే తీసుకునేలా చిన్నారులకు అలవాటు చేయాలి. తాజా ఆహారాన్నే అందించాలి.

**సమయపాలన..** ఉదయం నుంచి రాత్రి వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటివాటికి నిర్ణీతసమయాన్ని కేటాయించాలి. దీంతో రక్తంలో చక్కెరస్థాయులు హెచ్చుతగ్గుల్లేకుండా స్థిరంగా ఉంటాయి.

**పీచు..** రోజువారీ ఆహారంలో దీనికీ ప్రాధాన్య ముండాలి. ఇది జీర్ణశక్తిని మెరుగు పరిచి, మలబద్ధకం లేకుండా చేస్తుంది. శరీరంలోని వ్యర్థాల న్నింటినీ బయటకు పంపుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయులు పెరగకుండా ఉంటాయి. భవిష్యత్తులో మదుమేహం వంటి సమస్యలు దరిచేరవు.

**కార్బొహైడ్రేట్స్ ..** చిరుధాన్యాలు, పొట్టు తక్కువగా తీసిన బియ్యం, తాజా కూరగాయలు ఆహారంలో ఉండేలా చూడాలి. అలాగే ఆవు నెయ్యి, కొబ్బరి, విత్తనాలు, నట్స్ వంటివి ఇవ్వాలి.

**వీటిని దూరం..** చక్కెరతోపాటు మైదా, స్వీట్లు, చాక్లొట్లు, శీతలపానీయాలు, షుగర్ కోటెడ్ బిస్కట్లు, బర్గర్లు, పిజ్జా, నూనెతో చేసిన స్నాక్స్ వంటివాటికి చిన్నారులను వీలైనంత దూరంగా ఉంచాలి.

**వ్యాయామం..** రోజూ కొంత సమయాన్ని కేటాయించేలా చూడాలి. పరుగు, స్కిప్పింగ్‌తోపాటు నృత్యం వంటి ప్రోత్సహిస్తే కండరాలు బలోపేతమవుతాయి. చక్కెరస్థాయులూ పెరగవు. ❑

## ఇరవైల్లో ఇవి ముఖ్యం ..

జీవితంలో ప్రతి దశా ప్రత్యేకమైనదే! ముఖ్యంగా 20-29 ఏళ్ల వయసులో కొన్ని కీలక సంఘటనలు జరుగుతుంటాయి. చదువు, ఉద్యోగం, వివాహం.. మరికొందరైతే పిల్లల్ని కూడా కంటుంటారు. అయితే ఇరవైల్లో ఉన్న వారు కొన్ని అంశాల్లో మాత్రం ఆచితూచి అడుగేయాలంటున్నారు నిపుణులు.



**పొదుపు తప్పనిసరి...** ప్రస్తుతం ఇరవైల్లో ఎన్నప్పుడే చాలామందికి ఉద్యోగాలు వస్తున్నాయి. దీంతో చిన్న వయసులోనే జీవితంలో స్థిరపడుతున్నారు. అయితే కొంతమంది ఇప్పట్నుంచే డబ్బు పొదుపేంటి? కొన్నాళ్లు ఎంజాయ్ చేద్దాం. అన్న ఆలోచనతో పొదుపును పక్కన పెట్టేస్తుంటారు. ఈ నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో పలు ఇబ్బందుల ఎదుర్కోవాల్సి రావచ్చంటున్నారు నిపుణులు. అందుకే ఇరవైల్లో ఉన్నప్పుడే డబ్బు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. అప్పుడే జీవితంపై పూర్తి అవగాహన వస్తుంది. భవిష్యత్తులో ఆర్థిక పరంగా ఎలాంటి సమస్యల్లేకుండా జాగ్రత్తపడచ్చు.


**ఇలాంటి స్నేహితులు!** ఉద్యోగాల పేరుతో ఇరవైల్లోనే జీవితంలో స్థిరపడే సరికి కొత్త అనుభూతి పొందుతుంటారు చాల మంది. ఈ క్రమంలో ఆఫీస్‌లో, కెరీర్ పరంగా కొత్త వ్యక్తులు పరిచయమవుతుంటారు. వారితో స్నేహం ఏర్పడుతుంది. అయితే ఈ స్నేహాలు మనల్ని సానుకూలంగా ముందుకు నడిపించేవైతే పర్లేదు. కానీ మనల్ని తప్పుదోవ పట్టించేవైతే ఆదిలోనే జాగ్రత్తపడాలంటున్నారు నిపుణులు. అదేవిధంగా మీ బలాబలాలు, బలహీనతలు, మంచి చెడ్డలు.. తదితర విషయాల గురించి ఆలోచించే వారితో స్నేహబంధాన్ని ఏర్పరచు కుంటే వ్యక్తిగతంగా, కెరీర్ పరంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

**ప్రేమా? ఆకర్షణా ? ..**



ఇరవైల్లోనే చాలామంది ప్రేమలో పడుతుంటారు. అది ప్రేమో, ఆకర్షణో తెలియక తప్పటడుగు వేసేవారూ లేకపోలేదు. కాబట్టి ఈ విషయంలో అవగాహన పెంచుకోవడం ముఖ్యం. అలాగే కొంతమంది ప్రేమ విషయంలో పలు సమస్యలు ఎదురైనా.. వారితోనే జీవితం కొనసాగించడానికి ఆసక్తి చూపుతుంటారు. పెళ్లయ్యాక వాళ్లే మారుతారులే అన్న ఆలోచనతో వివాహ బంధంలోకి అడుగుపెడుతుంటారు. ఇలాంటి తప్పటడుగులే వేయద్దంటున్నారు నిపుణులు. ఇలాంటి చెడు నిర్ణయాల వల్ల జీవితాంతం ఇబ్బంది పడాల్సి వస్తుందంటున్నారు. అందుకే ఇలాంటి చేటు చేసే బంధాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఇలాంటి వాళ్లనే కాదు. వాళ్ల జ్ఞాపకాల్నీ మదిలో నుంచి తొలగిస్తే జీవితంలో పాజిటివిటీతో ముందుకెళ్లచ్చు.

**ఆసక్తికి ప్రాధాన్యం ...** కొంతమందికి ఇరవైల్లో ఉన్నప్పుడు తమకు ఆసక్తి ఉన్న రంగంలోకి అడుగు పెట్టాలా? లేక డబ్బు ఎక్కువగా సంపాదించగలిగే రంగంలోకి వెళ్లాలా? అన్న సందేహం కలుగుతుంటుంది. ఈ క్రమలో డబ్బుకు ఓటేసేవారే ఎక్కువ మంది ఉందచ్చు. కానీ డబ్బు వస్తుంది కదా.. అని ప్రస్తుతం ఆ కెరీర్‌ని ఎంచుకున్నా.. భవిష్యత్తులో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చు. చేసే ఉద్యోగంపై ఆసక్తీ తగ్గచ్చు. కాబట్టి అత్యాశకు పోకుండా, ఆర్జనతో సంబంధం లేకుండా.. ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుంటే కెరీర్‌లో దూసుకుపోవచ్చు. ❑



## ఆర్థికంగానూ అడుగేయండి..

**ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి అడుగు పెడుతుంది జంట. అన్యోన్య దాంపత్యానికీ..కలిసి ఆనందంగా సాగడానికీ బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో డబ్బుకీ చోటివ్వండి అంటున్నారు నిపుణులు.** అప్పుడే మనస్పర్థలకు తావుండదట.

- ఇల్లు నిర్వహణ నువ్వు.. సంపాదన సంగతి నేను.. ఇలా విభజించుకున్నప్పుడే సమస్యలు. ఇద్దరూ ఉద్యోగాలు చేసినా, చేయపోయినా, పొదుపు, మదుపు, కొనుగోళ్లు వంటి నిర్ణయాలేవైనా ఇద్దరూ కలిసి తీసుకోవాలి. అప్పుడు ప్రతి రూపాయి లెక్క తెలియడమే కాదు. మెరుగైన ప్రణాళికకీ ఆస్కా రం ఉంటుంది.
- కొత్తలో కలిసి పర్యటనలు, షాపింగ్ వంటివి సహజమే. అలాగని మరీ ఖర్చు చేసుకుంటూ వెళ్లొద్దు. కొనేది ఏదైనా నిజంగా అవసరమేనా అని ప్రశ్నించుకుంటే దూబారాకి చోటుండదు. అలాగే ఒక పుస్తకాన్ని పెట్టుకోండి. ఎవరు ఎంత ఖర్చు పెడుతున్నారన్నది దానిలో రాయాలనే నియమం పట్టుకోండి. దీని ద్వారా నెలకు ఎంత అవసరం అన్న సంగతే కాదు. అనవసర ఖర్చుల వివరాలూ తెలుస్తాయి. వీలైతే వాటిని తగ్గించుకొని పొదుపుగా మలుచుకోవచ్చు.
- . ఇద్దరూ సంపాదిస్తోంటే.. ఏ బాధ్యతలూ లేకపోతే ఒకరి జీతాన్ని పూర్తిగా పక్కన పెట్టేయొచ్చు. భవిస్యత్తులో సొంతిల్లు, స్థలం వంటివి ప్లాన్ చేసుకున్నా డబ్బుపరగా ఇబ్బంది ఉండదు.
- నగరాల్లో ఉండేవారికి కరెంటు కోతలు పెద్దగా పరిచయం ఉండదు. ఇష్టమొచ్చినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వేసి వదిలేస్తుంటారు. మీకూ ఆ అలవాటు ఉంటే తగ్గించుకోండి. ఇంట్లోకి వస్తువులు కొనేప్పుడూ కరెంటు ఆదా చేసేరకాలను ఎంచుకోండి. కరెంటు బిల్లు తగ్గుతుంది. ఇంకా ఇలాంటి వృథాలేం చేస్తున్నారో తెలుసుకున్నా చాలా వరకూ ఆదా చేయొచ్చు. ❑



## ముగ్గులకు ఆహ్వానం




ఎ. మహా లక్ష్మి
టాటానగర్ బెంగళూరు



25 చుక్కలు
13 వచ్చేవరకు
మధ్య చుక్కలు



సి. రాజ్యలక్ష్మి
ఎస్ఆర్ నగర్, హైద్రాబాద్



15 చుక్కల ఒడి
1 చుక్క వరకు
సరి చుక్కలు

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

## నిరుపేదలకు ఇంకెన్నో సేవలు అందిస్తాం : ఐఆర్‌డిఆర్ అధ్యక్షురాలు చిక్కాల స్వాతి



విజయనగరం అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త

అభాగ్యులకు, అనాధలకు సేవ చేస్తే అందులో ఉన్న సంతృప్తే వేరని ఐఆర్‌డిఎస్ అధ్యక్షురాలు చిక్కాల స్వాతి అన్నారు. ఆదివారం ఐఆర్‌డిఎస్ ఎన్జీవో ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ దగ్గర అనాధలకు, బిక్షాటన చేసేవారికి అన ్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు చిక్కాల స్వాతి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా రైల్వేస్టేషన్ ప్రాంతంలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు, వృద్ధులకు బిక్షాటన చేసుకునే వారికి అనేక మందికి సందర్భాన బట్టి సహాయం చేస్తున్నామన్నారు. అలా సహాయం చేయడం వల్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఐఆర్‌డిఎ ఎన్జీవో ద్వారా గిరిశిఖర గ్రామాల్లో కూడా వైద్య సహాయం అందని అభాగ్యులను గుర్తించి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన సంస్థ అధ్యక్షురాలు చిక్కాల చిన్నమ్మలు, స్పందన దివ్యాంగుల సేవా సమాజం అధ్యక్షులు కందివలస సురేష్, హ్యూమన్‌రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండ్రంకి సంతోష్‌కుమార్, అప్పారావు సంస్థ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శిగా సిహెచ్ వేణుగోపాలరావు



విజయనగరం అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త

న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక విశాఖపట్నంలోని లయన్స్‌క్లబ్ వేదికగా శనివారం నిర్వహించారు. న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. అనంతరం నూతన కార్యవర్గ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ అధికారిగా నమి ్మ శ్రీనివాసరావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (సిఐడి) వ్యవహరించగా, ఆంధ్రప్రదేశ్ ఒలిపింక్ ఎం.వి.మాణిక్యాలరావు, తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి కె.శ్రీహరి పరిశీలకులుగా హాజరయ్యారు. వీరు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక, కార్యవర్గం ప్రమాణస్వీకారం కూడా నిర్వహించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సిహెచ్ వేణుగోపాలరావు, గురాన అయ్యలు, క్రీడాసంఘాలు తదితరులు అబినందనలు తెలిపారు.

## తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



విజయనగరం అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త

తమన్న పౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కనపాక నందుగల నవజీవన్ వృద్ధశ్రమంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వృద్ధశ్రమ వాసులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విజయనగరం జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమన్న పౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎయిర్ వెటర్న సాగి నారాయణరాజు, ఉపాధ్యాయులు కెపిఎస్ పంతులు, నవజీనన్ రాష్ట్ర మేనేజర్ బి.రమణరావు, సంచానాల పౌండేషన్ అధ్యక్షుడు బొడ్డేపల్లి రామకృష్ణరావు, డాక్టర్ సురక్షిత, టి.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 27వ రోజుకు చేరిన అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నిరవధిక సమ్మె



గజపతినగరం, జనవరి 7, ప్రభాతవార్త

అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నిరవధిక సమ్మె 27వ రోజుకు చేరింది. ఆదివారం గ్రామ దేవత వ్యాసం వేసి మా కోర్కెలను జగన్మోహన్‌రెడ్డి తిరుస్తారా లేదా అమ్మని అడగడం జరిగింది. 27 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపైన ఎస్మా చట్టాన్ని ఉపయోగించి అణిచి వేయాలని చూడటం దురా ్మర్గమని, ఇటువంటి చట్టాలకు భయపడేది లేదని అంగన్వాడీలు తేల్చి చెప్పారు. సమ్మె చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును కాలరాయాలని ప్రభుత్వం చూస్తుందని ఇదేనా అంబేడ్కర్‌కు మీరిచ్చిన విలువ అని అంగన్వాడీలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, మా సమస్యలను పరిష్కారం చేయాలని తేలిచో మా సమ్మెను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు వి.లక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షులు ఏం సుభాషిణి, జి.సన్యాసమ్మ, రమణమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడుబండి మాకొద్దు : వైసీపీ నాయకులు



శృంగవరపుకోట, జనవరి 7, ప్రభాతవార్త

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపై అసమ్మతి సెగ తారాస్థాయికి చేరుకుంది. ఎమ్మెల్యే కడుబండి మాకొద్దు, ఆయనతో కలిసి ప్రయాణం చేయలేమంటూ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు వర్గీయులు నినాదాలు మిన్నంటాయి. ఎమ్మెల్యే కడుబండికు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వవద్దంటూ నియోజకవర్గం ఉన్న ఎమ్మెల్సీ రఘురాజు వర్గీయులైన ఎంపిపి, జడ్పీటీసీ, సర్పంచ్, ఎంపిటిసిలు, మాజీ ఎంపిపి, మాజీ ఎంపిటిసిలు, వార్డుమెంబర్లు, నాయకులు, కార్యకర్తలు కలిసి ఆదివారం ఉత్తరాంధ్ర వైసిపి సమన్వయకర్త వై.వి. సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేసేందుకు బారీ ఎత్తున విశాఖకు తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎస్.కోటలో ఎమ్మెల్సీ రఘురాజు వర్గీయులు ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎస్‌కోట సర్పంచ్ సంతోష్‌కుమార్, నాయకులు బోజంకి గోవింద, వెంకటరావు, తదితరులు విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కడుబండి తీరు బాగోలేదని పార్టీ కార్యక్రమాలు చేపట్టినప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని ఆయనకు నచ్చిన విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మండల పార్టీ అధ్యక్షుడు, మండల జెసిఎస్‌లను నియమించడంలో ఎమ్మెల్యే పక్షపాతం వహించారని పార్టీ కోసం నిరంతరం కష్టపడిన వారికి పదవులు లేకుండా ఆయనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు పదువులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే ఉంటే పార్టీ పరువు పోతుందని రానున్న ఎన్నికల్లో ఓటమి చెందడం ఖాయమని ఇప్పటికే నియోజకవర్గంలో కడుబండిపై వ్యతిరేకత ఉందని తెలిపారు. ఇప్పటికే ఈ విషయాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ, జడ్పీచైర్మన్ చిన్నశ్రీను దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని, అలాగే వై.వి సుబ్బారెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్ళామని అయినా పట్టించుకోలేదని వాపోయారు. ఇక తాడోపేడో తేల్చుకునేందుకు ఎమ్మెల్యే కడుబండిపై ఆఖరిసారిగా వై.వి.సుబ్బారెడ్డికి పిర్యాదు చేయడానికి వెళుతున్నట్లు వారు తెలిపారు. మొత్తం మీద ఎమ్మెల్యే కడుబండిపై ఎమ్మెల్సీ వర్గీయులు అసమ్మతి సెగ ఇక ఆఖరు ఘట్టానికి చేరుకున్నట్లే. మరి ఇలా అయితే రానున్న ఎన్నికల్లో ఎస్.కోట వైసిపి పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలే అవకాశం లేకపోలేదు. ఈ అసమ్మతి సెగ ముమ్మందు ఏ స్థాయికి చేరుకుంటుందో వేచి చూడాల్సిందే.


## వైకాపాపై ప్రజలు విసిగిపోయారు : నాగార్జున



గుర్ల, జనవరి 7, ప్రభాతవార్త

ఈ రాష్ట్రంలో ప్రజలంతా వైకాపా పాలనపై విసిగి వేశారి పోయారని, చంద్రబాబు నాయుడుతో అభివృద్ధి సాధ్యమని గ్రహించి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. ఆదివారం గూడెం గ్రామంలో వైకాపాకు చెందిన సుమారు 35 కుటుంబాలకు చెందిన వారు రెడ్డి పాపారావు, జమ్ము ముసలి నాయుడు, రెడ్డి రామారావు, సువ్వాడ అప్పలనాయుడు, తోట అక్కునాయుడు, తోట పైడినాయుడు, రెడ్డి పోలినాయుడు తదితరులు వైఎస్సార్ సిపి పార్టీని వీడి నాగర్జున సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారందరికీ నాగార్జున పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ నియోజకవర్గంలో మా అమ్మ మృణాళిని ఐదేళ్ళ కాలంలో విద్య, వైద్య రంగాలలో అభివృద్ధి చేసి చూపించామన్నారు. జగన్ పాలనలోని ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, ఈ ప్రభుత్వాన్ని సాగనంపుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. మంత్రి బొత్స సత్యనారాయణ 15 ఏళ్ళ కాలంలో నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి జరగాలని ప్రశ్నించారు. టీడీపీ పాలనలో ప్రతీ ఒక్క కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ ఒక కుటుంబమని భరోసా ఇచ్చారు. టీడీపీ నాయకులు వెన్నె సన్యాసినాయుడు, తిరుమలరాజు కిరణ్‌కుమార్ రాజు, చనమల మహేశ్వరరావు, నగల్లవలస ఎంపిటిసి దుర్గాసి కోటేశ్వరరావు, పిళ్ళా అప్పలనాయుడు, కురిమినెట్టి బంగారునాయుడు, కనిమెరక కృష్ణ, పున్నపురెడ్డి శ్రీను, కర్రోతు గోవింద, గొర్లె రామునాయుడు, పాల్గొన్నారు.

## మృతిచెందిన వార్డు మెంబర్ నవీన్ కుటుంబానికి వైఎస్సార్ బీమా



గుమ్మలక్ష్మీపురం, జనవరి 7, ప్రభాతవార్త

మండలంలోని ఎల్విన్‌పేట గ్రామ పంచాయతీకి చెందిన 13వ వార్డు మెంబర్ అడ్డాకుల నవీన్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో మృతుని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ బీమా పథకం మంజూరు చేసింది. ఈ మేరకు ఎల్విన్‌పేట గ్రామ సర్పంచ్ ఆర.ఎస్ చైతన్య ప్రవంఇ ఆదివారం మృతిని స్వగ్రామైన జె.కె.పాడు కాలనీ గ్రామానికి వెళ్ళి నవీన్ కుటుంబాన్ని పరామర్శించి మృతుని నవీన్ భార్యకు లక్ష రూపాయల వైఎస్సాఆర్ బీమా పథకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు సచివాలయ కన్వీనర్లు కె.సూర్యప్రకాష్, బి.అగ్గన్న, డిడిఒ నాగరాజు, గ్రామ కార్యదర్శి కుమార్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీలకి ఎస్మా చట్టం వర్తించదు..!



బలిజిపేట, జనవరి 7, ప్రభాతవార్త

ఎస్మ జీవో కాపీలు దగ్ధం చేస్తూ నిరసన తెలియజేసిన అంగన్వాడీల ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి యమ్మల మన్మధరావు అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకుడు కేదాలమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు, తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని చట్టబద్ధంగా 27 రోజులుగా, సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్కారం చేయకుండా 2 జివో తీసుకొచ్చి అంగన్వాడీలపై ఎసా ్మ ప్రయోగించడం చట్ట వ్యతిరేకమని అంగన్వాడీలకు వర్తించదని, సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి యమ్మల మన్మధరావు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు, ప్రభుత్వ ఉద్యోగులు కాదని, వారు గౌరవ వేతనంతో పని చేస్తున్నారన్నారు. ఇది ప్రభుత్వ ఉద్యోగులైన అత్యవసర సర్వీసులైన డాక్టర్లు హాస్పటల్ విద్యుత్, పాలుట్రాన్స్‌పోర్టు మంచినీరుకి మాత్రే వర్తిస్తాయన్నారు. మంత్రులకు, ఈ ప్రభుత్వం అధికారులకు అవగాహన లేదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు స్టడీ మెటీరియల్‌ని అందించిన దీరా ఫౌండేషన్

గరివిడి, జనవరి 7, ప్రభాతవార్త

వివిధ ఓటీ పరీక్షలకు సంబందించిన స్టడీ మెటీరియల్‌ని దీరా పౌండేషన్ సంస్థ చీపురుపల్లి నియోజక వర్గంలోని ప్రభుత్వ గ్రంథాలయాలకు అందించి సేవా దృక్పధాన్ని చాటుకుంది. ధీర పౌండేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు బొత్స సందీప్ సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను ఆదివారం నియోజకవర్గంలోని గరివిడి, గర్భాం, చీపురుపల్లి, మెరకముడిదాం, ఊటపల్లి గ్రామాల్లో గల ప్రభుత్వ గ్రంథాలయాలకు అందివ్వగా పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీను, గంటా అప్పలరాజు, కొండపాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, వి.రాము పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఎస్మాచట్టం వర్తించదు : సిఐటియు



మక్కువ, జనవరి 7, ప్రభాతవార్త

మక్కువ మండలంలో మక్కువబజార్ సెంటర్‌లో ఎస్మ జీవో కాఫీలు దగ్ధం చేస్తూ అంగన్వాడీలు నిరసన తెలియజేశారు. అంన్వాడీలు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట జ్యోతిలక్ష్మి అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకుడు దాలమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు, తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని చట్టబద్ధంగా 27 రోజులుగా సమ్మె చేస్తుంటే సమస్యల పరిష్కారం చేయకుండా 2 జివో తీసుకొచ్చి, అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం, చట్ట వ్యతిరేకమని, అది అంగన్వాడీలకు వర్తించదని సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి యమ్మల మన్మధరావు ఆరోపించారు. అంగన్వాడీలు, ప్రబుత్వ ఉద్యోగులు కాదని, వారు గౌరవ వేతనంతో పని చేస్తున్నారని, ఇది ప్రభుత్వ ఉద్యోగులైన అత్యవసర సర్వీసులైన డాక్టర్లు, హాస్పటల్, వద్యుత్ పాలుట్రాన్స్పోర్ట్, మంచినీరుకి మాత్రమే వస్తాయన్నారు .కనీసం మైనటువంటి అవగాహన మంత్రులకు ఈ ప్రభుత్వం అధికారులకు, అవగాహన లేదన్నారు. అంగన్వాడీలపై పట్ల మొండిగా వ్యవహరించకుండా రాష్ట్ర నాయకులను, చర్చలకు ఆహ్వానించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## రొక్కం సత్యనారాయణ సంస్మరణ సభ



గరుగుబిల్లి, జనవరి 7, ప్రభాతవార్త

తోటపల్లి దేవస్థానలో మాజీ సీనియర్ ట్రస్టీ 103 సంవత్సరాలు వయోవృద్ధులు రొక్కం సత్యనారాయణ సంస్మరణ సభ ఆదివారం తోటపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా కవిరిపలి ఆశ్రమం గురువు సింహచలం మాస్టారి ఆధ్వర్యంలో తొమ్మిది మంది బాగవతులతో గీతాపారాయణం జరిగింది. సత్యనారాయణ అభీష్టం మేరకు విలువైన రామాయణ, భారత, భాగవవ గ్రంథాలను వైఎస్సార్‌పిసి జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షతురాజు చేతు మీదుగా టెంపులు డెవలప్‌మెంటు సేవా ట్రస్టు అధ్యక్షుడు ద్వారపురెడ్డి ధనుంజయరావు, కార్యకదర్శి డాక్టర్ పారినాయుడు, కన్వీనర్ గేంబలి శ్రీరామచంద్రమూర్తికి అభినందించారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి ఎంపిపి రామారావు, ఆర్.ఐ వాసునాయుడు, సర్పంచ్ కన్నయ్య, రచయితల రవీంద్ర మాస్టారు, పకీరు నాయుడు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీఎస్పీ పోటీ



కొత్తవలస, జనవరి 7, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకరవర్గం నుంచి బిఎస్పీ పోటీ చేస్తోందని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సోము రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట ంలో జరుగుతున్నటువంటి వాడులన్నీ బీసీ, ఎస్సీ, ఎస్.టి మైనారిటీ ప్రజలపైన జరుగుతున్నయే కానీ కమ్మ, రెడ్డిలపై కావని ఆంప్రదేశ్ సామాజిక న్యాయానికి చాలా దూరంగా ఉందని నిరుద్యోగం దేశంలో చాలా ముందుందని ర్టాంలో పాలనపై మాట్లాడుతూ అంగన్వాడీలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి పాలన విధానాన్ని దుయ్యబట్టారు. అలాగే ఎస్.కోట నియోజకవర్గంలో గత ప్రబుత్వంలో కానీ ప్రస్తుత అధికారంలోని ప్రభుత్వం గాని నిరుద్యో యుగవకు ఉపాధికల్పనలో, పరిశ్రమల ఏర్పాటులోనూ పూర్తిగా వఫలమయ్యారని వీటికి ప్రత్యామ్నాయ బహుజన సమాజ్‌పార్టీ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా విశాఖ జిల్లా అధ్యక్షుడు బోని కృష్ణ, జిల్లా ప్రదాన కార్యదర్శి ఆర .జె.రెడ్డి, జిల్లా వివి.ఎస్‌కన్వీనర్ గాలి చైతన్యకుమార్, మన్యాల రాము, కుడితి శ్రీను తదితర నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఈ పార్క్ ఆహ్లాదకరంగా ఉంటుంది : డిప్యూటీ సీఎం



సాలూరు, జనవరి 7, ప్రభాతవార్త

సాలూరు పట్టణ 22వార్డు రామకాలనీలో ఉన్న పార్క్ సుమారు 50 లక్షలతో అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పార్క్‌లో వాకింగ్‌ట్రాక్, అవుట్ డోర్ ఆటల పరికరాలు అలాగే మొక్కలు నాటడం వల్ల ఎంతో ఆహ్లాదకరమంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా వార్డులో ప్రజలు, మహిళలు, వృద్ధులు పార్క్‌లో వాకింగ్ చేసి ఆరోగ్యం పొందడమే కాకుండా యువకులు జిమ్ చేసి పోలీస్, ఆర్మీ వంటి ఉద్యోగవకాశాలు పొందవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పువ్వల ఈశ్వరమ్మ, కమిషనర్ జయరాం, గిరిరఘు, వెంకటరమణ, పున్నాన మోహన్, రమణ, మేకల శంకర్, కాంట్రాక్టర్ పరమేశ్వరరావు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 2ను రద్దు చేయాలి

కురుపాం, జనవరి 7, ప్రభాతవార్త



ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలపై జీవో నెంబర్ రెండును అమలు చేసి కక్ష సాధింపు చర్యగా ప్రభుత్వం నిర్వహిస్తుందని అంగన్వాడీ నాయకులు అన్నారు. ఆదివారం తమ నిరసనలో భాగంగా ప్రదాన రహదారిపై జీవో నెంబర్ రెండును జిరాక్స్ కాపీలను కాల్చి రద్దు చేయాలంటూ వారి నిరసన తెలియజేశారు. తమ సమస్యలు పరిష్కరించేంతవరకు నిరసన ప్రభుత్వానికి తెలియజేస్తుంటామని వారన్నారు. పండుగ పూటైనా నిరాహారదీక్ష చేపట్టి తమ నిరసనలను తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అద్యక్షురాలు పి.సరళకుమారి, పి.సరోజ, సెక్టార్ నాయకులు ఎం.మీనాక్షి, జి.రాగిణి, డి.వి.రత్నం, తదితన నాయకులు కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల కోసం ప్రత్యేక శ్రద్ధ

లక్కవరపుకోట,, జనవరి 7, ప్రభాతవార్త



మండలంలోని కొట్యాడ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలనే తపనతో హెచ్.ఎం పద్మావతి ఉపాధ్యాయ సిబ్బంది నిరంతరం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతీ యేడాది లాగే ఈ ఏడాది కూడా శతశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తయారు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. శనివారం పాఠశాలలో పని చేసే ఇంగ్లీషు ఉపాధ్యాయులు గుమ్మడి శ్రీనివాసరావు డిఎవి ఉమామహేశ్వరిలు ఏబిసి ఇంగ్లీషు క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు అందరూ ఇంగ్లీషులో మంచి మార్కులు పొందేందుకు స్టడీ మెటిరియల్‌ను అందజేశారు. అలాగే ఆదివారం అయినా సెలవు రోజు కూడా విద్యార్థులకు టెస్ట్‌లు పెట్టి వారిలోని పరీక్షలు భయం పోగొట్టేందుకు ప్రయత్నిస్తున్నామని ఆమె తెలిపారు. అందరూ ఉపాధ్యాయులు సమిష్టిగా పాఠశాల ఉన్నతికి కష్టపడుతున్నారని ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## పాలవలసలో అభివృద్ధే లక్ష్యంగా కృషి : పొట్నూరు

గుర్ల, జనవరి 7, ప్రభాతవార్త



పాలవలస గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. ఆదివారం పాలవలసలో రూ. మూడులతో నిరి ్మంచిన సీసీ డ్రైనేజ్ కాలువలు, సీసీ రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. మరికొద్ది రోజుల్లో మన గ్రామంలో గ్రామ సచివాలయం, వైఎస్సార్‌సిపి క్లినిక్, ఇంటింటి కొళాయిలు మిగతా అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు రామునాయుడు, అచ్చంనాయుడ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కానిపూరిబందలో పునాదులు తవ్వకాలు... అడ్డుకున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



బొబ్బిలి, జనవరి 7, ప్రభాతవార్త

మండలంలోని మల్లంపేట పరిధిలో సర్వే నెంబర్ 242-6 కానిపూరి బందలో పునాదులు తవ్వుతున్నారని మల్లంపేట విఆర్ఒ ఇచ్చిన సమాచారం మేరకు సదరు చెరువు వద్దకు వెళ్ళి రెవెన్యూ ఇన్‌క్టర్ ద్వారా ఈ అక్రమణ అడ్డుకోవడం జరిగింది అక్రమణ దారులు శిక్షార్హులు అనే హెచ్చరికను ఏరాప్టఉ చేయడమైంది.

## రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

దత్తిరాజేరు, జనవరి 7, ప్రభాతవార్త



ఈ నెల 10న బొబ్బిలిలో రా కదలిరా అనే కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వస్తున్నారు. కాబట్టి దత్తిరాజేరు మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున సభకు హాజరు కావాలని గజపతినగరం టీడీపీ ఇన్‌చార్జి కొండపలి అప్పలనాయుడు కోరారు. మండల పార్టీ నాయకులు పెద్దింటి మోహన్ క్లస్టర్ ఇన్‌చార్జి బెజవాడ బంగారునాయుడు పార్లమెంటు కార్యదర్శి గుషిడి జగన్నాథనాయకులతో పెదకాద గ్రామంలో సమావేశం ఏరాప్టఉ చేసిన సందర్భంగా కె.ఎ.నాయుడు మాట్లాడతూ మొన్న జరిగిన యువగళం సభకు అత్యధికంగా దత్తిరాజేరు మండలం నుంచి నాయకులు కార్యకర్తలు అత్యధికంగా హాజరైన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మజ్జి మహేష్ పెద్దింటి జగన్ పాల్గొన్నారు.

## డోలీలో తీసుకొచ్చిన చిన్నారి మృతి

శృంగవరపుకోట, జనవరి 7, ప్రభాతవార్త



మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ చిట్టంపాడు గ్రామానికి చెందిన గిరిజన చిన్నారి అనారోగ్యం కారణంగా మూడు రోజుల క్రితం డోలి కట్టి ఆసుపత్రికి తీసుకొచ్చారు. అయితే గిరిజన బాలిక ఆదవారం ఉదయం కేజిహెచ్‌లో మృతి చెందింది. ఈ విషయంపై స్థానిక గిరిజన సంఘం నాకులు మాట్లాడుతూ మూడు రోజుల క్రితం చిట్టంపాడు గ్రామానికి చెందిన గంగమ్మకు ఏడు నెలల చిన్నారి ఉంది. అయితే చినానరి అనారోగ్యానికి గురవ్వడంతో దీంతో ఏడు కిలోమీటర్లు డోలీ కట్టి రాళ్లూరప్పలపై మొసుకుని వచ్చి ఎస్.కోట ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళామన్నారు. అయితే అక్కడ చినానరి ఆరోగ్యం విషమించడంతో వెంటనే విశాఖపట్నం కెజిహెచ్‌కు రిఫర్ చేశారని అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు. రోడ్డు సౌకర్యం లేక పోవడం వల్లనే ఈ దారుణం జరిగిందని ఎంతో మంది పాలకులు వచ్చి రోడ్డు వేస్తామని చెప్పిన వారి హామీ గాలిలో మాటలుగా మిగిలిపోయిందని గిరిజన సంఘం నాయకులు వాపోతున్నారు. తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

## అనుమానాస్పదంగా గిరిజన యువకుడు మృతి ... మరో యువకుడి పరిస్థితి విషమం



శృంగవరపుకోట, జనవరి 7, ప్రభాతవార్త

మండలంలోని కృష్ణాపురం గ్రామంలో సివేరి రవిబాబు అనే గిరిజన యువకుడు మృతి చెందగా చప్పి రామన్న అనే మరో గిరిజన యువకుడు పరిస్థితి విషమంగా మారింది. ఇందుకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో డొంకిపుట్ గ్రామానికి చెందిన సివేరి రవిబాబు, పెద్దింపేట గ్రామానికి చెందిన చప్పి రామన్నలు ఇద్దరూ ఎస్.కోట మండలంలోని కృష్ణాపురం గ్రామంలో సీతంపేట గ్రామానికి చెంఇన శేఖర్ ఏర్పాటు చేసిన ఒక కోళ్ళ పారంలో కూలి పని చేస్తూ అలాగే కోళ్ల పారం వద్ద ఏర్పాటు చేసిన షెడ్‌లలోఓ నివాసం ఉంటునా ్నరు. అయితే శనివారం రవిబాబు, రామన్నలు ఇద్దరూ యదావిధిగా కోళ్లపారం వద్ద పనులు ముగించుకుని బోజనం చేసి షెడ్‌లలో నిద్రించారు. అయితే ఆదివారం ఉదయం రవిబాబు, రామన్నలు ఇద్దరూ అపస్మారకస్థితిలో పడి ఉన్నారు. వెంటనే కోళ్ళపారం యజమాని శేఖర్ 108 వాహనానికి సమాచారం అందించి విరిద్దరిని ఎస్.కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇందులో రవిబాబు మృతి చెందాడు. రామన్న పరిస్థితి విషమించడంతో వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతులు కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.కోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు : జెడ్పీ చైర్మన్ చిన్నశ్రీను

### పూసపాటిరేగ ఎంఎంసి చైర్‌పర్సన్‌గా అరుణకుమారి ప్రమాణస్వీకారం

నెల్లిమర్ల, జనవరి 7, ప్రభాతవార్త



పార్టీకి అంకిత భావంతో పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని జిల్లా పరిషత్ చైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్‌కమిటి చైర్‌పర్సన్‌గా నియమితులైన వైసిపి నెల్లిమర్ల నాయకురాలు చిక్కాల అరుణకుమారి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం పూసపాటిరేగలో జరిగింది. ఈ సందర్భంగా వైసిపి నెల్లిమర్ల నగర పంచాయితీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు చిక్కాల సాంబశివరావు ఆధ్వర్యంలో, నగర పంచాయితీ వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జెడ్‌పి చైర్మన్ చిన్న శ్రీను ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అటు ఉద్యోగాల కల్పనలోనూ, ఇటు పార్టీ పరంగా పదవుల పందేరంలోనూ సిఎం జగన్మోహనరెడ్డి ముందంజలో ఉన్నారని అన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకునికి తగిన గుర్తింపు , ప్రాధాన్యం ఉంటాయని అన్నారు. రాష్ట్రంలో 56 బిసి కార్పొరేషన్‌లను ఏర్పాటుచేసి వాటికి చైర్మన్‌లను, డైరెక్టర్లను అధిక సంఖ్యలో నియమించి గుర్తింపునిచ్చిన ఘనత సిఎం జగన్‌దేనని అన్నారు. పూసపాటిరేగ ఎఎంసి చైర్‌పర్సన్‌గా నియమితులైన చిక్కాల అరుణకుమారి, చిక్కాల సాంబశివరావు దంఒతులను , నూతన డైరెక్టర్లను చిన్న శ్రీను అభినందించారు. ఈ పదవి ద్వారా రైతులకు ప్రయోజనాలు కలిగే విధంగా కృషిచేయాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను రెతులకు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నెల్లిమర్ల నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావుతో పాటు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, వైసిపి నియోజక వర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు, నెల్లిమర్ల ఎంపీపీ అంబళ్ల సుధారాణి,డెంకాడ ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు,జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష ్ణరావు, కార్పొరేషన్ డైరెక్టర్‌లు రేగాన శ్రీనివాసరావు, జనా ప్రసాద్, మద్దిల వాసు,నౌపడ శ్రీనివాసరావు, నియోజక వర్గ నాయకులు పతివాడ అప్పలనాయుడు, మహంతి శ్రీనివాసరావు, ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, చిక్కాల సంతోష్‌కుమార్, చిక్కాలసుమతి, చంటిరాజు, రమేష్, పడాల భానుప్రకాష్, జనార్ధన్ పాల్గొన్నారు.



# యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా 'గుంటూరు కారం'

సూపర్ స్టార్ మహేష్‌బాబు ప్రధాన పాత్రలో,స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ గంటూరు కారం... సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. ఈమేరకు సన్నాహాలు పూర్తిచేశారు.. ట్రైలర్ విడుదల ఆదివారం రాత్రి పొద్దుపోయాక జరిగింది..ఈ మేరకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఈసినిమా నుంచి రిలీజైన ప్రచార చిత్రాలకు ఆడియెన్స్‌నుంచి సూపర్ రెస్పాన్స్ వస్తోంది... మేకర్స్ తాజాగా సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది... ట్రైలర్‌లో సూపర్‌స్టార్‌మహేష్‌బాబు అటు క్లాస్ ఆడియెన్స్‌ను, ఇటు మాస్ ఆడియెన్స్‌ను అలరించే పెర్ఫామెన్స్ ఇచ్చారు.. కామెడీ సన్నివేశాలు,, యాక్షన్ సన్నివేశాలతో పాటుగా, ఎమోషన్స్ కూడ ఆకట్టుకున్నాయి.. ఈ పవర్ ప్యాక్డ్ ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి.. ఈచిత్రంలో యంగ్ బ్యూటీ శ్రీలీ, మీనాక్షి చౌదరి , లేడీ రోల్స్‌లో నటిస్తునాననరు. ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ, రావురమేష్ , అజయ్ ఘోష్ , జగపతిబాబు కీలకపాత్రల్లో కన్పించనున్నారు.. థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# ఆడియో ఆల్‌టైమ్ రికార్డ్

యంగ్‌టైగర్ ఎన్టీఆర్ నటిస్తున్న తాజాచిత్రం దేవర... కొరటాల శివ రూపొందిస్తున్నారు. సముద్రం బ్యాక్‌డ్రాప్‌లో హై ఓల్టేజ్ యాక్షన్ రివెంజ్ డ్రామాగా రూపొందుతోంది.. ఈసినిమాపై ఇప్పటికేభారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈ అంచనాలను రెట్టింపుచేస్తూ మేకర్స్ దేవర సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను జనవరి 8న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ గ్లింప్స్ కోసం ఎన్టీఆర్ అభిమానులతో పాటు ఆడియెన్స్‌ను ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. కాగా సినిమా నుంచి ఎలాంటి గ్లింప్స్, టీజర్ రిలీజ్ కాకముందే దేవర చిత్రం నూతన రికార్డును క్రియేట్ చేసింది.. తాజా



సమాచారం ప్రకారం... దేవర ఆడియో హక్కులు ఫ్యాన్సీ ధరకుఅమ్ముడు పోయినట్టు తెలిసింది.. బాలీవుడ్ బిగ్గెస్ట్ నరపొడక్షన్ హౌస్‌ల్లో ఒకటైన టిసిరీస్ దేవర ఆడియో రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు సమాచారం.. సుమారు రూ.28 కోట్లు పెట్టి మ్యూజిక్ రైట్స్‌ను టి.సిరీస్ సొంతం చేసుకున్నట్టు టాక్,.. ఇప్పటికే మరే సినిమా ఆడియో రైట్స్, ఇంత భారీ మొతనతంలో అమ్ముడు పోయిన దాఖలాలు లేవని తెలిసింది.. ఈ విషయంలో దేవర ఆల్‌టైం రికార్డు క్రియేట్ చేసిందనే చెప్పాలి.. ఇప్పటికే 80శాతం మేరకు షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈచిత్రం రెండు భాగాలుగా రాబోతోందని తెలుస్తోంది.. ఎన్టీఆర్ డ్యూయల్ రోల్ చేస్తున్నారు.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ తెలుగు వెండితెరపై హీరోయిన్‌గా పరిచయం కానుంది.. సైఫ్ ఆలీఖాన్ విలన్‌గా కన్పించనునాననరు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై కొరాటాల శివ మిత్రుడు మిక్కిలినేని సుధాకర్, కళ్యాణ్‌రామ్ బావమరిది హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.. ఏప్రిల్ 5న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.






# 'ప్లాంట్‌మాన్' హిట్ కావటానికి కారణమైన ప్రతిఒక్కరికీ థాంక్స్:

'కాలింగ్ బెల్', 'రాక్షసి', వంటి హారర్ చిత్రాలకు డైరెక్టుచేసిన పన్నా రాయల్ దర్శకత్వ పర్యవేక్షణలో డిఎం యూనివర్సల్ స్టూడియోస్ పతాకంపై నిర్మించిన చిత్రం ప్లాంట్ మాన్.. చంద్రశేఖర్, సోనాలి జంటగా నటించారు.. కె.సంతోష్‌బాబు దర్శకత్వం వహించారు.. సైంటిఫిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది..ఇటీవల విడుదలైన ఈసినిమా విశేష ప్రేక్షకారణ పొందుతూ విజయవంతంగా రన్ అవుతోంది... ఈ నేపథ్యంలోతమ చిత్రానికి మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు



తెలిపేందుకు మీడియా సమావేశం జరిపారు.. చంద్రశేఖర్, సోనానిలి, నిర్మాత పన్నా రాయల్, దర్శకుడు సంతోష్‌బాబుఎ, బేబీ ప్రేక్షిత, అక్కల బాలరాజు, అశోక్ వర్ధన్, రచచిత సాయికృష్ణ, తడివేలు, బాలరాజు, వెంకట్ తదితరులు పాల్గొనాననరు.. నిర్మాత పన్నా రాయల్ మాట్లాడుతూ, ఈరోజు మా గురువుగారైన బిఏ రాజు పుట్టినరోజని, ఆయన ఎక్కడున్నా, ఆయన ఆశీస్సులు ఉంటాయన్నారు.. కాలింగ్ బెల్ నుంచి నన్ను ఎంతో సపోర్ట్‌చేశారని తెలిపారు.. ఇపుడు ఈటీజర్‌లో సినిమా చేశానని తెలిస్తే, ఎంతోసంతోషంగా ఫీలయ్యేవారని అన్నారు.. డైరెక్టర్‌గా నేను అందరికీ పరిచయమే నని, నిర్మాతగా నేను చేసిన తొలి చిత్రం ఇదే అని అన్నారు. ఒక చిన్న సినిమాగా ప్లాంట్ మాన్...ను స్టార్ట్ చేశామని, కానీ రిజల్ట్ మాత్రం అల్టిమేట్‌గా ఉందన్నారు.. ఇలాంటి స్పందన వసేనత ఏడాదికి రెండు చిన్న సినిమాలు చేసి కొత్తవారిని ఇంట్రడ్యూస్ చేయాలని ఉందన్నారు.. ప్లాంట్ మాన్ చిత్రం ఇంత పెద్ద విజయం సాధించటానికి టీం మొతనతం ముఖ్యకారణమన్నారు.. ఇంత పెద్ద సక్సెస్ నేను ఊహించలేదని, సినిమాను ఇంత బాగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు, కార్యక్రమంలో బేబీ ప్రేక్షిత, అశోకవర్ధన్, సాయికృష్ణ, బాలరాజు, తడివేలు, దర్శకుడు సంతోష్‌బాబు, హీరో చంద్రశేఖర్, హీరోయిన్ సోనాలి తదితరులు మాట్లాడారు.

# 'నా సామిరంగ' ట్రైలర్ ....

కింగ్ నాగార్జున ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'నా సామి రంగ'.. విజయ్ బిన్ని దర్శకత్వం వహించారు.. యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈచిత్రం ఈనెల 14న గ్రాండ్‌గా విడుదల కానుంది... నాగార్జునతోపాటు అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కూడ నటిస్తున్నారు,. ఇప్పటికే ఈసినిమా నుంచి రిలీజైడన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన ట్రైలర్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ తెలిపారు.. థియేట్రికల్ ట్రైలర్‌ను ఈనెల9న మధ్యాహ్నం 3.15 గంటలకు విడుదల కానుంది.. ఇదే సంగతిని తెలపటానికి యూనిట్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసింది.. ఈచిత్రం నిన్నటితో షూటింగ్ పూర్తిచేసుకుని, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోందఇ.. అషికా రంగనాథ్, మిర్నా మీనన్, రుక్సార్ థిల్లాన్ హీరోయిన్లుగా నటించారు.. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మించిన మూవీకి 'ఆస్కార్' గ్రహీత, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి సంగీతం అందించారు.



# 'తిరగబడరా సామీ' షూటింగ్ కంప్లీట్

యంగ్ ప్రామిసింగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా, ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందతున్న చిత్రం 'తిరగబడరా సామీ'.. మాల్వి మల్హోత్రా హీరోయిన్‌గా నటిస్తోంది... సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రం సింహభాగం తెలంగాణలోని జహీరాబాద్‌లో సరికొత్త లొకేషన్స్‌లో చిత్రీకరణ జరుపుకుని, షూటింగ్‌ను పూర్తిచేసుకుంది.. యువతను ఆకట్టుకునే రొమాన్స్‌తోపాటు ఫ్యామిలీని ఆకర్షించే



సెంటిమెంట్, మాస్‌ని అలరించే హై ఓల్టేజ్ యాక్షనన, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈచిత్రాన్ని రూపొందించారు.. హిందీ బిగ్‌బాస్ తో యావత్ భారతాన్ని అలరిస్తున్న మనరా చోప్రా ఈచిత్రంలో విభిన్న పాత్రతోపాటు ప్రత్యేక గీతంతో అలరించబోతున్నారు.. ఈచిత్రంలో మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాకూర్, పృధ్వీ, ప్రగతి , రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రానికి యువతను ఉర్రూతలూగించే పాటలు, అద్భుతమైన నేపథ్య సంగీతం అందిస్తున్నారు సంగీత దర్శకుడు జేబీ... ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని యూనిట్ పేర్కొంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది... ఫిబ్రవరి మొదటి వారంలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు...

# కార్తీక్ రాజు హీరోగా 'ఐ హేట్ యు'

అధర్వ ఫేమ కార్తీక్‌రాజు, మోక్ష, షెరీ అగర్వాల్ హీరో, హీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం ఐ హేట్ లవ్... బి.లోకనాధం సమర్పణలో శ్రీ గాయత్రి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగరాజ్ నిర్మిస్తున్నారు. అంజిరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈమూవీ పోస్ట్‌ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. ఈసందర్భంగా చిత్ర నిర్మాత నాగరాజ్ మాట్లాడుతూ, మా ఐ హేట్ యువ చిత్రం లవ్, సైకలాజికల్ చిత్రంగా ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోందని అన్నారు. డిఫరెంట్ సబ్జెక్టుతో డైరెక్టర్ అంజిరామ్‌గారు సినిమాను



నిర్మించారని తెలిపారు.. కార్తీక్‌రాజు, మోక్ష, షెరీ అగర్వాల్ సహా నటీనటులు, టెక్నీషియన్ల చక్కటి సహాకరం అందించటంతో అనుకున్న ప్లాన్ ప్రకారం మూవీని పూర్తిచేశామన్నారు.. అందిరికీ ధన్యవాదాలు అని తెలిపారు.. సినిమా చాలా బాగా వచ్చిందని, ప్రేమలోకొత్త కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని, త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నామని తెలిపారు.

# భారత వైమానికదళం పోరాట స్ఫూర్తితో...



సిద్ధార్థ్ ఆనంద్ తదుపరి చిత్రం ఇప్పటికే క్యూరియాసిటీని పెంచిన సంగతి తెలిసిందే.. దేశంలో తొలిసారిగా వైమానిక యాక్షన్ చిత్రమిది.. హృతిక్ రోషన్, దీపికా పదుకొనే తొలికలయికలో రూపొందుతోంది.. ఈచిత్రం 2024 మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా సినిమాల్లో ఒకటిగా రాబోతోంది.. ఇటీవల ఫైటర్ డ్యాన్స్‌ట్రాక్ షేర్ ఖుల్ గయే..రొమాంటిక్ సాంగ్ ఇష్క్ జైసా కుచ్..లోవిడుదలై ఆకట్టుకున్నాయి.. పెప్పీ నంబర్‌లకు అద్భుత స్పందన వచ్చింది.. భారతీయ వైమానిక దళం స్ఫూర్తిని సెలబ్రేట్ చేస్తూ రూపొందిన హీరో అస్మానీ,, ఫైలట్ థీమ్‌సాంగ్ టీతజర్‌ను తాజాగా యూనిట్ విడుదల చేసింది. హీరో అస్మానీ టీజర్ దేశభక్తిని రగిలించే పాట..మనదేశాన్నిరక్షించే ఫైటర్ పైలట్లకు సంబంధించిన పాట ఇది.. భారత వైమానిక దళం పరాక్రమాన్ని ఎలివేట్ చేసేలా ఉంది.. హృతిక్, దీపికతోపాటు ఇతర తారాగణం అంతా టీజర్‌లో కన్పించింది.. జనవరి 8న (సోమవారం) పూర్తి పాట విడుదలకు సిద్ధంగా ఉంది.. టీజర్‌ను సోషల్‌మీడియాలో హృతిక్ రోషన్ పోస్ట్‌చేశారు.. మార్ఫిక్స్ పిక్చర్స్‌తో కలిసి వయాకామ్ 18 స్టూడియోస్ సమర్పించింది.. హృదయాన్ని కల్గించే యాక్షన్ దేశభక్తి నేపథ్యంలోని ఈ సినిమాతో సిద్ధార్థ్ ఆనంద్ భారీ విజయంపై దృష్టిసారించారు.. హృతిక్ రోషన్, దీపికా పదుకొనే, అనిల్ కపూర్, అక్షయ్ ఒబెరాయ్, కరణ్‌సింగ్ గ్రోవర్ ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్ల పాత్రల్లో కన్పించనున్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్

కవిటి, జనవరి 7 ప్రభాతవార్త



క్రీడలతో మానసిక ఉల్లాసం, ఐక్యమత్యానికి ప్రతీక అంటూ ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ అన్నారు. ఈమేరకు మండలం డి గొనపపుట్టుగ పంచాయితీ కేంద్రంలో ఆదివారంనాడు ప్రతిభ యవజనసంఘం అద్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్‌తోపాటు ఎంఎల్‌సి నర్తు రామారావు, అలానే జనసేననేత దాశరిరాజు, ఎంపిపి కడియాల పద్మప్రకాష్‌లు సంయుక్తంగా ప్రారంబోత్సవం చేసారు. ఈ సందర్బముగా ఎమ్మెల్యే డాక్టరు బెందాలం ఆశోక్ మాట్లాడుతూ వివిద ప్రాంతాల మధ్య ఐక్యమత్యానికి సోదరిబావం పొంపెందడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఆణిముత్యాలాంటి ఎందరో క్రీడాకారులు ఉన్నారని ఆయన అన్నారు. అలానే ఎంఎల్‌సి నర్తు రామారావు మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతం క్రీడలకు అలానే సాంస్కృతిక కార్యక్రమాలకు పుట్టినిల్లు అంటూ కొనియాడారు. ఈ కార్య క్రమములో స్థానిక సర్పంచ్ బెందాళం కిరణ్‌కుమారి, ఎంపిటిసి పూర్ణచంద్రరరావులతోపాటు పలువురు గ్రామపెద్దలు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలుస్తా : డాక్టరు దానేటి శ్రీధర్

కవిటి, జనవరి 7ప్రభాతవార్త



పేదలకు అండగా నిలలుస్తానంటూ డాక్టరు దానేటి శ్రీధర్ అన్నారు. ఈమేరకు మండలం రాజపురం గ్రామములో ఆదివారంనాడు సంక్రాంతి సంబరాల్లో బాగంగా తమ తల్లిదండ్రులు దానేటి జగదీశ్వరమ్మ, బాబురావుల జ్ఞాపకార్ధం సుమారు 2వేలమంది పేదలకు దుప్పట్లు, అలానే దుస్తులను అందించే కార్యక్రమము పంచాయితీ సర్పంచ్ సనపల జానకిరావు, ఎంపిటిసి సనపల క్రిష్ణారావుల సమక్షంలో పంపిణీ కార్యక్రమము చేపట్టారు. ఈ సందర్బముగా డాక్టరు శ్రీధర్ మాట్లాడుతూ గ మూడేళ్ళు కాలంగా తాను పుట్టిన రాజపురం గ్రామములో సంక్రాంతి సంబరాలు పంచాయితీ ప్రజలతో మమేకమై ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం నాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. ఈ పంచాయితీలోగల పేద నిరుద్యోగులకు అలానే అర్హతగల వారికి వివిద ట్రేడుల్లో శిక్షణ ఇప్పించే బాధ్యత తీసుకుంటున్నట్లు ఎఘంటాఫధం తెలియజేసారు. ఈకార్యక్రమములో కవిటి మండలకోప్షన్ పాండవ చంద్రశేఖర్, రిటైర్డ్‌డిఎస్‌పి ప్రసాదరావు, కరాపాడు సర్పంచ్ మురపాల లచ్చయ్యలతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# భాషా ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులుగా వెంకటేష్

సీతంపేట, జనవరి 7 ప్రభాతవార్త



సవరభాషా ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులుగా బి వెంకటేష్‌ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం సభ్యులు పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని రెండు ఐటిడిఎల పరిధిలోని పనిచేస్తున్న సవరభాషా ఉపాధ్యాయుల సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా బి వెంకటేష్, కార్యదర్శిగా బి భీమారావులు ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ రాష్ట్ర కమిటీ సమక్షంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్ మురళీమోహన్, తోట రమేష్, గిరిజనసంఘం సభ్యులు ఎం లక్ష్మణరావు, ఎం రమణలు పాల్గొన్నారు.

# జీవో ప్రతులు దగ్ధం..

సీతంపేట, జనవరి 7 ప్రభాతవార్త



అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గడచిన కొన్ని రోజులుగా వారుచేస్తున్న నిరసనలు కొనసాగుతున్నాయి. 27వరోజు ఆదివారం స్థానిక ఐటిడిఎ కార్యాలయ ప్రధానగేటు ఎదురుగా నిర్వహిస్తున్న శిబిరంలో అంగన్‌వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అంగన్‌వాడీల పై ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మా చట్టానికి సంబంధించిన ప్రతులను దగ్ధం చేసారు. తమ సమస్యలు పరిష్కరించాలని తాము న్యాయపోరాటం చేస్తుంటే తమ పై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ ప్రతినిధులు అంజలి, పార్వతి తదితరులు ఉన్నారు.

# బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి : ఇన్‌చార్జ్ జయక్రిష్ణ

సీతంపేట, జనవరి 7 ప్రభాతవార్త



ఏపి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరిచి ముఖ్యమంత్రిని చేయాలని పాలకొండ తెదేపా నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని మానాపురం పంచాయతీ పరిధిలోని పలు గిరిజన గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన గ్రామాల్లోని పలు ఇళ్లకు వెళ్లి తెదేపా మేనిఫెస్టో పై కరపత్రాల ద్వారా గిరిజనులకు వివరించారు. రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు లాంటి దక్షత కలిగిన నాయకుడి అవసరం ఎంతుందో వివరించారు. వైకాపా అవినీతి పాలనకు ప్రజలు చరవగీతం పాడుతారని తెదేపా ఇన్‌చార్ జయక్రిష్ణ విమర్శించారు. గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలే వైకాపాకు చివరి ఎన్నికలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం, ప్రధాన కార్యదర్శి బిడ్డిక అప్పారావు, యూనిట్ ఇన్‌చార్జ్ ఎం ప్రకాశం, బీసి సెల్ అధ్యక్షులు రంగనాధం తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణీకులకు ఆర్టీసీ శుభవార్త

శ్రీకాకుళం, జనవరి7 ప్రభాతవార్త

సంక్రాంతి పండగ సందర్భంగా తన సొంత గ్రామాలకు వచ్చి వెళ్లే ప్రయాణీకులకు ఆర్టీసీ శుభవార్త చెప్పింది. సంక్రాంతి సందర్భంగా రెగ్యులర్ సర్వీసులతో పాటు అదనంగా ప్రత్యేక బస్సులలో సాధారణ చార్జీలతోనే నడపనున్నట్లు డీపీటిఓ ఏ.విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేసారి రానుపోను రిజర్వేషన్ చేసుకుంటే మొత్తం టిక్కెట్ చార్జీలో 10శాతం రాయితీ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి ఈ నెల 11వ తేదీన 7 నాన్ ఏసీ బస్సులు, ఒక ఏసీ బస్సు, 12వ తేదీ నుంచి 9 బస్సులు, 13వ తేదీన 6 నాన్ ఏసీ బస్సులు, 1 ఏసీ బస్సు మొత్తం 24 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. అలాగే విజయవాడ నుంచి 8 బస్సులు, రాజమండ్రి నుంచి 5 బస్సులు, అమలాపురం నుంచి రెండు బస్సులు మొత్తం 15 బస్సులు శ్రీకాకుళం జిల్లాకి రావడానికి ఏర్పాటు చేశామని తెలిపారు. విశాఖపట్నం ద్వారకా బస్‌స్టేషన్ నుంచి శ్రీకాకుళం, టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం వెళ్లుటకు ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు ఏర్పాటు చేశామని, అలాగే రాత్రి 9.30 నుంచి ఉదయం 5 గంటల వరకు ప్రతి గంటకు ఒక బస్సు నడుపుతున్నట్లు, ద్వారకా బస్‌స్టేషన్‌లో 24 గంటలు అధికారుల బృందంచే ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రయాణీకులు రద్దీకి అనుకూలంగా ప్రత్యేక బస్సులు సిద్ధంగా ఉంచామని వీటిని ప్రయాణీకులు అవసరాలకు అనుగుణంగా నడుపుతామని తెలిపారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సుఖం, సురక్షితం, సుఖవంతమని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బొంతు ఎత్తిపోతల పథకం మార్చినాటికి ప్రారంభిస్తా : ఎమ్మెల్యే కృష్ణదాసు

సారవకోట, జనవరి 7 ప్రభాతవార్త

మండలంలో అతి ప్రధానమైన సాగునీటి పథకం బొంతు ఎత్తిపోతల పథకమని, ఈ పథకం మార్చినాటికి 80 శాతం నీరు అందిస్తానని మాజీ డిప్యూటీ సిఎం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు అన్నారు. బుధవారం చిన్నకిట్టాలపాడు పంచాయతీలో నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బొంతు గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో రూ.180 కోట్లతో బొంతు ఎత్తిపోతల పథకం మంజూరైందని, నేటికీ ఆ పథకం పూర్తి కాకపోవడంతో వ్యవసాయం చేసుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. ఆ పథకాన్ని పూర్తిచేసి సాగునీరు అందించాలని రైతులు తనను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీనిపై కృష్ణదాస్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా సుమారు 12వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ పథకం పనులు తూతూమంత్రంగా సాగుతుందన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో చర్చించి రూ.40కోట్లు మంజూరు చేసి కాంట్రాక్ట్ బిల్లులు అందజేశామన్నారు. మార్చి నెలాఖరుకు 80శాతం పనులు పూర్తయ్యి నీరు అందించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఈ పథకానికి మోక్షం కలగలేదని కాంట్రాక్ట్‌తో అన్ని విషయాలు మాట్లాడి నీరు అందించడానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం చూస్తూనే ప్రజల వైసీపీ పార్టీ మీద ఎంత ఆసక్తి, ప్రేమతో ఉన్నారని దీని ద్వారా అర్థమవుతుందని అన్నారు. ఆయనతోపాటు జలుమూరు, సారవకోట ఎఎంసి ఉపాధ్యక్షుడు బొంగు కొండయ్య, సర్పంచ్ చిన్న ఆదినారాయణ, రైతులు, మండల వైసీపీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యాయి

ఆముదాలవలస, జనవరి 7 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ ప్రవేశపెట్టిన అనేక పథకాలు ప్రజలకు చేరువయ్యాయి. భారత వికాస్ సంకల్పయాత్రలో భాగంగా వివిధ గ్రామాల్లో పర్యటించారు. జలజీవన్ మిషన్ పీఎం కిసాన్ సబ్సిడీ మీద గ్యాస్ సిలెండర్లు, విశ్వకర్మ యోజన, గరీబ్ కళ్యాణ అన్న యోజన, పిఎం పోషణ అభియాన్, కిషాన్ క్రెడిట్ కార్డు మొదలైనవి ప్రజలకు చేరువయ్యాయని తద్వారా భారతీయ జనతాపార్టీ ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస ఎంపీడీఓ వాసుదేవరావు, డ్వాక్రా ఏఎం కూర్మారావు, అగ్రికల్చర్ అధికారి సురేష్, స్థానిక గ్రామ ప్రజలు, భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంకల్పంతోనే మహిళాభివృద్ధి

## బిజెపి కన్వీనర్ పేడాడ సూరపునాయుడు

ఆముదాలవలస, జనవరి 7 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం గత దశాబ్ద పాలనలో సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ సంకల్పంతోనే మహిళా అభివృద్ధిని సాధిస్తూ భారత్ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు ఆమదాలవలస నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ సూరపునాయుడు తెలిపారు. ఆదివారం అక్కివారం మరియు అక్కులపేట పంచాయతీలో ఏర్పాటు చేసిన దేశంలో ఇప్పుడు ఒక్కటే భరోసా. మోడీ గ్యారెంటీ, వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా మహిళలకు నేషనల్ రూరల్ లైవ్‌లో వుడ్ మిషన్ ద్వారా వడ్డీ రాయితీతో జీవనోపాధులను మెరుగుపర్చుకుని, కుటుంబ అభివృద్ధిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వం కూడా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుస్తున్నట్లు తెలిపారు. నారీశక్తి వందన్, ఆయుష్మాన్ భారత్, పిఎం విశ్వకర్మ, కౌసల్య యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్, పీఎం మాతృవందన యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, రైతులకు పిఎం కిసాన్ యోజన, ఇంటింటికి త్రాగునీరు అందించే ఉద్దేశ్యంతో జలజీవన్ మిషన్ కార్యక్రమాలు అమలు పరుస్తూ మహిళా సంక్షేమానికి కేంద్రం పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాతిన గడ్డయ్య, సర్పంచ్ ప్రతినిధి బొడ్డేపల్లి గౌరీపతి, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి వాసుదేవరావు, పంచాయతీ విస్తరణాధికారి గోవిందరావు, ఏపీఎం పైడి కూర్మారావు, ఆయుస్మాన్ భారత్ వైద్యబృందం, ఉజ్వల్ భారత్ గ్యాస్‌ఏజెన్సీ నాగరాజు, ఉపాధిహామీ ఈసీ రాము, వెలుగు సీసీ సుభద్ర, గ్రామ సంఘం విఓఏ మెట్ట లక్ష్మీ, స్వయంశక్తి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన మూకళ్ల చరిస్మా

నరసన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త



స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్‌లో 9వ తరగతి చదువుతున్న మూకళ్ల చరిస్మా పోలాకిలో నిర్వహించిన ప్రతిభా పరీక్షలో ప్రథమస్థానంలో నిలిచింది. పోలాకి మండలం స్థానిక విశ్వశాంతి పాఠశాల యాజమాన్యం, వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ముందుగా నిర్వహించిన ఐఐటి, నీట్‌స్థాయి టాలెంట్ టెస్ట్‌లో వివిధ పాఠవాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పోటీ పడ్డారు. ఆదివారం నిర్వహించిన ఈ పరీక్షలో ప్రథమస్థానంలో ఎం.చరిస్మా, ద్వితీయ, తృతీయస్థానాల్లో టి.మనోజ్, ఎస్.సత్యతేజ నిలిచారు. అనంతరం విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ మెట్ట జనార్ధనరావు విజేతలకు మెమెంటోలను అందజేశారు. తమ విద్యార్థిని చూపిన ప్రతిభకు చరిస్మాను విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు కలివరపు రామకృష్ణ, ఇప్పిలి రవికుమార్, పంగ సత్యం, బాడాన నారాయణరావు, పొట్నూరు వేణుగోపాలరావు, వాన వామనమూర్తి, దుబ్బ చిన్నారావులు అభినందించారు.

# ఆటో బోల్తా ఒకరికి గాయాలు

బూర్జ, జనవరి 7 ప్రభాతవార్త

మండలం మదనాపురం జంక్షన్ వద్ద ఆదివారం ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బొమ్మిక గ్రామానికి చెందిన బాపన్న తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని పాలకొండ ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం హాస్పిటల్‌కు వైద్యులు రిఫర్ చేశారు.

# వార్త కేలండర్‌ను ఆవిష్కరించిన రాజాం వైకాపా ఇన్‌చార్జ్ తలే రాజేష్

రాజాం, జనవరి 7 ప్రభాతవార్త



వార్త దినపత్రికకు సంబంధించిన క్యాలెండర్‌ను రాజాం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ తన చేతుల మీదుగా పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ఆవిష్కరించారు. రాజేష్ మాట్లాడుతూ వార్త దినపత్రిక మరిన్ని మంచి వార్తలను ప్రజలకు అందజేసి మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. రాజాం పట్టణ వైసీపీ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి జవహర్ నవోదయ మోడల్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

సంతకవిటి, జనవరి 7 ప్రభాతవార్త



సంతకవిటి మండలం శేషాద్రిపురంలోని సంతోషి స్కూల్ విద్యార్థులు బూర్జ జెడ్పీహెచ్‌ఎస్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి జవహర్ నవోదయ మోడల్ టెస్ట్‌లో 3, 7, 13, 14 ర్యాంకులు పొందిన శ్రీ సంతోషి స్కూల్ విద్యార్థులను బాడాన చరణ్‌తేజ, తమ్మినైన విద్యాధరి, దూబకుల సాత్విక్, రివ్వ హాసినిలకు రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ ఐ.వెంకటరావు, బూర్జ జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయ సిబ్బంది మెమెంటోతో అభినందనలు తెలిపారు, అలాగే కరస్పాండెంట్ తమ్మినేని సింహాచలం, ప్రిన్సిపాల్‌సీపాన సూర్యనారాయణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల ఎపిసిపిఎస్‌ఇఏ కార్యవర్గ ఎన్నిక, క్యాలెండర్ ఆవిష్కరణ

సంతకవిటి, జనవరి 7 ప్రభాతవార్త



స్థానిక స్ఫూర్తి డిగ్రీ కాలేజ్‌నందు రాజాం నియోజకవర్గం పరిధిలో సంతకవిటి మండలం నందు అన్ని డిపార్ట్‌మెంట్ల యొక్క సిపిఎస్ ఉద్యోగుల సమక్షంలో ఎపిసిపిఎస్‌ఇఏ మండల కార్యవర్గాన్ని విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి మొయ్యి శ్రీరాములు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. సంతకవిటి మండల అధ్యక్షునిగా బూరాడ పెంటన్నాయుడు, ప్రధాన కార్యదర్శిగా గేదెల దిలీప్ కుమార్, ఆర్థికకార్యదర్శిగా పార్వతీశం, మహిళా అధ్యక్షురాలుగా సౌజన్య, మహిళా కార్యదర్శులుగా రుప్ప నాగమణి, గొర్లె రుద్రాణి, ఇతర సభ్యులు 30 మందితో కమిటీ వేయడం జరిగిందని తెలిపారు. పాకెట్ క్యాలెండర్‌ను, స్టిక్కర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో చంద్రనాయుడు, ఉపాధ్యక్షులు డోల వాసు, సూర్యారావు, భాస్కరరావు, సత్యన్నారాయణ, శేఖర్, మండలంలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరిచే వరకు అన్ని డిపార్ట్‌మెంట్లు ఉద్యోగులతో కలిసి ఈనెల జనవరి 28వ తేదీన విజయవాడ నందు ఓట్ ఫర్ ఓపిఎస్ అనే నినాదంతో భారీ స్థాయిలో ఉద్యోగులందరూ పాల్గొని పాత పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తామని ప్రభుత్వం ప్రకటించే వరకు భారీ ర్యాలీ మరియు సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.

# మాట తప్పని, మడమ తిప్పని జగనన్న

సారవకోట, జనవరి 7 ప్రభాతవార్త



ప్రభుత్వంలో అర్హత ఉంటే చాలు కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం, పార్టీలు చూడం, మనకు ఓటు వేయని వాళ్లకి కూడా పథకాలు చెందుతాయని చెప్పడానికి నిదర్శనమే ఈ సంఘటన. బుడితిలో టీడీపీ లీడర్, మాజీ సర్పంచ్ నిక్కు రామ మేస్త్రీకి నూతన బియ్యంకార్డు, సామాజిక పెన్షన్‌ను బుడితి వైసీపీ నాయకులు నక్క తులసీదాస్, మెండ రామకృష్ణ, నిక్కు రాజశేఖర్, జాడ కార్తీక్ తదితరులు అందజేశారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# వైసీపీని వీడి 700 మంది టీడీపీలో చేరిక

రేగిడి, జనవరి 7 ప్రభాతవార్త



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రేగిడి మండలం పనసలవలస గ్రామంలో సర్పంచ్ గేదెల ధనలక్ష్మితో పాటు 700 మంది వైసీపీని వీడి తెదేపాలో ఆదివారం చేరారు. వీరికి పార్టీ కండువా వేసి తెదేపాలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఓటమి భయంతో ఉద్యోగస్తులను బదిలీ చేసినట్లు ఎమ్మెల్యేలను వేరే ప్రాంతాలకు బదిలీ చేయడం ఈ వైసీపీ ప్రభుత్వంలో చూశామని అన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని రెండు లక్షల 30వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం జగన్మోహన్‌రెడ్డి మాట తప్పి మడం తిప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో తీవ్ర సంక్షభాన్ని సవాల్‌గా స్వీకరించి ప్రతిభను ప్రజ్వలన చేసి సమాజంలోని అన్ని వర్గాలకు సమున్నత జీవన ప్రమాణాలు నెలకొల్పడానికి అవిశ్రాంత జీవన ప్రమాణాలు నెలకొల్పడానికి అవిశ్రాంత కృషి చేశారన్నారు. సంపద సృష్టి కోసం ఉపాధి కల్పన కోసం సర్వశక్తులూ ఒడ్డారని చంద్రబాబు సంకల్పంతో అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చుని నిరూపించారని అన్నారు. నేడు వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని మౌలికసదుపాయాలు లేని రాష్ట్రంగా సిఎం జగన్ మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగిడి మండల పార్టీ అధ్యక్షులు కిమిడి అశోక్‌కుమార్, మాజీ డిసిసిబి చైర్మన్ దూబ ధర్మారావు, మాజీ జెడ్పీటీసీ మంతిన ఉషారాణి, ఉంగరాడ సర్పంచ్ చల్ల భుజంగరావు, కర్నేన మహేష్, గురవాన నారాయణరావు, మజ్జి శ్రీను, నల్ల భాస్కరరావు, ఒల్లూరు గణేష్, పాలూరి రామినాయుడు, చంటి, కెంబూరు ధనుంజయ, సింహాచలం, గురువాన రమేష్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# జనజాగృతి సొసైటీ వారి నవోదయ టెస్ట్

జలుమూరు/నరసన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త



జమ్ము జనజాగృతి సొసైటీ వారి ఆధ్వర్యంలో నరసన్నపేట లోని గీతాంజలి పాఠశాలలో ఆదివారం నవోదయ మోడల్ పరీక్ష నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కోటిబాబు తెలిపారు. ఈ పరీక్షకు సుమారు 300 మంది విద్యార్థులు హాజరు అయ్యారని తెలిపారు. మొదటి పది ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రథమస్థానం కె.ఉదయ్‌కిరణ్, ఎస్.మురారి, ద్వితీయ స్థానం జి.సతీష్, వినాయక, తృతీయస్థానం ఆర్.భవియ్య తదితర ర్యాంకులు పొందిన వారికి జమ్ము జనజాగృతి గౌరవ అధ్యక్షులు మేఘాలయ కేడర్‌కు చెందిన ఐఎఎస్ అధికారి సాధు శిబి చక్రవర్తి బహుమతి ప్రధానం చేశారు. ఈ పరీక్షకు విశేష స్పందన లభించిందని తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ కోటిబాబు, గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ ఆర్.శ్రీనివాసరావు, డైరెక్టర్ కెవిఎస్ శివప్రసాద్, సొసైటీ సభ్యులు మామిడి అప్పన్న, ధనుంజయ్, శ్రీను, ఎ.శ్రీను, చల్ల అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# గొండు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్

జలుమూరు, జనవరి 7 ప్రభాతవార్త



మండలంలోని లింగంనాయుడుపేట గ్రామంలో ఆదివారం గొండు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించినట్లు ఛైర్మన్, ఫౌండర్ గొండు శ్రీధర్ తెలిపారు. గొండు ప్రణతి 14వ జయంతి సందర్భంగా జిల్లాస్థాయిలో ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా నుంచి సుమారు 10 పాఠశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి బోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రతి తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానములు పొందిన విద్యార్థులకు 17వ తేదీన ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేస్తామని ఫౌండర్ గొండు శ్రీధర్ తెలిపారు.

# ఇల్లు నిర్మించిన వారికేవీ బిల్లులేవీ?


వంగర, జనవరి 8, ప్రభాతవార్త



కొత్తగా నిర్మాణం చేపట్టిన ఇల్లుకు బిల్లులు చెల్లించటం లేదు. బిల్లులు సకాలంలో ఇళ్లకు చెల్లించటం లేదని కాలనీ లబ్ధిదారులు హౌసింగ్ అధికారులపై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇల్లులు నిర్మించిన నెలలు గడుస్తున్నప్పటకీ, బిల్లులు చెల్లించక, నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని అధికారులపై ధ్వజమెత్తారు. సంబంధిత సచివాలయ, ఇంజినీరింగ్ అస్సిటెంట్లు, హౌసింగ్ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పేదలకు ఇబ్బందులు పెడుతున్నారని ఇల్లు నిర్మించిన కాలనీ లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్‌కు, హౌసింగ్ ప్రాజెక్టు అధికారికి గ్రీవియన్స్‌లో ఫిర్యాదు చేసినెలలు గడుస్తున్నప్పటికీ పట్టించుకోవటం లేదని పలుగ్రామాల కాలనీ లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు వెంటనే పరిష్కరించాలని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు జిల్లా కలెక్టర్ అదేశాలు ఇచ్చి నెలలు గడుస్తున్నప్పటికీ స్పందించిన దాఖాలల్లేవని కాలనీ బెని ఫిషరీస్ అధికారులపై మండిపడుతున్నారు. ముందు నిర్మించిన ఇళ్లకు బిల్లు చెల్లించకుండా, ఇక్కడ సంబంధిత ఇంజినీరింగ్ అస్సి టెంట్లు, హౌసింగ్ అధికారులు కుమ్మక్కై కావాలనీ కాలయపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పలు గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులు వల్ల ఇల్లు నిర్మించుకున్న కాలనీ లబ్దిదారులు ముందుకు సాగ లేకపోతున్నాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకే పర్యాయం నిర్మించిన ఇళ్లలో పక్కపక్క నున్నటు వంటి ఇళ్లలో ఒక ఇళ్లకు బిల్లు చెల్లించి, పక్కనే ఉన్నటువంటి నూతనంగా నిర్మించిన తన ఇల్లుకు సంబంధిత, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పట్టించుకోవటం లేదని మండలంలోని మెట్ట మగ్గూరు గ్రామానికి చెందిన మరడాన సావిత్రి ఆరోపిస్తున్నారు. అంతేకుండా పట్టించుకోవటంలేదని మండలంలోని మెట్ట మగ్గూరు గ్రామానికి చెందిన మరడాన సావిత్రి ఆరోపిస్తున్నారు. అంతేకుండా వారికి నచ్చిన ఇళ్లకు బిల్లులు పెట్టిమాలాంటి వారి కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లకు బిల్లులు చెల్లించక పోవటంలో గల ఆంతర్యమేంటో తెలియ జేయాలనీ మెట్ట మగ్గూరు, వీవీఆర్ పేట, కోనంగిపాడు గ్రామాల్లో గల కాలనీ లబ్దిదారులతో సహామండలంలో పాలుగ్రామాల వారు డిమాండ్ చేస్తున్నారు. మండలంలో 19 గ్రామ సచివాలయాలకు సం బంధించి 37 గ్రామాల్లో1846 కాలనీ ఇల్లు మంజూరయ్యాయి. ఇందులో ఇంతవరకూ ఇల్లు నిర్మాణాలు చేయని ఇల్లు 509గా సంభందిత అధికారులు చూపిస్తున్నారు. అయితేఇందులో కొన్నిఇళ్ల నిర్మాణాలు ప్రారంభమైనప్పటి ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యానికి, హౌసింగ్ అధికారులు వంత పలుకుతుండటంతో, అటువంటి ఇల్లును, ప్రారంభంచటం లేదని అధికారులు చూపిస్తున్నారని కాలనీ లబ్దిదారులు అధికారులపై మండిపడుతున్నారు. అదేవిధంగా పునాదులు స్థాయిలో 199 ఇల్లు, పునాదులు వేసిన ఇల్లు 220గా చూపించగా, ఆర్‌ఎల్ లెవెల్లో 127 కాలనీ ఇల్లు, స్లాబ్ వేసిన ఇల్లు 209 ఇల్లుగా, మండలం మొత్తం ఇంతవరకూ పూర్తియిన ఇల్లు 153గా సంభందిత అధికారుల సమాచారం మేరకు తెలిసింది. బిల్లులు చెల్లించని విషయం సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్ళగా బిల్లు లు చెల్లించటానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న 100 మద్యం బాటిళ్లు పట్టివేత

రాజాం, జనవరి 7, ప్రభాతవార్త



రాజాం మండలం బుచ్చింపేట గ్రామానికి కోరాడ సత్యం అనే వ్యక్తి నుండి అక్రమంగా 100 మద్యం బాటిళ్లును గడ్డి ముడుదాం వెళ్లే దారిలో కోనేరు వద్ద పట్టుపడడంతో పట్టుబడిన నిందితుడును రాజాం కోర్టులో హాజరపరచగా 14 రోజులు రిమాండ్ విధిస్తూ పాలకొండ సబ్‌జైలుకు తరలిస్తున్నట్లు స్థానిక సీఐ కె.రవికుమార్ తెలియచేశారు.

8-1Pg10:Layout 1 1/1/02 6:06 AM Page 1



# కెప్టెన్ల పేర్లను ప్రకటించిన ముంబై ఇండియన్స్ యాజమాన్యం



**ముంబయి:** ఐపిఎల్ ఫ్రాంచైజీ అయిన ముంబై ఇండియన్స్ సౌతాఫ్రికా టీ20 లీగ్, ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌ల కోసం తమ అనుబంధ ఫ్రాంచైజీలైన ముంబూ ఇండియన్స్ ఎమిరేట్స్ జట్లకు కెప్టెన్లను ప్రకటించింది. ఎంఐ కేప్‌టౌన్‌కు కీరన్ పోలార్డ్, ఎంఐ ఎమిరేట్స్‌కు నికోలస్ పూరన్ కెప్టెన్లుగా వ్యవహరిస్తారని ముంబై యాజమాన్యం ఇవాళ వెల్లడించింది. సౌతాఫ్రికా టీ20 లీగ్ ఈ నెల 10 నుంచి ప్రారంభం కానుండగా ఇంటర్నేషనల్ టీ20 లీగ్ ఈ నెల 19 నుంచిమొదలవుతుంది. కాగా కీరన్ పొలార్డ్ అమెరికా వేదికగా జరిగే మేజర్ లీగ్ క్రికెట్‌లో కూడా ముంబై ఇండియన్స్ అనుబంధ ఫ్రాంచైజీ అయిన ఎంఐ న్యూయార్క్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఐపిఎల్ ఫ్రాంచైజీ అయిన ముంబై ఇండియన్స్ ఇటీవల తమ కెప్టెన్‌ను మార్చిన విషయం తెలిసిందే. అయిదుసార్లు ముంబై ఇండియన్స్‌ను ఐపిఎల్ చాంపియన్‌గా నిలిపిన రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా ఎంపిక చేసింది. ముంబై ఇండియన్స్ యాజమాన్యం. మహిళల ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్‌కౌర్ వ్యవహరిస్తుంది. ఇదిలా ఉంటే సౌతాఫ్రికా టీ20 లీగ్, ఇంటర్నేషనల్ టీ 20 లీగ్‌ల తర్వాత మే నెలలో ఐపిఎల్ 2024 ప్రారంభమయ్యే అవకాశం ఉంది. గత ఎడిషన్‌లో అట్టడుగు స్థానంలో నిలిచి ఫ్యాన్స్‌ను తీవ్రంగా నిరాశపర్చిన ముంబై ఇండియన్స్ ఈసారి కొత్తజట్టతో ఉత్సాహంగా కనిపిస్తుంది. కొద్ది రోజుల కిందట జరిగిన వేలంలో ముంబై ఇండియన్స్ సౌతాఫ్రికా పేస్ గన్ గెరాల్డ్ కోయెట్, లంక పేసర్ దిల్షాన్ మధుశంకను భారీ మొత్తం వెచ్చించి సొంతం చేసుకుంది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్‌లో మొత్తం 25 మంది ఆటగాళ్లు ఉన్నారు.

## అఫ్ఘాన్ సిరీస్ కోసం భారత జట్టు ప్రకటన

### రోహిత్, కోహ్లీ రీ ఎంట్రీ, సంజూకు ఛాన్స్




**ముంబయి:** జనవరి 11,14,17 తేదీల్లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగబోయే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత జట్టును ఇవాళ ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా రోహిత్ శర్మ వ్యవహరించనున్నారు. చాలాకాలం తర్వాత రోహిత్, విరాట్‌లు పొట్టి ఫార్మాట్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నారు. ఇటీవలే సౌతాఫ్రికాపై సెంచరీ చేసిన సంజూశాంసన్‌కు టీ20 జట్టులో చోటు లభించింది. సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌లో నిప్పులు చెరిగిన బుమ్రా, సిరాజ్‌లకు సెలెక్టర్లు విశ్రాంతినిచ్చారు. గాయాల కారణంగా ఇన్‌ఫామ్ ఆటగాళ్లు రుతురాజ్ గైక్వాడ్, సూర్యకుమార్ యాదవ్‌జట్టుకు దూరమయ్యారు. వన్డే వరల్డ్‌కప్ సందర్భంగా గాయపడిన హార్దిక్ ఇంకా కోలుకోలేదని సెలెక్టర్లు చెప్పారు. ఈ యేడాది జరుగనున్న టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో పెట్టుకుని సెలెక్టర్లు యువ జట్టును ఎంపి చేశారు. రవీంద్రజడేజా, కెఎల్ రాహుల్‌లకు రెస్ట్ ఇచ్చిన సెలెక్టర్లు ప్రసిద్ద్ కృష్ణపై వేటు వేశారు. కాగా, ఈ సిరీస్‌కోసం ఆఫ్ఘనిస్తాన్ జట్టును ఇదివరకే ప్రకటించారు. ఆ జట్టుకు సారథిగా ఇబ్రహీం జద్రాన్ వ్యవహరించనున్నాడు. ఇటీవలె వెన్నునొప్పికి సర్జరీ చేయించుకున్న రషీద్‌ఖాన్‌కూడా ఈ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సిరీస్ కోసం ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్లు ఇవాళ్లే భారత్‌కు చేరుకున్నారు. **టీమిండియా:** రోహిత్‌శర్మ (కెప్టెన్), శుభమన్‌గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేశ్ శర్మ, సంజు శాంసన్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్‌సింగ్, అవేష్‌ఖాన్, ముఖేష్‌కుమార్. **ఆఫ్ఘనిస్థాన్:** ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మతుల్లా గుర్బాజ్, ఇక్రమ్ అలీఃల్, హజ్రతుల్లా బజాయ్, రహ్మత్ షా, నజీబుల్లా జద్రాన్, మహ్మద్ నబీ, కరీం జనత్, అజ్మతుల్లా ఒమర్జాయ్, షరాఫుద్దీన్ అష్రఫ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫారూఖీ, ఫరీద్ అహ్మద్, నవీన్ ఉల్ హక్, నూర్ అహ్మద్, మహ్మద్ సలీం, కైస్ అహ్మద్, గుల్బదిన్‌నైబ్, రషీద్‌ఖాన్.



## టెన్నిస్ ఫ్యాన్స్‌కు బ్యాడ్‌న్యూస్

### ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు రఫేల్ నాదల్ దూరం

**న్యూఢిల్లీ:** కెరీర్‌లో 22 గ్రాండ్‌స్లామ్‌లను సొంతం చేసుకున్న స్పెయిన్ టెన్నిస్ స్టార్ రఫేల్ నాదల్ ఈసారి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పాల్గొనడం లేదు. కండరాల్లో చీలిక గాయం కారణంగా దూరంగా ఉంటున్నట్లు నాదల్ ప్రకటించాడు. త్వరలోనే కోలుకుని వచ్చేస్తానని ట్వీట్ చేశాడు. బ్రిస్బేన్‌లో ఇంటర్నేషనల్ టోర్నీ క్వార్టర్ ఫైనల్ సందర్భంగా కండరాలకు సంబంధించి చిన్న సమస్య వచ్చింది. కాస్త నన్ను ఆందోళనకు గురి చేసింది. మెల్‌బోర్న్ వెళ్లి ఎంఆర్ఐ స్కాన్‌తీయించా. కండరాల్లో చిన్నపాటి చీలిక కనిపించింది. అయితే గతంలో నా శరీరంలో ఎక్కడైనా గాయపడ్డానో అక్కడే ఈసారి జరగకపోవడం శుభవార్తే. త్వరగా కోలుకుని మీ ముందుకొస్తా. ఇప్పుడు నేను ఐదు సెట్ల మ్యాచ్‌లకు సిద్ధంగా లేను. అందుకే, ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా. తదుపరి చికిత్స కోసం స్పెయిన్‌కు వెళ్లి వ్యక్తిగత డాక్టర్‌ను కలుస్తా. కొన్నాళ్లు విశ్రాంతి తీసుకుని ప్రాక్టీస్ మొదలుపెడతా. ఆస్ట్రేలియన్ ఓపెన్ కోసం టెన్నిస్ కోర్టులోకి దిగాలని గతేడాది చాలా శ్రమించా. కీలకమైన టోర్నీకి ముందు ఇలా జరగడం బాధగా ఉంది. కానీ నా లక్ష్యం మాత్రం మరిచిపోను. మరో మూడు నెలల్లో రాకెట్ పడతా. మెల్‌బోర్న్ ప్రేక్షకుల ముందు ఆడలేకపోతుండటం బాధాకరంగా ఉంది. టాప్ ప్లేయర్లందరూ ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగారు. కనీసం కొన్ని మ్యాచ్‌లైనా ఆడే వీలుంటే సంతోషించేవాడిని. వచ్చేసారి తప్పకుండా మీ సమక్షంలో ఆడేందుకు ప్రయత్నిస్తా అని నాదల్ పోస్టు పెట్టాడు.

# భారత్‌ను దెబ్బకొట్టిన ఆస్ట్రేలియా

### డబ్ల్యుటిసి పాయింట్ల పట్టికలో దిగువకు




**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా ప్రధాన జట్ల మధ్య వరుసగా టెస్టు సిరీస్‌లో జరుగుతుండటంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో తరచూ మార్పులు జరుగుతున్నాయి. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఓడిన తర్వాత భారత జట్టు ఈ పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. అయితే రెండో టెస్టులో పుంజుకున్న భారత్ ఘన విజయం సాధించడంతో తిరిగి అగ్రస్థానానికి వచ్చింది. అయితే తాజాగా భారత స్థానానికి ఆస్ట్రేలియా జట్టు ఎసరు పెట్టింది. పాకిస్తాన్‌తో టెస్టు సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన మూడో టెస్టులో విజయం సాధించిన ఆస్ట్రేలియా ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. మూడో మ్యాచ్‌లోవిజయంతో దెబ్బకు అగ్రస్థానానికి వచ్చేసింది. నాలుగో స్థానం నుంచి తొలి స్థానానికి ఎగబాకింది. దీంతో భారత జట్టు రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా 54 పాయింట్లు, 56.25 విజయశాతంతో టాప్‌లో ఉందది. ఆసీస్ ఈ ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ సైకిల్‌లో ఇప్పటివరకు 8 టెస్టులు ఆడగా అందులో 5 మ్యాచ్‌ల్లో గెలిచింది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు ఆడిన భారత్ రెండింట్లో గెలుపొందింది. ఓ దాంట్లో ఓడి మరొకటి డ్రా చేసుకుంది. 26 పాయింట్లు, 54.16 విజయశాతంతో రెండో ప్లేసులో ఉంది. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, వెస్టిండీస్, ఇంగ్లాండ్, శ్రీలంక జట్లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్‌లో ఫైనల్ చేరాలంటే సైకిల్‌లోని మ్యాచ్‌లు ముగిసేసరికి టాప్ 2 స్థానాల్లో నిలవాల్సి ఉంటుంది. ఆ రెండు జట్ల మధ్య ఫైనల్ జరుగుతుంది. రెండేళ్లకోసారి ఈ ఫైనల్ ఉంటుంది. గత రెండు పర్యాయాలు భారత్ ఫైనల్ చేరినా గదను మాత్రం అందుకోలేకపోయింది. ఇక ఈ నెల చివర్లో నుంచి భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరగాల్సి ఉంది. భారత్ వేదికగా జరిగే ఈ సిరీస్‌లో పైచేయి సాధించిన జట్టుకు ఫైనల్ చేరే అవకాశాలు మెరుగవుతాయి.

## డబుల్ సెంచరీతో చెలరేగిన పుజారా

### టీమిండియాలోకి రీ ఎంట్రీ!



**ముంబయి:** సీనియర్ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా డబుల్ సెంచరీతో చెలరేగాడు. రంజీట్రోఫీలో సౌరాష్ట్రకు ప్రాతినిథ్యం వహిస్తున్న పుజారా జార్ఖండ్‌పై తన క్లాస్ ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. ఈక్రమంలో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 17వ ద్విశతకాన్ని సాధించాడు. పుజారాతో పాటు ప్రేరక్ మన్కడ్, హార్విక్ దేశాయ్ కూడా రాణించారు. దీంతో మూడో రోజు తొలి సెషన్ ముగిసేసరికి సౌరాష్ట్ర నాలుగు వికెట్లు కోల్పోయి 566 పరుగులు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన జార్ఖండ్ 142 పరుగులకే కుప్పకూలింది. చిరాగ్ అయిదు వికెట్లతో సత్తాచాటాడు. జయదేవ్ ఉనద్కత్, ఆదిత్య చెరో రెండు వికెట్లు తీశారు. ప్రస్తుతం సౌరాష్ట్ర 424 పరుగుల ఆధిక్యంలో ఉంది. అయితే 35 యేళ్ల పుజారా టీమిండియాకు గత కొంతకాలంగా దూరమయ్యాడు. గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ అనంతరం పుజారా భారత జట్టులో చోటు కోల్పోయాడు. యువకులకు అవకాశాలు ఇవ్వాలనే ఉద్దేశంతో సెలక్టర్లు పుజారాకు మొండిచేయి చూపించారు. అలాగే గతేడాది స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో విఫలమవడం మరో కారణంగా నిలిచింది. అయితే ఇటీవల సెంచూరియన్ వేదికగా దక్షిణాఫ్రికా చేతిలో టీమిండియా యువ బ్యాటర్లు విఫలమవడంతో పుజారా, అజింక్య రహానె గురించి పెద్ద ఎత్తున చర్చ సాగింది. సఫారీ పిచ్‌లపై సీనియర్లు లేని లోటు స్పష్టంగా కనిపించిందని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. పుజారా, రహానె తిరిగి జట్టులోకి తీసుకురావాలని సూచించారు. ఈ నేపథ్యంలో పుజారా డబుల్ సెంచరీ సాధించడం విశేషం. తన సత్తా ఏంటో బ్యాట్‌తోనే టీమిండియా సెలక్టర్లకు పుజారా సమాధానం చెప్పాడని నెట్టింట్లో కామెంట్లు వస్తున్నాయి. కాగా, జనవరి 25 నుంచి స్వదేశంలో ఇంగ్లాండ్‌తో భారత్ అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. టెస్టు ఛాంపియన్ షిప్‌ఫైనల్‌కు చేరడంతో అలాగే టెస్టు ర్యాంకింగ్స్ తిరిగి అగ్రస్థానానికి చేరడంలో టీమిండియా ఈ సిరీస్ కీలకం కానుంది. మరో రెండు వారాల్లో ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌కు భారత జట్టును బిసిసిఐ ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో పుజారా తిరిగి టీమిండియాకు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.



## క్రికెట్ కోసమే రాజకీయాలకు దూరం

### -అంబటిరాయుడు

**ముంబయి:** టీమిండియా మాజీ క్రికెట్ అంబటి తిరుపతి రాయుడు మళ్లీ బ్యాట్ పట్టనున్నట్లు ప్రకటించనున్నాడు. వృత్తిపరమైన క్రీడను ఆడుతున్నందున రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందంటూ ఎక్స్‌లో ట్వీట్ చేసిన అంబటిరాయుడు త్వరలో దుబాయ్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో ఆడనున్నట్లు వెల్లడించారు. ప్రొఫెసనల్ క్రికెట్ లీగ్‌లో ఆడాలంటే ఏ రాజకీయ పార్టీతో అనుబంధం ఉండకూడదు. అందుకే వైఎస్సార్సీకి రాజీనామా చేసినట్లు రాయుడు చెప్పుకొచ్చాడు. ఇంటర్నేషనల్ లీగ్‌లో రాయుడు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీతో జతకట్టనున్నాడు. రాయుడు గతంలో ఐపిఎల్‌లోనూ ముంబై ఇండియన్స్‌కు ఆడాడు. ఇంటర్నేషనల్ టీ20 లీగ్ జనవరి 20 నుంచి ప్రారంభం కానుంది.

# కృత్రిమ మేధలో డీప్‌ఫేక్ టెక్నాలజీ !

**న్యూఢిల్లీ, జనవరి 7:** 2023లో సైబర్ మోసంలో ఏఐ-ఆధారిత డీప్‌ఫేక్ టెక్నాలజీని ఉపయోగించ దాన్ని ప్రముఖంగా చెప్పుకోవాలి. ఫ్రాడ్‌జిపిటి లేదా వార్మ్‌జిపిటి వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రజలను మోసం చేయడానికి వారి గొంతులను కాపీ చేసేశారు. వారిని తమ





కాల్స్‌తో కన్విన్స్ చేయడానికి ప్రయత్నించేవారు. అలాంటి గొంతులతోనే ఫోన్ చేసేవారు. సాంకేతికత ఎంత పెరిగినా, నిజమైనదానికి, నకిలీకి మధ్య తేడాను గుర్తించడం నిజంగానే సవాల్ విసురుతోంది. ఇటువంటి మోసాల వల్ల కేరళలో 300 మందిపైగా ప్రజలు 4 కోట్ల రూపాయలకు పైగా నష్టపోయారు. ఇన్‌కమింగ్ కాల్‌లను గుడ్డిగా నమ్మకూడదని, ఈ స్టోరీ మనకు తెలియచేస్తుంది. మీకు తెలిసిన గొంతుతోనే ఎవరైనా ఫోన్ చేసినా, మీరు డబ్బును పంపే ముందు తిరిగి కాల్ చేయడం చాలా ముఖ్యం. డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్. 2023లో ఇలాంటి మోసాలు ఎంతో మందిని లక్ష్యంగా చేసుకున్నాయి. స్కామర్‌లు కాల్ చేస్తారు. వారు కొరియర్ కంపెనీ నుంచి వచ్చినట్లు చెప్పుకుంటారు. మీ కొరియర్‌ను కస్టమ్ డిపార్ట్‌మెంట్ స్వాధీనం చేసుకున్నట్లు వారు పేర్కొంటారు. ఆ వ్యక్తి ఆధార్ నంబర్‌ను చదువుతారు. ఈ ఆధార్ ఐడికి అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలు లింక్ అయినట్లుగా చెబుతాడు. వారు కాల్‌ను పోలీస్ క్రైమ్ బ్రాంచ్‌కు బదలీ చేస్తారు. స్కైప్ కాల్‌లో చేరమని వారిని అడుగుతారు. వారు బాధితుల బ్యాంకు ఖాతాతో అనేక మనీలాండరింగ్ కేసులు లింక్ అయి ఉన్నాయంటారు. ఆపై డబ్బు బదలీ అయిన తర్వాత, స్కామర్‌లు మాయమైపోయారు. తాజాగా నోయిడాలో ఓ మహిళా ఇలాంటి మోసానికి గురై 11 లక్షల రూపాయలకుపైగా నష్టపోయింది. కస్టమ్స్, పోలీస్ క్రైమ్ బ్రాంచ్, మనీలాండరింగ్ వంటి పదాలను ఉపయోగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. మీరు ఎటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొనకపోతే, అలాంటి కాల్‌లను పట్టించుకోవద్దు. 2023లో కొరియర్ సేవల స్కాముల్లాగే, ఉద్యోగ సంబంధిత మోసాలు కూడా బాగా పెరిగాయి. వర్క్ ఫ్రమ్ హోం ఇస్తామని చెప్పేకాల్స్ పెరిగాయి. యూట్యూబ్ విడియోలను లైక్ చేసినా, ఆన్‌లైన్ కంటెంట్‌ను రేట్ చేసినా, సోషల్ మీడియా పోస్ట్‌లను లైక్ చేసినా వారికి డబ్బులు ఇస్తామని చెబుతారు. మొదట్లో మోసగాళ్లు ఈ టాస్క్‌ల కోసం 500-700 రూపాయలు ఆఫర్ చేశారు. తర్వాత ఉచితంగా సభ్యత్వం ఇస్తామనే నెపంతో చెల్లింపును స్టాప్ చేశారు. ముంబైలోని ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు ఇలాంటి సంఘటనే ఎదురైంది. అతనికి హోటల్ రేటింగ్ స్కీమ్‌లో పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్ వచ్చింది. అతను 18 లక్షల రూపాయల కంటే ఎక్కువ మొత్తానికే మోసపోయాడు.

కరెంటు బిల్లు కట్టండి, లేదంటే మీపై చర్యలు తీసుకుంటాం. ఈ సందేశం 2023లో చాలా మందిని ఇబ్బంది పెట్టింది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్‌లు సులభంగా టార్గెట్ అయ్యారు. బిల్లు చెల్లించకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని బెదిరిస్తూ మెసేజ్ పంపించారు. ఈ పేమెంట్ చెల్లించడానికి వీలుగా ఆ మోసగాళ్లు ఓ లింక్‌ను పంపిస్తారు. లింక్‌పై క్లిక్ చేస్తే థర్డ్ పార్టీ యాప్ ఒకటి డౌన్‌లోడ్ అవుతుంది. దీంతో నెట్ బ్యాంకింగ్‌ద్వారా మోసపూరిత లావాదేవీలకు కోరి మరీ అనుమతిఇచ్చినట్లవుతుంది. ముంబైలో జరిగిన ఓ ఘటనలో ఓసీనియర్ సిటిజన్ ఈ విధంగా 11 లక్షల రూపాయలకు పైగా మోసపోయాడు.

## విప్రో మాజీలపై కేసులు..

**ముంబై, జనవరి 7:** ఇటీవల కాలంలో దేశీయ టాప్ టెక్ కంపెనీల్లో గందరగోళం నెలకొంది. ఒక పక్క వ్యాపారంలో అస్థిరతలు, తగ్గిన ఆదాయాలు ప్రాజెక్టులతో సతమతమవుతున్న వేళ కీలక స్థానాల్లోని వ్యక్తుల రాజీనామాలు కోలుకోని దెబ్బ కొడుతున్నాయి. ప్రధానంగా ఇన్ఫోసిస్, విప్రో నుంచి చాలా కాలంగా పనిచేస్తున్న అగ్రశ్రేణి నాయకులు, ఎగ్జిక్యూటివ్‌లు ప్రత్యర్థి కంపెనీ అయిన కాగ్నిజెంట్‌లో చేరడం పెద్ద వివాదానికి తెరతీసింది. నాన్-కాంపిటెట్ నిబంధనలను పాటించడం అతిక్రమించి చాలా మంది ప్రత్యర్థి సంస్థల్లో చేరడంపై టెక్ దిగ్గజాలు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశాయి. అలాగే వీటిని అరికట్టేందుకు చట్టపరమైన చర్యలకు సైతం దిగాయి. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన మాజీలపై విప్రో కోర్టును ఆశ్రయించింది. వాస్తవానికి నాన్-కాంపిటేట్ నిబంధనల ప్రకారం విప్రోలో పనిచేసి మానేసిన ఎగ్జిక్యూటివ్‌లు కంపెనీని వీడిన 12 నెలల వరకు ఉద్యోగంలో చేరకూడని 10 కంపెనీల జాబితాను బహిర్గతం చేసింది. ఈ జాబితాలో యాక్సెంచర్, క్యాప్‌జెమినీ, డెలాయిట్, డిఎక్స్‌సి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐబిఎం, ఇన్ఫోసిస్, టిసిఎస్, టెక్ మహీంద్రాలున్నాయి. విప్రో ఎగ్జిక్యూటివ్‌లు వారి చివరి పని దినం నుంచి 12 నెలలలోపు చేరడం నిషేధించబడ్డారు. అయితే మాజీ సిఎఫ్ఒ జతిన్ దలాల్, ఎస్‌విపి మొహమ్మద్ హక్ నిబంధనలు పాటించకుండా యేడాదిలోపే కాగ్నిజెంట్‌లో చేరడాన్ని తప్పుపడుతూ




దావా వేసింది. ఈ క్రమంలో జతిన్ నుంచి 18శాతం వడ్డీతో కలిపి యేడాది కాలానికి రూ. 25.15 కోట్లను నష్టపరిహారంగా చెల్లించాలని కోరింది. ఇదే క్రమంలో మొహమ్మద్ హక్ రహస్య సమాచారాన్ని కలిగి ఉన్నారని విప్రో ఆరోపించింది. అయితేప్రస్తుతం రెండు కేసులు మధ్య వర్తిత్వానికి రిఫర్ చేయబడ్డాయి.

## ఐపిఒకు జ్యోతి సిఎన్‌సి

**న్యూఢిల్లీ, జనవరి 7:** గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ పబ్లిక్ ఇష్యూ షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.315-331గా నిర్ణయించింది. ఈ ఐపిఒ జనవరి 9న ప్రారంభం కానుంది. గరిష్ట ధర వద్ద రూ.వెయ్యి కోట్లు సమీకరించాలని యోచిస్తోంది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలకు 2024లో ఇదే తొలి మెయిన్‌బోర్డ్ ఐపిఒ కావడం విశేషం. జనవరి 11 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. గత నెలలోనే జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఐపిఒకు గత నెలలోనే మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి అనుమతి ఇచ్చింది. ఈ పబ్లిక్ ఆఫర్‌లో పూర్తిగా కొత్త షేర్లను మాత్రమే జారీ చేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు.




ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, దీర్ఘకాల మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలను ఉపయోగిస్తామని కంపెనీ తెలిపింది. కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ యంత్రాలను తయారుచేస్తున్న ప్రముఖ కంపెనీల్లో జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఒకటి. ఇస్రో, బ్రహ్మోస్ ఏరోస్పేస్ తిరువనంతపురం లిమిటెడ్, టర్కిష్ ఏరోస్పేసన, ఎంబిడిఎ, యూని పార్ట్స్ ఇండియా, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్ లిమిటెడ్, టాటా సికోర్స్కీ, ఏరోస్పేస్, భారత్ ఫోర్జ్, కల్యాణి టెక్నోఫోర్జ్, రోలెక్స్ రింగ్స్ వంటి కంపెనీలు జ్యో సిఎన్‌సి కస్టమర్ల జాబితాలో ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి కంపెనీ ఆర్డర్ బుక్ విలువ 3,315 కోట్ల రూపాయలుగా ఉంది.

## వాణిజ్యం

## స్పెషల్ షార్ట్ సెల్లింగ్ నిలిపేసిన సెబి

**ముంబై, జనవరి 7:** దేశీయ స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి భారత ఈక్విటీ మార్కెట్లలో మార్పులకు శ్రీకారం చుట్టింది. దీని ద్వారా పెట్టుబడిదారులకు రక్షణ కల్పించడంతో పాటుగా అక్రమాలను అరికట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే తాజా డే ట్రేడింగ్ విషయంలోనూ కీలక మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా అన్ని కేటగిరీల్లోని పెట్టుబడిదారులను షార్ట్ సెల్లింగ్‌కు అనుమతిస్తామని, అయితే వ్యూహాత్మక షార్ట్ సెల్లింగ్‌ను అనుమతించబోమని సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తేల్చి చెప్పింది. ఇందుకోసం ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కేటగిరీలో ట్రేడింగ్ చేసే అన్ని స్టాక్‌లు షార్ట్ సెల్లింగ్‌కు అర్హులని స్పష్టం చేసింది. సెటిల్‌మెంట్ సమయంలో సెక్యూరిటీలను డెలివరీ చేసే తమ బాధ్యలను ఇన్వెస్టర్లందరూ తప్పనిసరిగా పాటించాలని సెబి పేర్కొంది. ఏ సంస్థాగత పెట్టు బడిదారుడూ డే ట్రేడింగ్ చేయ డానికి, వారి లావాదేవీలను ఇంట్రాడే చేయకూడదని సెబి వెల్లడించింది. షార్ట్ సెల్లింగ్, సెక్యూరిటీల లెండింగ్, బారోయింగ్ స్కీమ్‌పై మార్కెట్ రెగ్యులేటర్ ఫ్రేమ్‌వర్క్ తెలిపింది. ఇక్కడ షార్ట్ సెల్లింగ్ అంటే ట్రేడ్ సమయంలో సెల్లర్స్ తన సొంతం కాని షేర్లను విక్రయించడం అన్నమాట. సెటిల్‌మెంట్ సమయంలో సెక్యూరిటీల డెలివరీ వైఫల్యాన్ని నిరోధించేందుకు ఇది పనిచేస్తుందని సెబి స్పష్టం చేసింది. గత యేడాది అదానీ గ్రూప్ కంపెనీలు ప్రైస్ మ్యానిపులేషన్ అక్రమాలకు పాల్పడినట్లు హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించడం పెను సంచలనాన్ని కలిగించిన



విషయం విదితమే. ఈ క్రమంలోనే ప్రస్తుతం సెబి షార్ట్ సెల్లింగ్ చట్టాలను మార్చేస్తోంది. దీని ద్వారా మార్కెట్లలో మ్యానిపులేషన్స్ అరికట్టడంతో పాటు సరసమైన ధరలకు షేర్లను విక్రయించేందుకు వీలు దొరుకుతుందని సెబి పేర్కొంది. అందుకే షార్ట్ సెల్లింగ్ డేటాను ప్రతిరోజూ సాయంత్రం తమకు బ్రోకరేజ్ సంస్థలు అందించాలని సెబి పేర్కొంది.

## చమురు కొనుగోళ్లలో డాలర్ వర్సెస్ రష్యా రూబుల్!

**మాస్కో, జనవరి 7:** ఉక్రెయిన్‌తో యుద్ధానికి దిగిన రష్యాపై అమెరికా సహా సంపన్న దేశాలు ఆంక్షలు విధించాయి. ఆదాయం పెంచుకోవడానికి తన మిత్ర దేశాలకు రష్యా రాయితీపై ముడి చమురు సరఫరా చేసింది. దీన్ని భారత్ అనుకూలంగా మార్చుకుని రష్యా నుంచి ముడి చమురు దిగుమతి పెంచుకుంది. అయితే క్రమంగా యుద్ధభయాలు తొలగిపోతుండడంతో రష్యా నుంచి ఇండియాను దిగుమతి అవుతున్న క్రూడాయిల్ ఖరీదుగా మారుతోంది. ఉక్రెయిన్ వార్ మొదలైనప్పటి నుంచి రష్యన్ క్రూడాయిల్‌ను చాలా తక్కువ రేటుకు ఇండియన్ కంపెనీలు కొంటున్నాయి. తాజాగా ఈ క్రూడాయిల్‌పై ఇస్తున్న డిస్కౌంట్‌ను రష్యా తగ్గించింది. ప్రస్తుతం బ్యారెల్‌పై 3-4 డాలర్ల వరకు మాత్రమే డిస్కౌంట్ ఇస్తోంది. కానీ రవాణా ఛార్జీలను మాత్రం తగ్గించలేదని, సాధారణం కంటే ఇంకా ఎక్కువగానే ఉన్నాయని క్రూడ్ విక్రయిస్తున్న కంపెనీలు చెబుతున్నాయి. పశ్చిమ దేశాలు రష్యన్ క్రూడ్‌పై బ్యారెల్‌కు 60 డాలర్ల ప్రైస్ లిమిట్‌ను విధించిన విషయం విదితమే. ఈ ధర కంటే కొద్దిగా తక్కువకు ఇండియన్ కంపెనీలు క్రూడాయిల్ కొంటున్నాయి. అదే ఆయిల్‌ను డెలివరీ చేస్తున్న రష్యన్ కంపెనీలు బ్యారెల్‌కు 11 నుంచి 19 డాలర్ల వరకు రవాణా ఛార్జీని వసూలు చేస్తున్నాయని తెలిసింది. దీంతో రష్యా నుంచి వరుసగా క్రూడాయిల్ దిగుమతులు తగ్గుతున్నాయి. అందుకు ప్రత్యామ్నాయంగా గత నెలలో సౌదీ అరేబియా నుంచి ముడి చమురు దిగుమతులు పెరిగాయి. రష్యా నుంచి ముడి చమురు దిగుమతి 22శాతం నుంచి 16 శాతానికి తగ్గితే, సౌదీ అరేబియా నుంచి నాలుగు శాతం పెరిగింది. చెల్లింపుల సమస్య తలెత్తడంతో రష్యా నుంచి గత నెలలో క్రూడాయిల్ కొనుగోళ్లు 11 నెలల కనిష్ఠస్థాయికి పడిపోయాయి. రష్యాలోని సొకోల్ తదితర ప్రాంతాల నుంచి ఐదు క్రూడాయిల్ చమురు రవాణా నౌకలు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లాయని తెలుస్తుంది. భారత్‌లో టాప్ రిఫైనరీ సంస్థగా ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మాత్రమే సొకోల్



తో పాటు రష్యాలోని రోస్ నెఫ్ట్ ప్రాంతం నుంచి చమురు కొనుగోళ్లకు వార్షిక ఒప్పందం కుదుర్చుకుంది. చెల్లింపు సమస్యను తగ్గించుకోవడానికి గత నెలలో సౌదీ అరేబియా సహా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి చమురు కొనుగోలు ప్రారంభించిందని కూడా తెలిపింది. చమురు దిగుమతి చేసుకున్నందుకు రష్యాకు రుబెల్స్, రూపీల్లో చెల్లింపులు జరపాల్సి ఉంటుంది. అయితే అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ చెల్లింపులకు చాలా విలువ ఉంటుంది. దాంతో కంపెనీలు కొంత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. దాంతో పాటు చమురుపై ఇస్తున్న డిస్కౌంట్‌ను తగ్గిస్తూ, రవాణా ఛార్జీలు తగ్గించకపోవడంతో ఈ పరిస్థితులు ఏర్పడినట్లు నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.